# అన్నమయ్య - ఆళ్వారులు
# తులనాత్మక పరిశీలన

## ద్వితీయ భాగము

డా॥ జె. మునిరత్నం
ఎం.ఎ., పిహెచ్.డి.

కల్పనా పబ్లికేషన్స్
తి రు ప తి
1996



## కీర్తిశేషులు శ్రీ శ్రీనివాస వరదన్‌గారు

మూర్తిదాల్చిన వైష్ణవమోయనంగ
నా హృదయమందు నెలకొనినట్టి బుధుడు
శ్రీనివాస వరద గురుశేఖరునకు
కానుకగనిత్తు నీ పుస్తకమును కూర్మి

# అన్నమయ్య - ఆళ్వారులు
# తులనాత్మక పరిశీలన

## ద్వితీయ భాగము

డా॥ జె. మునిరత్నం
ఎం.ఎ., పిహెచ్.డి.

కల్పనా పబ్లికేషన్స్
తిరుపతి
1996

# ANNAMAYYA AND ALVARS - A COMPARATIVE STUDY

II VOLUME

By

Dr. J. MUNIRATHNAM, M.A., Ph.D.,

1000 Copies

Published on 1996

Price Rs. 35/-

---

This book is published with the financial assistance of Tirumala Tirupati Devasthanams under their Scheme "Aid to Publish Religious Books".

---

Printed at

Ravinandana Printers,

144. Kummari Toopu, Tirupati.

# 4 విష్ణు తత్త్వం

4.0 అన్నమయ్య, ఆళ్వార్లు వైష్ణవులే. వీళ్లు ఆరాధించిన పరతత్త్వం విష్ణువు. కాబట్టి వీళ్ల రచనల్లో విష్ణుతత్త్వం ప్రధానంగా చోటు చేసుకొంది.

విష్ణుతత్త్వమంటే ఏమిటి? అన్నమయ్య, ఆళ్వారుల రచనల్లో అది ఏవిధంగా చోటుచేసుకొంది? వారి రచనల్లో ప్రస్ఫుటమయ్యే విష్ణుతత్త్వంలో కనిపించే పోలికలేమిటి? అనే అంశాలను పరిశీలించ వలసి ఉంది.

ప్రపంచ మతాల్లో హిందూమతం ప్రాచీనమైంది. దాని శాఖల్లో శైవ వైష్ణవాలు చాలాప్రాచీనమైనవి. శైవావలంబులు శివుణ్ణే పరదేవ

తగా ఆరాధిస్తారు. వైష్ణవావలంబులకు పరదేవత శ్రీమన్నారాయణుడు. నారాయణుని నామాలు అసంఖ్యాకం. అందులో ప్రసిద్ధమైనవి వైష్ణవులచేత కొనియాడబడుతున్నవి వెయ్యి పేర్లు. "వే నామాల వెన్నుఁడా వినుతించనెంతవాఁడ"[1] అంటాడు అన్నమయ్య "ఋషీకేశుని సహస్రనామాలు చెప్పి మంగళాశాసనం చెయ్యమంటాడు పెరియాళ్వార్"[2] ఆ సహస్రనామాల్లో విష్ణునామం కూడా ఒకటి.

"వనమాలీ గదీశార్ఙ్గ శంఖీచక్రీచనన్దకీ,
శ్రీమన్నారాయణో విష్ణుర్వాసుదేవోఽభిరక్షతు" [3]

త్రిమూర్తులను పేర్కొనేటప్పుడు కూడా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులని పేర్కొనే ఆనవాయితీ ఉంది. నారాయణతత్త్వవిష్ణుతత్త్వమని, నారాయణోపాసనమతవిధానం వైష్ణవమని, నారాయణోపాసకులు వైష్ణవులని వ్యవహరింపబడుతున్న విషయం సర్వవిదితమే. "వ్యాప్నోతీతివిష్ణుః" అని విష్ణుశబ్దానికి వ్యుత్పత్తి చెప్పబడింది. వ్యాపించువాడు విష్ణువని పైమాటకర్థం. దీనివల్ల విష్ణువు సర్వవ్యాపకుడని తెలుస్తూ ఉంది. ఈ విషయాన్నే నిస్సంశయంగా ప్రకటించాడు ప్రహ్లాదుడు.

ఇందుఁగలఁడందు లేఁడని
సందేహము వలదు చక్రి సర్వోపగతుం
డెం దెందు వెదకి చూచిన
నందందే కలడు దాన వాగ్రణి వింటే?

తండ్రికిచేసిన ప్రహ్లాదుని ప్రబోధాన్నిబట్టి విష్ణువు విశ్వమయుడనే విషయం విదితమవుతూ ఉంది. ఈ విషయాన్ని బలపరచే పద మీక్రింది శ్లోకంలో కనిపిస్తుంది.

"శాన్తాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాఙ్గమ్,
లక్ష్మీకాన్తం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం
వన్దేవిష్ణుం భవభయహరం సర్వలోకైకనాథమ్"5

కృష్ణుడు అర్జునునికి తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తూ అన్నమాటలు కూడా ఈ యభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి. చరాచరాత్మకమైన ప్రపంచాన్ని ఒకేచోట చూడదలచినట్టయితే తన దేహంలో చూడమన్నాడు కృష్ణుడు.

"ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య స చరాచరమ్,
మమ దేహే గుడాకేశయచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి"6

కృష్ణుడు ప్రదర్శించిన విశ్వరూపంలో అర్జునుడు విశ్వాన్ని తిలకించినట్టు ధృతరాష్ట్రునికి సంజయుడు వివరించాడు.

"తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్త మనేకధా
అపశ్యద్దేవ దేవస్య శరీరే పాండవస్తదా"7

అర్జునుడు కూడ తాను తిలకించిన శ్రీకృష్ణ విశ్వరూపాన్ని గురించి స్పష్టంగా పేర్కొన్నాడు.

"అనేక బాహూదర వక్త్రనేత్రం పశ్యామిత్వాం సర్వతోఽనంతరూపమ్
నాంతంన మధ్యం నపునస్తవాదిం పశ్యామి విశ్వేశ్వరవిశ్వరూప8

"ద్యావాపృథివ్యోరిదమంతరం హివ్యాప్తంత్వయైకేన దిశశ్చసర్వా
దృష్ట్వాద్భుతం రూపముగ్రంత వేదం లోకత్రయం ప్రవ్యథితం
మహాత్మన్"9

పై అంశాలన్నీ దృష్టిలో ఉంచుకొని ఆలోచిస్తే, విష్ణురూపం ఆది మధ్యాంతరహితం. జగమంతా ఆయనలో ఉంది. భూమ్యాకాశాలు, దిక్కులు అన్నీ వ్యాపించి ఉంది. ఇటువంటి రూపాన్ని సామాన్యులు చూడటం కష్టమని తెలుస్తుంది. కృష్ణసాన్నిధ్యంలో జీవిస్తూ, కృష్ణానుగ్రహానికి పాత్రుడైన అర్జునునికి కూడా సామాన్య దృష్టితో చూడడం దుస్తరమే అయింది. అందుకే కృష్ణుడు అర్జునునితో ఇలా అన్నాడు. నారూపాన్ని ఈ చర్మచక్షువులతో చూడడానికి శక్యం కానట్టయితే దివ్య చక్షువులను ప్రసాదిస్తున్నాను. నా దివ్యరూపాన్ని తిలకించు

"న తు మాం శక్యసేద్రష్టు మనేనైవ స్వచక్షుషా,
దివ్యం దదామితే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్"10

సన్నిహితుడైన అర్జునుడే కృష్ణుని విశ్వరూపాన్ని తిలకించలేనప్పుడు సామాన్యులకది అసాధ్యమే అవుతుంది. తాము చూడలేని రూపాన్ని హృదయస్థం చేసుకోవడం, ఆరాధించడం సాధ్యపడదు. సామాన్యులు విష్ణువుకు చేరువకావడం, అతని దయకుపాత్రులు కావడం వీలుకాక పోవచ్చు. కాబట్టి వాళ్లనుగ్రహించే నిమిత్తమై విష్ణువు అయిదు స్థితులలో ఉన్నాడని, తన్ను ఆరాధించినవాళ్లని అనుగ్రహిస్తుంటాడని వైష్ణవుల విశ్వాసం. పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చ అనేవే ఆ అయిదు స్థితులు. విష్ణువు ఈ అయిదుస్థితులలో ఉన్నాడనే వైష్ణవుల అచంచల విశ్వాసానికి కూరేశ మిశ్రులు (కూరత్తాళ్వార్) రచించిన ఒక శ్లోకం పరమ ప్రమాణం.

"పరోవా వ్యూహోవా విభవ ఉతవార్చావతరణః
భవన్వాన్తర్యామీ వరవరదయొ యోభవసి వై
సదత్వం సన్నైశాన్ వరగుణగణాన్ బిభ్రదఖిలాన్
భవభ్యోహన్యేనం సతతమిత రేఖ్యస్థితిరథా"॥

"ఈశ్వర స్వరూపన్దాన్పరత్వం, వ్యూహం,విభవం అంతర్యామిత్వం అర్చావదారమెన్ఱి అంజు ప్రగారత్తోడె కూడియిరుక్కుం [12]

అయిదు స్థితుల్లో ఉన్న విష్ణుకార్యకలాపాల్ని రాజుకార్యకలాపాల్తో రమణీయంగా వైష్ణవులు పోలుస్తారు. రాజు రాజదండాన్ని ధరించి కొలువు కూటంలో సభాకార్యకలాపాలను, పాలనావ్యవహారాలను నిర్వహిస్తాడు. ఉన్నత న్యాయాధికారిగ నేరస్తులకు శిక్షలు విధిస్తూ అవి అమలు జరిగేట్టుచూస్తాడు. ప్రతిరాత్రి నగరంలో పర్యటించి తన పరిపాలనను గురించి ప్రజలేం చెప్పుకునేది తెలుసుకోవడానికి ప్రయత్నిస్తాడు. అవాంఛనీయ సంఘటనలేవీ జరక్కుండా అరికట్టడానికి కృషి చేస్తాడు. వేటకు వెళ్లి వన్యమృగాలను వధించి పంటలకూ, ప్రజలకూ వాటిల్లే నష్టాన్ని అరికడతాడు. అంతఃపురంలో ఉండే అంగనాజనంతో ఇష్టాగోష్టి సలుపుతూ అందరికీ అహ్లాదాన్ని కలిగిస్తాడు. ఇదేవిధంగా విష్ణువుకూడా పరత్వాది స్థితిపంచకంలో ఉంటూతత్తదుచిత కార్యకలాపాలు నిర్వహిస్తూ లోకపాలనం చేస్తాడు.

"పగలోలక్క మిరుందు కరుప్పుడుత్తు
కారియం మంద్రిత్తు వేట్టైయాడు
అరామంగళిలే విళైయాడుమ్ రాజనీది యాదుం
శోరామల్ శెంగోల్ నడావు గిరపారశష్ట
వెప్రట్టుం మూన్ఱుముడిక్కురియు ఇళరవరనుక్క
విణ్మీదెన్గిర ఐన్దులుం కాణలాం"[13]

ఈ పరత్వాది పంచకంతోపాటు మరెన్నో లక్షణాలు విష్ణువు కాపాదించబడ్డాయి వాటిలో కొన్ని సర్వజన సమాదరణీయాలై ఎంతో ప్రాముఖ్యాన్ని వహించాయి. అటువంటి వాటిలో సర్వమయత్వం, సర్వనియంతృత్వం, కారుణ్యం, రూపం, రక్షణ మొదలయినవి పేర్కొన

దగినవి. కాబట్టి పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చ, సర్వమయత్వం, సర్వనియంతృత్వం, కారుణ్యం, రూపం, రక్షణ-ఇవన్నీ విష్ణుతత్త్వ ప్రధాన లక్షణాలుగా చెప్పుకోవచ్చు. వీటిని పరిశీలిస్తే విష్ణుతత్త్వాన్ని స్థూలంగా పరిశీలించినట్టవుతుంది. వీటిలో ప్రతి అంశానికి సంబంధించి ఆళ్వార్లు, అన్నమయ్య వెలిబుచ్చిన భావాల్లో సామ్యాలు పరిశీలిద్దాం.

## 4.1 పర

"ఉద్యద్భాను సహస్ర భాస్వర పరవ్యోమాస్పదం నిర్మలజ్ఞానానంద ఘనస్వరూపమమల జ్ఞానాదిభిష్ట ద్గుణైః

జుష్టం సూరి జనాధిపం. ధృకరదాంగాబ్జమ్ సుభూషోజ్వలమ్
శ్రీ భూ సేవ్య మనంత భోగి నిలయం శ్రీవాసుదేవం భజే"14

విష్ణుపరలోకవాస స్థితిని వైష్ణవులు "పర" అనివ్యవహరిస్తారు. విష్ణువు సర్వలోకపాలకుడు. సర్వలోకాలు విష్ణు సామ్రాజ్యమనుకుంటే వైకుంఠంఆతని రాజధాని. విష్ణువక్కడ నివసిస్తూదిక్పాలురు, తక్కిన దేవతల సహాయంతోను స్వీయమహిమతోను, సర్వభువనపాలనం కొన సాగిస్తాడు. సారూప్య, సామీప్య, సాలోక్య గరిమను పొంది నిత్య సూరులతోబాటు, విష్ణుదాసదాసీజనమూ, వికుంఠంలో విహరిస్తారు. వాళ్లందరిచేత సేవింపబడుతూ, వనజ వాసయోగ్య వనమాలాలంకృత వక్షుడై,వానవారివైకుంఠంలోవాసంచేస్తున్నవైనంతెలియజేసేదేరిపర.

### పొయ్‌గై ఆళ్వార్

తొలిఆళ్వార్లలో ప్రథమ గణ్యుడయిన పొయ్‌గై ఆళ్వార్"ముదల్ తిరువందాది" అనే తన ఏకైక గ్రంథంలో ఒక పద్యంలో పరత్వాన్ని

గురించి ప్రస్తావించాడు. "విణ్ణగత్తాయ్"[15] (పరమ పదవాసా) విణ్ణగం అంటే ఆకాశంలోఉన్న ప్రదేశమని అర్థం. వైకుంఠం కూడా ఆకాశంలోనేఉందనిఅభిప్రాయందీన్నే పరమ పదమని కూడా అంటారు. "విణ్ణగత్తాయ్" అని విష్ణువును ఈ ఆళ్వార్ సంభోధించడంవల్ల విష్ణువు వైకుంఠంలో ఉన్నాడనే విషయంతో ఏకీభవిస్తూ పరత్వాన్నంగీక రించినట్టవుతుంది.

పూరదత్తాళ్వార్

పూదత్తాళ్వార్ మూడు పద్యాలలో పరత్వాన్ని సంస్మరించాడు. ఉదాహరణకు "వాన్‌తిగళుం శోదివడివు"[16] (పరమపదంతో నివశించే ప్రకాశిస్తున్న జ్యోతిస్వరూపం గలవాడు).

పేయాళ్వార్

ఈ ఆళ్వార్ నాలుగు పద్యాలలో పరత్వాన్ని పేర్కొని ఉన్నాడు

"వై కుందం
కొండంగురై వార్కు"[17]

(వై కుంఠం వాస స్థానముగాగొని అక్కడ నివసించు వానికి)

తిరుమళిశై ఆళ్వార్

తిరుమళిశై ఆళ్వార్ రచించిన పన్నెండు పద్యాల్లో పరత్వం గోచరిస్తూఉంది. "వై కుందచ్చెల్‌వనార్" [18] (వైకుంఠసంపన్నుడు) వైకుందచ్చెల్వనార్ అనే మాటలో వై కుంఠమనే సంపదను పొందిన వాడనే అర్థం ధ్వనిస్తుంది. సంపదల కధిదేవత లక్ష్మి. ఆమె విష్ణువు అర్ధాంగి అతనివక్షస్థలాన్నే నిత్యనివాసంగాఎన్నుకొన్న అన్నులమిన్న

అలాంటప్పుడు సంపదలన్నీ విష్ణువు నాశ్రయించి ఉండాలికదా. అయినా వైకుంఠ సంపదవాడని ఆళ్వార్ ప్రత్యేకంగా పేర్కొనడం వల్ల వైకుంఠం రాజధానిగా కలవాడనే ధ్వని గోచరిస్తుంది.

తొండరడిప్పొడి ఆళ్వార్

తొండరడిప్పొడి ఆళ్వార్ తనరచనల్లోఎక్కడాపరత్వాన్ని ప్రత్యక్షంగా ప్రతిపాదించినట్టుకానరాదు.ఒకపద్యంలో మాత్రం "అందర్కోన్"[19] అనే ప్రయోగం కనిపిస్తూ ఉంది. "అందర్కోన్" అంటే దేవతల ఏలికఅనిఅర్థం. ఇంద్రాది దిక్పాలురతోబాటు సకల దేవతలు విష్ణుపాల నకు లోబడినవారే. విష్ణువు రాజధాని అయిన వైకుంఠం నుంచి సకల లోకపాలనం సాగిస్తున్నాడు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని అలో చిస్తే తొండరడిప్పొడి ఆళ్వార్ పరత్వాన్ని పరోక్షంగా ప్రతిపాదించి నట్టు తోస్తుంది.

కులశేఖరాళ్వార్

కులశేఖరాళ్వార్ మూడు పద్యాల్లో పరత్వం గురించి పేర్కొన్నాడు.

అనంత! వైకుంఠ! ముకుంద కృష్ణ!
గోవింద దామోదర మాధవేతి,
వక్తుం సమర్థోఽపి నవక్తి కశ్చిత్
అహో! జనానాం వ్యసనాభిముఖ్యమ్"[2]

తిరుమంగై ఆళ్వార్

తిరుమంగై ఆళ్వార్ నలభై అయిదు పద్యాల్లో పరత్వం గురించి

ప్రస్తావించాడు. "కణ్ణార్ విసుంబిడై అమరవాయగరుక్క" 21 (విశాల పరమపదంలోని దేవాధిపుడికి పై తిరుమంగై ఆళ్వార్ ప్రయోగం వల్ల పరమపదం విశాలమైందని,దేవతలకు ఏలికైన మహావిష్ణువు పరమపదంలో నివసిస్తూన్నాడని స్పష్టం చేసినట్టవుతుంది.

తిరుప్పాణాళ్వార్

తిరుప్పాణాళ్వార్ పరత్వంగురించి రెండుపద్యాల్లో ప్రస్తావించాడు తొండరడిప్పొడి ఆళ్వార్‌లాగా ఈయన కూడ పరోక్షంగానే పేర్కొని ఉండటం గమనార్హం. "అండర్ కోన్" (దేవాధిపుడు)

పెరియాళ్వార్

పెరియాళ్వార్ రచించిన అయిదు పద్యాల్లో పరత్వం గోచరిస్తుంది. "అండత్తమరర్గళ్ సూళ్ అత్తాణియుళ్ళంగిరుందాయ్" 23 (దేవగణపరివేష్టితుడై పరమపదంలో ఉండేవాడా)

నమ్మాళ్వార్

పరత్వాన్ని పేర్కొంటూ నమ్మాళ్వార్ రచించిన పద్యాలు యాభై. "వైకున్దమ్ కోయిల్ కొండ కుడకూత్తవమ్మానే" 24 (వైకుంఠాన్ని వాసస్థానంగా గలిగిన (కృష్ణావతారంలో) కుంభక్రీడ సలిపిన ప్రభువా

తమిళంలోకోయిల్ శబ్దంఆలయార్థంలో ప్రయోగింపబడుతుంది ఆలయం గుడిఅనే అర్థంలోనే గాకవాసస్థానమనే అర్థంలోకూడా ప్రయోగింపబడటం గమనించదగి ఉంది.సముద్రాన్ని మకరాలయ మనటం ఈసందర్భంగాస్మృతికి తెచ్చుకోవలసి ఉంది.కాబట్టివైకుందంకోయిల్

కొండ అనేఅసమగ్ర వాక్యానికి వైకుంఠమును కోవెలగా కలిగిన వైకుంఠమును వాసస్థానంగా కలిగినఅని అర్థం చెప్పుకోవచ్చు.

ఆండాళ్.

ఈమె రచనలలో నాలుగు పద్యాల్లో వైకుంఠుని ప్రస్తావన కనిపిస్తుంది. "వైకుందన్"25 (వైకుంఠుడు).

అన్నమయ్య:

ఆళ్వారులలాగే అన్నమయ్య కూడా తన రచనల్లో పలుచోట్ల వైకుంఠుని ప్రస్తావించాడు.

"వైకుంఠమందున్న వజనాభుఁడు"26
"సురలు లేరా మింట సోధించ ఘను డొక్కఁడే"
పరమపద మేలు శ్రీపతియె కాక''27
"అయమేవ వైకుంఠాధీశ్వరస్తు" 28

వైకుంఠుని వైభవోన్నతులకు తలవంచి శ్లాఘించిన ఆళ్వార్లు పదకొండు మంది. అన్నమయ్య వైకుంఠుని పేర్కొని అతని పట్లతమ భక్తిప్రపత్తులను ప్రకటించి పరత్వాన్ని గుర్తించారు. మధురకవి ఆళ్వార్ మాత్రం పరత్వాన్ని గూర్చి ప్రస్తావించలేదు.

4.2 వ్యూహ:

"ఆమోదే భువనే ప్రమోద ఉతసమ్మోదే చ సంకర్షణప్రద్యుమ్నం చ
తథానిరుద్ధమపితాన్ సృష్టి స్థితీ చాప్యయమ్
కుర్వాణామతిముఖ్యషడ్గుణవరైః యుక్తాం స్త్రియుగ్మాత్మకైః
వ్యూహాధిష్ఠిత వాసుదేవ మపితం క్షీరాబ్దినాథం భజే"29

నిరంతరభువనపాలనాదిసమస్త కార్యభారాన్ని వహించి ఉన్న మహా విష్ణువుపాలసముద్రంలోవిశ్రమిస్తాడని వైష్ణవులవిశ్వాసం. ఆదిశేషుడు క్షీరసాగరంలోఒక పానుపయ్యాడని,విష్ణువతని మీదశయనించి యోగ నిద్రలో ఉన్నాడని చెబుతారు.ఈ స్థితినే వ్యూహ అని వైష్ణవులు వ్యవ హరిస్తారు.ప్రతియేడూ ఆషాఢశుద్ధఏకాదశిశయనైకాదశి అనీకార్తీకశుద్ధ ఏకాదశి ఉత్థానైకాదశి అనీ వ్యవహరింపబడుతూ ఉంది. శయనైకాదశి నాడు మహావిష్ణువు పాలకడలిలో శయనించి ఉత్థానైకాదశినాడు నిదు రలేస్తాడని కూడా చెబుతారు. ఈ విషయాన్ని ప్రస్తుతం స్మృతికి తెచ్చుకోవడమావశ్యకం.

పొయ్‌గై ఆళ్వార్

పొయ్‌గై ఆళ్వార్‌పదహారు పద్యాల్లో వ్యూహను ప్రస్తావించాడు "కిడందదువుం నీరోదమా కడలే"30 (విష్ణువు శయనించింది పెనువెల్లు వతో కూడిన క్షీరసముద్రంలోనే.)

పూదత్తాళ్వార్

వ్యూహకు సంబంధించిన ఈ ఆళ్వార్ పద్యాలు ఎనిమిది."పార్ కడలాన్"31 (పాలసముద్రపువాడు) పై మాటతో విషువు క్షీరసాగరంలో శయనించే విషయాన్ని పూదత్తాళ్వార్ వ్యక్తం చేసినట్టు స్పష్టమ వుతూ ఉంది.

పేయాళ్వార్

ఈ ఆళ్వార్ పన్నెండు పద్యల్లో వ్యూహను స్మరించాడు.

"శంగోదప్........పార్ కడలాన్ పాంబణైయిర్ మేలాన్"[32] (శంఖ, తరంగసమన్విత క్షీరసాగరశయనుడు-శేషశాయి.)

తిరుమళిశై ఆళ్వార్

తిరుమళిశై ఆళ్వార్‌ముప్పై నాలుగు పద్యాలలో వ్యూహాను రొక్కన్నాడు.

"పిడత్తవాయొదాయిరం ఇరాయిరఙ్గణ్ వెన్దళల్
విడుత్తు వీళ్ విలాదబోగం మిక్కశోదితొక్కశీర్
తొడుత్తు మేల్ విదానమాయ పౌవనన్నీర రావణై
పడుత్తపాయల్ పళ్ళికొళ్వదు ఎన్కొల్ వేలై వణ్ణనే"[33]

(సాగరవర్ణా!) విషయమున్న వేయివక్త్రాలనుండి,రెండువేల నేత్రాల నుండి నిప్పులు కక్కుతునిరంతర భోగియై జ్యోతిస్స్వరూపుడై సముద్ర జలంలో పానుపైన శేషుని ఫణావళిమీద రాశీభూతసౌందర్యంలో పడు కోవడమేమిటి?)

కులశేఖరాళ్వార్

కులశేఖరాళ్వార్ వ్యూహాను వెల్లడిచేసే రెండు సంస్కృత శ్లోకాలు, రెండు తమిళ పద్యాలు చెప్పాడు.

"క్షీర సాగర తరఙ్గ శీకరాసార
తారకితచారుమూర్తయే!
భోగిభోగ శయనీయశాయినే
మాధవాయ మధువిద్విషేనమః"[34]

### తిరుమంగై ఆళ్వార్

వ్యూహను స్పృశించిన తిరుమంగై ఆళ్వార్ పద్యాలు ఆరవై.

"వెళ్లనీర్ వళ్ళ అడైన్ దవరవడై మేల్
తుళ్ళునీర్ మెళ్లత్తుయిన్ద పెరుమానే" 35

(పాలసముద్రంలోచేరి శేషతల్పంమీద నీటితుంపరలు మేనుతాకుతుండగా నిద్రించిన స్వామి).

### పెరియాళ్వార్

వ్యూహకు సంబంధించి పెరియాళ్వార్ చెప్పిన పాశురాలు పది.
"వెళ్లవెళ్ళత్తిన్మే లారుపాంబై మెత్తైయాగవిరిత్తతన్మేలే……"
కళ్లనిద్దరైకొళ్గిఱ నర్మార్గం కాణలాం కొలెన్నాసైయాల్ 36

రసముద్రంలో శేషుని మృగుల తల్పంగాచేసుకొని నిద్రవటిస్తున్న తీరుచూడాలనే అశతో)

### నమ్మాళ్వార్

మన ఆళ్వారుగా మన్ననకెక్కిన ఈయన వ్యూహను వ్యక్తం చేసే డెబ్బైఅయిదు పద్యాలు వ్రాశాడు.

"ఉఱైవిల్ తడం కడల్ కోళరవేరిత్తన్ కోలచ్చెంతామరైక్కణ్
ఉఱైపవన్పోలవోర్ యోగుపుణర్న్ద మణివణ్ణన్ కణ్ణన్" 37

పరిపూర్ణమైన విశాలక్షీరసాగరంలోచేరి సర్పతల్పం మీదపైచేరి అందమైనతామరవంటి కళ్ళతో నిద్రిస్తున్నట్టునీలమణివంటి ఛాయగలవాడు కృష్ణుడు)

## అండాళ్

వ్యూహను కొనియాడుతూ అండాళ్ వ్రాసిన పద్యాలు అయిదు "వెళ్ళుత్తరవిల్ తుయిలమర్‌న్ద విత్తై"3

(పాలసముద్ర వన్న గెందుని మీద పవళించి నిద్రించిన బీజ ప్రాయుణ్ణి జగత్కారణ భూతుణ్ణి)

## అన్నమయ్య

అన్నమయ్యకూడా తన కీర్తనల్లో వ్యూహను హృద్యంగా కీర్తించాడు. ఏకాంతంగా క్షీరాబ్ధిలో శయనించే మహావిష్ణువు దగ్గరకు ఆయన ఇల్లాం(డతోబాటు బ్రహ్మాదిదేవతలను కూడా పంపి సేవింప జేసి తన సేవాసక్తిని ప్రకటించుకున్నాడు.

> "క్షీరవయోనిధిలోపల శేషుఁడు పర్యంకముగా
> ధారుణియును, సిరియునుఁబాదములొత్తఁగను
> చేరువఁదను బ్రహ్మాదులు సేవింపగ జెలుఁవొందెడి
> నారాయణుఁడితఁడే వున్నత వేంకటవిభుఁడు"39

తొండరడిప్పొడియాళ్వార్, తిరుప్పాణాళ్వార్, మధుర కవి ఆళ్వార్ తప్ప తక్కిన ఆళ్వారులు, అన్నమయ్య విష్ణుదేవుని వ్యూహస్థితిని పేర్కొని ప్రశంసించి పెంపుగాంచినవాళ్లే. తొండరడిప్పొడిఆళ్వార్ శ్రీరంగనాథుని తప్ప ఎవరినీ కొని యాడనని శపథంచేసి తదను గుణంగానే ప్రవర్తించాడు. తిరుప్పాణాళ్వార్ కూడా శ్రీరంగనాథుని సన్నిధిలో నిలబడి, ఆశువుగా "అమలనాదిబిరాన్" అనే లఘు ప్రబంధాన్ని చెప్పాడు. మధురకవి ఆళ్వార్ తన గురువైన

నమ్మాళ్వార్‌నే కొనియాడాడు. అతడే అతని పాలిటి సర్వస్వము అందువల్ల పై ముగ్గురు ఆళ్వార్లకు వ్యూహను సర్శించే అవకాశం లేకపోయి ఉండవచ్చు.

## 4.3 విభవః

"వేదాన్వేషణ మందరాద్రి భరణక్ష్మోద్ధారణ స్వాశ్రిత ప్రహ్లాదావన
భూమి భిక్షణ జగద్వి క్రాంతయో యత్క్రియాః
దుష్టక్షత్ర నిబర్హణం దశముఖద్యున్మూలనం కర్షణం
కాళిందాౄ అతి పావకం సనిధనం యత్క్రీడి తంనమః"40

విష్ణుదేవుని రామకృష్ణాద్యవతార విభవమే విభవస్థితి అని వైష్ణవులు భావిస్తారు. ఈ అవతార సిద్ధాంతం వైష్ణవులలోనే గాక ఇతర మతస్థులలోకూడా సమాదరణీయ స్థానం పొందింది. వివిధ దేవతోపాసన విచ్ఛిన్నకరపోకడలకు దారితీసి, విశ్వశాంతికి భంగంవాటిల్లినప్పుడు పరలోకంలోని పరమపితప్రేరణవల్ల జ్ఞానమే ఏసుక్రీస్తుగా అవతరించిందని క్రైస్తవులు భావిస్తారు. దేవతారాధనావిధానాన్ని సంస్కరించేందుకు నూతన మతధర్మాన్ని ప్రవేశపెట్టేందుకు అల్లా ప్రతినిధిగా మహమ్మద్ ప్రవక్తఆవిర్భవించినట్టు ఇస్లాం మతావలంబకులు చెపుతారు. బ్రాహ్మణాధిక్యం పెరగడం హింసాకాండకు దారితియ్యడం వంటి అవాంఛనీయపరిస్థితులు తలెత్తడంవల్ల, గౌతమ బుద్ధుడు ప్రభవించినట్టు ప్రాజ్ఞుల విశ్వాసం. విష్ణువు వివిధ అవతారాలు ధరించిన విషయం విశ్వవిదితమే.

అవతార శబ్దానికి ఈ విధంగా వ్యుత్పత్తి చెప్పుకోవచ్చు. అవతారఃఅవ-ఉపసర్గ.తౄ.(ప్లవనతరణ)అనేది ధాతువు. అ అనేదికృత్పత్య

యము. ధాతువునకుబుకారాది వృద్ధి వల్ల అర్ ఆదేశమయి అవతార శబ్దమేర్పడుతుంది. అనగా దాటడం దాటించడం అని అవతార శబ్దానికి అర్థం. భగవంతుడు కష్టాల్లో ఉన్నవాళ్ల మధ్యకువచ్చి, వాళ్లను ఉద్ధరించడానికి ప్రయత్నించడం, తాను అ కష్టాలు దాటడమేగాకవాటిలో కూరుకుపోయినఇతరులనుకూడా దాటించడం అవతారంఅనబడుతుంది.

"అవతార" మంటేదిగడం. పైనుండి క్రిందికి రావడం. దేవుడు మనుష్యాదిరూపాములను ధరించడం అవతారమనబడుతుంది. ఊర్ధ్వ లోకంలో ఉన్న భగవంతుడు క్రిందికి వచ్చి ఇక్కడ శోకవ్యాకులమగ్నులై ఉన్న ప్రాణుల దుఃఖాన్ని నిర్మూలించి వాళ్లను ఉద్ధరిస్తాడనీ ఇదియే అవతార ప్రయోజనమనీ, అభిజ్ఞుల అభిప్రాయం, ప్రమాద వశాత్తు బావిలోపడిన శిశువును కాపేడేందుకు తల్లికూడా బావిలో దూకుతుంది. ఇదే విధంగానే భగవంతుడు కూడా భవసాగరమగ్నులైన ప్రాణుల్ని సముద్ధరించేందుకు అవతరిస్తాడని చెపుతారు. ఈవిషయాన్ని ప్రతిబింబించే డాక్టర్ సద్గుణంగారి మాటలిక్కడ సంస్మరించదగ్గవి.

''కిణట్రిల్ వీళుం కుళందై యుడనే తానుంగుదిత్తు అంద మరణఆబత్తై తవిర్క్కి స్ర, అన్బుమిక్క, తాయ్పోల తీవిసై యినాల్, పయ నాగియ, సంసారక్కడలిల్, విళున్దుకిడక్కుం ఉయిర్గళై కాక్క వేండుమెనుత్రిముం, అచ్చంసారక్కడలిల్ వందువిరన్దార్"4।

ఆంధ్ర విజ్ఞాన సర్వస్వంలో అవతార కల్పనకు మూలం గురించి ఈ విధంగా వ్రాయబడి ఉంది. ఒకానొక రాజ్యమందలి యొక గ్రామము లోని ప్రజలకు మృగముల వలన గాని, చోరులవలన గాని, బాధకలిగినప్పుడు రాజు స్వయముగ నచ్చోటికి పోయివారి యాపదను నివారించినట్లు భగవంతుడు లోకోపకారమునకై భౌతిక దేహములను

ధరించునను నమ్మికయే ఈయవతారకల్పనకు మూలము. 43

సర్వశక్తిమంతుడైన విష్ణువు మరి ఏ శక్తి ప్రేరణా లేకనే స్వీయ సంకల్పంతోనే అవతరిస్తాడు. అధర్మం పెరిగినప్పుడు, ధర్మగ్లాని సంభవించినప్పుడు, దుష్టులు ప్రబలి శిష్టులను దుర్భర హింసకు గురిచేసినప్పుడు, విష్ణువవతరిస్తాడు. ఈ విధంగానే పూర్వం అవతరించినట్లు మన పౌరాణిక గాథలు చెపుతాయి.

కం॥ ఎవ్వాడు ధర్మక్షయ మగు
సెవ్వాడు పాపంబు వొడము నీలోకములో
నవ్వాడు విశ్వేశుడు హరి
దవ్వక విభుడయ్యు దమ్ము దాసృజియించున్ 44

శ్రీ మద్భగవద్గీత నాల్గవ అధ్యాయంలో 6, 7, 8 శ్లోకాల్లో కృష్ణుడు తన అవతారాలను గురించి తెలిపిన విషయం పై అభిప్రాయాన్ని బలపరుస్తూ ఉంది.

అజోఽపి సన్నవ్యయాత్మ భూతానా మీశ్వరోఽపిసన్
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మ మాయయా
యథా యథా హి ధర్మస్యగ్లానిర్భవతి భారత
అభ్యుత్థానమ ధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చదుష్కృతామ్
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే
లోకక్షేమార్థమై విష్ణువు ధరించిన అవతారాలు అసంఖ్యాకం.

అయినా వాటిలో ఇరవై ఒక్క అవతారాలు ప్రసిద్ధమైనవి. విష్ణుదేవుని ఈ ఏకవింశత్యవతారాల గురించి భాగవతంలో ప్రస్తావింపబడి

ఉండటం గమనించదగి ఉంది. భాగవతంలో పేర్కొనబడిన విష్ణు దేవుని ఏకవింశత్యవతారాలు.

1. బ్రహ్మ ఋష్యాదులు 2. వరాహము 3. నారదుడు 4. నర నారాయణులు 5. కపిలుడు 6. దత్తాత్రేయుడు 7. యజ్ఞుడు 8. ఉరుక్రముడు 9. పృథుచక్రవర్తి 10. మత్స్యావతారము 11. కూర్మము 12. ధన్వంతరి 13. మోహిని 14. నృహింహ 15. వామన 16. పరశురాముడు 17. వ్యాసుడు 18. రాముడు 19. బలరామ 20. కృష్ణ 21. కల్కి

భగవంతుని ఏక వింశత్యవతారాలు అనే శీర్షిక క్రింద ఇరవై రెండు అవతారాలు చెప్పబడ్డాయి. బుద్ధావతారానికి ఇరవై ఒక్కటి సంఖ్య ఇవ్వబడింది కానీ కల్క్యవతారానికి ఏ సంఖ్యా ఇవ్వబడలేదు. నర నారాయణులలాగే బలరామకృష్ణులు కూడా ఒకే అవతారమని భావించినా గాని, బలరాముణ్ణి అవతారాల జాబితానుంచి తీసివేసినా కాని ఇరవై ఒక్క అవతారాలు సరిపోగలవు.

ఈ ఇరువై ఒక్క అవతారాల్లోనూ పది అవతారాలు చాలా ప్రసిద్ధమైనవి. ముఖ్యమైనవని విజ్ఞులు నిశ్చయిస్తారు.

తిరుమళిశై ఆళ్వారు తిరుచ్చంద విరుత్తం
79 పద్యం దీన్ని ప్రస్తావిస్తుంది.
.............................నమ్మయాళుమ్
పత్తినాయుమ్ ప్రమోదువారాట్రిల్ పిఱక్కవాయ్‌ప్పాల్
ఇత్తిరామపర్కళాయ ముత్తిముట్రిలాగుమే. 48

హితార్థమై దశరూపాలను ధరించిన సమర్థుడైన ఆదివట్ల భక్తిగల వారికి తప్ప మోక్షము సంపూర్ణమగునా?

అన్నమయ్య ఆధ్యాత్మ సంకీర్తనలు 2 - 374లో కూడ ఈ అంశమే కనిపిస్తుంది.

ధారుణ బుద్ధి కలిగి దశవిధ అవతారా 49

విష్ణుదేవుని అవతారాలు పది అనే విషయంలో మాత్రం అందరికీ అంగీకారం కుదిరింది. కానీ అవి ఏవేవి అనే విషయంలో కొంత భిన్నాభిప్రాయం కనిపిస్తూ ఉంది. దశావతారాలకు సంబంధించి ప్రచారంలో ఉన్న ఒక శ్లోకం మూడు పాఠభేదాలతో ఉంది.

"మత్స్యః కూర్మో వరాహశ్చ
నారసింహశ్చ వామనః
రామోరామశ్చ రామశ్చ
బుద్ధః కల్కి రేవచ."

ఈ శ్లోకంలో కృష్ణావతార ప్రసక్తి లేదు. బలరామ ప్రసక్తి ఉంది. కృష్ణుడు పరబ్రహ్మ స్వరూపమనే దివ్యజ్ఞానం కలిగి ఉన్నాడని ఆయనను అవతార పురుషునిగా గాక సాక్షాన్మహావిష్ణువుగా సమర్పించడం సమంజసంగా ఉంటుందని కొందరి అభిప్రాయం. కాబట్టి కృష్ణావతారాన్ని దశావతారాల్లో చేర్చి ఉండకపోవచ్చు. కృష్ణునికి బదులు బలరాముని చేర్చి ఉండవచ్చు. ఈ శ్లోకపాఠానికనుగుణంగానే ఉన్న అన్నమయ్య ఆధ్యాత్మ సంకీర్తన ఒకటి ఇక్కడ పరిశీలించదగి ఉంది.

"ఇందరికి నభయంబు లిచ్చు చేయి
కందువగు మంచి బంగారము చేయి
వెలలేని వేదములు వెదకి తెచ్చిన చేయి
చిలుకు గుబ్బలి కింద చేర్చు చేయి

కలికియగు భూకాంత గౌగిలించిన చేయి
వలనైన కొనగోళ్ల వాడిచేయి.................. (ఇంద)
తనివోక బలిచేత దానమడిగిన చేయి
వొనరంగ భూదాన మొసగు చేయి
మొనసి జలనిధియమ్ము మొనకు దెచ్చిన చేయి
యెనయ నాగేలు ధరియించు చేయి (ఇంద)
పురసతుల మానములు పొల్లసేసిన చేయి
తురగంబు బరపెడి దొడ్డచేయి
తిరువేంకటాచలాధీశుడై మోక్షంబు
తెరువు ప్రాణుల కెల్ల దెలిపెడి చేయి. 50 (ఇంద)
(సం. 1-334)

పాఠాంతర శ్లోకమీవిధంగా ఉంది —

"మత్స్యః కూర్మోవరాహశ్చ
నారసింహశ్చ వామనః
రామోరామశ్చ రామశ్చ
కృష్ణః కల్కి రేవచ"

ఈ అంశాన్నే పెరియాళ్వార్ కూడా బలపరిచాడు.

"తేవుడై యమాన మయామైయాయేనమాయ్ అరియాయ్కురళాయ్
మూవురువిలి రామనాయ్ కణ్ణనాయ్ కర్కియాయ్ ముడిప్పాన్కోయిల్
.............................................................
........................................ పునలరంగమే" 51

బుద్ధుడు గౌతమబుద్ధుడని ఆయన వేదబాహ్యుడు, అవైదికుడు కాబట్టి అవతార పురుషుడుగా అంగీకరించడానికి వీల్లేదని కొందరి అభిప్రాయం.

అందువల్లనే బుద్ధావతారాన్ని అవతారాల జాబితా నుంచి తీసివేసి కృష్ణావతారాన్ని చేర్చి ఉండవచ్చు. రెండవ పాఠాంతర శ్లోకం కూడా ప్రస్తుతం పరిశీలించదగి ఉంది.

"మత్స్యఃకూర్మో వరాహశ్చ
నారసింహశ్చ వామనః
రామోరామశ్చ కృష్ణః
బుద్ధః కల్కి రేవచ"

ఈ శ్లోకానికనుగుణంగా కూడా అన్నమయ్య కీర్తన ఒకటి ఉండటం గమనించదగి ఉంది.

"ఇట్టి ముమ్ము రక్షించుట యేమిదొడ్డ నీకు నేడు
బట్టబాయిటనే నీవు వదిరూపులై తివి
చదువుల చిక్కుదిద్ది చక్కగ జేసితివి
మొదల గుంగినకొండ మోచి యెత్తితి
పొదిగి చేపట్టి తెచ్చి భూమి వుద్ధరించితివి
అదనున బ్రహ్లాదు పట్టె మన్నించితివి
అడుగులు మూటనే యఖిలము గొలచితి
బడిబడినే రాచవగ నీగితి
బెడిదపులంక విభీషణు నేలించితివి
అడరి పాండవుల దిక్కై నిలచితివి
త్రిపుర కాంతలగుట్టు దీర బోధించితివి
పువము గలికి రూపై యున్నాడవు
ఇపుడు శ్రీ వెంకటేశ యేలితివి లోకాలెల్ల........
యెపుడు మామతులకు నిరపై తివి" (2.503)

పై పాఠాంతరాలన్నీ పరిశీలిస్తే దశావతారాల్లో రామావతారం వరకు ఎటువంటి విప్రతిపత్తి కనిపించదు. బలరామ, కృష్ణ, బుద్ధావతారాల్లో మాత్రం అభిప్రాయ భేదాలు గోచరిస్తాయి. వాటి ఔచిత్యానౌచిత్యాలు విశ్లేషించి నిర్ధారించుకోవలసి ఉంది.

దుష్టుల నిగ్రహించేందుకు శిష్టుల ననుగ్రహించేందుకు ధర్మాన్ని పునస్థాపించేందుకు మహా విష్ణువే స్వయంగాగాని, అంశతోగాని అవతరిస్తాడని ప్రతీతి. అయితే బలరాముడు శేషాంశతో విష్ణు తేజంతో కళతో పుట్టినట్టు భాగవతం చెపుతుంది.

"హరి కగ్రజుడై శేషుడు హరికళతో బుట్టు దతిప్రియారంభుండై" 53

"నందగోకులమందు నున్నది గుణగణాఢ్య
దేవకి కడుపున దీపించు శేషాఖ్యమైన నా తేజ మీ వమర బుచ్చి
నేర్పు మెరసి రోహిణీ దేవి కడుపున జొనుపు...." 54

శ్రీ వేంకటేశ్వర సుప్రభాతంలో కూడా "శేషాంశరామ యదునందన కల్కిరూపా" అని ఉంది. ప్రలంబాసుర వధ తప్ప విష్ణు అవతార ప్రయోజనమైన దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ బలరాముడు చేసినందుకు పెద్దగా దాఖలాలు కనిపించడం లేదు. కాబట్టి బలరాముణ్ణి అవతార పురుషునిగా అంగీకరించడం హేతుబద్ధం కాదనిపిస్తుంది.

కృష్ణుడు సాక్షాత్మహావిష్ణు స్వరూపుడని, మహామహిమోపేతంగా అలౌకిక లీలలు అనేకం చేశాడని అతన్ని విష్ణుదేవునిగా గాక విష్ణు అవతారంగా భావించడానికి వీలుకాదని, విజ్ఞులు కొందరు భావిస్తారు. అయితే అది సరికాదనిపిస్తూ ఉంది. మానవాకారంతో మనేవారు మహిమలు చూపకూడదని ఎక్కడా లేదు. పాదస్పర్శతోనే రాతిని నాతిగా మార్చడం, పవ్త తాళభంజనం, సేతు నిర్మాణం మొదలయిన రాముని

చేతలన్నీ మహామహిమోపేతాలు కదా? వీటిని బట్టి రాముణ్ణి కూడా అవతారపురుషుడుగా గాక సాక్షాన్మహావిష్ణువుగా గుర్తించవలసి ఉంటుంది. అయినా మనం రాముణ్ణి అవతార పురుషునిగానే గుర్తిస్తున్నాము

కృష్ణుడు దేవకీ వసుదేవుల పూర్వ జన్మవృత్తాంతం చెప్పాడు. స్వాయంభువమన్వంతరంలో వారు పృశ్ని, సుతపులుగా తపస్సు చేసి విష్ణువు వంటి కొడుకును వరంగా కోరారు. వారికా జన్మంలో పృశ్నిగర్భుడుగాను, మరు జన్మంలో అదితి కశ్యపులైనప్పుడు వామనుడుగాను, దేవకీవసుదేవులుగా జన్మించినప్పుడు కృష్ణుడుగాను తాను పుట్టనున్నట్లు చెప్పాడు. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకొని ఆలోచించినట్లయితే మనుజుడై పుట్టి, మనుజుల మధ్య మసలుతూ మహిమలెన్నో చూపి మహీభారాన్ని మాన్పిన మహా పురుషుడని చెప్పవచ్చు. కాబట్టి కృష్ణుని అవతారపురుషునిగా అంగీకరించి ఆరాధించటంలో ఎటువంటి అనౌచిత్యం లేదని చెప్పడం అతిశయోక్తి కాదు.

కొందరు అనుకునేట్లు దశావతారాల్లో ఉన్న బుద్ధుడు అహైదికుడైన గౌతమబుద్ధుడు కాదు. పురాణ బుద్ధుడు. పురసతుల మానము కొల్లగొన్న బుద్ధుడు అవతారాల జాబితాలో చేర్చదగిన వాడు కాదని కొందరు భావించవచ్చు. అదికూడా సరికాదనిపిస్తుంది. దుష్టులు, లోకోపద్రవకారులు అయిన త్రిపురాసురులను మట్టుబెట్టేందుకు మరో మార్గంలేక విష్ణువు బుద్ధుడై పురసతులమానం కొల్లగొన్నాడు. అవతార ప్రయోజనమైన దుష్టశిక్షణ, శిష్టరక్షణ జరిగింది కాబట్టి బుద్ధుని దశావతారాల జాబితాలో చేర్చుకోవడం సమంజసమే అవుతుంది. దీన్నిబట్టి మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ, వామన, పరశురామ, రామ, కృష్ణ, బుద్ధ, కల్కి దశావతారాలని చెప్పుకోవచ్చు. వీటికి సంబంధించి ఆళ్వార్లు, అన్నమయ్య వ్యక్తం చేసిన అభిప్రాయాలేమిటో పరికిద్దాం.

4.3.1 మత్స్యావతారం :

పూర్వకల్పాంతంలో ద్రవిళ దేశాన్ని సత్యవ్రతుడనే రాజు పాలించేవాడు. ఆయన కొంతకాలానికి రాజ్యభారాన్ని పరిత్యజించి కృతమాలికానది తీరం చేరుకున్నాడు. విష్ణువును గూర్చి తపస్సు చేయసాగాడు. ఒకనాడు నదిలో నిలిచి హరికి సమర్పణంగా జల తర్పణం చేస్తున్న సమయంలో ఒక చేప అతని దోసిట్లోకి వచ్చింది. రాజు దాన్ని నీటిలో వదిలివేశాడు. "ఈ నదిలో పెద్ద చేపలవల్లను జాలర్ల వల్లను ఆపద వస్తుందని భయపడి నీ దోసిట్లోకి వచ్చాను. శరణుజొచ్చిన నన్ను దిగువవిడువడం నీవంటి కారుణికుడికి న్యాయం కాదని" చేప చెప్పింది. చేప మాటల కాశ్చర్యపడి దాన్ని తన కమండలంలో ఉంచుకొని స్వస్థానానికి రాజు తీసుకెళ్ళాడు.

ఆ రాత్రికే అది కమండలం నిండేట్లు పెరిగింది. "ఉండటానికి చోటు చాలడం లేదు మరేదైనా తీసుకురా రాజా" అని మత్స్యం కోరింది. రాజు ఒక కడవ తీసుకవచ్చి అందులో విడిచాడు. చేప ఆ కడవ కూడా నిండేట్లు వ్యాపించింది. మరెక్కడైనా తన్ను వదల మంది. రాజు ఒక చిన్న మడుక్కు తీసుకవెళ్ళి వదిలాడు. మత్స్యం మడుగంతా వ్యాపించి మరోచోటికి తీసుకొని వెళ్ళమని ప్రాధేయ పడింది. రాజు వేరొక పెద్ద జలాశయానికి తీసుకొని వెళ్ళి వదిలాడు. అది ఆ జలాశయం కూడా నిండి "ఉండచోటులేదు నన్నింకెక్కడైనా వదులు" అంది. రాజు దాన్ని మహార్ణవంలో వదిలాడు. "రాజా! భయంతో నేను నిన్నాశ్రయిస్తే నీవు నన్నిలా వదిలేయడం న్యాయం జనమేనా? ఇక్కడ దుష్ట జంతువులనేకం ఉంటాయి కదా! నన్ను కాపాడు" అంది చేప. సత్యవ్రతుడు తెల్లబోయాడు. "నీ తీరు,

నీ మేని పెంపు చేప జాతుల్లో ఎక్కడా చూడము. నీవు సామాన్య మత్స్యానివి మాత్రం కాదు. నీవిష్ణువవని భావిస్తున్నాను. నీవీ మత్స్యాకారమెందుకు ధరించావు? నన్ననుగ్రహించు" అని రాజు ప్రార్థించాడు. విష్ణువు భక్తవత్సలుడై ఇలా అన్నాడు. "నేటి కేడవనాటికి బ్రహ్మకొక పగలు నిండుతుంది. ప్రపంచమంతా ప్రళయవార్థిలో మునిగిపోతుంది. నా అనుమతితో ఒక నావ నిన్ను చేరవస్తుంది. ఓషధులు బీజరాసులు దానిమీద ఉంచి నీవు, సప్తర్షులు దానిలో ప్రళయరాత్రి వేగేవరకు సంచరిస్తారు. దుష్ట జలజంతువులేవి మీకు హాని కలిగించకుండా ముందు వెనుకల ప్రక్కల నేను సంచరిస్తూ వాటిని వధిస్తాను. నా అనుగ్రహంవల్ల కనిపించే పాముతో నా కొమ్ముకు ఆ పడవను కెరటాలవల్ల తలక్రిందులు కాకుండా కట్టివేయి. నన్ను పరబ్రహ్మస్వరూపుడని తెలుసుకో. నిన్ననుగ్రహించాను" అని మత్స్యరూపుడైన మాధవుడు మరుగైపోయాడు.

విష్ణువు చెప్పిన ప్రళయరాత్రి వచ్చింది. ప్రపంచమంతా ప్రళయాబ్ధిలో మునిగిపోయింది. ఒకనావ సత్యవ్రతుని చేరవచ్చింది. ఓషధులు, బీజరాసులు అందులో ఉంచి సప్తర్షి సమేతంగా సత్యవ్రతుడు నావ నెక్కాడు. ఇంతకు ముందు చెప్పినటే విష్ణువు మీనాకృతితో కనిపించాడు. సత్యవ్రతుడు చేదువనే కనిపించిన సర్పంతో చేప కొమ్ముకు ఆ నావను కట్టాడు. విష్ణువును వినుతించాడు. తరుణోపాయం చెప్పుమని ప్రార్థించాడు. విష్ణువతనికి పురాణసంహిత నుపదేశించాడు. తర్వాత సత్యవ్రతుడే వివస్వతుడనే పేరుగల సూర్యునికి శ్రాద్ధదేవుడనే పేరుగల కొడుకుగా పుట్టి వైవస్వత మనువయ్యాడు.

ప్రళయరాత్రి రాగానే బ్రహ్మకు నిదుర వచ్చింది.

అతని నోళ్ళనుండి వేదాలు నిర్గమించాయి. అందుకే వేచి ఉన్నాడేమో హయగ్రీవుడనే రాక్షసుడు వేదాలను తీసుకొని వెళ్లి సముద్రంలో దాక్కున్నాడు. ప్రళయరాత్రి వేకువజాము వచ్చింది. వేదాలు మొర పెడుతున్న శబ్దం వినిపించింది. విష్ణువు తన మత్స్యరూపంతో సాగర గర్భంలో ప్రవేశించి హయగ్రీవుని వధించాడు. వేదాలు తీసుకొని వచ్చి అప్పుడే మేలుకున్న బ్రహ్మకిచ్చి వెళ్ళిపోయాడు.

ఈ అవతారాన్ని ఆళ్వార్లు, అన్నమయ్య కూడా నామమాత్రంగానే స్పృశించారు. కొంతమంది ఆళ్వార్లు అదికూడా చేయలేదు.

తిరుమళిశై ఆళ్వార్

ఈ ఆళ్వార్ రెండు పద్యాల్లో మత్స్యావతారాన్ని పేర్కొన్నాడు.
"అంబులావు మీను మాగి"55 జలంలో విహరించే మత్స్యమై

తిరుమంగై ఆళ్వార్

మత్స్య పుస్తకాలయిన ఈతని పద్యాలు పదమూడు.

"వానోరళవుంముదు మున్నీర్ వళర్న్దకాలం వలియురువిల్
మీనాయ్‌వందు వియందుయ్య క్కొండతందామరైక్కణ్ణన్"56

సముద్రం స్వర్గ పర్యంతం పొంగిన సమయంలో మహాసత్వ మత్స్యంగా వచ్చి ఆశ్చర్యకరంగా రక్షించిన చల్లని తమ్మికంటి

పెరియాళ్వార్

పెరియాళ్వార్ మత్స్యావతారాన్ని గురించి చెప్పిన పద్యాలు నాలుగు

"తేవుడైయమీనమాయ్"57
తేజోమయమత్స్యమై

నమ్మాళ్వార్

మీనమూర్తిని స్మరిస్తూ ఈఆళ్వార్ రచించిన పద్యాలు మూడు.
"మీనాగి"58 మత్స్యమై

అన్నమయ్య :

మత్స్యావతారుని మాహాత్మ్యాన్ని తన పాటలో ఒక మాటలో చెప్పడానికి వీలువడనందువల్ల అన్నమయ్య అల్పవాక్యాలతో అనల్పార్థాన్ని ఆవిష్కరిస్తూ అద్భుతంగా చెప్పాడు. మచ్చుకు మూడు ఈ దిగువ ఇవ్వబడ్డాయి.

"వేడుకనజుగ్ర చెప్పె వేదముగా నీవు దొల్లి
వోడక మీనై కొన్నాళ్ళుండితివంటా
తోడనే సత్పురుషులు తొల్లియందు జెప్పిరదె"59

"వేమగ్రదు జదివెడి విప్రుల వేదము
సోము (మః) క వైరి యశోవిభవం"60

"వేదాలు సత్యమౌటకు విష్ణుడు మత్స్యరూపమై
అదట గ్రదెచ్చి నిలిపె నది సాక్షి"60

మత్స్యావతార వృత్తాంతం చాల చిన్నది. అందువల్ల విష్ణు లీలలనేకం దర్శించేందుకు ఇందులో వీలువడదు. కాబట్టి ఆళ్వార్లు నలుగురు మాత్రమే మత్స్యావతారాన్ని కొనియాడి ఉండవచ్చు.

4.3.2. కూర్మావతారం :

దశావతారాల్లో కూర్మావతారం రెండవది. విష్ణువు దేవహితార్థమీ అవతారం ధరించాడు. అవతార సమయంలో సురాసురులందరికీకూడా సమాదరణీయుడయ్యాడు.

విష్ణులోకపు రాజధాని వికుంఠానికొక విద్యాధరాంగన వెళ్లి విష్ణు పత్నిని వినుతించింది. ప్రసూనపాణి ప్రసన్నురాలై ప్రసూన హారమొకదాన్ని ప్రసాదించింది. ఆమె తిరిగి వస్తూ దారిలో తారసిల్లిన దూర్వాసునికి ఆ హారాన్ని సమర్పించింది. దూర్వాసు దాన్ని తీసుకొని అమరావతికి వెళ్ళాడు. ఐరావతం మీద ఊరేగుతున్న అమరేంద్రుని కర్పించాడు. అతడు మావటివాని ద్వారా ఆ హారాన్ని తీసికొని మత్తగజ కుంభస్థలంమీదఉంచాడు. అది మదించి తొండముతో ఆ మాలను తీసికొని నేలమీద వేసి కాలితో త్రొక్కివేసింది. మహర్షి మండిపడ్డాడు. దేవేంద్రుని చర్య నధిక్షేపించాడు. సంపద్గర్వంతో తన్ను వరాభవించిన దేవతల సంపదలన్నీ కడలిపాలు కాగలవని దేవతలు శత్రుపీడకు గురికాగలరని శాపమిచ్చాడు.

ముని శాపఫలితంగా దేవతలు సంపదలన్నీ కోల్పోయారు. నిర్వీర్యులయ్యారు. రాక్షసులు వారిని సులభంగా జయించారు. స్వర్గాన్ని ఆక్రమించారు. కష్టాలపాలు చేశారు. దేవతలకు దిక్కు తోచలేదు. బ్రహ్మనాశ్రయించారు. అతనికికూడా ఏంచేయాలో పాల్పోలేదు. అందరూ కలిసి మహావిష్ణువును ప్రార్థించారు. విష్ణువు ప్రత్యక్షమయ్యాడు. దేవతల నోదార్చాడు. రాక్షసులతో వైరానికది సమయం కాదన్నాడు. వాళ్ళతో మైత్రి నెరపి వాళ్ళ సహకారంతో క్షీరసాగర మథనం చెయ్యాలన్నాడు. తృణౌషధాలను పాలకడలిలో వేసి మందరపర్వతాన్ని కవ్వంగా, వాసుకిని త్రాడుగా ఉపయోగించి చిలికితే అమృతం లభిస్తుందన్నాడు. వస్తు సంచయం కూడా వస్తుందన్నాడు. క్షీరసాగర మథనంవల్ల దేవతలకు శుభము, రాక్షసులకుహాని కలుగుతాయన్నాడు. రాక్షసులతో సఖ్యం నెరపి సాగరమథనానికి పూనుకొమ్మని ఆదేశించి హరి అంతర్హితుడయ్యాడు.

దేవతలు స్వస్థానాలకొచ్చారు. అమరారి ప్రభుత్వాన్నంగీకరించారు. బలితోను తక్కిన ప్రముఖ దైత్యసంఘంతోను ఇంద్రుడు సఖ్యం నెరపాడు. క్షీరసాగరమథనాన్ని, అమృత సంపాదనాన్ని ప్రతిపాదించాడు. ఆసురులంగీకరించారు. సురాసురులంతా మందరాచలం చేరి అతికష్టంమీద పెకలించి పైకెత్తారు. దాని బరువు భరించలేక కొందరు నలిగి మరణించారు. ఆ పర్వతాన్ని పాలకడలి దగ్గరకు తీసుకరావడం దుస్సాధ్యమనిపించింది. విష్ణువు రాడేం చెప్పుమా! అని వెర్రిమొగాలు వేశారు దేవతలు. విష్ణువు గరూడారూఢుడై వచ్చాడు. పర్వతాన్ని బంతిలాగా అందుకొని, గరుత్మంతుని వీపు మీద పెట్టాడు. అందరూ పాలకడలి చేరుకున్నారు.

వాసుకిని కవ్వపు త్రాడుగా పర్వతానికి చుట్టారు. మొదట దేవతలు వాసుకి తలలను, రాక్షసులు తోకను పట్టుకున్నారు. విష్ణు మాయవల్ల తరువాత పరస్పరం మార్చుకున్నారు. పర్వతాన్ని పాలసముద్రంలో దింపి చిలకడం మొదలుపెట్టారు. కొండ మున్నీటిలో మునిగిపోయింది. సురాసురులాందోళన చెందారు. విష్ణువు కూర్మమై తన వీపుమీద ధరించి పర్వతాన్ని తేల్చాడు. సురాసురులు చిలకడం మళ్ళ ప్రారంభించారు. వాళ్ళకు శక్తి చాల్లేదు. విష్ణువే రాక్షసుల్లో ఒకడుగా దేవతల్లో ఒకడుగా నిలబడి వారికా పనిలో తోడ్పడ్డాడు.

మొదట హాలాహలం ఆవిర్భవించింది. దాని దుస్సహమైన ఖరికి లోకాలన్నీ తల్లడిల్లాయి. అమరులంతా వెళ్ళి అభవు నాశ్రయించారు. హాలాహలం నుంచి తమకు రక్షణ కలిగించుమని ప్రార్థించారు. అంబికా పతి అంగీకరించాడు. పార్వతీసమేతుడై వచ్చాడు. గరళాన్నంతా కడిగా చేసుకొని మ్రింగి కంఠంలో నిలుపుకున్నాడు. అందరూ అతన్ని అభినందించారు.

పాలసముద్రం చిలుకుతుండగా కామధేనువు, ఉచ్చైశ్రవము, ఐరావతము, కల్పవృక్షము, అప్సరోజనము,చంద్రుడు, లక్ష్మి వరుణ ఆవిర్భవించడం జరిగింది. అమృత కలశహస్తుడై ధన్వంతరి వెలువడ్డాడు. రాక్షసులతని చేతి అమృతకలశాన్ని బలవంతంగా లాక్కున్నారు. దేవతలు మహావిష్ణువుకు మొరపెట్టుకున్నారు. మహావిష్ణువు మోహిని రూపం ధరించి రాక్షసులను మోహింపజేశాడు. అమృతాన్ని వంచిపెట్టమని అందరూ కోరారు. సురాసురులను వేరువేరుగా కూర్చుండేట్టు చేసి మొదట అమరులకే అమృతాన్ని పంచాడు. రాక్షసులకమృతం దక్క లేదు. విష్ణువు తిరోహితుడయ్యాడు. లబ్ధకాములై దేవతలు, వ్యర్థకాములై రాక్షసులు నెలవులకు చేరుకున్నారు. ఈ వృత్తాంతాన్ని దృష్టిలో ఉంచుకొని ఆళ్వారులు అన్నమయ్య ఇచ్ఛానుసారంగా ఇందిరేశుణ్ణి కీర్తించారు.

### పొయ్‌గై ఆళ్వార్

తొలి ఆళ్వార్లలో తొలివాడైన ఈయన నాలుగుపద్యాల్లో కూర్మావతార ప్రసక్తి చేశాడు. "కడల్ కడైన్‌దకారోదవణ్ణన్"62(సముద్రాన్ని మథించిన మేఘ సాగరాలవంటి రంగు గలవాడు.)

### పూదత్తాళ్వార్

ఈఆళ్వార్‌కూడా కూర్మావతార ప్రసక్తి చేస్తూ పద్యసంఖ్యలో పొయ్‌గై ఆళ్వార్‌ను అనుసరించాడు. ఈయన మనోనేత్రానికి కొండ కూడా తేజోవంతంగా కనిపించడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

"వలిమిక్క వాళెయిట్రు వాళవుణర్‌మాళ
వలిమిక్క వాళ్‌వరై మత్తాగ వలిమిక్క

వాణాగిం సుట్రిమరుగక్కడల్ కడైన్దాన్"63

(ఖడ్గాలవంటి కోరలుగల ఖడ్గహస్తులు, మహాబలిష్టులు అయిన రాక్షసులు నశించడానికి తేజోమయమైన మహాపర్వతం కవ్వంగా, బలిష్టమూ, తేజోవంతము అయిన సర్పాన్ని వాసుకిని కవ్వపు త్రాడుగా చుట్టి సముద్రాన్ని చిలికినవాడు.)

పేయాళ్వార్

పేయాళ్వార్ కూడా నాలుగు పద్యాల్లోనే క్షీరసాగర మథనుణ్ణి సంస్మరించాడు. అతని క్షీరాబ్ధి మథనవర్ణనం మనోహరంగా ఉంది.

మలైముగడు మేల్వైత్తు వాసుగియై సుట్రి
తలైముగడు తానొరుకై పట్రి అలైముగళ్
టండం పాయ్నీర్ తెరిప్ప అండ్రుకడల్ కడైన్దాన్"64

(పూర్వము శిఖర సమన్వితం (మందర) పర్వతాన్ని తనపై నుంచుకొని వాసుకిని చుట్టి దాని ఒక కొసను ఒక చేతిలో పట్టుకొని అలల జల బిందువులు, అండోపరిభాగంలో పడేట్లుగా సముద్రాన్ని మధించాడు.)

తిరుమళిశై ఆళ్వార్

కూర్మావతారానికి సంబంధించి ఈ ఆళ్వార్ రచించిన పద్యాలు తొమ్మిది కూర్మావతారుని ఘనతను శ్లాఘిస్తూ అతని కన్యని లక్ష్యపెట్టనంటా యాళ్వారు.

"వెళ్లైవళై వెర్పునాట్టి వెళ్ళెయిట్రురా వళాయ్
అళ్ళలొక్కడైన్ దవన్నుం అరువరై క్కోరామైయామ్
ఉళ్లనోయ్ గళ్తీర్మరుందు వానవర్కత్తఎమ్
వళ్లలారై యున్రిని మట్రోర్ దెయ్వనాన్మదిప్పవే"65

(తెల్లని క్షీరసముద్రంలో పర్వతాన్ని (మంధర పర్వతం) నాటి తెల్లని కోరలుగల సర్పాన్ని (వాసుకిని) చుట్టి కెరటాలు ఎగిరేలా మథించినవాడు. ఆ మహాపర్వతానికి ఒక కూర్మమై దేవతలకున్న జబ్బుల్ని పోగొట్టే మందు (అమృతం) ఇచ్చిన మా మహోదారుని తప్ప మరియొక దేవతను నేను లక్ష్యపెట్టను.

## కులశేఖరాళ్వార్

ఈ ఆళ్వార్ ఒక పద్యంలోనే కూర్మమూర్తిని కొనియాడాడు.

"అలైకడలైక్కడైందు అమరర్కముదరుళి చ్చెయ్దవనే"[66] అలలతోకూడిన సముద్రాన్ని మథించి దేవతలకు అమృతాన్ని అనుగ్రహించిన వాడా!

## తిరుమంగై ఆళ్వార్

తిరుమంగై ఆళ్వార్ కూర్మావతారాన్నిగూర్చి చెప్పిన పద్యాలు ముప్పయిమూడు. ఇతడు ఆది కూర్మని మహాబలిష్ఠునిగ అభివర్ణించి అతని రక్షణ తనకు గలదనే ధీమాను వెల్లడించడం ఔచిత్యభరితంగా ఉంది.

"శెరుమిగువాళెయిట్రి అరవొన్ౘ్రుసుట్రితిసైమణ్ణుం విణ్ణుముదనే
వెరువరవెళ్లైవెళ్లముళుదుం కుళంబ, యిమైయోర్గళ్నిన్ఱుకడైయ
వరువరై యొన్ౘ్రునిన్ౘ్రుమందుగిల్పరందుశుళక్కడందుతుయిలుం
అరువరైయన్నతన్మైయడలామైయానదతిరుమాల్నమక్కోరరణే[67]

(ధృఢతరాలు, కాంతి వంతాలు అయిన పళ్ళుగల (కోరలు) పాము నొకదానిని (వాసుకిని) చుట్టి దిక్కులు, ఊర్ధ్వ అధోలోకాలు భీతితో వడకేలా క్షీరసముద్రమంతా కలగేట్లు, దేవతలు నిలిచి మథించగా

మహాపర్వతం ఒకటి వీపంతా వ్యాపించి తిరుగగా ఆ పర్వతం క్రింద ఒక పర్వతం పడి ఉన్నట్లుండిన మహాబలశాలియైన కూర్మమైన స్వామి మనకొక రక్షణ.)

పెరియాళ్వార్

ఈ ఆళ్వార్ ఏడు పద్యాల్లో కూర్మావతారాన్ని స్పృశించాడు.

"అడైన్ దిట్టమరర్గళ్ అళ్‌కడల్‌దన్నై
మిడైందిట్టుమందరం మత్తాగనాట్టి
వడం సుట్రివాసుగి వన్‌కయిరాగ
కడైన్ దిట్ట.... .... ...."68

(సమీపించిన దేవతలకోసం మందర పర్వతం కవ్వంగా వాసుకి త్రాడుగా లోతైన క్షీరాబ్ధి చిలికిన)

"ఆమైయాయ్ మానవనే"69 (కూర్మమైన వాడా!)

ఈ ఆళ్వార్ కూర్మమూర్తిని కొనియాడుతూ పందొమ్మిది పద్యాలు చెప్పాడు.

"ఆమైయాయ్"70 (కూర్మమై)

ఆండాళ్

"కూర్మావతారుని స్మరిస్తూ గోదాదేవి రచించిన పద్యాలు నాలుగు. ఈమె వేంకటేశ్వరునికి మేఘసందేశాన్ని పంపింది. వేంకటాచలంలో విహరించే మేఘాలు వేంకటేశుని మేఘాలుగానే పరిగణించింది. కాబట్టి శంఖాలతోకూడిన సముద్రాన్ని మథించిన వాని చల్లని మేఘములారా! అని వాటిని సంబోధించి సందేశాన్ని వినిపించింది.

"సంగిమా కడల్ కడైన్ దాన్ తణ్ ముగిల్‌కాళ్"71

(శంఖాలతో కూడిన పెద్ద సముద్రాన్ని మథించిన వాని వల్లని మేఘములారా!)

అన్నమయ్య

ఆళ్వారులలాగే అన్నమయ్యకూడా కూర్మావతారాన్ని కొనియాడుతూ అనేక కీర్తనలు రచించాడు. మచ్చుకు మూడు కీర్తనాంశాలు ఈదిగువ నీయబడుతున్నాయి.

"వట్టి యెత్తవలె నంటే బాతాళాన బడ్డ కొండ
తట్టియెత్తి పాలవెల్లి దచ్చవా నీవు"72
"అదిగో పాతాళమందు వెదకితే నాదికూర్మ మీ విష్ణుడు"73
శ్రీమించు నమరుల జీవనమెల్ల
సుధా మథమని సంతత కరుణే"74

తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్ మినహా ఆళ్వార్లలందరూ కూర్మావతారుని కొనియాడిన వారే. అన్నమయ్య కూడా వారి ననుసరించి తాదృశంగానే తన అనుభూతిని ప్రకటించాడు.

4.3.3. వరహావతారం :

ఈ కథను రెండంశాలుగా చెబుతారు. ఒకటి వరాహావిర్భావ వృత్తాంతం. రెండవది వరాహమూర్తి హిరణ్యాక్షుని వధించిన వృత్తాంతం.

స్వాయంభు మనువు బ్రహ్మను సమీపించి తన కర్తవ్యమేమిటని అడిగాడు. ప్రజాపాలనం చేస్తూ యజ్ఞాలాచరించుమని బ్రహ్మ సెల విచ్చాడు. భూమి జలాంతర్గతమై రసాతలంలో పడి ఉన్నందువల్ల, తనకు, తన కుమారులకు ఉండటానికి చోటు లేదని భూమిని సముద్ధరించే

ఉపాయమాలోచించుమని మనువు బ్రహ్మను కోరాడు. బ్రహ్మకేమీ తోచలేదు. కార్యాకార్యఘటనా సమర్థుడైన విష్ణువే శరణ్యమనిపించింది. ఏకాగ్రచిత్తంతో అతన్ని ధ్యానించాడు.

బ్రహ్మదేవుని ముక్కు రంధ్రంనుంచి అంగుష్టమాత్రదేహంతో యజ్ఞవరాహమూర్తి వెలువడ్డాడు. అందరూ ఆశ్చర్యంతో చూస్తుండగా ఏనుగంతయ్యాడు. తన ఇబ్బందిని తీర్చడానికి వచ్చిన విష్ణువే యితడని బ్రహ్మ తలపోశాడు. యజ్ఞవరాహరూపంలో ఉన్న విష్ణువు సాగరంలో ప్రవేశించాడు.

రసాతలాంతర్గతమైన భూమిని చూశాడు. అక్కడున్న రాక్షసుడు యజ్ఞవరాహమూర్తితో తలపడ్డాడు. విష్ణువతన్ని సునాయాసంగా వధించాడు. భూమిని తన కోరకంటించుకొని పైకి తీసుకవచ్చాడు. బ్రహ్మాదులు అతన్ని వినుతించారు. భూమిని నీటిపై నిలిపి యజ్ఞ వరాహరూపం ధరించినే విష్ణువు అంతర్హితుడయ్యాడు.

మరో కథాంశమిలా ఉంది. దితి కశ్యపులకు హిరణ్యకశిప హిరణ్యాక్షులు పుట్టారు. హిరణ్యకశిపుడు లోకభీకర పరాక్రమంతో దిక్పాలురను జయించి విశ్వపాలనం సాగించాడు. హిరణ్యాక్షుడు తన బలపరాక్రమాలకు తగిన వీరునితో పోరాలని విశ్వమంతా తిరిగాడు. ప్రతివీరుడు కనిపించలేదు. సముద్రంలో ప్రవేశించాడు. వరుణ నగరంలో వరుణ్ణి చూశాడు. యుద్ధానికి రమ్మనాడు. వరుణుడు తన బలాన్ని శత్రుబలాన్ని బేరీజు వేసుకున్నాడు. హిరణ్యాక్షునితో పోరుకు సమయం కాదనుకున్నాడు. అతనితో యుద్ధం చేసేందుకు తగినవాడు విష్ణువే అన్నాడు. హిరణ్యాక్షుణ్ణి విష్ణువు మీదికి పురి కొల్పాడు.

హిరణ్యాక్షుడు మహోగ్రుడయ్యాడు. వైకుంఠాభిముఖుడై వెళ్ల సాగాడు. దారిలో నారదుడు కనిపించాడు. "ఎక్కడికి వెళ్తున్నావని" హిరణ్యాక్షుణ్ణి ప్రశ్నించాడు. "వైకుంఠునితో యుద్ధానికని" అతడు ప్రత్యుత్తరమిచ్చాడు. "వైకుంఠుడు వైకుంఠములో లేడు రసాతలాంతర్గమైన భూమినుద్ధరించేందుకు అక్కడికి వెళ్ళాడు. నువ్వక్కడికి వెళ్ళగలిగితే, వెన్నునితో యుద్ధం చెయ్యొచ్చు వెళ్ళ" మన్నాడు నారదుడు.

హిరణ్యాక్షుడు హుటాహుటి రసాతలానికి వెళ్ళాడు. యజ్ఞవరాహ మూర్తిని చూశాడు. తన అధీనంలో ఉన్న భూమిని వెళ్ళకూడదన్నాడు హిరణ్యాక్ష వరాహమూర్తులు సవాళ్ళు, ఎదురు సవాళ్ళు చేసుకున్నారు. విష్ణువు తన శక్తితో భూమిని నీటిమీద నిలిపాడు. వాళ్ళిద్దరికీ భీకర సంగ్రామం మొదలైంది. దాన్ని చూసేందుకు దేవమునిగణపరివృతుడై బ్రహ్మ అక్కడికి వచ్చాడు.రాక్షసుని వధించక ఉపేక్షించడం మంచిదికాదన్నాడు. వధించవలసిన సమయమదే నన్నాడు. హిరణ్య కాలం వస్తే అతన్ని జయించడం కష్టమన్నాడు రాక్షసుడు తన మాయతో మేఘాలు సృష్టించాడు. రక్తమాంసాలు కురిపించాడు. భూత పిశాచగణాన్ని సృజించాడు. విష్ణువు చక్రంతో రాక్షస సృష్టిని నిర్మూలించాడు.

పోరు కొనసాగింది. హిరణ్యాక్షుని ఆయుధాలన్నీ వ్యర్థమయ్యాయి సురారి, దనుజారి మల్లయుద్ధం సాగించారు. తుదకు తనకు లోబడిన హిరణ్యాక్షుణ్ణి వరాహమూర్తి వధించాడు. బ్రహ్మాదులు వినుతిస్తుండగ తిరోహితుడయ్యాడు.

ఈ యితివృత్తాన్నంతా కీర్తించకపోయినా దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆళ్వార్లు, అన్నమయ్య రచనలు సాగించారనిపిస్తుంది.

### పొయ్‌గై ఆళ్వార్

ఈ ఆళ్వార్ పదకొండు పద్యాల్లో వరాహమూర్తిని స్మరించాడు.

"........కేళలాయ్ భూమి
యిడన్ దానై........"75
(వరాహమై భూమిని గుచ్చి ఎత్తి ఉద్ధరించిన వాడు)

### పూదత్తాళ్వార్

ఈయన వరాహమూర్తిని కొనియాడుతూ మూడు పద్యాలే వ్రాశాడు. స్వామి వరాహరూపంలోనూ అతనికి అందమే గోచరించింది.

"వరాగత్తణి యురువన్"76 (అందమైన వరాహరూపుడు)

### పేయాళ్వార్

వరాహస్వామినిగూర్చి పేయాళ్వార్ రెండుపద్యాలుమాత్రమేచెప్పాడు వేంకటాద్రి విష్ణు నిలయం. విష్ణువు వరాహవతారుడు. కాబట్టి వేంకటాచలము వరాహునికొండ అని పేర్కొన్నాడు. ఇదిగాక వేంకట గిరిలో శ్రీనివాసునికంటే ముందుగ ఆదివరాహస్వామి నివాసమేర్పరచు కున్నాడని శ్రీనివాసునికూడా కొంత స్థలమతనే ఇచ్చాడని పెద్దలు చెబుతారు. ఈసంగతులన్నీ దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే పేయాళ్వార్ రచనలోని ఔచిత్యం బోధపడుతుంది.

"వేంగడమే మేలొరునాళ్
మణ్కోట్టు కొండాన్ మలై"77

(వేంకటాచలమే పూర్వమొకప్పుడు భూమిని కోరపంటితో పొడిచి ఎత్తుకొని వచ్చినవాని పర్వతం.)

### తిరుమళిశై ఆళ్వార్

వరాహమూర్తిని సంస్మరిస్తూ ఈ ఆళ్వార్ వ్రాసిన పద్యాలు ఏడు. వామనుడు మహీమండలాన్నంతా వద్దైకాక్రాంతం చేసుకొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ పూర్వం వరాహావతారం ధరించినప్పుడా భూమిని, దంష్ట్రాగ్రంమీద నిలిపిన సంగతి గుర్తు చేసుకొని, దానితో పోలిస్తే ఇది ఒకలెక్కకాదని ధ్వనించేటట్టు మహాద్భుతంగా ఒక పద్యం రచించాడు.

"తానొరువనాగి ద్ధరణి యిడన్డెడుత్తు
ఏనొరువనాయెయిట్రిల్ తాంగియదుం యానొరువన్
ఇన్రావరిగిన్ ఱేనల్లేన్ ఇరునిలత్తైచెన్
ఱాజడిపడుత్తశేయ్"78

(తానొక్కడే వెళ్ళి ఆచ్చట విశాల భూభాగాన్ని పాదాక్రాంతం చేసుకొన్న బాలకుడు వరాహమై భూమిని గ్రుచ్చి ఎత్తి కోరపంటి మీద ధరించిన విషయాన్ని తెలుసుకొన్నది నేనొకడు మాత్రంకాదు. అందరూ పూర్వకాలమునుండి ఎరుగుదురని తాత్పర్యము.)

### కులశేఖరాళ్వార్

ఈయన వ్రాసిన ఒక పాశురంలో మాత్రమే వరాహావతార ప్రసక్తి కనిపిస్తుంది.

"ఎనమాయ్ నిలంకిండదుం"79 (వరాహమై భూమిని గ్రుచ్చిఎత్తింది)

### తిరుమంగై ఆళ్వార్

వరాహప్రసక్తి గర్భితంగా తిరుమంగై ఆళ్వార్ ముప్పైయైదు పాశురాలు రచించాడు.

"...నెడు విసుంబణవుం
వ్రనియాయ్రస్తుపారగంకింఢ పాళియా వాళియానేరుళే"80

(పూర్వం విశాల గగనాన్ని తాకే వరాహమై భూమండలాన్ని గుల్చిన (ఎత్తి ఉద్ధరించిన) ఉద్ధతుడు చక్రపాణి.)

## పెరియాళ్వార్

పెరియాళ్వారుగా ప్రసిద్ధి పొందిన విష్ణుచిత్తుడు రచించిన పద్యాల్లో తొమ్మిదింటిలో మాత్రమే వరాహ ప్రశంస ఉంది. ఆదివరాహ మూర్తినికూడా అడవిలో మేపిన ఈ ఆళ్వార్ శేముషి అసాధారణం.

"వానత్తెళుంద మళై ముగిల్పోల్ ఎంగుం
కానత్తు మేయ్‌న్దు కళిత్తు విళైయాడి
ఏవత్తురువాయ్ ఇడన్థవిమ్మణ్ణినై
తాన్ వైత్తానా లింద్రుడునాట్టుం దరణి యిడన్దానాన్దుమ్"81

(ఆకాశంలో లేచిన వర్ష మేఘాల్లా నల్లని వరాహమై అడవులలో మేసి సంతోషంతో క్రీడించి గుచ్చి ఎత్తిన ఈ భూమిని యథాస్థానంలో ఉంచిన వానిచేత ఈరోజు పరిపూర్ణమగుగాక.)

## నమ్మాళ్వార్

శఠారి ముప్పైమూడు పద్యాల్లో వరాహావతార ప్రశంసచేశాడు. ప్రళయార్ణవంలో రసాతలాంతర్గతమై యున్న భూమిని విష్ణువు వరాహమై సముద్ధరించిన విషయాన్ని స్పష్టం చేస్తూ రచించిన ఈయన పద్యం హృద్యంగా ఉంది.

"శూషల్గళ్ శిన్దిక్కిల్ మాయన్ కళలన్దిచ్చూళ్ వరో
ఆళప్ పెరుంబునల్ తన్నుళళున్ దియ జ్ఞాలత్తై
తాళప్పడామల్ తన్ పాలొరు కోట్టిడైత్తాన్ కొండ
కేళల్ తిరుపుడు వాయిట్ట్రిక్కట్టు ముణర్న్దుమే"82

(ప్రళయ జలంలో బాగా కూరుకపోయిన భూమిని మరీ లోతుకు పోనీయకుండా తన శరీరంలో ఏకదేశమైన, దంష్ట్రిమధ్యలో గైకొన్న వరాహరూపుడైనది విని గ్రహించి (జనులు) వెరవు ఆలోచించినట్లైతే (శ్రీ) మాయావిపదీతరాం నాశ్రయిస్తారా? ఆశ్రయించరని తాత్పర్యం

ఈ పద్యంలో కొంత దూరాన్వయం కనిపిస్తూ ఉంది. విష్ణువు వరాహరూపుడై చేసిన చేష్టలు విని గ్రహించిన వారు అతన్ని తప్ప అన్యుల నాశ్రయించరని అభిప్రాయం.

### ఆండాళ్

వరాహరూపుడ్ని మదిలో ఉంచుకొని ఈమె చెప్పిన పద్యం ఒకటే. అందులో ఈమె వరాహదేహపు హేయత్వాన్ని స్మరించి లోకోద్ధరణ కోసం భగవంతుడు అలాంటి దేహాన్ని కూడా ధరిస్తాడని ధ్వని ప్రకటించింది.

"పాశితూర్త్తు క్కిడైంద పార్ముగద్కు పండొరు నాళ్
మాశుడంబిల్ నీర్ వారా మానమిల్లా ప్పన్రియాయ్
తేశుడైయ దేవర్"[83]

(పూర్వమొకనాడు పాచిపట్టి ప్రళయజలంలో మునిగిపడి ఉన్న భూమాతకోసం మురికితోకూడిన దేహంనుండి నీరు ప్రవహిస్తుండగా, మానంలేని వరాహమైన తేజస్వియైన దేవుడు.)

### అన్నమయ్య

అన్నమయ్య పలు కీర్తనల్లో వరాహ ప్రశంస చేసి ఉన్నాడు. వరాహావతార ప్రయోజనాలైన హిరణ్యాక్ష వధ,మహీతల పునస్థాపనం సంగ్రహంగా వెల్లడిస్తూ రచించిన ఈ కీర్తనాంశం మధుర భావ భరితం.

"చలమున హిరణ్యాక్షాది యిటు భూ
వలయము నిలిపిన వరాహమా"84

ఈ అవతారాన్ని కూడా తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుప్పా ణాళ్వార్ మధురకవి ఆళ్వార్ స్మరించినట్టు తెలియడంలేదు. మిగిలిన ఆళ్వార్లు, అన్నమయ్య నోరారా కీర్తించి హేయమైన వరాహరూపం లోనూ, విష్ణువు ఆరాధనీయుడై అలరారిన విషయం అంగీకరించారు.

4.3.4 నరసింహావతారం :

దితి కశ్యపులకు హిరణ్యకశిప, హిరణ్యాక్షులు పుట్టారు. హిర ణ్యాక్షుడు యజ్ఞవరాహ రూపం ధరించిన విష్ణువుచేత మరణించాడు. తమ్ముని మరణవార్త హిరణ్యకశిపునికి దురంతసంతాపం కలిగించింది. హంతకుడైన హరిని హతమార్చాలనుకున్నాడు. అతనిలో ప్రతీకార వాంఛ ప్రజ్వరిల్లింది.

రాక్షస వీరులందరిని సమావేశపరిచాడు. తమ అందరికీ ప్రాణ సమానుడైన హిరణ్యాక్షుణ్ణి హరి వధించాడని, అతనిమీద ప్రతీకారం తీర్చుకోవాలని చెప్పాడు. తనలాగే వాళ్ళుకూడా ఆత్మీయుడైన హిరణ్యాక్షుని దుర్మరణానికి విచారిస్తున్నారు. కాబట్టి హరిమీద పగ తీర్చుకోగలరన్నాడు. యజ్ఞాలు, వేదాలు, బ్రాహ్మణులు, ఋషులు పశువులు, ధర్మము, ణ్యకర్మాలు, పుసజ్జనులు విష్ణువుకు స్థానాలు కాబట్టి వాటికి హాని కలిగించవలసిందిగా ఆదేశించాడు. వెంటనే హిరణ్య కశిపుని ఆజ్ఞ అమలు జరిగింది.

హిరణ్యకశిపుడు తమ్ముని సతీసుతులను, తల్లిని ఓదార్చాడు. గొప్ప బలాన్ని శత్రు విజయాన్ని అమరత్వాన్ని పొందడంకోసం

బ్రహ్మను గురించి తపస్సు చెయ్యాలని సంకల్పించాడు. మందర పర్వతంమీద నూరు దివ్య సంవత్సరాలు కఠోర తపస్సు కొనసాగించాడు. అతని తపోగ్ని లోకాలను దహించసాగింది. ఇంద్రాదిదేవతల కేమీ పాలుపోలేదు. బ్రహ్మను చేరుకుని పరిస్థితి వివరించారు. క్రూర స్వభావంగల హిరణ్యకశిపుడు చేస్తున్న ఘోర తపస్సువల్ల ఎటువంటి ఆపద వాటిల్లుతుందో అన్న తమ భయాన్ని వెల్లడించారు. దీనికి ప్రతిక్రియను ఆలోచించుమని ప్రార్థించారు. బ్రహ్మ హిరణ్యకశిపుని దగ్గరకు వచ్చాడు.అతని తపోదీక్షను ప్రశంసించాడు. హిరణ్యకశిపుడు తపస్సు చాలించి ఆయనకు ప్రణమిల్లాడు. నర, సుర, యక్ష, రాక్షస సిద్ధ, సాధ్య, మృగ, పక్ష్యాదులవల్లను, భూమి మీదను, ఆకాశం లోను, పగటిలోను, రాత్రిలోను, వెలుపల, లోపల, ఆయుధాలతోను చావులేని వరాన్ని కోరాడు. బ్రహ్మ అనుగ్రహించి అంతర్హితు డయ్యాడు.

హిరణ్యకశిపుడు వరగర్వంతోను, బలగర్వంతోను విర్రవీగాడు. స్వర్గాన్ని ఆక్రమించాడు. దిక్పాలక స్థానాలను హస్తగతం చేసుకున్నాడు. త్రిలోకాధిపత్యాన్ని నెరపసాగాడు. సజ్జనులను, సుర, భూసురులను, తాపసులను హింసించడం మొదలుపెట్టాడు. క్రతువులను, పుణ్యకర్మలను చెరిచాడు. అతని బాధ దుర్భరమైపోయింది. అమరులంతా అమరేంద్రుణ్ణి, అమరజ్యేష్ఠుణ్ణి ముందుంచుకొని విష్ణువునాశ్రయించారు. అతడు వారికి ప్రసన్నుడయ్యాడు. రాక్షసుని కృత్యాలు తనకు తెలుసునన్నాడు. అతన్ని వధించేందుకు కాలము అది కాదన్నాడు. అతని సజ్జనహింస పరాకాష్ఠ నందుకొన్నప్పుడు తన భక్తులను హింసించినప్పుడు స్వయంగా తానే వధిస్తానన్నాడు.

ప్రహ్లాదుని కారణంగా హిరణ్యకశిప వధ జరుగుతుందన్నాడు. నిశ్చింతగా వెళ్లమని వారిని ఊరడించి విష్ణువు అంతర్హితుడయ్యాడు. హిరణ్యకశిపుడు మరణిస్తాడనే ధీమాతో దేవతలు స్వస్థానాలు చేరుకున్నారు

హిరణ్యకశిపుని నలుగురు కుమారులలో ప్రహ్లాదుడొకడు. అతడు హరి భక్తిపరాయణుడు. సద్గుణ సంపన్నుడు. హిరణ్యకశిపుడు విష్ణుధ్యాసైకచిత్తుడైన ప్రహ్లాదుణి విద్యాశూన్యునిగా భావించాడు. చండామార్కుల రావించాడు. విద్యాభ్యాసానికి ప్రహ్లాదున్ని వారి కప్పగించాడు. గురువు చెప్పినవన్నీ యధాతథంగా నేర్చుకున్నాడు ప్రహ్లాదుడు. విద్యాపూర్ణుడయ్యాడు. అతన్ని గురువులు తండ్రిదగ్గర తీసుకొచ్చారు. తండ్రి అతని విద్యను పరీక్షించేందుకు ఒక ప్రశ్న వేశాడు. ప్రహ్లాదుడు ప్రత్యుత్తరంగా హరిగుణాలాపనం చేశాడు. గురువు లతనిని కోపించి, సుశిక్షితుణ్ణి చేసి తీసుకవస్తామని వెంటబెట్టుకొని వెళ్ళారు, త్రివర్గవిద్యలనుపదేశించి తిరిగి తీసుకవచ్చారు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదున్ని తన తొడమీద కూర్చొబెట్టుకున్నాడు. శాస్త్రసారపద్యతాత్పర్యాలు చెప్పమన్నాడు. ప్రహ్లాదుడు వైష్ణవాధిక్యత వెల్లడించే పద్యం చెప్పాడు. హిరణ్యకశిపుడు కుమారుణ్ణి కోపించాడు. రాక్షసవీరులను పురమాయించి చంపించడానికి ప్రయత్నించాడు. వారి ఆయుధాలన్నీ నిష్ప్రయోజనాలయ్యాయి ప్రహ్లాదుడు యధాపూర్వంగానే చెక్కుచెదరకుండా నిలబడ్డాడు.

హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని పలు శిక్షలకు గురిచేశాడు. ఏనుగుల క్రింద తొక్కించాడు. దావానలంలో త్రోయించాడు. పర్వతాలమీది నుండి క్రిందికి త్రోయించాడు. సముద్రంలో ముంచించాడు. సర్పాల చేత కరిపించాడు. విషం తినిపించాడు. అయినా ప్రహ్లాదునిలోమార్పు

లేదు. హిరణ్యకశిపుడతని ప్రభావానికి ఆశ్చర్యపడ్డాడు. అతనితో వైరం తనకు హాని కలిగిస్తుందేమోనని భయపడ్డాడు. విషణ్ణవదను డయ్యాడు. చండామార్కులు అతనిని ఓదార్చారు. పరిపక్వవయస్కు డైతే వివేకవంతుడై విష్ణువును విస్మరిస్తాడు అన్నారు. రాక్షసరాజు అనుమతితో ప్రహ్లాదునికి గృహస్థవిద్యలు నేర్పించేందుకు తమతో తీసుకవెళ్ళారు.

చండామార్కులు ప్రహ్లాదునికి త్రివర్గాలకు సంబంధించినవిద్యలే బోధించడం మొదలుపెట్టారు. అయితే ప్రహ్లాదునికది ఒంటబట్టలేదు. అతని మనస్సుఅపవర్గాభిముఖమయ్యింది. చండామార్కులులేనప్పుడు తోటి విద్యార్థులను గుమిగూర్చుకొని విష్ణుభక్తిని, జ్ఞానమార్గాన్ని ప్రబోధించడం ప్రారంభించాడు. చండామార్కులు మండిపడ్డారు ప్రహ్లాదుని హిరణ్యకశిపున కప్పగించి అతని ప్రవర్తన తెలియజేశారు. హిరణ్యకశిపుడు క్రోధోద్దీపితుడయ్యాడు. "సకల జగాలు నా ఆజ్ఞకు లోబడి ఉండగా నీవు మాత్రం లోబడవేమని" ప్రశ్నించాడు. విష్ణువే తన బలమన్నాడు ప్రహ్లాదుడు. "ఎన్ని లోకాలు గాలించినా నాకు కనిపించలేదు. ఎక్కడున్నాడు చెప్పు" మన్నాడు కనకకశిపుడు. "హరి సర్వవ్యాపకుడు. ఇందుగల డందులేడని సందేహము వలదు" అని సవినయంగా సమాధానం చెప్పాడు ప్రహ్లాదుడు. "విష్ణువే స్థంభంలో లేకుంటే నిన్ను వధిస్తాను" అని చెప్తూ చేరువనే ఉన్న స్థంభాన్ని అర చేతితో గట్టిగా చరిచాడు రాక్షసరాజు.

స్థంభంనుంచి నరసింహుడు ఆవిర్భవించాడు. హిరణ్యకశిపునిలో జంకు తలెత్తింది. అయినా కప్పిపుచ్చుకొని నరహరితో తలపడ్డాడు. నరసింహుడతనిని పట్టుకొని ద్వారం దగ్గరికి తీసుకవెళ్ళాడు.

సాయంకాలం వడి కడవలో కాళ్ళమీద వేసుకొని తన గోళ్ళతో చీల్చి చంపాడు. అతని ప్రేవులు జంధ్యాలుగా వేసుకున్నాడు. భీకరాకారంతో వెళ్ళి సింహాసనం మీద కూర్చున్నాడు. బ్రహ్మాది దేవతలంతా అక్కడికి వచ్చారు. అతని ఆకారం చూడలనుకున్నా ఎవరూ నర సింహుని సమీపించలేకపోయారు. లక్ష్మిని వెళ్ళమన్నారు. ఆమె వెళ్ళడానికి ఉద్యమించి అతని ఆకారం చూసి అక్కడే ఆగిపోయింది. బ్రహ్మ ప్రహ్లాదుని ప్రేరేపించాడు. అతడు నరసింహుడ్ని సమీ పించాడు. సాష్టాంగ ప్రణామం చేశాడు. నరసింహుడు ప్రసన్ను డయ్యాడు. తనచేతిని అతని తలమీద ఉంచి ఆశీర్వదించాడు. ఏదైనా వరం కోరుకోమన్నాడు. ప్రహ్లాదుడు మోక్షాన్నే కోరుకున్నాడు. "కొంతకాలం దానవరాజ్యాన్ని పాలించి తన్ను చేరుకోగలవని" విష్ణు వతనికి చెప్పాడు. ప్రహ్లాదుడు తన తండ్రి పాపం పోగొట్టుమని ప్రార్థించాడు. విష్ణువు ఇరవై ఒక్క తరాలవారి పాపం నశిస్తుం దన్నాడు. ప్రహ్లాదుడు నరసింహుని ఆదేశానుసారం హిరణ్యకశిపునికి ఉత్తరక్రియలు ఆచరించాడు. విష్ణువు ప్రహ్లాదుని ఆశీర్వదించి అదృశ్యు డయ్యాడు. బ్రహ్మ ప్రహ్లాదుని దానవరాజ్యానికి పట్టాభిషిక్తుని చేసి పవరివారంగా నిష్క్రమించాడు.

## పొయ్‌గై ఆళ్వార్

ఈ ఆళ్వార్ నరసింహుని కొనియాడుతూ పన్నెండు పద్యాలు చెప్పాడు. నరసింహుడు హిరణ్యకశిపుని శరీరాన్ని గోళ్ళతో చీల్చి చంపాడు. ఆ సమయంలో అతనికి శంఖచక్రాయుధాల అవసరంలేదు. అయినా విష్ణువుకు నరసింహునికి అభేదాన్ని పాటించిన ఆళ్వార్ నరసింహుని చేతులకుకూడా శంఖచక్రాలందించి, విష్ణువే నరసింహు డనే భావాన్ని ధ్వనింప చేసినట్టు తోస్తుంది.

"పురియొరు కైవణ్టి యోర్ శూవ్మాళి యేంది
అరియురువు మాళురువుమాగి యెరియురువ
వణ్ణత్తాన్ మార్బిడన్ద మాలడియై యల్లాల్ మట్రు
ఎణ్ణత్తానామోవియై"85

(శంఖచక్రహస్తుడై నరసింహుడై, అగ్నివర్ణుని (హిరణ్యకశిపుని) వక్షాన్ని చీల్చిన విష్ణుదేవుని పాదాలుతప్ప తక్కినవాటిని క్షణకాలమైనా చింతింపవగునా?)

## పూదత్తాళ్వార్

పూదత్తాళ్వార్ నాలుగు పాశురాల్లో నరసింహుని ఔన్నత్యం కీర్తించాడు. హిరణ్యకశిపుని దైవధిక్కారానికి అతడు పొందిన వరాలు, దోర్బలము కారణమని ఈ ఆళ్వార్ భావించాడు. నరసింహుని పద యుగళమే ప్రపంచానికమృతమని ఈయన అనటంలో ఎంతో ఔచిత్యముంది.

"వరం కరుదిత్తన్నై వణంగాద వన్నై
ఉరం కరుది మూర్గత్తవనై నరం కలంద
సింగమాయ్క్కీండ, తిరువవనడియిణై యే
అంగణ్మాజ్ఞాలత్తముదు"86

(తాను పొందిన వరాలను భావించి తనకు (విష్ణువుకు) లోబడని (హిరణ్యకశిపుని) మనోదార్ఢ్యమును, భౌతికబలాన్ని దృష్టిలో ఉంచు కొని మూర్ఖుని (హిరణ్యకశిపుని) నరసింహుడై చీల్చిన సుందరుని పాదయుగళమే అందమైన భూమండలాని కంతటికి అమృత ప్రాయమైంది.

## పేయాళ్వార్

ఈయన కూడ నాలుగు పద్యాల్లోనే నరసింహ ప్రశంస చేశాడు. ఈ ఆళ్వార్ నరసింహావతార ప్రయోజనాలైన హిరణ్యకశిప వధ, ప్రహ్లాద పాలన అంశాలు ఒక పద్యంలో సంక్షిప్తంగా నిక్షేపించి చెప్పడం హృద్యంగా ఉంది,

"అంగర్క్కదరింది అందిప్పొళు దత్తు
మంగ విరణియనదాగత్తై పొంగి
అరియురువ మాయ్ ప్పిళన్దవం మ్మానవనే"87

(బాలుడికి (ప్రహ్లాదునికి) దుఃఖం లేకుండేట్లుగా సాయంకాలంలో నరసింహుడై విజృంభించి, హిరణ్యకశిపుడు నశించేట్లు అతని ఉరాన్ని చీల్చిన ప్రభువే.)

## తిరుమళిశై ఆళ్వార్

తిరుమళిశై ఆళ్వార్ ఎనిమిది పద్యాల్లో నరహరిని కొనియాడాడు. హిరణ్యకశిపుని రెండుగా చీల్చిన విషయాన్ని ఈయన చక్కగా వర్ణించాడు. నృసింహునాశ్రయించిన వారిని అన్యదేవతల నాశ్రయించిన వారి తపోబలం ఏమీ చేయజాలదనే భావాన్ని వెల్లడిస్తూ వైష్ణవాధిక్యాన్ని ధ్వనింపజేయడం మనోజ్ఞంగా ఉంది.

"మారాయదానవనై వళ్ళుగిరాల్, మార్విరండు
కూరాగక్కీరియ కోళరియై వేరాగ
ఏత్తియిరుప్పారై వెల్లుమే మట్రవరై
చ్చాత్తియిరుప్పార్ తవం"88

(ఎదుర్కొన్న దానవుణ్ణి (హిరణ్యకశిపుని) వక్షాన్ని సునిశిత నఖా

లతో రెండుగా చీల్చిన ఉద్ధతుడయిన నరసింహుని ఆధారభూతుడుగా సంస్తుతించే వారిని అమ్యల నాశ్రయించే వారి తపసు జయించ గలదా!)

ఈ పద్యాంత పాదానికి సంబంధించి స్వర్గీయ ప్రతివాది భయంకరం అణ్ణంగరాచార్యులవారు భిన్నాభిప్రాయాన్ని వెలిబుచ్చి ఉన్నారు. భగవత్సేవకంటే భాగవతసేవ విశిష్టమైందని తెలిపేందుకే ఈ పాశురం ఉద్దేశింపబడిందని ఆయన అభిప్రాయపడ్డారు.

నరసింహుని ఆధారభూతునిగా భావించి నుతిస్తున్న వారిని తదాశ్రితుల తపముజయించుమ అని పై పాశురాంతపదానికి ఆచార్యుల తాత్పర్యం.

## తిరుమంగై ఆళ్వార్

ఎనభై ఒక్క పాశురాల్లో ఈ ఆళ్వార్ నరకేసరిని కీర్తించాడు. నరసింహావతార కథ నితడు చక్కగా సంగ్రహంగా ఒక పద్యంలో ఇమిడ్చిన వైనం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది.

"ఓడాద వాళరియినురువమదు కొండు
అన్జులప్పిల్‌మిగు పెరువరత్త విరణియనైప్ప్రటి
వాడాదవళ్ళుగిరాల్ పిళన్ దవన్ తన్ మగనుక్కు
అరుళ్‌సెయ్‌దాన్.... ...."89

(పూర్వం వెనుదీయని నరసింహమూర్తి అయి వలుమేటి వరాలు పొందిన హిరణ్యకశిపుణ్ణి పట్టుకొని మొక్కవోని వాడియైన గోళ్ళతో చీల్చి అతని కుమారుని అనుగ్రహించినవాడు.)

### తిరుప్పాణాళ్వార్

ఈ ఆళ్వార్ నరసింహుని కొనియాడుతూ ఒక పాశురాన్ని మాత్రమే చెప్పాడు. నరసింహునికి అమర దుర్లభత్వాన్ని, సనాతనత్వాన్ని ఈయన ఆపాదించాడు.

"వరియ నాగి వందవవుణనుడల్ కీండ అమరర్
కరియవాది బిరాన్............"90

(స్థూలకాయుడై వచ్చిన రాక్షసుని (హిరణ్యకశిపుని) శరీరాన్ని చీల్చిన దేవదుర్లభుడైన సనాతనస్వామి)

### పెరియాళ్వార్

పెరియాళ్వార్ నలుగు పద్యాల్లో నరహరిని సంస్మరించాడు. ప్రహ్లాదుని రక్షించడంకోసం విష్ణువు నరసింహుడైన విషయం స్పష్టం చేస్తూ ఈయన రచన సాగింది.

"కోళరియిన్నురువం కొండవుణ నుడలం
కురుది కుళంబిఎళ కూర్కురుగిరాల్కుడైవాయ్
మీళవవన్ మగనై మెయ్మ్మైకొళక్కరుది"91

(అతని కుమారుడు సత్యునిగా తరింపజేయనెంచి సముద్ధత నరసింహాకృతిని ధరించి రాక్షసుని (హిరణ్యకశిపుని) శరీరం రక్తపంకమయ్యేట్టు వాడిగోళ్ళతో చీల్చినవాడా!)

### నమ్మాళ్వార్

నమ్మాళ్వార్ అరవై పద్యాల్లో నరసింహావతార ప్రశంస చేశాడు. నరసింహావిర్భావ ఘట్టాన్ని ఈయన చిత్రించిన తీరు ఎంతోరమ్యంగా ఉంది.

"ఎంగుముళన్ కణ్ణనెన్ఱ మగనై క్కాయ్న్దు
యింగిల్లైయాలెన్ఱు ఇరణియన్ తూణ్పుడైప్ప
అంప్పొళుదే అవన్ వీయత్తోన్ఱియ ఎన్
సింగిప్పిరాన్ పెరుమై ఆరాయ్యుంశీర్ మైత్తే"92

(కృష్ణుడెక్కడా ఉన్నాడన్న కుమారుని కోపించి ఇక్కడ లేదని హిరణ్యకశిపుడు స్తంభాన్ని కొట్టగా, అక్కడ అప్పుడే అతడు నశించునట్లావిర్భవించిన ఆ నరసింహమూర్తి మాహాత్మ్యం శోధించి తెలుసు కోదగిందేనా! దుర్జ్ఞేయము, దురూహ్యము అని అభిప్రాయము.)

ఆండాళ్

ఈమె మూడు పాశురాల్లో నరసింహుని సంస్మరించింది. హిరణ్యకశిపు వధను ఈమె చక్కగా చిత్రించింది.

"ఊన్కొండ వళ్ళుగిరాల్ ఇరణియనై యుడల్ ఇడన్దాన్"83

(వదునైన బలిష్ఠనఖాలతో హిరణ్యకశిపుని శరీరాన్ని చీల్చిన వాడు.)

అన్నమయ్య

అహోబిలక్షేత్రంలో కొన్నాళ్ళు నివసించునట్లు చెప్పబడే అన్నమయ్య నరసింహుని వినుతిస్తూ అసంఖ్యాకంగా కీర్తనలు రచించి ఉండడం సహజమూ రమేమికాదు. నరసింహావిర్భావ హిరణ్యకశిప వధలను, అద్భుతంగా చిత్రించడమేకాక నరసింహావతార సమయాన్ని కూడా చక్కగా చిత్రిస్తూ రచించాడు. ఇందుకు ప్రమాణంగా రెండు కీర్తనలను పేర్కొనవచ్చు.

శరణని బదుకుడు జనులాల
గరిమ మెరసె నిదె కనక సింహము

అహరహమును ప్రహ్లాదుడు దొరకని
బహువిధముల హరిమహిమలు వొగడగ
కహకహ హిరణ్యకశిపుడు నగి హరి
సహజమేదియని చఱచె గంభము

అటమరి పెటపెటమని భేట్లగని
చిటచిటరవముల జిరుత పొగలెగసి
తటతట మనుచును తరలి వ్రయ్యలై
పటపట మనుచును పగిలె గంభము

బెడిదపు చూపుల మిడుగురు లెగయగ
పుడమి యదర నూర్పులు చెలగ
గడగడ వడకి దిక్తటము లల్లాడగ
వెడలె గంభమున విజయసింహము

నగవుల సుడివడె నభోంతరంబులు
పొగలెగసెను పెను బొమముళ్ళ
పగటు నార్పులను పగిలెను గొండలు
వెగటుగ వెడలెను వీరసింహము

తెఱచిన నోర బ్రతిధ్వను లెసగగ
కలుకు గతుల చుక్కలు చెదర
నెఱి హుంకృతులను నిఖిలము బెదరగ
వెఱచఱవ, గెరలె విమలసింహము

పటు విహారముల, బ్రహ్మాండమగల
గుట గుట రవళివాకులు వొగడ
స్ఫటలనేత్రమున నెఱమంటలడర
పటుగతి మెఱసెను భయదసింహము

పెదపెద కోఁఱల పిడుగులు రాలగ
తుదనఖముల నెత్తురు దొరుగ
గుదిగొను కనరుల కులగిరు లూఁటాడ
పుదయించె నదివో వుగ్రసింహము

అట్టహాసమున నసురలు వారగ
ముట్టివాయుపులు మొగ తిరుగ
దట్టములై జలధరములు మునరగ
దిట్టయై వెడలె ధీరసింహము

జలధులు గలగెను జడిసె లోకములు
తలకె సప్తపాతాళములు
పులికివడ దొడగె నూర్ధ్వలోకములు
కొలువున నిలిచెను ఘోరసింహము

అచ్చట హిరణ్యు నదరంట బట్టి
యిచ్చల దొడపై నిడిచించి
కుచ్చి వానిపేగులు జంద్యములుగ
విచ్చివేసుకొనె విష్ణుసింహము

పొగడిరి దివిజులు భువనములు వెలసె
వయుడిగి చెలగె బ్రహ్లాదుడు
మిగుల శాంతమున మించె శ్రీవేంకట
నగమున నహోబల నారసింహము" 94

జగతి వైశాఖ శుద్ధ చతుర్దశి మందవార
మగణితముగగూడె నదె స్వాతియోగము

షక్కన మక్కుగంభము వగిలించుక వెడలి
తొక్కి హిరణ్యకశిపు దొడిగి పట్టి
చక్కగా గడపమీద సంధ్యాకాలమున
వక్కలు సేసె నరవడి నరసింహుడు

పిప్పిగాగ జవ్వరించి పేగులు జందేలు వేసి
తొప్పదోగుచు నెత్తురు దోసిట జల్లె
రొప్పుచు గోపముతో గేరుచు బకవక నవ్వి
తప్పక చూచెవాని నుదగ్రనరసింహుడు

యెదుట ప్రహ్లాదు జూచి యిందిరదొడ పై నుంచె
అదన నందరికి నభయమిచ్చె
కదసి శ్రీవేంకటాద్రి గద్దెమీద గూచుండె
వెదచల్లె గృపయెల్ల వీరనరసింహుడు"95

తొండరడిప్పొడి ఆళ్వార్, కులశేఖరాళ్వార్, మధురకవి ఆళ్వార్ల రచనల్లో నరసింహావతార ప్రసక్తి కనిపించడంలేదు. తక్కిన ఆళ్వార్లు అన్నమయ్య మాత్రం తమతమ భావాలకనుగుణంగా నరసింహుని చిత్రించుకొని వినుతించి ఆనందించారు.

### 4.3.5 వామనావతారం :

విరోచనుని దుర్మరణంతో ప్రహ్లాదుడు బలిని రాజ్యాభిషిక్తుని చేశాడు. తపోనిమిత్తమై హిమాలయపర్వతానికి వెళ్ళాడు.

ఇంద్రునిచేత నొచ్చిన బలి భార్గవులవల్ల బ్రతికి బయటపడ్డాడు. వారతనిచేత విశ్వజిద్యాగం చేయించారు. బలికి యజ్ఞపురుషుడు రథం గుర్రాలు, ధనుస్సు, రెండు పూర్ణతూణీరాలు, సింహధ్వజం, కవచం

ఇచ్చాడు. ప్రహ్లాదుడు వసివాడని పద్మమాల నిచ్చాడు. శుక్రుడు శంఖాన్నిచ్చాడు. బలి బ్రహ్మను గురించి తపస్సు చేసి విష్ణుభక్తి ధర్మప్రీతి, త్రిభువన ప్రభుత్వము వరాలుగా పొందినట్టుగూడా కొందరు చెబుతారు.

బలి రాక్షస సైన్యంతో స్వర్గాన్ని ఆక్రమించాడు. బృహస్పతి సలహామేరకు దేవేంద్రుడు సపరివారంగా నిష్క్రమించాడు. స్వర్గ సింహాసనాధిష్టితుడై బలి త్రిభువన పాలనం సాగించాడు. అతని పరిపాలనలో ధర్మం నాలుగు పాదాలమీద నడిచింది. అతని రాజ్యం ఏ కొరతాలేని సుభిక్షంతో ఆదర్శప్రాయమైంది. భార్గవులు బలిచేత నూరు అశ్వమేధయాగాలు చేయించారు.

అదితి తన సంతానమైన దేవతలు పడుతూన్న కష్టాలు తలచుకొని దురంత చింతతో కుమిలిపోయింది. కశ్యపునికి తన చింతా కారణం నివేదించింది. ఏదైనా పరిష్కారమార్గానికి సెలవిమ్మని ప్రాధేయపడింది. కశ్యపుడు ఆమెకు పయోభక్షణ వ్రతాన్ని ఉపదేశించి విష్ణువును అర్చించి సఫలమనోరథ కమ్మని సలహా ఇచ్చాడు. అదితి ఫాల్గుణ శుక్లపాడ్యమినాడు వ్రతాన్ని ప్రారంభించి ద్వాదశి నాడు పరిసమాప్తి చేసింది. విష్ణువు ప్రత్యక్షమయ్యాడు. ఆమె అభీష్టం సిద్ధించనున్నట్టు, తనే ఆమెకు పుత్రుడుగా జన్మించి దేవతల బాధలు పోగొట్టనున్నట్టు చెప్పి అంతర్ధానమయ్యాడు. అదితి ఈ వృత్తాంతాన్ని కశ్యపునికి నివేదించింది. అతన్ని సేవిస్తూ విష్ణువు రాకను ఎదురు చూడసాగింది. విష్ణువామె గర్భంలో ప్రవేశించి వామనాకారంతో జన్మించాడు.

కొన్నాళ్ళకు కశ్యపు డతనికి ఉపనయనం చేశాడు. సవిత

సావిత్రి నుపదేశించింది. బృహస్పతి యజ్ఞోపవీతాన్నిచ్చాడు. కశ్యపుడు ముంజినిచ్చాడు. అదితి కౌపీన మిచ్చింది. భూమి కృష్ణాజినమిచ్చింది. చంద్రుడు దండమిచ్చాడు. ఆకాశాధిష్టాన దేవత గొడుగు నిచ్చింది. బ్రహ్మ కమండలాన్ని, సరస్వతి అక్షమాలికను. సప్తర్షులు కుశపవిత్రాన్ని ఇచ్చారు. కుబేరుడు అక్షయపాత్రనిచ్చాడు. భవాని తొలి భిక్ష పెట్టింది.

వామనుడు విప్రులవల్ల బలివదాన్యత విన్నాడు. నర్మదాతీరం లోని అతని హయమేధవాటికి వెళ్ళాడు. బలి అతన్ని సత్కరించాడు ఏవి కోరుకోమన్నాడు. వామనుడు పదత్రయ స్థలం యాచించాడు. బలిదానమిచ్చేందుకు సంసిద్ధుడయ్యాడు శుక్రుడతన్ని అధిక్షేపించాడు విష్ణువే దేవకార్యార్థం వామనుడై వచ్చాడన్నాడు. ఈ దానంవల్ల బలికి ముప్పు వస్తుందిగనుక వలదని వారించాడు. అయినా బలి తన సూనృత దాన వ్రతాలను అపజాలనన్నాడు. శుక్రుడు పదవీభ్రష్టుడవు కమ్మని బలిని శపించాడు. బలి ధారాదత్తం చేస్తుండగా శుక్రుడు తన కంటితో కలశ రంధ్రాన్ని నిరోధించాడు. వామనుడు అక్కడున్న దర్భతో శుక్రుని కన్ను పొడిచాడు. నాటినుండీ శుక్రుడు ఏకాక్షి అయ్యాడు. బలి ధారాదత్తపూర్వకంగా వామనునికి పదత్రయస్థలాన్ని దానమిచ్చాడు.

వామనుడు త్రివిక్రమాకారంతో విజృంభించాడు. ఒకపాదంతో భూమిని, మరోపాదంతో ఆకాశాన్ని ఆక్రమించాడు. ఊర్ధ్వలోకా లధిగమించి వెళ్ళిన త్రివిక్రముని పాదాన్ని సత్యలోకంలో బ్రహ్మ కమండలజలంతో అభిషేకించాడు. భగవత్పాదప్రక్షాళిత జలం వియ ద్వీధిలో ప్రవహించి వియద్గంగగా ప్రసిద్ధికెక్కింది. విష్ణువు విశ్వరూపాన్ని చాలించి యథాపూర్వంగా వామనుడయ్యాడు. విష్ణువు

వామనుడై బలిని వంచించినందుకు రాక్షసులాగ్రహించారు. అతనితో యుద్ధానికి సిద్ధమయ్యారు. బలి అశాంతమని వారించాడు. హరి అనుమతితో తార్క్ష్యనందనుడు వరుణ పాశాలతో బలిని బంధించాడు. "నాకు పదత్రయాన్ని స్త్యాగన్నావు. రెండు పాదాలకే భూమ్యాకాశాలు పరిపోయాయి. మాట తప్పడం మంచివాళ్ళ లక్షణం కాదు. మూడోపాదం ఎక్కడ పెట్టమంటావు?" అన్నాడు వామనుడు." నేను మాట తప్పను. నాతలమీదనే పెట్టు" అన్నాడు బలి.

ప్రహ్లాదుడక్కడికి వచ్చి విష్ణువును వినుతించాడు. వింధ్యావళి పతిభిక్ష వేడుకుంది. బ్రహ్మకూడా అక్కడికి వచ్చాడు. బలిని శ్లాఘించాడు. అతన్ని బంధవిముక్తుని చేయుమని నారాయణుని కోరాడు.

వామనుడు బలి ఘనతను గుర్తించినట్టు చెప్పాడు. అతన్ని పరీక్షించేందుకే తానిలా చేసినట్టు చెప్పాడు. సావర్ణిమనువు కాలంలో బలి దేవేంద్రుడవుతాడన్నాడు. అంతవరకు సుతలంలో ఇంద్రసేనమహారాజుగా దైత్య దానవ పరివేష్టితుడై ఉంటానన్నాడు. తాను సపరివారంగా వెళ్ళి అతని సింహద్వారంలో ద్వారపాలకుడుగా ఉంటానన్నాడు. ఇంద్రపదవి నిర్వహించాక బలి దేవతలక్కూడా దురూహ్యమైన ఉన్నత స్థానం చేరుకోగలడని చెప్పాడు.

వామనుడు ప్రహ్లాదుని, బలిని, దైత్యదానవసంఘాన్ని సుతలానికి పంపాడు. బలి మఖాన్ని ఏ కొరతాలేకుండా పూర్తిచేయుమని శుక్రాచార్యు నాదేశించాడు. బ్రహ్మాదులు వామనుణ్ణి స్వర్గానికి తీసుకవచ్చారు. ఉపేంద్రునిగా చేశారు.

ఈ వామన కథను దృష్టిలో ఉంచుకొని ఆళ్వార్లు, అన్నమయ్య రచనలు సాగించారు. సమయోచిత, సముచిత భావాలతో వామనుని వైభవాన్ని కీర్తించారు.

## పొయ్‌గై ఆళ్వార్

ఈయన వామనావతార వైభవాన్ని కొనయాడుతూ ఇరవై ఆరు పద్యాలు చెప్పాడు. విష్ణువు వామనుడై బలినాశ్రయించి పదత్రయ భూమిని దానంగా పుచ్చుకొని త్రివిక్రముడై విజృంభించి జగత్రయము నాక్రమించిన వంగతి ఈ ఆళ్వార్ ఒక పద్యపాదాంశంలోనే పేర్కొని ఉండటం ఎంతో రమణీయంగా ఉంది.

'నిన్ఱులగం తాయ నెడుమాలుం'96

(నిలిచి లోకాలను కొలచిన త్రివిక్రముడు)

## పూదత్తాళ్వార్

ఈ ఆళ్వార్ ఇరవై పద్యాల్లో వామనుణ్ణి కొనియాడాడు. వామనుడు బలి దగ్గర దానం గ్రహించిన వైనం సహజంగా చిత్రింప బడి ఉంది.

"పాణియాల్ నీరేట్రుప్పం దొరుకాల్ మావలియై
మాణియాయ్ క్కొండిలై యేమణ్"97

(పూర్వం ఒకప్పుడు బ్రహ్మచారియై బలిచక్రవర్తి దగ్గర దాన జలం హస్తంతో పరిగ్రహించి భూమిని హస్తగతం చేసుకొన్నావు గదా !)

## పేయాళ్వార్

ఈ ఆళ్వార్ కూడా ఇరవై పాశురాల్లో వామన అవతారాన్ని స్మరించాడు. మధుర భాషణతో బలిచక్రవర్తిని యాచిస్తే అతని ముద్దుమాటలకు మురిసి గురువాజ్ఞను కూడా ఉల్లంఘించి బలి

వామనుడికి దానమిచ్చాడనే భావం ధ్వనించేటట్టు ఈయన ఒక చక్కని పాశురం రచించాడు.

"వాయ్ మొళిందు వామన నాయ్ మావలిపాల్ మూవడిమణ్
సీయళందు కొండనెడు మాలే"98

(వామనుడై బలిచక్రవర్తిని సమీపించి మధుర భాషణతో మూడడుగులభూమిని (యాచించి పొంది) కొలుచుకున్నసర్వేశ్వరా !)

## తిరుమళిశై ఆళ్వార్

ఇరవైరెండు పద్యాల్లో ఈయన వామన ప్రశంస చేశాడు. యాచకుని మొరకు చెవియొగ్గి దానమివ్వడం పుణ్యమంటారు. దాని వల్ల దాతకు సద్గతి కలుగుతుందంటారు. అయితే బలి విషయంలో ఇది తలక్రిందులయింది. వామనుడతని త్రిభువన సామ్రాజ్యాన్నపహరించాడు. సుతలానికి పంపాడు. ఈ విషయాన్ని ఆధారంగా చేసుకొని నిందాస్తుతి పూర్వకంగా తిరుమళిశై ఆళ్వార్ ఒక చక్కని పద్యాంశాన్ని చెప్పాడు.

"ఇరక్కమణ్ కొడుత్తవర్కు ఇరుక్కు ఒంట్రుమిన్రియే
పరక్కవైత్తళందుకొండ పర్పపాద నల్లైయే"99

(యాచిస్తే భూమినిచ్చిన వానికేమి లేకుండా (పాదాన్ని) విస్తృతంగా ఉంచి (చాచి) కొలుచుకున్న పద్మపాదుడవు కదా !)

## తొండరడిప్పొడి ఆళ్వార్

విప్రనారాయణుడనే పేరుతో, రంగని మాత్రమే ఆరాధించిన ఈ ఆళ్వార్ వామనుణ్ణికూడా రెండు పద్యాల్లో కీర్తించాడు. త్రివిక్రముడై

త్రిలోకములను స్వాధీన పరచుకొన్న వామనునికి రంగనాయకునికి అభేదాన్ని పాటించి ఈయన వామన ప్రశంస చేసినట్లనిపిస్తుంది.

"తావియన్ ఱులగమెల్లాంతలై విళాక్కొంతవెన్ తాయ్"100

(నాడు విజృంభించి విశ్వమంతా వ్యాపించిన మా స్వామి)

కులశేఖరాళ్వార్

ఈ ఆళ్వార్ ఒకే ఒక పద్యంలో వామనుని లీలను కొనియాడాడు. భూమిని కొలిచిన విషయం మాత్రమే ఇతని పద్యంలో చోటుచేసుకుంది.

"మణ్ణాళన్దదుం"101 (భూమిని కొలిచింది)

తిరుమంగై ఆళ్వార్

ఎనబై ఐదు పద్యాల్లో ఈ ఆళ్వార్ వామన వైభవాన్ని వర్ణించాడు. వామనావతార కథాసంగ్రహమని చెప్పదగి ఉన్న ఇతని పరిశీలింపదగి ఉంది.

"ఒరుకుఱళాయిరు నిలమూవడి మణ్కొండి
ఉలగనైత్తు మీరడియాలొడుక్కి ఒన్ఱుం
తరుగవెనా మావలియై చ్చిఱైయిల్ వైత్త
తాడాళన్ తాళణై వీర్"102

(ఒక వామనుడై విశాల భూమండలంలో పదత్రయ భూమిని కోరి లోకాలన్నింటిని రెండడుగులతో ఆక్రమించి మరొక అడుగు

కూడా ఇమ్మని బలిచక్రవర్తిని నిర్బంధించిన మహాత్ముని పాదాలను ఆశ్రయించండి.)

తిరుప్పాణాళ్వార్

తిరుప్పాణాళ్వార్ ఒక పద్యంలో మాత్రమే వామనుణ్ణి కొనియాడాడు. త్రివిక్రముని మహోన్నతాకారమే ఈయన మనోనేత్రం ముందు నిలిచి మధురానుభూతిని కలిగించింది. అయన అనుభూతిని నిక్షేపించి రాసిన పద్యాంశం ప్రశంసనీయం.

ఉవందపుళ్లత్తినాయ్ ఉలగ మళన్ దండ మురు
నివన్దనీన్ ముడియర్"103

(సంతుష్టాంతరంగుడై లోకవం కొలిచి అండాంతపర్యంతం వ్యాపించిన మహోన్నత శిరస్కుడు. ఎర్రని వెంట్రుకలుకలవాడు.)

పెరియాళ్వార్

ముప్పై పాసురాల్లో పెరియాళ్వార్ వామనుణ్ణి కీర్తించాడు. బలి యజ్ఞవాటికలో ప్రవేశించింది మొదలు త్రివిక్రముడయ్యేంతవరకు సంక్షిప్తంగా గల కథ చక్కగా ఒకపద్యంలో ఇమడ్చడం ముచ్చట గొలుపుతూ ఉంది.

''మావలి పేళ్విచిల్ మాణురువాయ్చ్చెంట్రు
మూపడి తావేన్ట్రు ఇరనౌదవిమ్మణ్ణిన్ట్రు
ఒపడియిట్టు యిరండామడిదన్నిల్
తావడియిట్టానాలిన్ట్రుముట్రుం తరణియళన్దానాలింట్రు
ముట్రుమ్"104

(మహాబలి యజ్ఞవాటికలో బ్రహ్మచారిగా ప్రవేశించి మూడడుగులు దానమిమ్మని పొందిన భూమిలో ఒక పాదాన్ని ఉంచి రెండో పాదాన్ని ఆకాశం అంటేట్లు ఉంచినవానిచేత ఈరోజు పూర్ణమగుగాక! మామిని కొలిచిన వానిచే ఈ రోజు పూర్ణమగు గాక!

## నమ్మాళ్వార్

ఈయన నూట పందొమ్మిది పద్యాల్లో వామనుణ్ణి ప్రశంసించాడు. వామనుని లీలలు తెలిసినవారు అతన్నితప్ప అన్యులనాశ్రయించిసట్లయితే వారిని అజ్ఞానులకంటే అథములసానంలో చేర్చాలని ఈ ఆళ్వార్ అభిప్రాయపడ్డాడు.

"కేట్టుమురణర్న్దవర్ కేశవర్కాళన్ఱియావరో
వాట్టమిలా వణ్గై మావలివాదికర వాదిప్పుండు
ఈట్టం గొళ్ దేవర్గళ్ శేన్ఱిరన్దార్ కక్రడర్ నికి్రయు
కోట్టాగై వామన నాయ్ చ్చెయ్ద కూత్తుకళ్ కండుమే"105

(కొరతలేని బలీయహస్తుడైన బలిచక్రవర్తి బాధించగా గుమిగూడివచ్చిన దేవతలు ప్రార్థించగా వారి ఇబ్బంది బాపటానికి యాచించే హస్తంగల వామనుడై కేశవుడు చేసిన లీలలు కనివిని ఎరిగినవారు అతనికి గాక అన్యులకు దాసులవుతారా?)

## ఆండాళ్

ఆండాళ్ పదహారు పద్యాల్లో వామన మాహాత్మ్యాన్ని శ్లాఘించింది. వామనుడు ఉచిత వేషంతో బలియజ్ఞవాటికి వెళ్లి దానం పరిగ్రహించి

భూమ్యాకాశా లాక్రమించిన విషయం ఒక పద్యాంశంలోనే ఇమడ్చగలిగిన ఈమె నేర్పు ప్రస్తుత పాత్రం.

'కొండకోల కుఱ్ఱళురువాయ్ చ్చెంద్రువండు పూవలితన్
వెరువేళియిల్
అండముం నిలనుమ్ అడియొంద్రినాల్ కొండవన్"106

(పూర్యం సముచిత వేషంతో వామనమూర్తియై బలిచక్రవర్తి యజ్ఞానికివెళ్లి ఒక పాదంతో భూమ్యాకాశాలను కొలిచినవాడు)

అన్నమయ్య

వామనుడు కూడా అన్నమయ్య ప్రీతికి, స్తుతికి పాత్రుడైన వాడే. బలిమదమణిగేందుకు అన్నివిధాలా అతనికంటే ఉన్నతుడే కావలసి వచ్చింది. కాబట్టి వామనుడు త్రివిక్రమాకృతి ధరించాడేమో నన్న భావం ధ్వనించేట్టు అన్నమయ్య చక్కని రచన చేశాడు.

"అరుదుగ బలిమద మడఁపఁగ నాకసమంటినరూపము
సరుగన భూమింతయు నొక చరణంబున గొలచి
పరగినపాదాంగుటమున బ్రహ్మాండము నగిలించిన
పరమాత్ముఁడీతఁడేపో పతివేంకటనిభుఁడు"107

వామనునికి, వేంకటేశునికి అభేదం చెప్పడంవల్ల విష్ణువు వామనావతారాన్ని ధరించినాడన్న సంగతి పునరుద్ఘాటించినట్టవుతుంది.

మధురకవి ఆళ్వార్ మాత్రమే వామనుని ప్రస్తావన చేయలేదు. మిగిలిన ఆళ్వార్లు, అన్నమయ్య అయన వైభవాన్ని కొనియాడారు.

విష్ణువు వామనుడుగానే వీరి హృదయాల్లో ప్రవేశించి త్రివిక్రముడై నిండి నట్లు ధ్వనింపజేశారు.

4.3.6. పరశురామావతారం

పూర్వమొకప్పుడు రాజులు మదోన్మత్తులయ్యారు. బ్రాహ్మణు హింసకు పాల్పడ్డారు. ధర్మం స్థితితప్పింది. సాధు సజ్జనులు బాధలకు గురయ్యారు. యథాపూర్వంగానే విష్ణువు ఆవిర్భవించక తప్పలేదు. భృగువంశంలో జమదగ్ని, రేణుకలకు రాముడనే పేరుతో పుట్టాడు. పరశువు నాయుధంగా ధరించడంవల్ల పరశురాముడని ప్రసిద్ధికెక్కాడు.

ఆకాలపు రాజుల్లో అర్జునుడు అనేవాడు బలవంతుడు, పరాక్రమవంతుడు. విష్ణుదేవుని అంశమైన దత్తాత్రేయునుపాసించాడు. పరిపంథిజయం, బాహుసహస్రం, అణిమాదిగుణాలు, యశము, బలం, యోగీశ్వరత్వం, ఓజం, తేజం చెడని ఇంద్రియాలు, సంపదలూ పొందాడు.

ఒకనాడు కార్తవీర్యార్జునుడు దైవింంగా వేటకు వెళ్లాడు. బాగా అలిసిపోయాడు. జమదగ్ని మహాముని ఆశ్రమం చేసుకున్నాడు. నమస్కరించి నిల్చున్నాడు. మహర్షి ఆదరించి ఆతిథ్యమిచ్చాడు. హోమధేనువు సహాయంతో రాజుకు, అతని పరివారానికి మృష్టాన్న పానాదులు సమకూర్చాడు. రాజులో ప్రలోభం తలెత్తింది. ఆ హోమ ధేనువు తన ఇంట ఉంటే బాగుంటుందనుకొన్నాడు. భటులను పంపి పట్టుకురమ్మన్నాడు. వాళ్ళాధేనువును మాహిష్మతీపురం తీసుక వెళ్ళారు.

రాముడు వచ్చి జరిగింది విన్నాడు. సక్రోధుడై సాయుధుడై మాహిష్మతీ పురద్వారం చేరుకున్నాడు. కార్తవీర్యార్జునుడు అతని మీదికి పదిహేడు అక్షౌహిణుల సైన్యం పంపాడు. రాముడా సైన్యాన్నంతా హతమార్చాడు రాతెజుల్లయాబోడు. బ్రాహ్మణ పరాక్రమానికి విస్తు పోయాడు. రాజే స్వయంగా యుద్ధానికి వచ్చాడు. అయిదు వందల చేతులలో ధనుస్సులు ధరించాడు. రాముని మీద శరవర్షం కురిపించాడు. రాముడతని ధనుస్సులన్నిటినీ త్రుంచివేశాడు. రాజు అతని మీదికి వృక్షాలను విసిరాడు. రాముడతని బాహువులన్నీ ఖండించాడు. తన పరశువుతో శిరసును కూడా తెగవేశాడు.

గోవత్సాలను వెంటబెట్టుకొని ఆశ్రమం చేరుకున్నాడు. తండ్రికి తన విజయవార్త వినిపించాడు. జమదగ్ని విచారించాడు. ప్రజలను పాలించే రాజును చంపడం భావ్యంకాదన్నాడు. అందువల్ల పాపము హాని సంభవిస్తాయన్నాడు. ప్రాయశ్చిత్తంగా తీర్థాటనం చేసి రమ్మన్నాడు. రాముడొకయేడు తీర్థాటనం చేసి వచ్చాడు.

ఒకనాడు రేణుక నదీజలానికి వెళ్లింది, అప్సరాంగనలతో క్రీడిస్తున్న చిత్రరథుణ్ణి చూసింది, రావడానికి ఆలశ్యం చేసింది. జమదగ్ని విషయం గ్రహించాడు. ఆమెను వధించమని కొడుకులను ఆజ్ఞాపించాడు. ఎవరూ పూనుకోలేదు. మహర్షి మండిపడ్డాడు. అన్నలను, తల్లిని చంపుమని పరశురామునాదేశించాడు. అతను తండ్రియాజ్ఞనెరవేర్చాడు. మళ్ళీ వాళ్లను బ్రతికించమని కోరాడు. వాళ్ళంతా పునర్జీవితులయ్యారు.

కార్తవీర్యార్జునుని మరణానికి అతని కొడుకులెంతగానో దుఃఖించారు. ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నారు, రాముడు, అతని అన్నలు

లేనప్పుడు జమదగ్ని ఆశ్రమంలో ప్రవేశించారు. అతన్ని దారుణంగా వధించి వెళ్లిపోయారు. రేణుక బాపురుమంది. తమ తండ్రిని చంపినందుకు కార్తవీర్యార్జునికొడుకులు ప్రతీకారం తీర్చుకున్నారంది. వైరులను శాసించ రమ్మని ఇరవైఒక్కసార్లు రాముణ్ణి పిలిచింది. రాముడు,అన్నలు వచ్చారు. అన్నలు విలపించారు. రాముడు వారించాడు. తండ్రి శరీరాన్ని జాగ్రత్తగా చూచుకోమన్నాడు.

రాముడు కోపోద్దీపితుడై వెళ్లి కార్తవీర్యార్జునుని కుమారులందరిని కడ తేర్చాడు. ఇరవైఒక్కసార్లు భూప్రదక్షిణం చేసి రాజశబ్దమే లేకుండా చేస్తానని ప్రతిన బూనాడు, దుష్టరాజుల్నందరినీ పరిమార్చి తన ప్రతిజ్ఞనెరవేర్చుకున్నాడు.

వధించిన రాజుల రక్తంతో శమంత పంచకమనే ప్రదేశంలో తొమ్మిది మడుగులనేర్పరచాడు, తండ్రిదేహంతో శిరస్సును చేర్చాడు, హరిసమర్పణంగా ఒకయజ్ఞం చేశాడు, తూర్పును హోతకు, దక్షిణం బ్రహ్మకు, పడమర అధ్వర్యునికి, ఉత్తరం ఉద్గాతునికి, తక్కిన వారికవాంతర దిశలు, మధ్య భూమి కశ్యపునికి, మిగిలిన ప్రదేశాలు సదస్యులకు దానంగా ఇచ్చాడు, సరస్వతీ నదిలో అవభృత స్నానం చేశాడు. కుమారునివల్ల జమదగ్ని పునఃప్రాప్త శరీరుడై సప్తర్షి మండలంలో నిలిచాడు, పరశురాముడు తపస్సు చేసుకోవడానికి మహేంద్రపర్వతానికి వెళ్ళిపోయాడు,

ఈ అవతార కథ తక్కిన అవతార కథల్లాగా రసవత్తరంగా లేదేమో. అందుకే ఆళ్వార్లందరిని ఆకట్టుకోలేక పోయింది. ఆళ్వార్లలో కొద్దిమంది మాత్రమే పరశురాముని ప్రభావాన్ని ప్రస్తుతించారు,

## తిరుమంగై ఆళ్వార్

కలియన్ పదిహేడు పద్యాల్లో పరశురాముని ప్రశంసించాడు. పరశురాముడు ఇరవై ఒక్కసార్లు భూ ప్రదక్షిణంచేసి రాజులందరినీ హతమార్చి భూభారం మాన్పిన సంగతి లెస్సగా ఈయన చిత్రించాడు.

"ఇరునిలమన్నర్ త్తమ్మై యిరునాలు మెట్టుమొరునాలు
మొన్ట్రుముడనే
శెరునుదలూడుపోగియవరావిమంగమళువాళిల్ విన్ద
తిరలోన్"108

విశాల భూమండలంలోని రాజుల ప్రాణాలు కోల్పోయేట్టుగా పరశువుతో ఇరవైఒక్కసార్లు జయించిన మహోద్ధతుడు పరశురాముడు.

## పెరియాళ్వార్

విష్ణుచిత్తుడు పరశురామావతారాన్ని ప్రశంసిస్తూ రెండు పద్యాలే చెప్పాడు. రాజులు నశించేందుకే రాముడు పరశువు చేబూనిన సంగతి ధ్వనించే విధంగా ఈయన రచన ఉంది.

"మన్నుడంగ మళువలజ్జక్కొండ ఇరామ నంబి"109
పార్థివులు నశించేట్టు పరశువు చేబూనిన పరశురామా!

## నమ్మాళ్వార్

ఈ ఆళ్వార్ కూడా రెండు పద్యాల్లో పరశురామావతార వృత్తాంతాన్ని స్పృశించాడు. పరశురామునిచేతి పరశువు జయశీల

మనడానికి అతడు ఇరవై ఒక్కసార్లు భూప్రదక్షిణం చేసి దుష్టక్షత్రియ నిగ్రహం చేయడమే తార్కాణమన్న భావం ధ్వనించే విధంగా ఉన్న ఈయన రచన ఎంతో రమణీయంగా ఉంది.

"............... ఇరుబత్తొరు కాలరశు కళైకట్ట
వెన్ఱినీళ్ మళువా.........................."110

ఇరవై ఒక్కసార్లు దుష్ట క్షత్రియులను నిగ్రహించిన జయశీల మైన పరశువు గలవాడా!

## అన్నమయ్య

అన్నమయ్య పరశురాముని అవతారగాథను ప్రత్యేకించి కీర్తించి నట్టు కనిపించదు. దశావతారాలను పేర్కొనేటప్పుడు ప్రస్తావనా మాత్రంగానే కీర్తించినట్టు తెలుస్తుంది.

"బలు వీరులలో వెదకి చూచితే పరశురాముఁడొకఁడైనాఁడు"

"బలసి మునుల యాపదలు వాపుటకు
బలునృపభంజను పరిణతలే"112

పరశురామావతారంపట్ల తక్కిన అవతారాల్లా ఆళ్వార్లు, అన్నమయ్య పెద్దగా ఆసక్తి కనబరచినట్టు తోచదు. భావింపదగిన సామ్యాకారమతనిది కాకపోవడమే ఇందుకు కారణం కావచ్చు, వాక్పారుష్యంతో బాటు పరశురామునిలో హృదయపారుష్యంకూడా చోటు చేసుకున్నట్టుంది, అందుకే అతడు తక్కిన అవతారాల్లాగా భక్తసులభుడు కాలేకపోయాడేమో. భక్తుల సమధిక ఆరాధనకు కూడా పాత్రుడుకాలేక పోయాడేమో!

### 4.3.7. రామావతారం:

కైకేశి, విశ్రావసులకు రావణ, కుంభకర్ణ, విభీషణులనే పేర్లుగల కుమారులు పుట్టారు. వాళ్లు బ్రహ్మనుద్దేశించి తీవ్రమైన తపస్సు చేశారు. బ్రహ్మ ప్రత్యక్షమయ్యాడు. వరాలు కోరుకోమన్నాడు, రజోగుణ ప్రధానుడైన రావణుడు నరేతర ప్రాణులవల్ల అవధ్యత్వాన్ని కోరుకున్నాడు. తమోగుణ ప్రధానుడైన కుంభకర్ణుడు నిర్దేవత్వాన్ని కోరబోయి నిద్రనుకోరుకున్నాడు. సత్వగుణప్రధానుడైన విభీషణుడు విష్ణుభక్తిని కోరుకున్నాడు. ఆ ముగ్గురికి వాళ్లడిగిన వరాలిచ్చి బ్రహ్మమాయమయ్యాడు.

వరగర్వంతోను, దోర్బల మదంతోను రావణాసురుడు విజృంభించాడు. దేవతలను పీడించాడు. అందమైన దేవకాంతలను చెరబట్టాడు ఋషులకు తపోభంగం చేశాడు. సాధుహింసకు పూనుకున్నాడు. దిక్పాలురందరిని లోబరచుకొని యథేచ్ఛగా విహరింపసాగాడు.

దేవతలు రావణాసురుని బాధలకు తట్టుకోలేక పోయారు. కింకర్తవ్యతా మూఢులయ్యారు, బ్రహ్మసమేతులై విష్ణువునాశ్రయించారు. విష్ణువు ప్రసన్నుడయ్యాడు. తాను రాముడై పుట్టి, రావణుని వధించనున్నట్టు చెప్పాడు. తనకు సహాయార్థమై వానరులుగా బుట్టుమని దేవతల నాదేశించాడు.

కోశలాధీశ్వరుడు, దశరథుడు. ఆతనికి ముగ్గురు భార్యలు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. అనపత్య చింత నానాటికీ దశరథుణ్ణి దహించివేయ సాగింది, వశిష్టాదుల సలహామేరకు ఋష్యశృంగుని రావించి పుత్రకామేష్టి యాగం చేయించాడు. యజ్ఞపురుషుడు

వెలుపలికి వచ్చి ఒక పాయసపాత్రను దశరథుని చేతికిచ్చాడు. రాజు ఆ పాయాసాన్ని తన భార్యలు ముగ్గురికి పంచిపెట్టాడు. వైష్ణవాంశతో కౌసల్యకు రాముడు, సుమిత్రకు లక్ష్మణ శత్రుఘ్నులు, కైకేయికి భరతుడు పుట్టారు.

యజ్ఞ సంరక్షణార్థామై రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంట వెళ్లారు. రాముడు తాటకిని, సుబాహుని వధించాడు. యజ్ఞం విజయవంతంగా పరిసమాప్తమయింది. విశ్వామిత్రుడు సంతోషించాడు. సీతాస్వయంవర వార్త విని రామ లక్ష్మణులను వెంటబెట్టుకొని మిథిలకు బయలుదేరాడు. మార్గమధ్యంలో ఆ ముగ్గురు గౌతమవనం చేరుకున్నారు. భర్తృ శాపంవల్ల శిలగా పడిఉన్న అహల్య రాముని పదస్పర్శతో రమణిగా మారింది. మిథిలలో జనకుని కొలువులో రాముడు శివధనుర్భంగం చేశాడు. సీతారాములకు, ఊర్మిళా లక్ష్మణులకు మాండవీ భరతులకు, శ్రుతకీర్తి శత్రుఘ్నులకు వివాహం జరిగింది. అందరూ అయోధ్యకు బయలుదేరారు. దారిలో పరశురాముడు తారసిల్లాడు. రాముని శివధనుర్భంగాన్ని అధిక్షేపించాడు. తనచేతి వింటినెక్కుబెట్టుమని సవాలు చేశాడు, రాముడతని వింటిని పట్టుకొని తద్వారా అతని బలాన్ని లాగివేశాడు. తామిద్దరు ఒకే అంశానికి చెందినవారని తెలుసుకొని పరస్పరం అభినందించుకొని రాముడు, పరశురాముడు విడిపోయారు.

అయోధ్యలో రామునికి పట్టాభిషేకం నిశ్చయమయింది. మంథరకిది దుస్సహమయింది. కైకకు దుర్బోధచేసింది. దశరథుడు పూర్వం తనకిస్తానన్న రెండు వరాలను కైక కోరింది. పర్యవసానంగా రామవన

వాసం నిశ్చయమయింది. రాముడు సీతాలక్ష్మణ సమేతుడై తాపసోచిత వేషంతో అడవులకు బయలుదేరాడు. పుత్రవియోగంలో దశరథుడు మరణించాడు.

రాముడు గంగాతీరంలో గుహుని కలుసుకున్నాడు. అతడు సీతారామలక్ష్మణులను తన పడవతో నది దాటించాడు. రాముడు గుహుని తన ఆత్మీయుడుగా అనుగ్రహించాడు. భరతుడు రాముని సమీపించి మళ్లీ రాజధానికి వచ్చి పట్టాభిషిక్తుడు కమ్మని ప్రాధేయపడ్డాడు. రాము డంగీకరించలేదు. భరతుడతని ప్రతినిధిగా పాలన కొనసాగించేందుకు శ్రీరాముని పాదుకలు తీసుకుని వెళ్లాడు. రాముడు ఘాతుకానికి పూనుకున్న కాకాసురుణ్ణి కడతేర్చాడు. విరాధుని హతమార్చాడు. సీతారామలక్ష్మణులు దండకారణ్యంలో ఒక పర్ణశాల వేసుకుని నివసిస్తున్నప్పుడు శూర్పణఖ అక్కడికి వచ్చింది. రాముని సౌందర్యాన్ని చూచి మోహించింది. రాముడామెను తిరస్కరించాడు. లక్ష్మణుని చేత ముక్కుచెవులు కోయించాడు. ఆ వార్త విన్న ఖరదూషణాది రాక్షసులు పద్నాలుగు వేల సైన్యంతో రాముని మీదికి వచ్చారు. రాముడొక్కడే వారి నందరినీ వధించాడు.

రావణాసురుడు సీత సౌందర్యాన్ని గురించి విన్నాడు. ఆ అందం తనదిగా చేసుకోవాలనుకున్నాడు. మారీచునితో మంతనాలు జరిపాడు. రావణాదేశానుసారంగా మారీచుడు మాయా మృగమయ్యాడు. దండకారణ్యంలో రామాదులు నివసించే పర్ణశాల సమీపంలో తిరుగసాగాడు. సీత ఆ దృశ్యం చూసింది. బంగారు జింకను పట్టి తెమ్మని రాముని కోరింది. రాముడు దాని వెంట చాలాదూరం వెళ్ళాడు. దాని వైఖరికి విసిగి ఒక శరంతో కూలనేశాడు. మారీచుడు మరణిస్తూ లక్ష్మణుణ్ణి

ఎలుగెత్తి పిలుస్తూ ప్రాణాలు వదిలాడు. తలసీ క్ష్మణుణ్ణి రామునికి సహాయంగా వెళ్ళమని ఒత్తిడి చేసింది. లక్ష్మణునికి వెళ్ళకతప్ప లేదు. రామలక్ష్మణులు ఇంట లేని సమయంలో రావణుడు యతి వేషంతో వచ్చాడు. సీతను తన రథంమీద పెట్టుకొని లంకాభిముఖుడై బయల్దేరాడు. అడ్డువచ్చిన జటాయువును కూలవేశాడు.

రామునికి సీతావియోగం దుర్భరమైంది. అన్వేషణ కొనసాగించాడు. కబంధుని వధించాడు. ఋష్యమూక పర్వతం చేరుకుని సుగ్రీవునితో సఖ్యం నెరపాడు. సప్తతాళభంజనం చేసి తనబలాన్ని నిరూపించుకున్నాడు. వాలిని వధించాడు. సుగ్రీవుని వానర రాజ్యానికి అభిషిక్తుని చేశాడు.

సీతాన్వేషణార్థమై సుగ్రీవుడు వానరవీరులను నలువైపులకు పంపాడు. అంజనేయుడు సముద్రం దాటి లంకలో ప్రవేశించాడు. అశోకవనంలో సీతను చూశాడు. ఆమెకు రాముని క్షేమవార్త చెప్పి దుఃకోపశమనం చేశాడు. అక్షయకుమారాది రక్షోవీరులను హతమార్చాడు. బ్రహ్మాస్త్ర బద్ధుడై రావణ సన్నిధికి తీసుకుపోబడ్డాడు. తన్ను రామదూతగా పరిచయం చేసుకొని హితోక్తులెన్నో చెప్పాడు. రాక్షసులు తన తోకకంటించిన నిప్పుతోనే లంకాదహనం చేసి తిరిగి వచ్చాడు. రామునికి సీత క్షేమవార్త తెలిపి ఊరట కలిగించాడు.

రాముడు కపి సైన్యంతో లంకమీదికి దాడి వెడతాడు. సముద్ర తీరం చేరుకుని దారి విడువుమని సముద్రుని ప్రార్థేయపడ్డాడు. ఫలితం లేకపోయింది. రాముడు సముద్రుని శిక్షించేందుకు బాణం సంధించాడు. సముద్రుడు భయంతో రాముని సమీపించి క్షమాపణ

కోరుకున్నాడు. సేతునిర్మాణం చేయుమని సలహా ఇచ్చాడు. రాముడు కపివీరుల సహాయంతో సేతు నిర్మాణం చేసి సైన్యసమేతంగా లంకలో ప్రవేశించాడు.

రామరావణ యుద్ధం మొదలైంది. సుగ్రీవాదులు కుంభ, నికుంభాదులను కూల్చారు. లక్ష్మణుడతికాయ, మేఘనాథులను వధించాడు. రాముడు రావణ, కుంభకర్ణులను సంహరించాడు. రాముడు విభీషణుని చేత రావణాదులకు ప్రేతసంస్కారాలు చేయించాడు. విభీషణుని లంకకధిపతినిచేశాడు. సీతకగ్నిప్రవేశం విధించి ఆమె నిర్దోషత్వాన్ని నిరూపించాడు.

రాముడు సపరివారంగా అయోధ్యకు తిరిగి వచ్చాడు. పట్టాభిషిక్తుడయ్యాడు. కొంతకాలం చక్కగా రాజ్యపాలనం చేశాడు. యజ్ఞంచేసి హోతకు తూర్పు, సామగాయకునికి ఉత్తరం, బ్రహ్మకు దక్షిణం, అధ్వర్యునికి పడమర, గురువుకు తక్కినది దానంగా ఇచ్చాడు. వాళ్ళందరూ సంతుష్టులై దాన్నంతా తిరిగి ఇచ్చి వెళ్ళిపోయారు.

అయోధ్యా వాసులలో ఒకడు సీత శీలాన్ని శంకిస్తూ దుర్భాషలాడినట్టు రాముడు. లోకాపవాదాన్ని సహించలేక పోయాడు, గర్భవతి సీతను కానలో విడిచి రమ్మని కట్టడి చేశాడు. లక్ష్మణుడమలు పరిచాడు. సీతకు వాల్మీకి ఆశ్రయం లభించింది. ఆమె లవకుశులను కన్నది. లవకుశులిద్దరూ రాముని యజ్ఞశాలకు వచ్చి రామ కథాగానం చేశారు. రాముడు ముగ్ధుడయ్యాడు.

రామచంద్రుడశ్వమేధయాగం తలపెట్టాడు. లవకుశులతో అతనికి యుద్ధం సంభవించింది. సీతారాముల పునస్సంయోగం జరిగింది. సీత భూమ్యంతర్గమనం చేసింది. రాముడవతారం చాలించి పౌర సమేతంగా పరంధామం చేరుకున్నాడు.

మధురకవి తప్ప తక్కిన ఆళ్వార్లందరూ రామావతార కథను దృష్టిలో ఉంచుకుని తనివితీరా దాశరథిని కీర్తించారు. అన్నమయ్య కూడా సాకేతరాముని ఘనతను కొనియాడుతూ సంకీర్తనాసహస్ర బాహుళ్యం రచించాడు.

## పొయ్‌గై ఆళ్వార్

సరోయోగిగా వ్యవహరింపబడే ఈ ఆళ్వార్ పద్యపంచకంతో రాముని కీర్తించాడు. సకల దుఃఖోపశమనానికి సాకేతరాముని స్మరణ సాధనమని ఇతని అభిప్రాయం.

"అడైన్దవరు వినై యోడిల్లల్ నోయ్ పాపం
మిడైన్దవై మీన్ డొళియవేన్డిల్ సుడజ్ కిడైయై
మున్నిలంకై వైత్తాన్ మురణ్ శియమున్నొరునాళ్
తన్ విలంగై వైత్తాన్ చరణ్ 113

(సంప్రాప్తించే దుష్కర్మాలు, అలయింపులు (దుఃఖాలు) వ్యాధులు, పాపాలు మొదలైన ఆత్మావృతాలు నశించాలంటే పూర్వం విద్యున్మధ్యను (సీతను) లంకలో ఉంచినవాని (రావణుని) పరాక్రమం నశించేలా తన కోదండాన్ని సుందరహస్తంలో ధరించినవాడు (రాముడు) శరణ్యం.

## పూదత్తాళ్వార్

భూతయోగిగా ప్రసిద్ధుడైన ఈయన ఏడు పద్యాల్లో రామావతారుని స్మరించాడు. రాముణ్ణి వేంకటేశ్వరుని అభేద దృష్టితో చూచిన ఈయన పద్యసృష్టి ఎంతో మనోహరంగా ఉంది.

"నెన్రుదిలంకై మేశెవ్వేతన్ శీట్రత్తాల్
కొన్రుది రావణనై కూరుజ్ కాల్ – నిన్ఱ మపుం
వేయోంగు తణ్ శారల్ పేంగడమే, విణ్ణవర్తం
వాయోంగుతొల్ పుగళాన్ వన్దు"114

(దేవతలచేత కొనియాడబడే సనాతన యశుడు (విష్ణువు) దాడి చేసింది లంకమీద. దుర్వారాగ్రహంతో సంహరించింది రావణుణ్ణి. పేర్మిగా వచ్చి నిలిచింది ఎత్తైన వెదుళ్లున్న శీతలజలపాతసమన్విత వేంకటాచలమే)

## పేయాళ్వార్

మహాయోగిగా మన్నన పొందిన ఈ ఆళ్వార్ రెండు పద్యాల్లో రాముణ్ణి స్పృశించాడు. ఈయన వామన, రాములపట్ల అభేదాన్ని ప్రకటిస్తూ వీరిద్దరూ ఒక్కరే నన్న సంగతి వెల్లడించే విధంగా చెప్పిన పద్యం హృద్యంగా ఉంది,

"ఎయ్దాన్ మరా మరమేళు మిరా మనాయ్
ఎయ్దానమ్మాన్ మరియై యేందిళై క్కాయ్యైయ్దదువుం
తెన్నిలంగై క్కోన్ వీళచ్చెన్రు కురళురు వాయ్
మున్నిలంకై కొండాన్ ముయనుం"115

(రాముడై సప్తతాళవృక్షాలమీద బాణాన్ని ప్రయోగించాడు. ధరించిన ఆభరణాలున్న సీత కోసం మారీచ మాయా మృగాన్ని కూలనేశాడు. ధక్షిణంగా ఉన్న లంకాధిపుడు నేలమీదపడేట్టు చేశాడు. (అటువంటి మహావిష్ణువు పూర్వం వామనుడై వెళ్లి ప్రయత్నించి, భూమిని గ్రహించి కొన్నాడు)

### తిరుమళిశై ఆళ్వార్

ఈ ఆళ్వార్ ఇరవై ఏడు పాశురాల్లో రాముని కీర్తించాడు. అవతార ప్రయోజనాలైన దుష్ట శిక్షణ, శిష్టరక్షణ, రావణవధ విభీషణ పాలనతో నెరవేరిన సంగతిని ఒక పద్యాంశంలోనే వెల్లడించగలిగిన ఈయన నేర్పు ప్రశంసనీయం.

"మిన్ని రత్తెయి ట్రురక్కన్ వీళ వెంజరం తురన్దురందు
పిన్నవర్క్కరుళ్ పురిందు అరశళిత్త వెట్రియోవ్య్"116

(విద్యుద్వర్ణ దంష్ట్రలున్న రాక్షసుడు (రావణుడు) కూలేట్లు తీక్షణమైన బాణాలు ప్రయోగించి (అతని) తమ్ముణ్ణి (విభీషణుని) అనుగ్రహించి ప్రభుత్వం ఇచ్చిన ప్రభూ!)

### తొండరడిప్పొడి ఆళ్వార్

భక్తాంఘ్రి రేణువుగా ప్రసిద్ధిగాంచిన ఈయన మూడు పద్యాల్లో రాముణ్ణి కొనియాడాడు. లంకావైభవ వినాశకుడైన దేవుడే దేవుడని తదన్యులు దేవ శబ్దానికి అనర్హులని ఇతని భావం కాబోలు.

"శిలైయినాల్ ఇలంగై శెట్రదేవనే దేవనా వాన్"117

(వింటితో లంక నశింప జేసిన దేవుడే దేవుడు)

## కులశేఖరాళ్వార్

రామునిపట్ల ఎంతో భక్తిగల ఈ ఆళ్వార్ అతన్ని స్మరిస్తూ ముప్పై ఆరు పద్యాలు చెప్పాడు. రాముని పాదాలను శిరస్సున ధరించడం తప్ప రాచపదవులు, భోగాలు తనకు ప్రీతికరాలుకావని తృణప్రాయాలని ధ్వనింపజేసే పద్యం రామావతార గాథను కూడా స్పృశించింది.

"కుఱైకడలై యడలంబాల్ మఱుగవెయ్దు
కులైకట్టిమఱుకరైయై యదనాలేఱి
ఎరినెడు వేలరక్కరొడు మిలంగ్త్తె వేన్దన్
ఇన్నుయిర్కొండవన్దంబిక్కరసుమీన్దు
తిరుమగళోడినిదమర్న్దశెల్వన్ దన్నై
త్తిల్లైనగర్ త్తిరుచ్చిత్రకూడందన్నుళ్
అరశమర్న్దా దానడి సూడు మరశైయల్లాల్
అరశాగవెణ్ణేన్మత్తరసుదానే"118

(ఘోషించే సముద్రం కలగేటట్లుగా, తీక్షణమైన బాణాన్ని ప్రయోగించి సేతువు నిర్మించి దానిద్వారా, ఆవలి తీరంచేరి ప్రజ్వలిత వేలాయుధులైన రాక్షసులతో బాటు లంకాధిపతి ప్రాణాలనపహరించి అతని తమ్ముడికి (విభీషణుడికి) ప్రభుత్వాన్నిచ్చి లక్ష్మితో (సీతతో) సమాగమించిన సంపన్నుని, తిల్లై చిత్ర కూటంలో ప్రభుత్వం కొనసాగిస్తున్న వాని పాదాలను శిరస్సుమీద ధరించే ప్రభుత్వాన్ని దక్క ఇతరులను ప్రభుత్వంగా భావించను.)

## తిరుమంగై ఆళ్వార్

తిరుమంగై ఆళ్వార్ రామావతార వైభవాన్ని కీర్తిస్తూ చెప్పిన పద్యాలు నూట డెబ్బై యొకటి. రావణహంత తిరువళ్ళూరిలో శయ

నించిఉన్న విషయాన్ని స్పష్టంచేస్తాడు. రావణుని దోషాన్ని, రాముడతన్ని శిక్షించిన విధానాన్ని చిత్రిస్తూ ఈయన ఒక చక్కని పద్యం చెప్పాడు.

"తైయలాళ్ మేల్ కాదల్ సెయ్ద దానవన్ వాళరక్కన్
పొయ్ యిలాద పొన్‌ముడిగళొన్బదో డోస్టుం అంద్రు
చెయ్ద వెంపోర్ తన్నిలంగోర్ సెంచరత్తాలురుళ
ఎయ్ద వెన్ద్రైయెంబెరుమానెవ్వుళ్ కిడందానే"119

(స్త్రీ (సీత) మీద వ్యామోహపడ్డ అసురప్రకృతీ, ఖడ్గమూఉన్న దానవుడి (రావణుని) తలలు పదింటిని తన శరాలతో అక్కడ జరిగిన తీక్షణ యుద్ధంలో కూలవేసిన ప్రభువు, తిరువెవ్వుళూరులో (తిరువళ్లూ) శయనించి ఉన్నాడు.)

తిరుప్పాణాళ్వార్

ఈయన రెండుపద్యాల్లో శ్రీరాముని కొనియాడాడు. లంకాధిపతిని రాముడు ఓడించి వధించిన విధం ఈయన పద్యాంశంలో చక్కగా చిత్రింపబడి ఉంది.

శతిర మామదిళ్ సూళింగై కిరైవన్ తలైపత్తు
ఉదిర వోట్టి యోర్ వెంగణైయుయ్ తవన్ వోదవణ్ణన్"120

(చతురస్ర మహోన్నతప్రాకారకుడ్యాలున్న లంకకు ప్రభువును (మొందురోజు) ఓడేట్లుచేసి (మరుసటిరోజు అతని (పది శిరస్సులు) వాలేట్లు అప్రతిమానమైన నిశితమైన బాణాన్ని ప్రయోగించిన వాడు సాగరవర్ణుడు.)

## పెరియాళ్వార్

ఈ ఆళ్వార రామావతార కథను మనసులో ఉంచుకొని నలభై రెండు పద్యాలు రచించాడు. సేతు నిర్మాణం, రావణవధ, విభీషణ పాలనం ఘట్టాలను ఒకే పద్యంలో పేర్కొని రాముని గురించి పాడుమని ఈఆళ్వార్ ప్రబోధించాడు. రాముని కీర్తిస్తే దుర్జన పీడ తొలగి కామ్యార్థ సిద్ధి కలుగుతుందని, అందువల్ల రాముని గురించి పాడుమని, ఆదేశిస్తున్న వైనం మనకీపద్యంలో బోధపడుతుంది.

"కారార్ కడలై అడైత్తిట్టిలంగై పుక్కు
ఒరాతాన్ పోన్ముడి ఒన్బదో డొన్రైయుమ్
నేరావవర్ తంబిక్కే నీళ రశించ ఆరావముదనై ప్పాడిప్పర
అయోత్తియర్ వేందనై పాడిప్పర"121

(నల్లని అందమైన సముద్రంపైన సేతువు నిర్మిచి లంక ప్రవేశించి తన శౌర్యాన్ని గుర్తించని రావణుని పదిశిరస్సులు ఖండించి అతని తమ్ముడైన విభీషణునికి పారంపర్య ప్రభుత్వమిచ్చిన తనివి తీరని అమృత స్వరూపుని అయోధ్యాపతి సుతుని (రాముని) పాడండి.)

## నమ్మాళ్వార్

నమ్మాళ్వార్ యాభైపద్యాల్లో రామమహిమను కొనియాడాడు. మొదట రావణుని ఘనతను వెల్లడించి, అటువంటి వాడిని సంహరించిన రాముని ఆధిక్యతను ధ్వనింప జేశాడు. సముచిత బలసామర్థ్యాలున్నప్పటికి లంకారాజ్యాన్ని కూడా తానే పాలించక విభీషణుకివ్వటంలో రాముని శరణాగత వాత్సల్యం వెల్లడవుతుంది. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని రాసినట్లనిపించే పద్యం పఠనీయంగా ఉంది.

"కొండుం కొలో నెంజమే కడియవివై యేముయలుమ్
ఆండిరల్ మీళిమెయ్మ్బి నరక్కన్ కులత్తైత్తడిన్డు
మీండుమవన్ తంబిక్కే విరినీరిలంగై యరుళి
ఆండుతన్ జోది పుక్క వమరరరి యేత్తినైయే"122

(ఓ మనసా ! ఘోర కర్ముడు, పౌరుషవంతుడు, రువీడు, ధీరుడు, శూరుడు, సింహమువంటి మహోద్ధతుడు అయిన రాక్షసుని (రావణుని) కులాన్ని నశింపజేసి మరల అతని తమ్ముడికే సముద్రవలయిత లంకా రాజ్యాన్ని ఇచ్చిన స్వీయరాజ్యపాలనమొనర్చి పరమపదించిన అమరాధిపుణ్ణి (రాముని) చూడగలమా?)

## ఆండాళ్

గోదాదేవి పదమూడు పద్యాల్లో కోదండరాముని కొనియాడింది. మాతలి తెచ్చిన రథాన్నధిరోహించి రాముడు రావణునితో యుద్ధంచేసిన విధానం కళ్ళకు కట్టినట్టుగా ఒక పద్యంలో వర్ణించింది ఈమె.

"మాతలితేర్ మున్బుకోల్ కొళ్ల మాయనిరావణన్మేల్ శరమారి
తాయ్తలై యట్రట్రువీళత్తొడుత్త తలైవన్"123

(కర్రగైకొని మాతలి రథసారథ్యం వహింపగా పూర్వంరావణుని ప్రధానాంగాలైన తలలు తెగి పడేట్లుగా బాణవర్షం కురిపింప దొడగిన ప్రభుపు)

## అన్నమయ్య

అన్నమయ్య సంకీర్తనల్లో రామావతారకథనంతా సంక్షిప్తంగా నిక్షిప్తం చేయబడినవనేకములున్నాయి. ఏ ఒకటి రెండు సంఘటనల్లో

మినహా అన్ని ఘట్టాలు ఆ కీర్తనల్లో పొందుపరచబడి ఉన్నాయి. పరశు రామ గర్వభంగం, శూర్పణఖ అవయవ ఛేదనం మినహా రామాయణ ప్రధాన సంఘటనలన్నీ ఒకే కీర్తనలో పొందు పరిచి ఉండటం గమనింపదగి ఉంది,

"చెప్పితే నాశ్చర్యము చేసిన చేఁతలితఁడు
మిప్పిరి మనుజవేషమున బుట్టె నీతఁడు

రాముఁడుదయించె దశరథునికి దమ్ములతో
గామిడైన తాటకిని ఖండించెను
ఆమునియజ్ఞముగాచె హరునివిల్లు విరిచె
ప్రేమమున సీతాదేవి పెండ్లియాడెను,

మడియించె ఖరుని మారీచుని వధియించె
కెడపె వాలిని యాసుగ్రీవునిఁ బెంచె
జలధి బంధించెను సరుగ రావణుఁగొట్టె
బడిసే విభీషణుని పట్టముగట్టెను.

సీతాదేవితో నయోధ్య సింహాసనంబెక్కె
పోతరించి కుశలవ పుత్రులఁ గాంచె
శ్రీ తరుణితోఁ గూడ శ్రీవేంకటేశుఁడై నిల్చె
కౌతుకమున జగము కరుణఁ గాంచెను"124

మధురకవి ఆళ్వార్ తప్ప తక్కిన ఆళ్వార్లు, అన్నమయ్య రామకథను దృష్టిలో ఉంచుకొని యథోచితంగా రచనలు చేశారు రామావతార ముఖ్య ప్రయోజనమైన రావణవధను దాదాపు అందరూ ప్రస్తావించారు. రాముని శిష్టపాలనలో ఒక అంశంగా విభీషణ రక్షణ

నధిక సంఖ్యాకులు కొనియాడారు. ఆళ్వార్ల హృదయాల్లోనూ, అన్నమయ్య అంతరంగంలోనూ, అయోధ్యరాముడు చెరుగని ముద్ర వేశాడనటం అతిశయోక్తి కాదు.

4.3.8 కృష్ణావతారం :

పూర్వం రాక్షసులంతా రాజులై పుట్టారు. భూభారం పెరిగింది. భూమి దాన్ని సహించలేక గోరూపంతో బ్రహ్మదేవుని సమీపించింది. కన్నీరు మున్నీరుగా విలపించింది. బ్రహ్మ భూదేవిని, దేవతలను వెంటబెట్టుకొని వెళ్ళి వైకుంఠుణ్ణి ఆశ్రయించాడు. పురుష సూక్తం పఠించాడు. సమాధి నిమగ్ను డయ్యాడు. అప్పుడు తన కందిన సందేశాన్ని దేవతలకు వినిపించాడు, విష్ణువు వసుదేవుని కుమారుడై పుడతాడని, శేషుడు హరి కళతో అతనికగ్రజుడై పుడతాడని, దేవ దేవతాంగనలు యాదవ యాదవాంగనలుగా జన్మించవలసి ఉంటుందని చెప్పి భూదేవిని, దేవ గణాన్ని పంపివేశాడు.

శూరసేనమహారాజు మధురను రాజధానిగా చేసికొని మధుర దేశాన్ని శూరసేన దేశాన్ని పాలించేవాడు. ఒకనాడతని కుమారుడు వసుదేవుడు దేవకిని వివాహమాడి ఊరేగుతున్నప్పుడు రథం నడుపుతున్న ఆమె అన్నకు అశరీరవాణి వినిపించింది. ఆమె అష్టమ గర్భం వల్ల అతనికి మృత్యువని చెప్పింది. కంసుడు దేవకిని చంపపోయాడు. వసుదేవుడు సానునయవాక్యాలతో వారించినా అగలేదు. తనకు పుట్టిన బిడ్డలనందర్నీ తెచ్చియిస్తానని చెప్పి వసుదేవు డప్పటికాముప్పు తప్పించాడు, ఇచ్చినమాట ప్రకారం వసుదేవుడు తన మొదటి కుమారు డైన కీర్తిమంతుణ్ణి కంసుని కప్పగించాడు. కంసుడు వసుదేవుని

సత్యసంధతకు మెచ్చాడు. ఆ బాలుణ్ణి అతనికి తిరిగి ఇచ్చివేశాడు. తనకు మృత్యుకారకుడైన అష్టమ గర్భ సంజాతుణ్ణి హతమారుస్తానని ఆతన్ని పంపివేశాడు.

నారదుడొకనాడు కంసుని దగ్గరకు వచ్చాడు. దేవకివసుదేవులు, నందాది గోపకులంతా దేవతలని, కంసాదులంతా రాక్షసులని, రాక్షస సంహారార్థమై విష్ణువు దేవకీదేవి అష్టమగర్భంలో పుడతాడనిచెప్పి వెళ్లాడు, కంసుడు వెంటనే దేవకీవసుదేవులను బంధించాడు. తన పరివారంతో కలిసి తక్కిన యాదవులందర్నీ ఓడించాడు. వాళ్లంతా నానాదేశాలకు వెళ్లిపోయారు. కొందరు కంసుని కొలుస్తూ అక్కడే ఉండి పోయారు. కంసుడు దేవకి కుమారులు ఆరుగురునీ వధించాడు. దేవకి ఏడవ గర్భంలో ఉన్న శేషాంశను హరి ఆజ్ఞతో యోగమాయ మందలో ఉన్న రోహిణి గర్భానికి మార్చింది. రోహిణికి బలరాముడు, దేవకికి కృష్ణుడు పుట్టాడు.

హరివల్ల కర్తవ్యం తెలుసుకున్న వసుదేవుడు కృష్ణుణ్ణి మందలో యశోద ప్రక్కన ఉంచి, ఆమె కుమార్తెను తెచ్చి దేవకి ప్రక్కన ఉంచాడు. కంసుడు దేవకి ప్రక్కనున్న శిశువును చంపడానికి ప్రయత్నించాడు. కంసుని చంపేవాడు తనప్రక్కనే పుట్టి ఉన్నాడని చెప్పి శిశురూపంలో ఉన్న యోగమాయ మాయమయింది. కంసుడు మంత్రులతో ఆలోచించాడు. వారు పల్లెల్లో పట్టణాల్లో ఉన్న చిన్న పిల్లల్నందరినీ చంపాలని సలహా ఇచ్చారు. ఇందుకు పూతన అనే రాక్షసి నియోగింపబడింది. పల్లెలు, పట్టణాలు తిరుగుతూ కనిపించిన శిశువులందరినీ చంపుతూ రేపల్లెకు వచ్చింది. నందుని ఇంట బాలకుని

ఉనికి తెలుసుకొని సుందర నారీ రూపంతో ప్రవేసించింది. యశోదా రోహిణులు వారిస్తున్న శిశువుకు పాలివ్వడానికి పూనుకుంది. బాలుడు మూడు గుక్కల్లోనే విషంతోబాటు ఆమె ప్రాణాలు హరించాడు.

కృష్ణుని జన్మనక్షత్రంనాడు యశోదాదేవి ప్రత్యేక పూజలు చేయించింది. బ్రాహ్మణులకు అనేక దానాలిప్పించింది. కృష్ణుని పడక మీద పడుకొబెట్టి కార్యాంతర పారవశ్యంతో అతని సంగతి మరచింది. కృష్ణుడు కొంత సేపటికి ఆకలిగొన్నవానిలా కాళ్లు చేతు లాడించాడు. చేరువనే ఉన్న ఒక బండిని తన్నాడు. అది ఆకాశాని కెగసి అక్కడినుండి నేలగూలింది. కృష్ణుని చంపడానికి వచ్చిన శకటాసురుడు మరణించాడు.

కంసుడు పంపగా తృణావర్తుడనే రాక్షసుడు సుడిగాలి రూపంలో వచ్చాడు. తల్లి తొడమీదనున్న శిశువది తెలుసుకున్నాడు. ఆమెకు బరువయ్యాడు. ఆమె శిశువును క్రిందికి దించింది. సుడిగాలి బాలుణ్ణి పైకి తీసుక వెళ్లింది. కృష్ణుడా రాక్షసుని గొంతు పట్టుకొని తన చేతులతో గట్టిగా పీడించాడు. మోయలేనంత బరువయ్యాడు. రాక్షసుడు తట్టుకోలేక నేలగూలాడు.

బలరామాది గోపకుమారులు కృష్ణుడు మన్ను తిన్నాడని యశోదతో చెప్పారు. మన్నెందుకు తిన్నావని ఆమె కృష్ణుణ్ణి నిలదీసింది. కృష్ణుడు భయం నటిస్తూ తాను తినలేదన్నాడు. తనను కొట్టించేందుకే వాళ్లలా ఆరోపించారన్నాడు. కావలిస్తే తన నోరు చూచుకోమన్నాడు. యశోద చూసింది. విశ్వమంతా కనిపించింది. ఆమె విస్తుపోయింది. వైష్ణవ మాయా ప్రభావం వల్ల పుత్రవ్యామోహంతో అతన్ని ఎత్తుకొంది.

కృష్ణుడు పొరుగిండ్లకు వెళ్లి దొంగతనంగా వెన్నతింటున్నాడని దధిభాండ పికలనాదులు చేస్తున్నాడని ఫిర్యాదులు వచ్చాయి. యశోద అతన్ని రోటికి కట్టివేసింది. కృష్ణుడు రోలీడ్చుకుంటూ వెళ్లి మద్ది మానులకు తగిలించి వాటిని పడదోశాడు. నారద శాపవిముక్తులైన నలకూబర మణిగ్రీవులు నమస్కరించి వెళ్లిపోయారు.

కృష్ణాదులు పశువులు తోలుకొని వెళ్లారు. గో సమూహంలో కొత్త దూడను చూశారు. కృష్ణుడు దాని తీరుకు ఆశ్చర్యపడ్డాడు. తక్కిన వారికి గూడా దాన్ని చూపించాడు. దాన్ని సమీపించి తోక, కాళ్లు గట్టిగా పట్టుకొని చెట్టుకు మోది చంపాడు. ఆ వత్సాసురునితో బాటు చెట్టు రూపంలో ఉన్న కపిత్థాసురుడు గూడా మరణించాడు.

ఒకనాడు గోవులు మేపుతూ గోపాలకులు ఒక వింత బకం చూశారు. ఆశ్చర్యపడ్డారు. అది విజృంభించి కృష్ణున్ని మ్రింగి వేసింది. కృష్ణుడు దాని కడుపులోకి వెళ్లకుండా కంఠంలోనూ నోటి లోనూ క్రీడింపసాగాడు. తట్టుకోలేని బకం అతన్ని కక్కివేసింది. చంచువుతో పొడవటానికి ప్రయత్నించింది. కృష్ణుడు దాని చంచువు పక్షాలను విరిచి చంపాడు. కృష్ణుని చంప వచ్చిన బకాసురుడు దుర్మరణం పాలయ్యాడు.

బలరాముడు మినహా తక్కిన గోపజనంతోను, గోగణంతోను కృష్ణుడడవికి వెళ్లాడు. దాహంతో ఉన్న గోపకులు యమునా నదిలోని కాళీయ హ్రదంలో నీళ్లుత్రాగి మరణించారు. కృష్ణుడు వారిని బ్రతికించాడు, కాళింది మడుగు నీరు శుభ్రపరచాలనుకున్నాడు. తీరస్థ కదంబవృక్షాన్నెక్కి మడుగులో దూకి ఈదసాగాడు. అందులో

సహించలేక కాళీయ సర్పానికి కోపం వచ్చింది. ఆ నాగరాజు తన వాడి కోరలతో కృష్ణుని కాటు వేశాడు. తన శరీరంతో అతన్ని చుట్టి వేశాడు. గో, గోప, గోపీ జనమంతా తల్లడిల్లింది. కృష్ణుడు తన శరీరాన్ని పెంచి పాము పట్టునుండి విడిపించుకున్నాడు. దాని పడగలమీదికెక్కి నాట్యం చేయసాగాడు. కాళీయుడతన్ని మహావిష్ణువుగా భావించి శరణు వేడాడు. కాళీయుని భార్యలు పతిభిక్ష వేడారు. కృష్ణుడు నర్తనం చాలించి కాళీయుని వదిలి పెట్టాడు. అతడు వెన్నుని వేనోళ్ళ స్తుతించాడు. కృష్ణానుమతితో కాళీయుడు అంబుధికి వెళ్ళిపోయాడు.

ఋతువులో గోపికలు కృష్ణుని పొందాలని కాత్యాయిని వ్రతానుష్టానం మొదలుపెట్టారు. తెల్లవారుజామున్నే యమునా నదికి స్నానానికి వెళ్లారు. స్నానం చేస్తుండగా వెనుకనే వచ్చిన వెన్నుడు వారి చీరలనపహరించి తీరస్థవృక్షం మీద కూర్చున్నాడు. గోపికలు తమ చీరలిమ్మని కోరారు. కృష్ణుడు వెలుపలికివచ్చి తీసుకొమ్మన్నాడు. వారు వెలుపలికి వచ్చి కరాచ్ఛాదితమర్మాంగులై చీరలిమ్మని అడిగారు. వారు చేస్తున్న కాత్యాయినీ వ్రతం సఫలమవగా పూర్తి కావాలంటే చేతులెత్తి నమస్కరించమన్నాడు కృష్ణుడు. గోపికలలాగే చేశారు. కృష్ణుడు వారిననుగ్రహించి వారి కోరిక సిద్ధిస్తుందని మోక్షం ప్రాప్తిస్తుందని చెప్పి చీరలిచ్చి పంపివేశాడు.

ఇంద్రయాగం చేయాలని గోపవృద్ధులు కృష్ణుని దగ్గరకు వచ్చారు. కృష్ణుడు ఇంద్రుని గర్వం రూపుమాపాలనుకున్నాడు. యాగానికి కావలసిన వస్తువులన్నీ తెప్పించాడు. బ్రాహ్మణులను మృష్టాన్న దక్షిణ తాంబూల దుకూలాదులిప్పించాడు. మహాగణానికి కావలసిన కనువు విప్పించాడు.

కొండ నర్చించుమని తాసే ఒక కొండై పూజలందుకున్నాడు. వారు పెట్టిన భోజన పదార్ధాలన్నిటిని కొండ రూపంతో ఆహారించాడు. గోపాల సమూహంతో కొండ ప్రదక్షిణం చేసి గోకులం చేరుకున్నాడు. దేవేంద్రునికి కోపం వచ్చింది. తనను నిర్లక్షించిన గోకులం మీప పగ తీర్చుకోవాలను కున్నాడు. ప్రళయప్రవర్త కాలయిన సంవర్తక మేఘాలను పురమాయించి గోకులం మీద శిలావర్షం కురిపించాడు. గోకులమంతా తల్లడిల్లింది. కృష్ణుణ్ణి ఆశ్రయించింది. కృష్ణుడు గోవర్ధనగిరి నెత్తి తన వ్రేలిమీద నిలిపి గో. గోప, గోపీ జనానికాశ్రయం కల్పించాడు. ఏడ హెూ రాత్రులు నిశ్చలంగా నిలబడిన కృష్ణుని శక్తికి దేవేంద్రుడు విసిగి మేఘాలతో వెళ్లిపోయాడు కృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని యథాస్థానంలో ఉంచి తనవారితో గోకులం చేరుకున్నాడు.

కృష్ణుడు శరద్రాత్రిలో వేణుగానం చేశాడు. భువన మోహనమైన ఆ వేణురవం గోపికలను ఆకర్షించింది, విరహోత్కంఠితలై తమ వారందరిని విడిచి కృష్ణుని చేరుకున్నారు. కృష్ణుడు వారిని రాసక్రీడ, జలక్రీడలతో వివిధవిధులుగావినోదింప జేశాడు.

అరిష్టాసురుడు వృషభాకారంతో వచ్చి, గో, గోప, గోపీ జనానికి భీతిపుట్టించాడు. కృష్ణుడారాక్షసునితో పోరి వధించాడు.

యశోద సోదరుడైన కుంభకుడు మిథిల సమీపమందలి మందకు రాజు. ఏడుగురు నిశాటులు వృషభాకారులై అతని మందలో ప్రవేశించి బాధించ సాగారు. వాటిని వధించినవారికి తన కూతురినిచ్చి వివాహం చేస్తానని కుంభకుడు ప్రకటించాడు. కృష్ణుడక్కడికి వెళ్లి వాటిని వధించాడు. కుంభకుని కుమారిరై నీలాసుందరిని వివాహం చేసుకున్నాడు.

కృష్ణుని చంపేందుకు కంసుడు పంపగా కేశి వచ్చాడు. అశ్వాకారుడై వచ్చిన అతనితో కృష్ణుడు, పోరుకు తలపడ్డాడు. అతని చేతిని రాకసుని నోటిలోకి పోనిచ్చి కుంభించి చీల్చి చంపాడు.

రామకృష్ణులను ధనుర్యాగనెపంతో మధురకు తీసుకరమ్మని కంసుడు అక్రూరుణ్ణి నియోగించాడు. అతడు రేపల్లెకు వెళ్లి రామకృష్ణులను సందర్శించాడు. కంసుని ఉద్దేశం తెలయజేశాడు. రామకృష్ణులు మధురకు బయలుదేరారు. దారిలో యమునా హ్రదంలోను, రథంలోను కనిపించి అక్రూరుణ్ణి ఆశ్చర్యపరిచారు.

రామకృష్ణులు గోపాల సహితంగా మధురలో ప్రవేశించారు. రజకుని చంపి కంసుని వస్త్రాలు కట్టుకున్నారు. సుదాముని ఇంటికి వెళ్లి, అతడిచ్చిన పుష్ప దామాలు తీసుకొని అనుగ్రహించారు. కుబ్జయిచ్చిన లేపనాలందుకొని ముప్పంకరలు పోగొట్టి కృష్ణుడామెను సౌందర్యవతిగా చేశాడు.

రామకృష్ణులు కంసుని ధనుశ్శాల ప్రవేశించారు. కృష్ణుడా ధనస్సు నెక్కుబెట్టి విరిచాడు. వారి మీదికి వచ్చిన కావలి రామకృష్ణులిద్దరు కలిసి చంపారు. మావటి వాని ప్రేరణతో మీదికి వచ్చిన కువలయాపీడమనే గజాన్ని కృష్ణుడు వధించాడు. దానిదంతాలతో దంతిపాలకుల్ని హతమార్చాడు.

రామకృష్ణులు మల్లయుద్ధరంగం ప్రవేశించారు. చాణూర ముష్టికులు వారినెదుర్కొన్నారు. కృష్ణుడు చాణూరుణ్ణి బలరాముడు ముష్టికుణ్ణి మల్లయుద్ధంలో మడియించారు. కంసుడు రామకృష్ణులిద్దరిని వెలుపలికి గెంటించమని మంత్రుల నాదేశించాడు. కృష్ణుడు కంసుని మీదికి విజృంభించాడు. కంసుడు గూడా ఖడ్గహస్తుడై యుద్ధానికి

సిద్ధమయ్యాడు. కృష్ణుడతని వెంట్రుకలు పట్టి ఈడ్చి క్రిందపడవేసి వధించాడు. కంసుని మరణంతో అతనిన సోదరులు రామకృష్ణులమీదికి వచ్చారు. బలరాముడు వారినందరిని హతమార్చాడు.

రామకృష్ణులు దేవకివసుదేవులను బంధవిముక్తుల చేశారు. ఉగ్రసేనునికి పట్టాభిషేకం చేశారు. వసుదేవుడు రామకృష్ణులకు ఉపనయనం చేయించాడు వారు సాందీపనికి సేవలుచేసి సంతోప వరిచారు. అరవైనాలుగు విద్యలను, అరవై నాలుగు రోజులలో అభ్యసించి కృతకృత్యులయ్యారు. ప్రభాస తీర్థంలో స్నానంచేస్తూ మరణించిన తన కుమారుణ్ణి గురుదక్షిణగా ఇమ్మని సాందీపని కోరాడు. రామకృష్ణులు సముద్రాన్ని సమీపించి తమ గురుపుత్రుని తెమ్మని కోరారు. ఆ బాలుణ్ణి పంచజనుడు మింగాడని సముద్రుడు చెప్పాడు. అతని నివాసం తెలియజేశాడు. హరి పంచజనుణ్ణి వధించాడు. అతని పొట్టచీల్చి బాలునికి బదులు ఒక శంఖాన్ని చూశాడు. దాన్ని గ్రహించాడు. యముని దగ్గరకువెళ్లి గురుకుమారుని తీసుక వచ్చాడు. సాందీపనికా బాలునప్పగించి అగ్రజునితో మధుర చేరుకున్నాడు.

విదర్భరాజు భీష్మకుడు. అతని కుమార్తె రుక్మిణి. ఆమె కృష్ణుణ్ణి వరించింది ఆమె అన్న రుక్మి శిశుపాలునితో ఆమె వివాహం నిశ్చయిం చాడు. తన మనోగత వాంఛ తెలుపుతూ అగ్నిద్యోతనునిరా రుక్మిణి కృష్ణునికి కబురుపంపింది. కృష్ణుడు వచ్చాడు. పరిపంధి రాజులకాన్ని జయించి రుక్మిణిని తీసుకవెళ్లి రాక్షస వివాహం చేసుకున్నాడు. మిత్రవింద, కాళింది, నాగ్నజితి, భద్ర, లక్షణ, సత్యభామ, జాంబవతు లను కూడా కృష్ణుడు పరిణయమాడాడు.

నరకాసురుడనే రాక్షసుడు అదితి కుండలాలు, వరుణచ్ఛత్రము, మణి పర్వతము అపహరించాడు. దేవేంద్రుడు వచ్చి నరకుణ్ణి యుద్ధంలో వధించుమని కృష్ణుని కోరాడు. కృష్ణుడు సత్యభామా సమేతంగా ప్రాగ్జ్యోతిషపురం సమీపించాడు. పర్వత, జల, పవన, పావక దుర్గాలు భేదించాడు. మురాసురుణ్ణి, అతని కుమారులను వధించాడు. యుద్ధానికి వచ్చిన నరకాసురుని తలను చక్రంతో ఖండించాడు. నరకాసురుడు చెరలో ఉంచిన పదహారువేల రాచ కన్యలను విడిపించాడు. సత్యభామా సమేతంగా స్వర్గానికి వెళ్ళాడు. అదితికి కుండలాలు ఇచ్చివేశాడు. సత్యభామ కోరికమీద పారిజాత వృక్షాన్ని పెకలించి గరుడుని మీద పెట్టుకొని కృష్ణుడు ద్వారకకు బయలుదేరాడు. అమరేంద్రాదులు అతని నడ్డగించారు. కృష్ణుడు ససైన్యంగా వారందరిని ఓడించాడు. ద్వారక చేరుకుని పదహారువేల రాచకన్యలనూ పరిణయమాడాడు.

చిత్రరేఖ తీసుక వచ్చిన కృష్ణ పౌత్రుని వల్ల ఉషాకన్య గర్భవతి అయ్యింది. ఈ వార్త విన్న బాణాసురుడు అనిరుద్ధుని నాగపాశాలతో బంధించాడు. నారదుని వల్ల కృష్ణుడు ఆ వార్తవిని బాణుని రాజధాని చేరుకున్నాడు. అతనితో యుద్ధం చేశాడు. సహాయంగా వచ్చిన శివపరివారంతో బాటు బాణుణ్ణి ఓడించాడు. నాలుగు తప్ప అతని భుజాలన్నీ ఖండించాడు. బాణుడు ఉషానిరుద్ధులను కృష్ణుని కప్పగించాడు.

పౌండ్రకుడనే వాడు వాసుదేవుడనే పేరుపెట్టుకొని అనేక విషయాల్లో కృష్ణుని అనుకరించాడు. తానే అసలు వాసుదేవుడని,

కృష్ణుడు నకిలీవాసుదేవుడని ప్రచారం చేశాడు. చెలరేగి జీవహింసకు పూనుకున్నాడు. కృష్ణుడు అతనిమీదికి దండెత్తి వెళ్లి వధించాడు.

మగధదేశపురాజు జరాసంధుడు. అతడు భైరవపూజ నెపంతో రాజులందరినీ రావించి బంధించాడు. వాళ్లంతా కృష్ణుని దగ్గరకు ఒక బ్రాహ్మణుణ్ణి రాయబారిగా పంపారు. కృష్ణుడు ధర్మరాజుచేత రాజసూయయాగం చేయించేందుకు మొదట అశ్వమేధయాగం చేయించ తలపెట్టాడు. భీమార్జునులను వెంటబెట్టుకొని గిరివ్రజపురం చేరుకున్నాడు, భీకరయుద్ధంలో భీమునిచేత జరాసంధుని చంపించాడు. రాజులందరినీ విడిపించాడు. వాళ్లు కృష్ణుణ్ణి వేనోళ్ల కొనియాడి స్వస్థలాలకు వెళ్లిపోయారు.

రాజసూయయాగం ముగింపు సమయంలో అగ్రపూజ ఎవ్వరి కివ్వాలని ధర్మరాజు ప్రశ్నించాడు సహదేవుడు కృష్ణుడే అందుకు అర్హుడన్నాడు. సదస్యులు సమ్మతించారు. ధర్మరాజు కృష్ణుణ్ణి అర్చించాడు. శిశుపాలుడు కృష్ణుడు అగ్రపూజకు అనర్హుడని నిందిం చాడు. పాండవులు రోషావేశంతో ఆయుధ పాణులయ్యారు. శిశుపాలుడుకూడా వారితో యుద్ధానికి సిద్ధపడ్డాడు. కృష్ణుడాగ్రహించి తన చక్రంతో అతని శిరస్సు ఖండించాడు. సాళ్వుడు కూడా హరి మీది వైరంతో అతన్ని ఎదిరించాడు. కృష్ణుడు యుద్ధంలో అతన్నిగూడా చంపివేశాడు.

పౌండ్రక, శిశుపాల, సాళ్వుల మరణానికి దంతవక్త్రుడు ఉగ్రుడయ్యాడు. దుర్భాషలాడుతూ హరిమీదికి వచ్చాడు. తన

గదను కృష్ణునిమీద ప్రయోగించాడు. కృష్ణుడు కూడా తన గదతో అతని రొమ్ము పగులగొట్టాడు. నెత్తురు కక్కుతూ దంతవక్త్రుడు నేలగూలాడు. తన అన్న మరణంతో తనమీదికి వచ్చిన విదూరథుణ్ణి కూడా కృష్ణుడు చక్రంతో తెగవేశాడు.

పాండవులు అరణ్య అజ్ఞాతవాసాలు ముగించుకొని ఉపప్లావ్యంలో విడిది చేశారు. అయినా ధార్తరాష్ట్రుల కేమీ పట్టినట్టు లేదు. ధర్మ రాజు ఆత్మీయులతో ఆలోచించాడు. ద్రుపద పురోహితుడు ధౌమ్యుణ్ణి ధృతరాష్ట్రుని దగ్గరకు రాయబారిగా పంపాడు. ఫలితం లేకపోయింది. ధృతరాష్ట్రుడు పంపిన సంజయ రాయబారం కర్రవిరుగని, పాము చావని విధమైంది. పాండవులకు మరో రాయబారిని పంపక తప్పలేదు. ఆ కార్య భారమంతా శ్రీకృష్ణుని భుజస్కంధాల మీద మోపి పోయి రమ్మన్నారు. కృష్ణుడు పాండవ ద్రౌపదుల మనోగతాభిప్రాయాలు తెలుసుకొని హస్తినకు బయల్దేరాడు. ధృతరాష్ట్రుని నిండుకొలువులో పాండవుల పక్షంలో ఉన్న న్యాయాన్ని సముచితంగా, సహేతుకంగా ఎత్తి చూపాడు. పాండవులకు భాగమియ్యకపోతే వచ్చే అనర్థాలు తెలియజేశాడు. అయినా దుర్యోధనుని మూర్ఖత్వం సడలలేదు. పైగా దురహంకార దురభిమానాలు పెరిగాయి. కృష్ణుణ్ణి అవమానించే ప్రయత్నం కూడా జరిగింది. కృష్ణుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శించి దివ్యతేజంతో సభ్యులందరిని క్షణంపాటు అంధప్రాయులుగా చేశాడు.

భారతయుద్ధం రానే వచ్చింది. కృష్ణుడు పార్థునికి సారథి అయ్యాడు. యుద్ధరంగంలో గూడా అర్జునునికి వచ్చే ఆపదలు తప్పిస్తూ అతనిచేత దుష్టరాజులను చంపించాడు. తద్వారా భూభారం మాన్పవచ్చిన తన కర్తవ్యాన్ని చాలామట్టుకు పూర్తి చేసుకున్నాడు.

సైంధవుని చంపకపోతే చస్తానని ప్రతిజ్ఞ చేశాడు. కౌరవులు సైంధవుణ్ణి అర్జునునికి కనిపించకుండా చేశారు. పార్థుని రక్షించి శత్రువుల పన్నాగం వమ్ము చేయాలనుకున్న కృష్ణుడు తన చక్రాన్ని సూర్యునికడ్డుపెట్టాడు. రాత్రి కాని రాత్రి వచ్చింది. సైంధవుడు తేలిగ్గా గాలి పీల్చుకుంటూ వెలుపలికి వచ్చాడు. కృష్ణుడతన్ని అర్జునుని చేత చంపించాడు.

ధార్తరాష్ట్రులు నశించాక పాండవులకు రాజ్యమిప్పించి ద్వారకకు బయలుదేరుతున్న కృష్ణుని దగ్గరకు ఉత్తర వచ్చింది. తన గర్భాన్ని భిన్నం చేయడానికి ఘోరాస్త్రం వస్తున్నదని దాని నుంచి తన గర్భస్థ శిశువును కాపాడుమని ప్రార్థించింది. కృష్ణుడు చక్రహస్తుడై అశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మశిరోనాస్త్రాన్ని వారించాడు. ఉత్తర గర్భస్థశిశువు రక్షింపబడింది.

ద్వారకలో నివసించే ఒక విప్రుని భార్య ప్రసవించిన వెంటనే శిశువు మరణించేది. బ్రాహ్మణుడు మృత శిశువును తీసుకొని వచ్చి రాజద్వారంలో పెట్టి విలపించేవాడు. రాజ్యంలో అధర్మం పెచ్చుపెరుగడం వల్లనే ఇలాంటి అకాలమరణాలు సంభవిస్తున్నాయని వాపోయేవాడు. తన శిశువులు దక్కేట్టు ఎవరైనా చూడవలసిందిగా ఆక్రందించేవాడు. అర్జునుని కొకనాడు అతడు మృతశిశువుతో తటస్థపడ్డాడు. అర్జునుడతని వృత్తాంతమంతా తెలుసుకున్నాడు. అతనికి సహాయపడతానని హామీఇచ్చాడు, అతని శిశువును కాపాడలేకపోతే అగ్నిప్రవేశం చేస్తానని ప్రతిజ్ఞ చేశాడు. అర్జునుడు ధనుర్బాణహస్తుడై అప్రమత్తంగా ఉన్నప్పటికీ బ్రాహ్మణి ప్రసవించిన శిశువు

మాయవల్ల ఆకాశంకేసి వెళ్లింది. అర్జునుడు దిక్పాలనగరాలన్నీ గాలించి వచ్చాడు. అయినా లాభం లేక పోయింది. అగ్నిప్రవేశానికి పూనుకున్నాడు. కృష్ణుడతన్ని వారించాడు. వైకుంఠానికి తీసుక వెళ్లాడు. కృష్ణార్జునులక్కడ మహావిష్ణువును సేవించారు. మృతులైన బ్రాహ్మణశిశువులను తీసుకొని వచ్చి అతనికప్పజెప్పారు.

బ్రహ్మేంద్రాది దేవతలు కృష్ణుణ్ణి కలుసుకొని వైకుంఠానికి రమ్మని ప్రార్థించారు. కృష్ణుడంగీకరించాడు పరస్పరం వైరంతో యదువర్గాన్ని సమయించి వస్తానని వారిని పంపివేశాడు. యాదవులను ప్రభాస తీర్థానికి వెళ్లమన్నాడు. వారంతా మదిరాపాన మత్తులై పరస్పరం కలహించుకొని మరణించారు. బలరాముడు యోగమార్గంలో వెళ్లి అనంతునిలో ఐక్యమయ్యాడు. కృష్ణుడు ఒక ఏకాంత ప్రదేశంలో పండుకొని ఉండగా అతని కాలి బొటన వ్రేలిని హరికర్ణంగాభావించి ఒక బోయవాడు బాణప్రయోగం చేశాడు. కృష్ణుడునారదాది ఋషులు, బ్రహ్మాది దేవతలు తన్ను కొలిచిరాగా వైకుంఠానికి వెళ్లాడు. అతని శరీరవిగ్రహం జగన్నాథంలో నిలిచింది.

అవతారాలన్నిటిలోనూ సర్వులకత్యంత ప్రీతికరమైన అవతారం కృష్ణావతారం. కృష్ణుడుమాయా మానుష విగ్రహుడు. దివ్యలీలా వినోదుడు. ఆకర్షణీయ సౌందర్యము కలవాడు. చక్కని రాజకీయ వేత్త, దుష్టశిక్షణ కర్తవ్యంలో దీక్షగలవాడు. కాబట్టే ఆయన అందరికీ ఆరాధ్యుడయ్యాడు.

ఆళ్వారులు, అన్నమయ్య కూడా తక్కిన అవతారాల్లో కంటె కూడా కృష్ణావతారంలో ఎక్కువ శ్రద్ధాసక్తులు కనబరిచారు. ఆ

అవతారం పట్ల తమకున్న విశేషభక్తి ప్రపత్తులను వెల్లడించు కున్నారు.

## పొయ్‌గై ఆళ్వార్

ఈ ఆళ్వార్ ఇరవైఎనిమిది పద్యాల్లో కృష్ణుణ్ణి కీర్తించాడు. సైంధవ వధ ఘట్టంలో కృష్ణుడు అన్యాయాన్ని అన్యాయంతో ఎదుర్కొన్నతీరు పేర్కొంటూ, అలా ఎందుకు చేశావన్న ఆళ్వార్ ప్రశ్న మనోజ్ఞంగా ఉంది.

> "మయుంగ వలంపు రివాయ్ వైత్తు-వాసత్
> తియంగు, మెరికది రోన్ తన్నై ముయుంగమరుళ్
> తేరాళియాల్, మఱైత్తదేన్ నీ తిరుమాతే
> పోరాళికై యాల్ పొరుదు"125

(లక్ష్మీపతీ! యుద్ధరంగంలో శత్రువులకు మైకం కమ్మేటట్టు శంఖాన్ని నోట బెట్టి చక్రహస్తుడై పోరుతూ ఆకాశంలో సంచరించే సూర్యునికి చక్రాయుధం నడ్డు పెట్టెవెందుకు ?)

ఈపద్యంలో కృష్ణుడు కూడా పోరినట్టు ఒక భావం ధ్వనిస్తూ ఉంది. అది ప్రత్యక్షయుద్ధం కాదు. కృష్ణతీక్షణ దృక్ ప్రసార మాత్రంతోనే శత్రువీరులు మరణించినట్టు చెబుతారు. దీన్ని దృష్టిలో పెట్టుకొనే పొయ్‌గై ఆళ్వార్ పై పద్యంలో వ్యక్తమయ్యే అభిప్రాయాన్ని వెలిబుచ్చి ఉండవచ్చు.

## పూదత్తాళ్వార్

లీలామానుష విగ్రహుడైన కృష్ణుణ్ణి మనసులో ఉంచుకొని భూత యోగి పందొమ్మిది పద్యాలు చెప్పాడు. వత్సాసురునితో కపిత్థాసురుని తెగటార్చి, శత్రువును శత్రువుతో తద్వారా ఒకేసారి శత్రువులిద్దర్నీ వరి మార్చిన ఘనత కృష్ణునికే దక్కింది. అటువంటి కృష్ణునిపట్ల ఆళ్వార్ అత్యంత ప్రేమాభిమానాలు కలిగి ఉండటం అవి తనలోనే ఇమిడి ఉండజాలవని వెల్లడించడం గమనించదగిన విషయం.

"........... కణ్ణనే విణ్ణవర్క్కు
మేలావియన్ తుళాయ్క్కణ్ణియనే మేలాల్
విళవిన్కాయ్, కన్ఱినాల్ వీళ్తవనే ఎన్దర్
అళవన్ఱాల్ యానుడైయవన్బు"126

(కృష్ణా! అమరోన్నతుడా! చారు తులసీదళదామా! పూర్వం కపిత్థాన్ని వత్సవంతో కూలవైచినవాడా! నీమీది నా ప్రేమ నాలో అణిగియుండేవి కాదు.)

## పెరియాళ్వార్

మహామహిమోపేతుడైన కృష్ణుణ్ణి మనసారా స్మరిస్తూ మహా యోగి చెప్పిన పద్యాలు ముప్పై రెండు. మానినీ రూపంతో వచ్చిన మాయావి పూతనను మడియించినవాడు, మహీభారాన్ని తగ్గించేందుకు దుష్టమహీపతులందర్నీ మహా సంగ్రామంలో సంహరించినవాడు, సామాన్య మానవ మహిళ యశోదకు భయపడినట్లు నిలువడం ఈ ఆళ్వారుకు ఆశ్చర్యం కలిగించింది. మాతృత్వానికి కృష్ణుడిచ్చిన

విలువ అతనికి స్ఫురించింది. మనసు ఆనందంతో గంతులు వేసింది తన ఈ ఆనందాన్ని ప్రపంచంతో పంచుకోవాలన్న తపనకు ప్రతీకగా ఈ పద్యం వెలసింది.

"అడైన్దదరవణై మేల్ ఐవర్కాయ్ అన్రు
మిడైన్దదు, బారద వెంపోర్ ఉడైందదువుం
అయ్చ్చిపాల్ మత్తుక్కే అమ్మనే వాళెయిట్రు
వేయ్చ్చి పాలుండబిరాన్"127

(ఖడ్గముల వంటి వాడి కోరపండ్లుగల రక్కసి (తపూన) స్తన్యం గ్రోలిన ప్రభువు శయనించింది శేష తల్పంమీద. పూర్వం ఒకప్పుడు పంచ పాండవులకొరకు నడిపింది భారతయుద్ధం. భయపడినిలిచింది వ్రేత (యశోద) పట్లగల మాతృవ్యామోహం వల్లనే.)

## తిరుమళిశై ఆళ్వార్

భక్తిసారుడు యీబై రెండు పద్యాల్లో కృష్ణుని పట్ల తనకు గల భక్తిని వెల్లడించుకున్నాడు. భూభారం మానిపేందుకే కృష్ణుడు పార్థ సారథి అయి దుర్యోధనాదులను మట్టుపెట్టించాడని, దుష్టశిక్షణ శిష్ట రక్షణ కర్తవ్యంగాగల అతన్నితప్ప అన్యులను దైవంగా ఆదరించనని ఈ ఆళ్వార్ చెప్పాడు. కృష్ణుడు శిష్టులైన పాండవులను దుష్టుల ఉపద్రవాలనుంచి తప్పించి రాజ్య పునఃప్రాప్తికి దోహదం చేసి సుఖింప జేశాడు. యుద్ధంలోని హతులైన శత్రువులకు వీర స్వర్గం లభించింది. శత్రువులకు హాని కలిగినట్టు పైకి కనిపించినా స్వర్గసుఖం లభించింది. ఈ విధంగా కృష్ణుడు అందరికీ సౌఖ్యాన్ని కలిగించాడు. సర్వజన

సాఖ్యసంఘాత మ్మాత్రమే దేవుడవుతాడు. కానీ అన్యులు ఎలా అవుతారు? కాబట్టి ఈ ఆళ్వార్ కష్ణుని తప్ప అన్యులను దేవుడుగా ఆదరింపనని చెప్పడం ఎంత్తైనా శ్లాఘించదగి ఉంది.

"పార్ మిగుత్త భారమున్ మున్నొళిచ్చువారుచ్చునన్
తేర్ మిగుత్తు మాయమాక్కి నిన్రుకొన్రు వెన్రిశేర్
మూరపక్కు వాన్ కొడుత్తు వైయమైవర్ పాలదాం
శీర్ మిగుత్త నిన్నలా, లోర్ దెయ్వం నాన్మదిప్పనే"128

(పూర్వం పెచ్చుపెరిగిన భూభారాన్ని పోగొట్టేందుకు అర్జునుని రథం నడిపి మాయలు చేసి నిలిచి (శత్రువులను) సంహరించి జయకాముతైన మహారథులకు (దుర్యోధనాదులకు) వీర స్వర్గం ఇచ్చి భూమండల్లాన్ని పంచపాండవులదిగా చేసిన కీర్తిమంతుడైన నిన్ను తప్ప అన్యదైవాన్ని నేను ఆదరిస్తానా?

## తొండరడిప్పొడి ఆళ్వార్

పద్యపంచకంతో ఈ ఆళ్వార్ పాంచజన్యహస్తుణ్ణి కొనియాడాడు. అహంకారం నశిస్తే అనంత సౌఖ్యం సిద్ధిస్తుంది. దాన్ని నశింప చేసుకోవడం మహా- మహులకూడా సాధ్యమయ్యే పనికాదు. కాబట్టి ఇతరులను ఆశ్రయించవలసి ఉంది. అహంకారానికి ప్రతీక ఏనుగు. కృష్ణుడు దాన్ని వధించాడు. ఈ విషయం చెప్పడం ద్వారా తొండరడి ప్పొడి ఆళ్వార్ మన అహంకార వినాశనానికి కృష్ణుణ్ణే ఆశ్రయించుమని ప్రబోధించినట్లనిపిస్తుంది.

"వళ వెళుం దవళ మాత మత్తురై మానగరం తన్నుళ్
కవళమాల్యానై కొన్రకణ్ణనై"129

(అందమైన తెల్లని మేడలుగల మథురా నగరంలో పెద్ద ఏనుగును చంపిన కృష్ణుణ్ణి)

## కులశేఖరాళ్వార్

ఇరవైఏడు పద్యాల్లో ఈ ఆళ్వార్ కృష్ణుణ్ణి సంస్మరించాడు. యదు-శేఖరుని బాలక్రీడలు కులశేఖరుణ్ణి ఎంతగానో ఆకర్షించాయి. అవి జరుగుతున్నపుడు స్వయంగా చర్మ చక్షువులతో వాటిని చూడలేక పోయినందుకు వాపోయాడు. ఇప్పుడైనా బాలకృష్ణుని క్రీడలు చూడగలిగే ఉపాయం ఉంటే అనుగ్రహించుమని ఆయన సర్వశక్తి మయుణ్ణి అర్థించడం రమణీయంగా ఉంది.

"కుంట్రినాల్ కుడైకవిత్తదుం కోలక్కురవైకోత్తదుమ్
కుడమాట్టుమ్
కున్టినాల్ విళవెరిందదుం కాలాల్ కాళియన్
తలైమిదిత్తదుంముదలా
వెన్రిశేర్ పెళ్లైనల్, విళైయాట్టమనైత్తిలుం,
అంగెన్నుళ్ళముళ్ కుళిర
ఒన్ట్రుంకండిడప్పెట్రిలేనడియేన్
కాణుమారినియుండెనిలరుళే"130

(కొండను గొడుగుగా ధరించింది, రాచక్రీడ, కుంభక్రీడలు సలిపింది, వత్సాసురునితో కపిత్థాసురుని వేసింది, పాదంతో కాళీయుని తల త్రొక్కింది, జయోపేతాలైన బాల్యక్రీడలన్నిటిలోనూ ఒకదాన్ని కూడా మనసు పరవసించేట్లు, అక్కడ నేను చూడలేకపోయాను. ఇప్పుడు దర్శించే ఉపాయం ఏదైనా ఉంటే అనుగ్రహించుము.)

## తిరుమంగై ఆళ్వార్

శ్రీ కృష్ణుని సద్వృత్తాన్ని మనసులో ఉంచుకొని కలికంద్రిచెప్పిన పాశురాలు మూడు వందలా యనభై ఒకటి. కృష్ణుని పట్ల ఈయనకు గల శ్రద్ధాసక్తులకు పై పద్య సంఖ్య తార్కాణం. కృష్ణుడు తాను స్వయంగా చంపగా మిగిలిన రాజులను భారతాహవంలో కడతేర్పించాడు. తద్వారా భూభారాన్ని తగ్గించాడు. ఈ అంశాన్ని ఆళ్వార్ ప్రస్తావించిన తీరు ప్రశంసనీయంగా ఉంది.

"పన్నియ బారం పార్ మగట్ కొళియబ్బారద
మాపెరుంపోరిల్
మన్నర్గళ్ మడియ మణినెడున్ తిండేర్
మైత్తునర్కుయ్త్తమామాయన్"131

(భూదేవికి గల మహాభారం నశించేట్లుగా మహాభారతయుద్ధంలో మహీపతులు మరణించేట్లు, బావమరిదికి (అర్జునునికి) గంటలతో కూడిన దృఢమైన గొప్పరథం నడిపిన మహామాయావి)

కౌరవులు ద్రౌపదికి మనః క్లేశం కలిగించారు. ఆమె కృష్ణుణ్ణి ప్రార్థించింది. అతడామె మనః క్లేశాన్ని పోగొట్టాడు. పైగా ఆమె మనః క్లేశానికి కారకులైన ధార్తరాష్ట్రులభార్యలకు శాశ్వతమైన మనోవ్యథ కలిగించాడు. "అవశ్యమను భోక్తవ్యం, కృతం కర్మ శుభాశుభం" అనే కర్మ సిద్ధాంతాన్ని చాలా అర్థవంతం చేశాడు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని తిరుమంగై ఆళ్వార్ ఒకచక్కని పాసురాన్ని రచించాడు. అది రసిక జనోల్లాసకరంగా ఉంది.

"అందకన్ సిరువనరసర్త్త మరసర్కళై యవనణియిళై
యైచ్చన్ఱు
ఎన్దమక్కురిమై చెయ్యెనత్ తరియాదెం పెరుమానరు ళెన్న
సందమల్ కుళలాళలక్కణ్ నూత్తువర్తం పెండిరు మెయ్ది
నూలిళప్ప
ఇందిరన్ సిరువన్ తేర్ మున్ నిన్రానై
తిరువల్లికేణిక్కణ్డేనే" 132

(అంధునికుమారుడగు రాజరాజు సోదరుడు (దుశ్శాసనుడు) ఆభరణ భూషితను (ద్రౌపదిని) సమీపించి మాకు దాస్యం చేయమంటే (సహించక) ప్రభో! నన్ననుగ్రహించుమనగా సుందరకృష్ణవేణి (కృష్ణ) మనః క్లేశాన్ని నూర్గురు (కౌరవుల) భార్యలునూ పొంది మాంగల్యాలు కోల్పోయేట్లుగా ఇంద్రపుత్రుని (అర్జునుని) రథానికి ముందర (సారథిగా) నిలబడిన వాణ్ణి తిరువల్లిక్కేణిలో చూచాము)

తిరుప్పాణాళ్వార్

ఈ ఆళ్వార్ కృష్ణునికి సంబంధించి ఒక పద్యాన్ని మాత్రమే చెప్పాడు. ఎన్నో విధాలుగా కృష్ణుడు ఉండగా వెన్న తిన్న గోపాలుడొకడు మాత్రమే ఈ నవనీత హృదయుని కంటబడినట్టున్నాడు.

"కోవల నాయ్ వెణ్ణై యుండవాయన్" 133
(గోపాలుడై వెన్న తిన్న నోరు గలవాడు)

పెరియాళ్వార్

కృష్ణునిపట్ల మిక్కలి మక్కువ గల ఈ ఆళ్వార్ కృష్ణావతార కథను దృష్టిలో ఉంచుకొని ఇన్నూట ముప్పైమూడు పాశురాలు

చెప్పాడు. కృష్ణావతార కథలోని ముఖ్యాంశాలైన శ్రీకృష్ణ జననం, యదుకుల రక్షణం, గోపికలతో క్రీడించడం, కంస వధ ఒకే పద్యంలో ఇమిడ్చి హృద్యంగా చెప్పడం గమనించదగి ఉంది.

"ఇరుట్టిల్ పిరందుపోయ్ ఏళైవల్లాయర్
మరుట్టై త్తవిర్ప్పిత్తువన్ కంజన్‌మాళ
పురట్టి యన్నా ళెంగళ్ పూంపట్టు కొండ
అరట్టన్ ................................"134

(రాత్రి జన్మించి గోకులం వెళ్లి ప్రేతల భయాన్ని పోగొట్టి బలీయుడైన కంసుడు మరణించేట్లు అతని కాయాన్ని పొర్లించినవాడు, పూర్వం మాపట్టువీరలను అపహరించిన తుంటరి అని గోపికలు చెప్పినట్టు ఈ పద్యం వ్రాయబడి ఉంది.

మధుర కవి ఆళ్వార్

ఈ ఆళ్వార్ గురువునే దైవంగా భావించిన వ్యక్తి. శ్రీకృష్ణ లీలలు కొనియాడిన తన గురువునుద్దేశించి ఒక పద్య దశకంచెప్పాడు· అందులో కృష్ణుని ప్రస్తావించి అటువంటి మహానుభావుని కొనియాడిన వాడా! అని తన గురువును ఈయన సంబోధించాడు. ఇతరులచేత తన్ను బంధింపజేసుకున్న మాయావి అని ఈ ఆళ్వార్ కృష్ణ ప్రస్తావన చేశాడు. జరిగేవన్నీ భగవత్సంకల్పం వల్లనే జరుగుతాయనీ, అయినా ఆవేవీ తనకు తెలియనట్టు ఉండే కృష్ణుడు మాయావి అని ధ్వనింప జేశాడు.

"కణ్ణినుణ్ చిరుతాంబినాల్
కట్టుణ్ణ ప్పణ్ణియ పేరుమాయన్"135

(ముడులతో సున్నగా ఉన్న త్రాటితో తన్ను బంధించేట్టు చేపిన మహా మాయావి.)

## నమ్మాళ్వార్

కృష్ణుని కీర్తిస్తూ నమ్మాళ్వార్ రచించిన పద్యాలు మున్నూట యిరవై తొమ్మిది. రథం నడిపే సారథిచేతిలో మారణాయుధం ఉండదు. చేరులకోల మాత్రమే ఉంటుంది. కృష్ణుడు పార్థసారథిగా చేరులకోల చేతబట్టి తన నేర్పుతో అర్జునుని ద్వారా శత్రుసంహారం చేసి భూభారం తగ్గించాడు. మారణాయుధం చేయవలసిన పనిని చేరుల కోల చేయడం అతని గొప్పతనాన్ని వెల్లడిచేస్తూ ఉంది. సకల దుఃఖాలకు కారణమైన ఈ శరీరం నుంచి వెలువడి భగవదైక్య మయ్యేందుకు అటువంటి మహానుభావుడే దోహదం చెయ్యాలి. ఇందుకై నమ్మాళ్వార్ కృష్ణుణ్ణి ప్రార్థిచాడు.

"కొల్లామాక్కోల్ కొలై శెయ్దు బారదప్పోర్
ఎల్లాచ్చేనైయుమేఱరునిరత్త పత్తవెండాయ్
పొల్లావాక్కైయిన్ పుణర్వినై యరుక్కలరా
చొల్లాయానున్నై చార్ వదోర్‌సూళిచ్చియే"136

(భారత యుద్ధంలో మారణాయుధంకాక, గుర్రాలను నడిపే చేరుల కోల చేతబట్టి శత్రువులను వధించి విశాల భూమండలంలోని సైన్యమంతటిని సంహరించిన స్వామి! దుఃఖదాయకమైన శరీర సంబధం పోగొట్టుకోవలనన్నా పోదు. నేను నిన్ను పొందే ఉపాయం తెలియచెప్పు)

## ఆండాళ్

గోదాదేవి గోపీ వల్లభుణ్ణి మనసులో నిలుపుకొని డెబ్బయ్ ఐదు పాశురాలు చెప్పింది. విష్ణుదేవుని గాఢపరిష్వంగం కోసమే పరితపించిన ఈమెకు శిశుపాలుని నిస్తేజునిగా జేసి రుక్మిణిని తీసుక వెళుతున్న కృష్ణుడు మనోనేత్రంముందు గోచరించాడు. తన ఆనందానుభూతిని లోకంతో పంచుకొనే ప్రయత్నాన్ని ఆమె ఈ పద్యాంశంద్వారా చేసింది.

"కణ్ణాళజ్ కోడిత్తు కన్నితనై క్కైప్పిడిప్పాన్
తిణ్ణాన్నిన్ దిరుంద శిశుపాలన్- తేశళిన్దు
అణ్ణాన్ దిరుక్క వేయాంగవళై కైపిడిత్త
పెణ్ణాళన్........"137

(వివాహ సన్నాహాలు పూర్తి అయ్యేసమయంలో కన్యా పాణిగ్రహణం చేయడానికి దృఢంగా ఉన్న శిశుపాలుడు నిస్తేజుడై ఊర్ధ్వముఖుడు కాగా అక్కడ ఆమెను (రుక్మిణిని) చేపట్టిన నారీవల్లభుడు)

## అన్నమయ్య

శ్రీకృష్ణుడు శృంగార రసాధిదేవత, దక్షిణ నాయకుడు. తన జ్ఞాన మహిమలను ప్రదర్శించి సాక్షాత్మహావిష్ణువనిపించుకొన్నవాడు. పై అంశాలవల్ల కృష్ణునికి తక్కిన అవతారాలకన్నా ప్రత్యేకత ఉంది. అందుకే ఈ కృష్ణావతారకథ అన్నమయ్యను విశేషించి ఆకర్షించి నట్టుంది. శ్రీకృష్ణుని దుష్టశిక్షణ, బాల్యక్రీడాదులు వస్తువుగా ఆధ్యాత్మిక పరంగాను, గోపికలతో శ్రీకృష్ణుని క్రీడావిలాసాలు వస్తువుగా శృంగార పరంగాను అన్నమయ్య అసంఖ్యాకంగా సంకీర్తనలు వ్రాశాడు.

కనియు గానరు నీ మహిమ కౌరవ కంస జరాసంధాదులు
మనుజులు దనుజులఁ జంపిరనఁగవిని మరి నీ
శరణముచొరవలదా

పుక్కటనే లోకములు చూపితి పూతకి చ న్నెటె దాగితివి
పక్కసనె బండి దన్ని విరిచితివి బాలులు సేసెటి
పను లివియా

అక్కరతో తృణావర్తు నణఁచితివి ఆఁబోతుల కీటణఁచితివి
చిక్కించి యనలము చేత మింగితివి శిశువులు సేసెటి
పను లివియా

తొడిఁబడ మద్దులు భువిపైఁగూలఁగ దొబ్బి
యఘాసురుఁజంపితివి
బడినె గోవర్ధనగిరి యెత్తితి పడుచులు సేసెటిపను లివియా
అడరి బ్రహ్మమాయకుఁ బ్రతిమాయలు అట్టే గడించి నిలిచితివి
పిడికిట చాణూరు సేనుగఁగొట్టితి పిన్నలు సేసెటి పనులివియా

కాళింగునిమద మణఁచి దవ్వగా కడగడలకు పోఁజోపితివి
గోలవై యజ్ఞఫలము లిచ్చితివి గోవాళ్లు సేసెటిపను లివియా
యీలీల శ్రీవేంకటాద్రి మీఁదనే యిందరికిని పొడచూపితివి
బేలుదనంబుల నెంచిచూడ పసిబిడ్డలు సేసెటి పనులివియా138

ఎంత కత నడపితివేమి జోలిఁబెట్టితివి
చింతించ లోకములు నీ చేతివే కావా

కౌరవులఁబాండవుల కలహము పెట్టనేల
నేరిచి సారథ్యము నెఱపనేలా........

కోరి భూభార మణ చేకొరకైతే నీచే చక్ర
మూరకే వేసితే దుష్టు లొక్క మాటే తెగరా"139

కృష్ణుడు అధ్యాత్మ, శృంగారాలు రెంటినీ తనలో ఇముడ్చుకొన్న మహామహుడు. ప్రవృత్తి నివృత్తి మార్గాలకు ప్రతీక. మానవాతీత మహిమాన్వితుడు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణలతో భూభారాన్ని పోగొట్టి సర్వులకూ సంతోషం సమకూర్చినవాడు. అందుకే కాబోలు ఆళ్వార్లు, అన్నమయ్య, అతన్ని కొనియాడారు. అవతార పురుషుల్లో ప్రత్యేక స్థానమిచ్చి తమ భక్తి ప్రపత్తులను ప్రకటింపుకున్నారు.

4.3.9 బుద్ధావతారం:

బుద్ధావతార విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. హృదయవాదులు కొందరు బౌద్ధమత సంస్థాపకుడైన గౌతమ బుద్ధుడే (సిద్ధార్థుడే) దశావతారాల్లోని బుద్ధుడని అభిప్రాయపడుతున్నారు. త్రిపురాసుర సంహారంకోసం అవతరించిన బుద్ధుడే దశావతారాల్లోని వాడని పౌరాణిక వాదులు భావిస్తున్నారు. హిందూసమాజంలో గణనకెక్కిన ఏ మహాపురుషుడు గానీ గౌతమబుద్ధుణ్ణి దశావతరాల్లోని బుద్ధుడుగా అంగీకరించినట్టు తెలియడం లేదు. వారందరుకూడా త్రిపురాసుర సంహారం కోసం బుద్ధరూపం ధరించి వచ్చిన వైష్ణవాంశే దశావతారాల్లోని బుద్ధుడని అభిప్రాయపడుతున్నారు. శ్రీమదాంధ్ర మహాభాగవతం కూడా ఈ విషయాన్నే బలపరుస్తూ ఉంది.

మ॥ "అతిలోలాత్ములు సూనృతేతరులు భేదాచారసంశీలు రు
ద్ధతపాషండమతౌపధర్మ్యులు జగత్సంహారులైనట్టియా

దితి సంజాతు లధర్మవాసనల పర్తింపం దదాచారసం
హతమాయించి హరించె దానవులపద్మాక్షుండు బుద్ధాకృతిన్"140

ప్రస్తుతికెక్కిన ప్రాచీన ప్రసిద్ధ కవులనేకులు కూడా ప్రాచీన బుద్ధుణ్ణి దశావతారాల జాబితాలో చేర్చి ప్రశంసాపూర్వకంగా రచనలు చేశారు.

శ్రీనాథుడు తన కాశీఖండంలో విష్ణువు ధర్మవిముఖులుగా చేసేందుకు నగర ప్రవేశం చేస్తున్న ఘట్టంలో బుద్ధుణ్ణి గురించి ప్రస్తావించాడు.

తే॥ "త్రిపుర కాంతల శీలంబు లపహరింప
బుద్ధి వేషంబు గైకొన్న పోకులాడు
జలజనాభుండు సుగత వేషము ధరించెఁ
గాశికా ప్రజకుల ధర్మగతి హరింప"141

ముక్కుతిమ్మన తన పారిజాతాపహరణంలో దశావతారాలను కీర్తిస్తూ బుద్ధ కల్కి అవతారాలను ఒకే పద్యంలో కొనియాడాడు.

క॥ "రక్కసి మగువల యాలువు
మొక్కపఱిచె దీనపాపములగమ్మి గాలం
ద్రొక్కెదవు నీవ యింటికి
నిక్కముగా నిన్నుం బొగడ నేర్తునే కృష్ణా"142

తెనాలి రామకృష్ణుడు పాండురంగ మాహాత్మ్యంలో దశావతారాలను కొనియాడుతూ బుద్ధావతార ప్రస్తావను చేశాడు.

చ॥ "ప్రతిదిన కేశలుంచనపురాయిడి నెట్టన బట్ట ట్టి, పైఁ
బుతపుతమంచు నున్న కుఱుపోఁతలన్ ధరియింపనోడియున్

సతమగుసామ్ముగా నవిత్రజాలవుగా శిఖిపించవల్లి స్వా
గతమత ధుర్య దానిగిటిగిట్టుము పుట్టముమిన్న కేటికిన్?143

ధరణీ దేవుల రామయ మంత్రి రచించిన దశావతార చరిత్రలో కూడా ప్రాచీన బుద్ధుని చరిత్ర చోటు చేసుకొని ఉంది. కుమార స్వామి తారకాసురుణ్ణి వధించాడు. అతనికి కుమారులు ముగ్గురు. వారు తారకాక్షుడు, కమలాక్షుడు, విద్యున్మాలి. తమ తండ్రి మరణం పట్ల వీరు దురంత సంతాపం పొందారు. తమ తండ్రిలాగే పరాక్రమించి త్రిలోకాల్లోనూ తమ ఆధిక్యతను సంస్థాపించుకోవాలనుకున్నారు. ముగ్గురూ బ్రహ్మను గురించి వెయ్యి సంవత్సరాలు ఘోరంగా తపస్సు చేశారు. బ్రహ్మ ప్రత్యక్షమయ్యాడు. వరాలు కోరుకొమ్మన్నాడు. రాక్షసులు ముగ్గురూ అమరత్వాన్ని కోరుకున్నారు. బ్రహ్మ దాన్ని వదలి మరో వరం కోరుకోమన్నాడు. తారకుని కుమారులు శత్రు దుస్సాధ్యమయిన త్రిపురాలు కావాలని కోరుకున్నారు. బ్రహ్మ మయుణ్ణిపిలిచి వాళ్ళకు పురత్రయం నిర్మించి యిమ్మని పురమాయించాడు. ఆ మూడు పురాలు ఒద్దికై ఒకప్రక్కకు వచ్చినప్పుడు ఒక బలీయునిచేత నాశనమవుతాయని బ్రహ్మ తిరోహితుడయ్యాడు.

తారకాక్షుడు స్వర్గంలో హేమపురాన్ని, కమలాక్షుడు ఆకాశంలో రజితపురాన్ని, విద్యున్మాలి భూమిలో అయసపురాన్ని పాలించసాగారు. దిక్పాలకుల పట్టణాలను నేలమట్టం అయ్యేట్టు, పర్వత శృంగాలు పగిలేటట్లు గ్రహాలు ఊడిపడేటట్టు పాతాళవాసులు పరుగెత్తేటట్టు దేవతా విమానాలు నేలకూలేటట్టు త్రిపురాలు తిరుగసాగాయి. ఆ పురాలను నశింపజేసేందుకు ఎవరికీ సాధ్యం కాలేదు.

బ్రహ్మ, శంకరులతో దేవతలు వైకుంఠానికి వెళ్ళారు. శ్రీమన్నారాయణుని సందర్శించారు. సవినయంగా సన్నుతించారు. త్రిపురదైత్యుల సంగతి విన్నవించారు. మహావిష్ణువు అంతా గ్రహించాడు. "త్రిపురాసురులు వేదవిహితాచారసంపన్నులు. వాళ్ల భార్యలు పరమ పతివ్రతలు. పైగా తారకాక్షుని కుమారుడు బ్రహ్మ, శంకరుల గురించి తపస్సుచేసి బ్రహ్మ అనుగ్రహం వల్ల తనపురంలో ఒక అమృత కూపం నెలకొల్పేట్టు చేసుకున్నాడు. దేవతల మీదికి యుద్ధానికి వెళ్లి నొచ్చిన, మరణించిన రాక్షసులను ఆ అమృతరసంతో మయుడు బ్రతికిస్తాడు. కాబట్టి వాళ్లను జయించడం తేలికైన పని కాదు; అయినా ఉపాయమేదైనా ఆలోచిస్తాను మీరు వెళ్లిరండ"ని వైకుంఠుడు వారినందరినీ పంపివేశాడు.

విష్ణువు గోవయ్యాడు. బ్రహ్మ దూడయ్యాడు. వాళ్ళిద్దరూ హేమ పురంలో ప్రవేశించారు. చూపరులకు కనువిందుగ తిరుగ సాగారు. రాక్షసులు ఆ గోవత్సాల తీరుకు ఆశ్చర్యపడుతూ తన్మయులై చూస్తూ ఉండిపోయారు. గోరూపంలోవున్న విష్ణువు అమృత కూపంలో పడ్డాడు. అమృతరసాన్నంతా ఆస్వాదించి బ్రహ్మతో సహా అంతర్హితుడయ్యాడు. రాక్షసులంతా చూస్తున్నా ఏమీ చేయలేకపోయారు. జరిగింది తెలుసుకొని రాక్షసులకు కీడు మూడిందని మయుడు విచారించాడు.

బోడితల, కావి బట్టలు, చేత బర్హిబర్హముతో బుద్ధావతారం ధరించి విష్ణువు దానవపురానికి వెళ్ళాడు. వైదికాచారాలను యుక్తి యుక్తంగా ఖండించాడు. యథేచ్ఛగా విహరించడం సౌఖ్యప్రద మన్నాడు. వేదప్రతిపాద్యాలు అభూత కల్పనలని చెప్పాడు. దానవులను వేదాచార విముఖులుగా యథేచ్ఛావిహారులుగా మార్చివేశాడు.

బుద్ధుడు రాక్షసుల అంతఃపురంలో ప్రవేశించాడు. అంతఃపుర స్త్రీలు శాంభవీసదనంలో ఆమెను అర్చిస్తూ కనిపించారు. బుద్ధుడు అక్కడికి వెళ్ళగానే వాళ్లంతా అక్కడినుంచి నిష్క్రమించారు. అభీష్టాలనిచ్చేందుకు వచ్చిన బుద్ధదేవుడు తానని పరిచారికల ద్వారా బుద్ధుడు చెప్పి పంపాడు. అసురాంగనలు అతన్ని సమీపించారు. అతడు వారు చేస్తున్న గౌరీ పూజను నిందించాడు. శిలలకంటే వృక్షాలే నయమన్నాడు. అవి అనేక శుభాలను చేకూరుస్తాయన్నాడు. శుక్ర వారంనాడు సుస్నాతలై వివస్త్రలై అశ్వత్థ వృక్షాన్ని కౌగలించుకుంటే అభీష్టాలు సిద్ధిస్తాయని అసురాంగనల నాశీర్వదించాడు.

బుద్ధుడు ప్రమదావనంలో ఒక అశ్వత్థ వృక్షమయ్యాడు బుద్ధుడు చెప్పిన విధంగానే త్రిపురాంగనలు స్నానం చేసి వివస్త్రలై వచ్చి రావిచెట్టును కౌగలించుకున్నారు. అశ్వత్థ నారాయణుడు బుద్ధుడై వాళ్లందరినీ రాగాబ్దిలో తేల్చాడు. త్రిపురాంగనల పాతివ్రత్యం భంగమైంది.

మహా విష్ణువు బుద్ధుడై త్రిపురాసురుల ధర్మాన్ని త్రిపురాంగనల పాతివ్రత్యాన్ని హరించి వాళ్ల ధార్మిక బలాన్ని నశింప జేశాక ఈశ్వరుణ్ణి ప్రేరేపించాడు. ఈశ్వరుడు ఒక శక్తివంతమైనబాణంవిడిచాడు. అందులో నుంచి అనేక బాణాలు వెలువడి త్రిపురాలను భస్మభూతం చేశాయి.

తక్కిన ఆళ్వారులెవరూ ప్రస్తావించక పోయినప్పటికి నమ్మాళ్వార్ మాత్రం బుద్ధావతార వృత్తాంతాన్ని ప్రస్తావించాడు.

"కళ్లవేడత్తైకొండుపోయ్ పుప్పం పుక్కవారుం కలందశువరై
ఉళ్లం బేదంసెయ్‌దిట్టు ఉయిరుండ ఉపాయంగళుమ్

వెళ్లనేర్ చడైయాసుం నిన్నిడై వేరలామై పళంగ నిన్రదువ్
ఉళ్లముళ్ కుడైందు పిన్నుళై యురికిక్కి యుణ్ణుమే"143.ఏ.

మాయ వేషం వేదబాహ్య బుద్ధరూపం ధరించి వెళ్లి, త్రిపుర ప్రవేశం చేసిన తీరు, అసురులతో చరించి భిన్న మనస్కులుగా చేసి వారి ప్రాణాలు హరించిన ఉపాయాలు, గంగాధరుడును నీకంటే వేరుకాని విధంగా వెలసిన వైనం మొదలైనవి నా మనసును కలచి ప్రాణం ద్రవింప జేస్తున్నాయి)

తక్కిన ఆళ్వారుల రచనల్లో బుద్ధావతారానికి సంబంధించిన స్పష్టాంశ మేదీ కనిపించదు. దశావతారాలను కొనియాడిన వీరు బుద్ధావతారాన్ని గురించి ప్రస్తావించక పోవడం విడ్డూరంగానే ఉంది. ఉచ్ఛస్థాయికి చేరుకొని తమకు కంటక ప్రాయంగా తయారైన బౌద్ధమత సంస్థాపకుడైన బుద్ధనామాన్ని పస్తావించడం వీరికి ఇష్టం లేక పోయి ఉండవచ్చు. ప్రాచీన బుద్ధుడు వేదాచార ఖండన, త్రిపురాంగనల శీలాపహరణ చేశాడు. అవి రెండూ క్షమించరాని దోషాలుగా వీరికి అనిపించి ఉండవచ్చు. అటువంటి దోషాలను విష్ణువుకాపాదించి చూడటానికి వాళ్ల మనసులు ససేమిరా అంగీకరించక పోయి ఉండవచ్చు. అందుకే నమ్మాళ్వార్ మినహా తక్కిన ఆళ్వార్లు బుద్ధావతారాన్ని దశావతారాల్లో ఒకటిగా కొనియాడక, ఆ అవతారానికి బదులుగా శేషాంశసంభూతుడైన బలరామావతారాన్ని కొనియాడి ఉండవచ్చు. బలరామావతారాన్ని కూడా ఆళ్వారులు చాలా తక్కువ పద్యాల్లోనే కొనియాడి ఉండడం గమనించదగి ఉంది. దాదాపు అన్ని అవతారాలను ఆళ్వారులలో అధిక సంఖ్యాకులు కొనియాడ ఉండగా

బలరామావతారాన్ని మాత్రం చాలా తక్కున మందే కీర్తించినట్టు తెలుస్తూ ఉంది.

అన్నమయ్య మాత్రం బుద్ధావతారాన్ని బుద్ధిపూర్వకంగా నోరార కీర్తించాడు. ఇతివృత్తాన్నంతా చెప్పక పోయినా చిన్నకథాంశాన్నే అనేకచోట్ల అనేక సార్లు అన్నమయ్య వెల్లడించడం జరిగింది. దశావతారాలను వరుసగా కీర్తించినప్పుడల్లా బుద్ధావతారాన్ని విధిగా ప్రస్తావించాడు. ఈయన బుద్ధావతార ప్రశంసలో అసురాంగనల మానం కొల్లగొన్న అంశమే అధికంగా చోటుచేసుకొని ఉండటం గమనార్హం.

"పొంచి యసురకాంతలలో వెదకిన బుద్ధావతార బైనాఁడు"144

"మగువల భ్రమయించే మౌలవ్రతములవాఁడు"145

"వాలి తిరుగునట్టి దైత్యవరుల మోహవతులనెల్ల
మూలమూలఁ ద్రోసి ముసుఁగుపాలు సేసె నీతఁడు
వేలసంఖ్యలైన సతుల వేడుకలరఁ జేసి యొంటి
యాలిమగసి రీతిఁ గూడి యనుభవించె నీతఁడు"146

### 4.3.10 కల్క్యవతారం :

దశావతారాల్లో బుద్ధావతారం వరకు జరిగినవిగాను, కల్కి అవతారం జరగనున్నదిగాను భావించబడుతూ ఉంది. జరుగనున్నది కాబట్టి కల్కి అవతారకథ విపులంగాగాక సంగ్రహంగా మాత్రమే ప్రచారంలో ఉంది.

కలియుగాంతంలో ధర్మం అంతరిస్తుంది. అధర్మం అధికమవుతుంది. కలిప్రభావం వల్ల ప్రజలచిత్తవృత్తుల్లోనూ, ఆచారవ్యవహారాల్లోనూ విపరీతమైన మార్పువస్తుంది.

భూదేవి తన దుస్థితికి విలపిస్తూ విష్ణువులో మొర పెట్టుకుంటుంది. విష్ణువు ఆమెకు అభయమిస్తాడు. ఉత్తరాదిలో ఉన్న సంబళ్ల గ్రామంలో విష్ణుయశుడనే విప్రోత్తముడు నివసిస్తుంటాడు. అతని భార్యదేవప్రభ. (కొన్నిరచనల్లో ఆమెపేరు సుమతి అనికూడా ఉంది. విష్ణువు ఆమె గర్భంలో ప్రవేశించి పన్నెండు సంవత్సరాలు అక్కడే వుండి వైశాఖ శుక్ల ద్వాదశినాడు అవతరిస్తాడు. వ్యాసాదులక్కడికి వచ్చి వినుతించి విష్ణుయశుని కుమారుడుగా జన్మించే విష్ణువుకు కల్కి అని పేరుపెడతారు. కల్కి ఉపనీతుడై పరశురాముణ్ణి ఆశ్రయించి చతుర్వేద, ధనుర్వేద విద్యలభ్యసిస్తాడు. పరశురాముడు తనకు గురుదక్షిణగా ధర్మపాలనం కోరుతాడు.

విశ్వజిద్యాగం అశ్వమేధయాగం చెయ్యాలని కల్కి సంకల్పిస్తాడు. అందుకై తండ్రి అనుమతి, ఆశీర్వాదాలు పొందుతాడు. కల్కి ఖడ్గహస్తుడై శ్వేతాశ్వాన్ని అధిరోహించి దిగ్విజయ యాత్రకు బయలు దేరుతాడు. మొదట వేదబాహ్యులయిన బౌద్ధుల దేశంమీదికి దాడి వెళతాడు. బౌద్ధులు అవన్ని ఎదుర్కొంటారు. కల్కి వాళ్లందర్నీ హతమార్చి యవనదేశంపైకి ఉరుకుతాడు. యవనులు ప్రతిఘటించగా వాళ్లందర్నీ అంతంచేస్తాడు. మ్లేచ్ఛదేశాలకు వెళ్లి వాళ్లను కూడా మట్టుబెడతాడు.

కలిపురుషునికి పట్టరాని ఆగ్రహం వస్తుంది. అధర్మ, అజ్ఞానాల అధిదేవతలసాయంతో పోరుకు తలపడతాడు. కల్కి శత్రువుల ఆయు ధాలన్నిటిని భగ్నం చేస్తాడు. సైన్యాలన్నిటినీ సంహరిస్తాడు. కలి పురుషుని పిలకబట్టుకొని వధించడానికి ఉద్యుక్తుడవుతాడు. కలి అతన్ని వినుతించి తప్పించుకొని కాలికి బుద్ధిచెపుతాడు.

కలి పరారి చిత్తగించడంతో అతని అనుచరులు సోకి, వికోకి అనేవారు కల్కి మిదికి వస్తారు. అతడు వాళ్లతో ఘోరాహవం కొనసాగి స్తాడు. సోకీ, వికోకి ఇద్దరూ కల్కి ఆయుధాలను ఏమాత్రం సరకు చేయరు, అతడాశ్చర్యపడతాడు. ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉండగా బ్రహ్మ అక్కడికి వస్తాడు. వాళ్లిద్దరు ఏ ఆయుధం చేతగానీ వేరువేరుగా మరణించరంటాడు. వాళ్లిద్దరికీ ఒకేసారి మరణం ఉందని చెబుతాడు. బ్రహ్మ సలహా మేరకు కల్కి సోకి, వికోకులిద్దరికి ఒకే సారి తగిలేలా వజ్రాయుధాన్ని ప్రయోగిస్తాడు. వాళ్లిద్దరూ ఒకేసారి మరణిస్తారు.

దుష్టులందర్నీ నిగ్రహించి శిష్టులందర్నీ అనుగ్రహించి కల్కి ధర్మాన్ని పునస్థాపిస్తాడు. ధర్మదేవతను చతుష్పాదాలమీద నడిపించి కృతయుగ ధర్మానికి గట్టిపునాదులు వేస్తాడు. కొంతకాలము ధర్మ చక్రాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంతో పాలిస్తాడు. తరువాత పరిపాలనాభారాన్ని త్యజించి బదరికాశ్రమం చేరుకుంటాడు. అక్కడ యోగ సమాధిస్థితుడై కొంతకాలం గడుపుతాడు. అనంత, గరుడ, విష్వక్సేనాదులు వచ్చి వైకుంఠానికి రమ్మని ప్రార్థిస్తారు. తన కల్కి అవతారాన్ని చాలించి శ్రీమన్నారాయణుడు వైకుంఠానికి వెళ్లతాడు.

పన్నిద్దరు ఆళ్వార్లలో తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, నమ్మాళ్వార్ మాత్రమే కల్కిని గురించి ప్రస్తావించిఉన్నారు. అన్న మయ్య రచనల్లో కూడా కల్కి ప్రసక్తి కనిపిస్తూ ఉంది. తక్కిన ఆళ్వారందరూ కల్కినెందుకు స్మరించలేదో తెలియడంలేదు. కల్కి అవతారకథ జరిగింది కాదు, జరుగబోయ్యేది. కాబట్టి ఆ అవతార

కథలోని అన్నిసంఘటనలు విస్పష్టంగా, విస్తృతంగా ఊహకు అందడం చాలా కష్టం. ఆ కథ రసమయమైందిగా, ఆతర్కణీయమైందిగా తక్కిన ఆళ్వార్లెవరికీ హృదయస్పందన కలిగించలేకపోయి ఉండవచ్చు. పై కారణాలవల్ల తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, నమ్మాళ్వార్లు తప్ప తక్కిన ఆళ్వార్లందరూ కల్కి అవతారంపట్ల శ్రద్ధాసక్తులు కనబరచ లేకపోయి ఉండవచ్చు. కల్కిని గురించి ప్రస్తావించినవారు కూడా రేఖామాత్రంగా పేర్కొన్నారే తప్ప కల్కి అవతారకథనంతా స్పృశించి నట్లు కనిపించదు.

### తిరుమంగై ఆళ్వార్

ఈ ఆళ్వార్ సహస్రాధికంగా పాసురాలు రచించి ఉన్నా రెండిం టిలో మాత్రమే కల్కిని గురించి ప్రస్తావించాడు.

"కడుం పరిమేల్ కర్కియై"147
జవసత్వమున్న గుర్రంమీది కల్కిని

### పెరియాళ్వార్

పెరియాళ్వార్ పెక్కు రచనలు చేసినప్పటికీ ఒకేఒక పాశురంలో మాత్రమే కల్క్యవతారుని స్మరించాడు. శ్రీరంగనాథుని దశావతారునిగా కొనియాడే సందర్భంలో కల్కిని నామమాత్రంగా పేర్కొన్నాడు.

"కర్కియాయ్"148
కల్క్యవతారుడై

### నమ్మాళ్వార్

నమ్మాళ్వార్ కూడా ఒకేఒక పాశురంలో మాత్రమే కల్కిని స్మరిచాడు. తనపట్ల ప్రసారితమైన భగవన్ నిర్హేతుక కటాక్షానికి

ముగ్దుడై అవతారాలను పేర్కొంటూ కల్కి అవతారాన్ని కూడా ఈ ఆళ్వార్ నామమాత్రంగా ప్రస్తావించాడు

"కర్కియా మిన్నమ్‌కార్ వణ్ణనే"149

ఇంకనూ కల్కిగా అవతరించనున్న కారుమేఘామువంటి రంగు గలవాడు

అన్నమయ్య

అన్నమయ్య మహావిష్ణుని దశావతారాలను అనేకచోట్ల కీర్తించి ఉన్నాడు. ఆ సందర్భంగా కల్కిఅవతారాన్ని కూడ అనేకసార్లు స్పృశించాడు. కల్కివాహనం గుర్రం. దీన్ని మనసులో ఉంచుకొనే గుర్రాన్ని నడివేచేయి అని, మహావిష్ణువుచేతిని కొనియాడినట్లు తోస్తూ ఉంది.

"మించినకాలము కడపట వెదకిన మీఁదటి కల్క్యవతారము" 150

"తురగంబుఁబరపెడి దోడ్డచేయి" 151

4 4 అంతర్యామి :

వైష్ణవుల అభిప్రాయం మేరకు మహావిష్ణుని మరోస్థిత అంతర్యామి

"యోదేవాది చతుర్విదేష్విజనిషు బ్రహ్మాండ కోశాంతరే
సంభక్తేషు చరాచరేషు నివసన్నాస్తే సదాఽన్తర్భహిః
విష్ణుం తం నిఖితే నిఖితేష్వణుష్యం తరభూయస్సుభూయస్తరమ్
స్వాంగుష్ఠప్రమితించయోగి హృదయేష్వాసన మీశంభజే"152

విష్ణువు ప్రాణులందరిలోనూ వ్యాపించిఉంటాడని బుధులు భావిస్తారు. శ్రీమదాంధ్రమహాభాగవతం కూడా ఈ అంశాన్నే బలపరుస్తూ ఉంది.

"హరి సకల ప్రాణిహృదయంబులయందు
నంతర్యామియై యాకాశంబుభంగి నుండు"153

అయితే వైష్ణవులు విష్ణుదేవుని అంతర్యామిత్వాన్ని మహర్షుల హృదయాలకే పరిమితం చేశారు. నిరంతరం తన్నుధ్యానించే మహర్షుల హృదయాల్లో విష్ణువు నిత్యనివాసం చేస్తుంటాడు. అతని ఈస్థితినే వైష్ణవులు అంతర్యామిత్వమని వ్యవహరిస్తారు. ఈ స్థితికి సంబంధించి ఆళ్వార్లు, అన్నమయ్య చేసిన రచనలు పరిశీలిద్దాం.

## పొయ్‌గై ఆళ్వార్

పొయ్‌గై ఆళ్వార్ ఒక పద్యంల్లో మాత్రమే అంతర్యామిత్వాన్ని ప్రతిపాదించాడు. నిరంతర చక్రిచింతతో జీవించే ఆస్తికుల మనసుల్లో విష్ణువు నివసించే విషయాన్ని ఈ ఆళ్వార్ ఒకమాటలో తేటపరిచిన తీరు పరికింపదగింది.

"....ఉళ్లువార్ఉళ్ల-త్తుళన్‌కండాయ్"154
ఆస్తికుల చిత్తాల్లో ఉన్నాడు, చూడుము

## పూదత్తాళ్వార్

ఈ ఆళ్వార్ ఆరు పద్యాల్లో అంతర్యామిత్వాన్ని ప్రతిపాదించాడు. అప్తిదిరిలో నెలకొన్న అనంతుడు, రాక్షసుని హృదయం చీల్చిన నృసింహుడు తనహృదయంలోను, శిరసులోను ఉన్నట్టు ఈ ఆళ్వార్ స్పష్టం చేశాడు. భూతయోగికూడా నిరంతర విష్ణుధ్యానైక చిత్తుడు, ఋషితుల్యుడు కాబట్టి వైష్ణవులు సాంకేతికపరంగా ప్రతిపాదించిన అంతర్యామిత్వాన్ని తన ఈ క్రింది రచనద్వారా బలపరిచినట్టవుతుంది.

"ఎన్ నెంజమే యానెన్ శెన్నియాన్ దానవనై
వన్ నెన్జంద మణివణ్ణన్"155

(దానవుడైన హిరణ్యకశిపుని కఠిన హృదయాన్ని చీల్చిన నీల వర్ణుడు నా హృదయవాసి, నాశిరోవాసి)

పేయాళ్వార్

మహాయోగి పది పద్యాల్లో అంతర్యామిత్వసిద్ధాంతానికి తన అంగీకారాన్ని తెలియజేశాడు. హృదయకమలసంలగ్నమనస్కులైన యోగులమనసులో భగవంతుడు నివసిస్తాడని ఈయన భావించాడు. యోగ సాధకులు తమ సాధనద్వారా కుండలినీశక్తిని విజృంభింపజేసి సహస్రార హృదయకమలంలో నలిపి అక్కడున్న జ్యోతిస్వరూపుని దర్శిస్తారని యోగజ్ఞులు చెబుతారు. అటువంటి యోగులహృదయాలో విష్ణువు నివసిస్తాడని మహాయోగి అభిప్రాయం.

"నుణ్ణూలతామరై మేల్—పార్ప
ట్టి రుందార్ మనముం ఇండమాగ క్కొండాన్"156

(సూక్ష్మశాస్త్ర ప్రతిపాదహృదయకమల సంలగ్నరణయోగుల మనసు వాసస్తానముగా కొన్నవాడు.

తిరుమళిశై ఆళ్వార్

ఈ ఆళ్వార్ పది పద్యాలో అంతర్యామిత్వాన్ని బలపరిచాడు. నిరంతరయోగసాధనచేసే యోగులహృదయాలోనికి భగవంతుడు ప్రవేశించి వాళ్ల దుష్కర్మలను పోగొట్టుతాడని ఈయన విశ్వాసం.

"నన్ట్రిరుందు యోగనీది నణ్ణువార్‌గళ్ సింద్తైయుళ్
శెన్ట్రిరుందుతీవిన్గళ్ తీర్త్తదేవనే"157

(సుస్థితులై యోగ నియతులైనవారి యోగుల హృదయంలో ప్రవేశించి నివసించి వారి పాపాలను బాపిన దేవదేవాః)

### తొండరపొడ్డిడియాళ్వార్

అంతర్యామిని అంతరంగంలో ఉంచుకొని ఈయన చెప్పిన పాశురాలు మూడు, యోగులు నిష్కల్మషులు కాబట్టి నిష్కల్మషుల హృదయంలో భగవంతుడు నివసిస్తాడని ఈయన భావించాడు.

'మాసట్రార్ మనత్తుళానై'158
(నిష్కల్మషుల మనసులో నివసించేవాడిని)

### తిరుమంగై ఆళ్వార్

ఈ ఆళ్వార్ అపనై పద్యాల్లో విష్ణుదేవుని అంతర్యామిత్వం సంస్మరించాడు.

"...మాధవ
మానవర్ తంగళ్ సినైదైయుమర్దున్దురై గింట్రవెందై"159
(మహాతపస్వుల మనసులో నిలిచి నివసించే స్వామి)

### తిరుప్పాణాళ్వార్

తిరుప్పాణాళ్వార్ ఒకేఒక పాశురంలో భగవంతుని అంతర్యామిత్వాన్ని స్పృశించాడు,

"ఎన్ను ళెపుగుందాన్"160
(నాలో ప్రవేశించాడు)

నిరంతర భగవత్స్మరణతో కాలం గడిపేవాడే యోగి అని పెద్దలు చెబుతారు. తిరుప్పాణాళ్వార్ కూడా నిరంతర భగవద్గుణగానంతో కాలం గడిపినట్టు ఆయన జీవితచరిత్రవల్ల తెలుస్తుంది. కాబట్టి అతను కూడా యోగితుల్యుడే. అతనిహృదయంలో ప్రవేశించిన భగవంతుడు వైష్ణవుల అభిప్రాయం మేరకు అంతర్యామి శబ్దవాచ్యుడనటం అతిశయోక్తి కాదు.

## పెరియాళ్వార్

పదహారు పద్యాల్లో విష్ణుదేవుని అంతర్యామిత్వాన్ని ఈ ఆళ్వార్ ధృవపరిచాడు.

"నణ్ణిత్ తొళుమవర్ శిందె పిరియాద నారాయణా"161
(ఆశ్రయించి సేవించేవారి మనసునుండి వైదొలగని నారాయణ)

## నమ్మాళ్వార్

పదహారు పద్యాల్లో విష్ణుదేవుని అంతర్యామిత్వాన్ని వెల్లడిచేశాడు. విష్ణుదేవుడు తన అంతరంగంలో ప్రవేశించి నిష్క్రమించక నిత్యనివాసం చేస్తున్నాడని ఈ ఆళ్వార్ స్పష్టం చేశాడు. నమ్మాళ్వార్ బాల్యమాదిగా భగవత్సాక్షాత్కారపర్యంతమూ తరువాత మధురకవి తన్నాశ్రయించే వరకు, మౌనంగా మహర్షిగా యోగ సమాధిస్థితిలో ఉండినట్టు తెలుస్తూవుంది. కాబట్టి ఈయనహృదయంలో ప్రవేశించి నిత్యనివాసంచేసే భగవంతుని అంతర్యామిగా అంగీకరించటంలో విప్రతి పత్తి ఉండబోదు.

"......నీరఙ్గరియాన్ ఉళ్ళుగుంపుం నీంగాన్
అడియేనదుళ్ళత్తగం"162

కృష్ణవర్ణుడు దాసుడైన నా మనసులో ప్రవేశించి నిష్క్రమించకుండా ఉన్నాడు

## ఆండాళ్

ఈ సాధ్వీమణి శ్రీమన్నారాయణుని అంతర్యామిత్వాన్ని గురించి రెండు పాసురాల్లో తెలియజేసింది. మునులు, యోగులు, హృదయస్థంచేసుకొన్న హరి శబ్దం మెల్లగాబయలుదేరి కమ్మగా తనచెవిసోకినట్టు ఆండాళ్ చెప్పింది. యోగులు తమ హృదయస్థుడైన భగవంతుని తన్నామోచ్చారణతో సంబోధించి సంతోషించడం పరిపాటి. కాబట్టి భగవంతుడు యోగుల హృదయంలో ఉంటాడని పరోక్షంగా వ్యక్తపరచి ఆండాళ్ అంతర్యామిత్వాన్నంగీకరించినట్టయింది.

"ఉళ్ళత్తుకొండు మునివర్గళుం యోగిగళుయ్
మెళ్ళవెళుందు అరియెన్ఱపేరరవం"163

యోగులు మునులచేత హృదయస్థంచేసుకోబడి మెల్లగా బయలుదేరిన హరి అనబగు గొప్పశబ్దం

## అన్నమయ్య

అనంతశయనుని అంతర్యామిత్వాన్ని అన్నమయ్య తన రచనల్లో అనేకసార్లు ప్రస్తావించాడు.

"యోగీశ్వరుల మతి నుండేటి దేవుండు"164 అని విష్ణుదేవుని కొనియాడి వైష్ణవుల అంతర్యామిత్వ సిద్ధాంతానికి తన ఆదరణను తెలియజేశాడు.

అంతర్యామిత్వాన్ని భూగతజలంతోను, పరను ఆవరణజలంతోను వ్యూహాన్ని పాలసముద్రంతోను, వి వాలను ఉధృతంగా ప్రవహించే ఏరులతోనూ, అర్చావతారలను వాటిలో నిలిచే మడుగులతోను, వైష్ణవులు పోల్చారు.

వైష్ణవులు సాంకేతిక పరంగా ప్రతిపాదించిన అంతర్యామిత్వ సిద్ధాంతానికి అనుగుణంగా పదుగురు ఆళ్వార్లు, అన్నమయ్య రచనలు చేశారు. కులశేఖరాళ్వార్, మధురకవి ఆళ్వార్లు మాత్రం అంతర్యామిత్వాన్ని స్పృశించినట్టు కనిపించదు. కులశేఖరుడు రామ కృష్ణాద్యవతారాల పట్ల దృష్టి కేంద్రీకరించాడు. మధురకవి తన గురువునే దైవంగా భావించి కొనియాడాడు. ఇందువల్ల ఈ ఉభయులకు అంతర్యామిత్వాన్ని స్పృశించే అవసరం, అవకాశం చాలా తక్కువగా ఉండినట్టు తోస్తూ ఉంది.

4.5 అర్చ :

విష్ణుదేవుని స్థితి పంచకంలో అర్చ కూడా ఒకటి. కలియుగంలో దీని కెక్కువ ప్రాముఖ్యముంది. దారు, లోహ, పాషాణ, విగ్రహ రూపంగా అర్చనీయంగా ఆలయాల్లో ఉంటూ తన కటాక్షవీక్షణాలతోనే భక్తుల మనోరథాలు సిద్ధింపజేస్తూ జగత్పాలనం చేసే విష్ణుదేవుని స్థితినే వైష్ణవులు 'అర్చ' అంటారు. దీన్నే అర్చావతార సమాధి అని కూడా వ్యవహరిస్తారు. మంత్ర పూర్వకంగా ప్రాణప్రతిష్ఠ చేయబడిన విగ్రహంలో భగవంతుడు ఉంటాడనే విశ్వాసం నాటినుంచి నేటిదాకా ప్రజల్లో ఉంది. ఈ విశ్వాసంతోనే విగ్రహాల నర్చించి సేవించి విశిష్ట స్థాయికి చేరుకోవాలని భక్తులు ప్రయత్నిస్తారు. మొట్టమొదట ఆ

విగ్రహానికి శారీరకంగా చేరువైనవారు క్రమేపి మానసికంగా కూడా చేరువై మనోయేకాగ్రతను పొందుతారు. తక్కిన స్థితుల్లో ఉన్న విష్ణువును చర్మచక్షువులతో చూడటం అసంభవం. అర్చలో ఉన్న విష్ణువును స్వయంగా దర్శించి సేవించవచ్చు. కాబట్టే తక్కిన స్థితులకన్నా అర్చ భక్త సులభమైందని అభిజ్ఞులు అభిప్రాయపడతారు.

"బూగద జలంపోలె అంతర్యామిత్వం ఆవరణ జలంపోలె పర్వతం పాఱ్కడల్ పోలె, వ్యూహం, పెరుక్కారు పోలె విభవంగళ్, అదిలే తేంగిన మడుక్కళ్ పోలె అర్చావతారం"165.

ఈ అర్చామూర్తులు అసంఖ్యాకంగా, అసంఖ్యాక నామ రూపాలతో అసంఖ్యాక ప్రదేశాల్లో వెలిశాయి. వీటిలో విశిష్ట మహిమా న్వితాలూ, పురాణప్రసిద్ధాలు అనేకం. అటువంటి వాటిలో, నూట ఎనిమిది ప్రదేశాల్లో వెలసిన అర్చామూర్తులు వైష్ణవుల కత్యంత సమా దరణీయాలు, సమారాధ్యాలు. ఆ నూట యెనిమిది అర్చామూర్తులు వెలసిన ప్రదేశాలను దివ్య దేశాలని వ్యవహరిస్తూ వైష్ణవులు వాటి కత్యంత వైశిష్ట్యాన్ని ఆపాదిస్తారు. ఆళ్వార్లు, అన్నమయ్య కూడా ఈ అర్చామూర్తులను వారు వెలసిన ప్రదేశాలను కొనియాడి తమ జీవితాలు ధన్యమయ్యాయనుకున్నారు.

## పొయ్‌గై ఆళ్వార్

ఈ ఆళ్వార్ నాలుగు పద్యాల్లో అర్చను అభిమతించాడు. తిరు మల, తిరువిణ్ణగర్ (వైకుంఠం), కాంచీపురం, తిరుక్కోవలూర్, శ్రీరంగం మొదలైన ప్రదేశాల్లో వెలసిన అర్చామూర్తులను ఈయన తన పచనల్లో స్పృశించాడు. విష్ణువు ఏయే క్షేత్రాల్లో ఏయే రూపాలల్లో

వెలశాడో వివరిస్తూ ఈ అంశాన్ని స్మరిస్తే సకలదుఃఖాలు ఉపశమిస్తా యని స్పష్టీకరించాడు.

"వేంగడముం విణ్ణగరుం వెక్కావుం అక్కాత
పూంకిడఙ్గు కిన్ నీళ్ కోవల్ పొన్నగరుం-నాన్ కిడత్తుం
నిన్రానిరున్దాన్ నడన్ దానే
ఎన్రాల్ కెడు మామిడర్"166

(తిరుమల, వైకుంఠం, తిరువెక్కా, సదా పుష్పాలుంటే జలాశాయాలు ఉన్న తిరుక్కోవలూర్ ఈ నాలుగు ప్రదేశాలలో (విష్ణువు) క్రమంగా నిలిచాడు, కూర్చున్నాడు, శయనించాడు, నడిచాడు అని అనుభవిస్తే దుఃఖాలు తొలగుతాయి.

### పూదత్తాళ్వార్

ఈ ఆళ్వార్ తిరుమాలిరుంచోలై, తంజావూరు, తిరుత్తణ్‌కాల్, తిరుప్పార్‌కడల్ తిరుక్కడన్‌మల్లై (మహాబలిపురం) శ్రీరంగం, తిరుక్కోట్టియూర్, తిరునీల్‌మల, తిరుమల, తిరుక్కోవలూర్, తిరుక్కుడన్దై (కుంభకోణం) మొదలైన పుణ్యక్షేత్రాల్లోని అర్చామూర్తులను కీర్తించి వారిపట్ల తనకున్న భక్తి శ్రద్ధలను వెల్లడించుకున్నాడు. పదిహేడు పద్యాల్లో అర్చామూర్తులనభినుతించాడు. విష్ణుదేవుని అర్చామూర్తులు వెలసిన ప్రదేశాలు పేర్కొంటూ ఈయన రచించిన పద్యం హృద్యంగా ఉంది.

"వయన్ర తడజ్గమె తిరుక్కోట్టి పన్నాళ్
పయిన్రదువుం వేంగడమే పన్నాళ్ పయిన్ర

తణితిగళుం శోలై యణినీర్ మలైయే
మణితిగళుం వణ్ తడక్కై మాల్"167

(నీలవర్ణుడు, బలిష్ఠదీర్ఘ బాహుడు అయిన విష్ణువు నివసించే ప్రదేశాలు శ్రీరంగం, తిరుక్కోట్టియూర్, అనాదిగా నివసించే తిరుమల, ఆరామాలతో భూమికి ఆభరణప్రాయమంగా పొలుపారే తిరునీర్మల)

## పేయాళ్వార్

పేయాళ్వార్ తిరువల్లిక్కేణి, తిరుప్పాడగం, తిరుక్కుడిగై (చోళింగపురం) తిరువట్టబుయకరం, తిరువెగ్గా, తిరుమల, తిరువెళుక్కై తిరుక్కుడందై, శ్రీరంగం, తిరుక్కోట్టియూర్ మొదలైన ప్రదేశాల్లో వెలసిన అర్చామూర్తులను కొనియాడాడు. అర్చను సంస్మరిస్తూ ఆయన చెప్పిన ఇరవైరెండు పద్యాల్లోనూ వామనుడైన విష్ణుదేవుని నివాసస్థలాలను పేర్కొన్న పద్యం పేర్కొనదగివుంది.

"విణ్ణగరం. వెక్కాపరితి రైనీర్ వేగడం
మణ్ణగరం మామాడ వేళుక్కై మణ్ణగత్త
తెన్కుడన్దై తేనార్ తిరువరంగం తెన్ కొట్టి
తన్కుడంగై నీర్యేట్రాన్ తాళ్వు"168

(విణ్ణగరం, వెగ్గా, వ్యాపించిన అలలతో కూడిన జలసంపదగల తిరుమల, భూవైకుంఠ మనతగ్గ ఉన్నత సౌధ వేత్తమైన తిరువెళుక్కై భూమి దక్షిణ ప్రాంతంలో ఉన్న తిరుక్కుడందై, తేనె ప్రవహించే శ్రీరంగం, దక్షిణంగా ఉన్న తిరుక్కోట్టియూరు, అరచేతిలో ఉదక వాసము పరిగ్రహించిన వాని (వామనుని) వాసస్థలములు.)

## తిరుమళిశై ఆళ్వార్

శ్రీరంగం, తిరుక్కోట్టియూర్, తిరుమల, తిరువెగ్గా, తిరుక్కుడందై, తిరువళ్లూర్, అన్‌బిల్, తిరుప్పేర్‌నగర్, తిరువల్లిక్కేణి మొదలైన ప్రదేశాల్లో ఉన్న పద్మనాభుని అర్చామూర్తులను ఈ ఆళ్వార్ ప్రస్తుతించాడు. ముప్పైతొమ్మిది పాశురాల్లో అర్చను కొనియాడిన, ఈయన విష్ణువు శయనించిన ఆకారంతో వెలసిన పుణ్యస్థలాలను పేర్కొన్నాడు.

"నాగత్తణై కుడన్దై వెగ్గా తిరువెవ్వుళ్
నాగత్తణై యరంగమ్ పేరన్‌బిల్ నాగత్
తణైప్పార్ కడల్‌క్కిడక్కుమ్ మాదినెడు మాల్
అణైప్పార్ కరుత్తనావాన్"169

(తిరుక్కుడందై, తిరువెగ్గా, తిరువెవ్వుళూర్ తిరువళ్లూర్) శ్రీరంగం, తిరుప్పేర్, అన్బిల్, క్షీరసముద్రం మొదలైన చోట్ల శేషశయ్యమీద శయనించి ఉన్న సనాతనుడైన సర్వేశ్వరుడు (విష్ణువు) ఆశ్రితుల హృదయవాసి)

## తొండరడిప్పొడి ఆళ్వార్

ఈ ఆళ్వార్ అర్చనుద్దేశించి నలభై అరు పాసురాలు చెప్పాడు. శ్రీరంగ క్షేత్రవాసుని తప్ప అన్య క్షేత్రవాసులెవ్వరినీ ఇతను కొనియాడలేదు. శ్రీరంగశాయిని మాత్రమే నోరారా కీర్తించి తన్మయుడయ్యాడు.

"అరంగమానగరుళానే"170
(శ్రీరంగ మహానగరంలు ఉండే వాడా)

## కులశేఖరాళ్వార్

ఈయన శ్రీరంగం, తిరుమల, తిరువిత్తువక్కోడు, తిరుక్కణ్ణపురం తిల్లై తిరుచిత్రకూటం, తిరువాలి, మొదలైన ప్రదేశాల్లో వెలసిన అర్చామూర్తులను కీర్తించాడు. విష్ణుదేవుని అర్చామూర్తులను కొనియాడుతూ డెబ్బైమూడు పద్యాలు చెప్పిన కులశేఖరుడు శ్రీరంగ శాయిని దర్శించడంలో తనకుగల తపన వెల్లడిచేసినతీరు హృదయంగమంగా ఉంది.

"ఇరుళిరియచ్చుడర్ మణిగళిమైక్కుం నెత్తి
యినత్తుత్తియణి పణమాయిరంగళార్న్ద
అరవశప్పెరుంజోది యనంత నెన్నుం
అణివిళంగు ముయర్వెళ్ళై యణైయైమేవి
తిరువరంగప్పెరునగరుళ్ తెణ్ణీర్పొన్ని
కరుమణియై క్కోమళత్తైకండుకాండు
ఎన్ కణ్ణిణైగళెన్ ఱుకొలో కళిక్కునాళే"171

(శ్రీరంగ మహానగరంలో చీకటి చెదరేట్టు కాంతి ప్రసరింపజేసే మణులతో శోభించే శిరస్సుతోను, మచ్చలుగల అందమైన సహస్రఫణాలతోను, సర్పరాజై తేజరిల్లే అనంతుడూ సుందరసమున్నత శ్వేతతల్పంలో, కావేరి తన తరంగహస్తాలతో పాదాలొత్తగా నిద్రించే నీలమణిని, కోమలుణ్ణి నానేత్రద్వయం దర్శించి హర్షించే రోజు ఏదో ?

## తిరుమంగై ఆళ్వార్

ఈ ఆళ్వార్ తొమ్మిది వందలా ముప్పై పద్యాల్లో అర్చామూర్తులను ప్రశంసించాడు. వైష్ణవుల చేత కొనియాడబడే మాట యొనిమిది

దివ్యదేశాల్లోనూ, ఎనభై అరింటికి ఈయన స్వయంగా వెళ్లి అక్కడి అర్చామూర్తులను సేవించినట్టు తెలిస్తూ ఉంది.

తిరుప్పిరిది, బదరి, సాలగ్రామం, నైమిశారణ్యం, అహోబలం తిరుమల, తిరువళ్లూర్, తిరువల్లిక్కేణి, తిరునీర్మలై, మహాబలిపురం, తిరునిన్రవూర్, తిరుపిడవెన్దై, కంచి, తిరుక్కోవలూర్, తిరువహీంద్ర పురం, తిల్లైత్తిరుచిత్రకూడం, నీర్కాళి, శ్రీరామవిణ్ణగరం, తిరువాలి, తిరునాంగూర్, తిరువిందళూర్, తిరువెళ్లియంకుడి, పుళ్లంబూదంకుడి, తిరువెళ్లరై, శ్రీరంగం, తిరువెయ్యుమలై, తెన్‌తిరుప్పేర్, నందపురవిణ్ణగరం, తిరునరైయూర్, తిరునావాయ్, తిరుచ్చేరై, తిరువళుందూర్, తిరుప్పులియూర్, తిరుకణ్ణమంగై, తిరుకణ్ణపురం, తిరుకణ్ణంకుడి, తిరుప్పల్లాణి, తిరుక్కురుంకుడి, తిరువల్లైవాళ్, తిరుమాలిరుంచోలై, తిరుక్కోట్టియూర్, తిరుత్తణ్‌కాల్, తిరుక్కుడన్దై, తంజావూర్, తిరువిణ్ణగర్, తేరళుందూర్, చోళింగపురం, తిరుమోగూర్, తిరుపుట్కుళి, తిరుప్పాడగం, తిరువూరగం, తిరుమూళిక్కళం, తిరువాదనూర్ మొదలయినవి.

పూర్వమొకప్పుడు సప్తలోకాలను మ్రింగినవాడు, కొన్ని పుణ్యక్షేత్రాల్లో నివసించేవాడు అయిన శ్రీ మహావిష్ణువును శ్రీరంగంలో తాను చూచినట్టు ఈయన చెప్పాడు.

"పేరానై కురుంకుడి ఎంబెరుమానై తిరుత్తణ్ కా
లూరానై కరంబనూరుత్తమనై ముత్తిలంగు
కారార్‌తిణ్ కడలే ళుంమలైయేళిన్ ఉలచేళుండుమ్
ఆరాదెన్రిరుందానై క్కణ్డదుతెన్నరంగత్తే"172

(తిరుప్పేర్, తిరుక్కురంకుడి, తిరుత్తణ్కార్, తిరుక్కడంబనూర్, క్షేత్రాలకు చెందినవాణ్ణి. ముత్యాలతో సప్తసాగరాలను, సప్తకులాచలాలను, సప్తలోకాలను మ్రింగి తృప్తిచెందని వాణ్ణి శ్రీరంగంలో దర్శించాను.

### తిరుప్పాణాళ్వార్

ఈ ఆళ్వార్ పది పద్యాల్లో అర్చను కొనియాడాడు. శ్రీరంగం, తిరుమల మొదలైన ప్రదేశాల్లోని అర్చామూర్తులను ఈయన కీర్తించాడు

"అరంగత్తర విడమైయాన్"173

(శ్రీరంగపు శేషశాయి)

### పెరియాళ్వార్

విష్ణుచిత్తుడు నూటపదిహేడు పద్యాల్లో అర్చామూర్తులను ప్రశంసించాడు. తిరువెళ్ళరై, తిరుక్కోటియూర్, తిరుమలై, తిరుమాలిరుంచోలై, శ్రీరంగం, మొదలైన పుణ్యక్షేత్రాల్లో వెలసిన వేల్పుల అర్చామూర్తులను అభినుతించాడు.

"వణ్ణమాడంగళ్ శూళ్ తిరుక్కోటియూర్ కణ్ణన్"174

(రంగు రంగుల మేడలతో నిండిన తిరుక్కోట్టియూర్ కృష్ణుడు)

### నమ్మాళ్వార్

ఈయన మూడు వందలా ఇరవై నాలుగు పాశురాల్లో విష్ణుదేవుని వివిధ అర్చామూర్తులను వినుతించాడు. ఈయన ప్రస్తుతికి పాత్రమైన దివ్య ప్రదేశాల్లో కొన్ని-తిరుమాలిరుంచోలై, తిరుమల, తెన్ కురుంకుడి

సిరీవర మంగలం (వానమామలై), తిరుక్కుండంద్రై, తిరువల్లవాళ్, శ్రీరంగం, తెన్ తిరుప్పేర్రై, తిరువారన్ పిళ్లై, తిరువణ్వండూర్, తిరు విణ్ణగర్, తులైవిల్లిమంగలం, తిరుక్కోళూర్, తిరుమోగూర్, తిరువనంత పురం, తిరువాట్టార్, తిరుప్పుళింకుడి, తిరువణ్పరిసారం, తిరుచ్చెంకు నూర్, తిరుచిత్రారు, తిరుక్కడిత్తానం, కుట్టనాట్టు తిరుపులియూర్, తిరునావాయ్, తిరువెగ్గా, వరగుణమంగై, శ్రీవైకుంఠం, తిరుక్కాట్ కర్రై, తిరుమూళిక్కళం, తిరుక్కణ్ణపురం, వైష్ణవ క్షేత్రాన్ని దర్శించి ప్రదక్షిణం చేసి, నమస్కరించి సేవించాలని ఈ ఆళ్వార్ పడే ఆరాటం అనన్య సామాన్యమైంది.

"........ ఎంగళ్ బిరాన్
అన్పుర్రమర్న్దురై గిన్రటవణిపొళిల్ శూళ్తిరువారన్విళై
అన్పునుర్రమర్న్దు వలంశెయ్దుకై తొళుం
నాళ్గళుమాగుం కొలో"175

(మా ప్రభువు ప్రీతుడై నివసిస్తున్న తరువారన్ పిళ్లై క్షేత్రాన్ని ప్రీతితో ప్రదక్షిణం చేసి నమస్కరించి సేవించే రోజులు సమీపిస్తాయా?)

## అండాళ్

అర్చామూర్తులను ప్రస్తుతి చేస్తూ గోదాదేవి చెప్పిన పద్యాలు ముప్పై ఐదు. తిరుమల, తిరుమాలిరుం చోలై, శ్రీరంగం, తిరు క్కుండదై మొదలైన పుణ్యక్షేత్రాల్లో నెలకొన్న అర్చామూర్తులు ఆమెను ఎక్కువగా ఆకర్షించారు. తన ఉల్లాసాన్ని అంతా కొల్లగొని తాపానికి గురి చేసిన శ్రీరంగనాథుని పట్ల ఆమెకు మక్కువ ఎక్కువ. అతన్ని

"అరంగనాగణైయాన్"176 (శ్రీరందపు శేషశాయి) అని కూరిమితో వ్యవహరిస్తుంది.

## అన్నమయ్య

అన్నమయ్య అనేక పుణ్యక్షేత్రాలకు వెళ్లాడు. అక్కడి అర్చా మూర్తులను దర్శించి సేవించాడు. ఆయా మూర్తులనుద్దేశించి అప్పటి కప్పుడే ఆశువుగా సంకీర్తనలు రచించి గానం చేశాడు. ఆలయాలకు వచ్చే భక్తజనానీకాన్ని పరవశింపజెశాడు. ఈయన కీర్తనల్లో చోటు చేసుకునే మహద్భాగ్యాన్ని పొందిన పుణ్యక్షేత్రాల్లో కొన్ని – మండెము, వావిల్‌పాడు, పండరి, కడప, దాసరిపల్లె, మాడుపూరు, ఉద్దగిరి, అహోబిలం, మాచనవోలు, నల్లబల్లి, విజయనగరం, తిరుమల, తిరుపతి, కదిరి, గుత్తి, కంచి, శ్రీరంగం, పలుపుణ్యక్షేత్రాల్లో వివిధ అర్చామూర్తులుగా వెలసిన మహావిష్ణువే శేషాద్రిమీది వేంకటేశ్వరుడుగా నెలకొన్నాడనే భావం ధ్వనించేలా రచింపబడ్డ ఈయన కీర్తన అర్చా మూర్తులనుద్దేశించి ఈయన వ్రాసిన కీర్తనల్లో తలమానికమనిపించుకో దగి ఉంది.

"అన్ని చోట్లఁ బరమాత్మ నీవు
యిన్ని రూపుల భ్రమయింతువుగా

పాల జలనిధి నుండి బదరీవనాన నుండి
ఆలయమై గయలోఁ బ్రయాగ నుండి
భూలోక నిధివై పురుషోత్తమాన నుండి
వేలసంఖ్యల రూపై విచ్చేతుగా

వుత్తరమధురలో నయోధ్యలోపల నుండి
సత్తైన నందవ్రజాన నుండి
చిత్తగించి పంచవటి సింహాద్రిలోన నుండి
వత్తుగా లోకములు పావనము సేయఁగను

క్త్రైవల్యమున నుండి కమలజలోకాన
మోవఁగ శ్రీరంగమున నుండి
యీవల నావల నుండి యీవేంకటాద్రిపై
నీవే నీవే వచ్చి నెలకొంటిగా"177

మధురకవి ఆళ్వార్ తప్ప తక్కిన ఆళ్వార్లు అన్నమయ్య అర్చను కొనియాడారు. వీరిలో కొందరు వివిధ పుణ్యక్షేత్రాలకు స్వయంగా వెళ్లారు. తామున్నచోటనే కొందరు వివిధ క్షేత్రాధీశులను కీర్తించి తరించారు.

విష్ణుతత్త్వంలో ఒక అంశంగా పరిగణించవగిన విష్ణుదేవుని స్థితి పంచకాన్ని ఇంతవరకు పరిశీలించడం జరిగింది. విష్ణుదేవుని లక్షణాలుగా పేర్కొనబడే తక్కిన అంశాలను ప్రస్తుతం పరిశీలించవలసి ఉంది. విష్ణువు అనంత కళ్యాణగుణాలతో విరాజిల్లుతూ ఉంటాడని వైష్ణవుల విశ్వాసం. వాటన్నిటినీ గురించి చెప్పడం ఆదిశేషుని వల్ల కూడా కాదని అభిజ్ఞుల అభిప్రాయం. వాటిలో ప్రధానమైనవి కొన్ని. వాటిలోనూ ప్రధానమైన కొన్నిటిని మాత్రం పరిశీలనకు తీసుకోవడం జరుగుతూ ఉంది. అవి సర్వమయత్వం, సర్వ నియంతృత్వం, కారుణ్యం, రూపం, రక్షణ మొదలైనవి.

4.6 సర్వమయత్వం :

విష్ణుదేవుడు సర్వదా సర్వత్ర వ్యాపించి ఉన్నాడని బుధులు చెబుతారు. ప్రప్రథమంగా తానొక్కడే ఉన్న భగవంతుడు అనేక మగుదునుగాక అని సంకల్పించాడని, పర్యవసానంగా మాయ జన్మించిందని లోకా లావిర్భవించాయని చెబుతారు కాబట్టి చరాచర వస్తువులు, సకల పదార్థాలు భగవంతుని అంశాలని వాటిలో భగవంతుడున్నాడని భావింపబడుతూ ఉంది. అందువల్ల విష్ణువు సర్వమయత్వాన్ని శ్రీమదాంధ్ర మహాభాగవతం చక్కగా వెల్లడి చేస్తూ ఉంది.

మ॥ కలఁ డంబోధి గలండు గాలి గలఁ డాకాశంబునం గుంభినిం
గలఁ డగ్నిన్ దిశలం బగళ్ల నిశలన్ ఖద్యోతచంద్రాత్మలం
గలఁ డోంకారమునం ద్రిమూర్తులఁ ద్రిలింగవ్యక్తులం దంతటం
గలఁ డీశుండు గలండు తండ్రి వెదకం గా నేల నీయాయెడన్
178

క॥ ఇందుఁ గలఁ డందు లేఁ డని
సందేహము వలదు చక్రి సర్వోపగతుం
డెం దెందు వెదకి చూచిన
నందందే కలఁడు దానవాగ్రణి వింటే179

విష్ణువుని లోనే ఈ భువనత్రయం ఉందని, సర్వభూతాల్లోనూ శ్రీమన్నారాయణుడు నివశిస్తున్నాడని చాటుతూ శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్రం కూడా విష్ణుదేవుని సర్వమయత్వాన్ని విశ్వవిదితం చేస్తూ ఉంది,

"వాసనా ద్వాసుదేవస్య వాసితం తే జగత్త్రయమ్,
సర్వభూతని వాసోఽసి వాసుదేవ నమోస్తుతే"180

## పాయ్‌గై ఆళ్వార్

సరోయోగి సరోజాక్షుని సర్వమయత్వాన్ని సమర్థిస్తూ ఆరు పద్యాలు రేచించాడు. విష్ణువే పంచభూతాలై ఉన్న విషయం విదితం చేసే ఈయన పద్యాంశం పరికించదగి ఉంది.

"ఇరైయుం నిలనుంఇరు శుంబమ్ కాట్రుం
అరై పునలుయ్‌శెన్దియు మావాన్"181

(స్వామియ్, భూమియ్, విశాలమైన ఆకాశమై, జలమై, గాలియ్ అగ్నియైనవాడు)

## పూదత్తాళ్వార్

ఈయన ఒకేఒక పద్యంలో మాత్రమే సర్వమయత్వాన్ని వెల్లడించాడు. పంచభూతాలు, పర్వతాది ప్రకృతి పదార్థాలు విష్ణువే అన్నవిషయాన్ని స్పష్టం చేస్తూ ఈయన రచించిన పద్యం గమనించదగి ఉంది.

"అవన్ కండాయ్ నన్నెంజే యారరుళుం కేడుం
అవన్‌కండాయ్యైంపులనాయ్ నిన్‌ట్రాన్ అవన్ కండాయ్
కాట్రుత్తీనీర్వాన్ కరువరై మణ్ కారోద
చ్చీట్రత్తీ యూవానుం శెన్‌ట్రు"182

(ఓ మంచి మనసా! కారుణ్యం, కీడు, పంచేంద్రియాలు, పృథివ్యప్తేజో వాయురాకాశాలు, నల్లని పర్వతాలు, నల్లని అలలతో కూడిన సముద్రాన్ని దహించగల బడబాగ్ని ఇవియన్నికూడ అతడే (విష్ణువే.)

పేయాళ్వార్

మహాయోగి సర్వమయుడైన విష్ణువునుద్దేశించి అయిదు పాశురాలు రచించాడు. లోకం, కాలం మొదలైన పదార్థాలన్నీ విష్ణువే అని ఆయన విశదీకరించాడు.

"ఉలగము మూళియు మాళియుం ఓణ్ కేళ్
అలర్ కదిరుం శెన్ తీయు మావాన్....."183

(లోకాలు, కాలం, సముద్రాలు, వ్యాపించిన కిరణాలుగల అందమైన సూర్య చంద్రులు, ప్రకాశవంతమైన అగ్ని ఇవన్నీకూడ తానేయై పాలుచేవాడు)

తిరుమళిశై ఆళ్వార్

విష్ణుదేవుని సర్వమయత్వాన్ని గురించి ఈ ఆళ్వార్ చెప్పిన పద్యాలు ఇరవై ఒకటి. పంచభూతాలు, పంచతన్మాత్రలు, వివిధ తత్త్వాలు విష్ణువేనని భక్తిసారుడు భావించాడు.

"పూనిలాయ వైదుమాయ్ పునర్గనిన్రటనాన్గుమాయ్
తీనిలాయ మూన్రుమాయ్ శిరంద కాలిరండు మాయ్
మీనిలాయదొన్రు మాగి వేరువేరు తన్నయాయ్
నీనిలాయవణ్ణనిన్నై యార్ నినైకవల్లరే"184

(భూమిలో ఉన్న అయిదు గుణాల్తై, జలంలో నాలుగు గుణాల్తై, అగ్నిలో ఉన్న మూడు గుణాల్తై శ్రేష్ఠమైన వాయువులోని రెండు గుణాల్తై ఆకాశంలోని గుణంబతటయ్యొ వివిధ తత్త్వాల్తై ఉన్న నిన్ను, నీ ఉనికిని ఎవరూహించగలరు?)

తిరు మంగై ఆళ్వార్

ఈ ఆళ్వార్ శ్రీమన్నారాయణుని సర్వమయత్వాన్ని స్మృతి పథంలో ఉంచుకొని చెప్పిన పద్యాలు నలభై ఒకటి. విష్ణువే భూత పంచకమైనట్టు ఈయనకూడా అభిప్రాయపడ్డాడు.

"పారునీరెరు కాట్రినోడాగాసముమివ్తై యాయినాన్"185
పృథివ్యప్తే జో వాయురాకాశాలైన వాడు

పెరియాళ్వార్

విష్ణుచిత్తుడు విష్ణుదేవుని సర్వమయత్త్వాన్ని వెల్లడిచేస్తూ మూడు పద్యాలు రచించాడు. భగవంతుడు పంచ భూతాత్మకుడని ఈయని భావించాడు.

"మణ్ణొడు నీరు మెరియుంకాలుం మట్రుమాగాశము మాగి నిన్ట్రాయ్"186

(పంచభూతాలు, తక్కిన పదార్థాలు అయి నిలిచినవాడా!)

నమ్మాళ్వార్

సర్వమయత్వానికి సంబధించి ఈ ఆళ్వార్ అరవై అయిదు పద్యాలు రచించాడు. వెన్నుని సర్వవ్యాపకత్వాన్ని ఈయన వ్యక్తం చేసిన తీరు విలక్షణంగాఉంది.

"ఎణ్ణాన్టు మెంగుం వొళివర నిఱైందు నిన్ఱ
మెయ్ జ్ఞాన చ్చోది కణ్ణనై మేవుదమే"187

సర్వదా సర్వత్ర పరిపూర్ణంగా వ్యాపించి నిలిచిన సుజ్ఞాన జ్యోతి స్వరూపుడైన కృష్ణుణ్ణి చేరుదాం

## అన్నమయ్య

అన్నమయ్య కూడా వైకుంఠుడు సర్వమయుడనే తలపుతో ఎన్నో రచనలు చేశాడు. విష్ణువు విశ్వమయుడని, విరాట్ స్వరూపుడని ఎలుగెత్తి చాటాడు.

"సర్వం విష్ణుమయం బను భావము, సత్యం సత్యం బిన్నిటను" 188

"హరిమయమే జగమంతాను"189

"విశ్వ మెల్ల నీ విరాడ్రూపము
శాశ్వతహరి నీ శరణులము

కన్నుల సూర్యుఁడు కమలాప్తుఁడు నీ
పన్నిన మోమున బ్రాహ్మణులు
వున్నతి వైశ్యులు వూరువులందును
యెన్నఁగ శూద్రులు యిదె పాదముల

యింద్రాది దేవత లీశావబ్రహ్మము
నింద్రియ లంగముల నెసఁగినదే
సాంద్రలోకములు జఠరంబున నదె
రుద్రతేజ మదె రోమములు, ...

కాలముఁగర్మము గై వల్యంబును
ఆలోను వెలియు నది నీవు
శ్రీలలనాధిప వెంకటేశ్వర
కోలు ముందు నిను గొలిచితిమయ్య"190

తొండరడిప్పొడి ఆళ్వార్, కులశేఖరాళ్వార్, తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్ ఆండాళ్ మినహా ఆళ్వార్లు ఏడుగురూ, అన్నమయ్య మహా విష్ణువు సర్వమయత్వాన్ని కొనియాడారు. చక్రిని సర్వేశ్వరుడుగా భావించిన తక్కిన ఆళ్వార్లు ఏవురు అతని సర్వమయత్వాన్ని ఎందుకు కొనియాడలేకపోయారో ఊహ కందటం లేదు.

## 4.7 సర్వనియంతృత్వం :

మహావిష్ణువు సర్వనియంత. సర్వలోకాలలో ప్రతికదలిక, అతని సంకల్పానుసారమే జరుగుతుంది. అన్నిలోకాలకు అతడే పాలకుడు. పై అంశాలను తనలో ఇముడ్చుకొని విష్ణువు సర్వనియామకుడు అనే అభిప్రాయం వ్యాప్తిలో ఉంది.

### పొయ్గై ఆళ్వార్

సర్వనియంతృత్వానికి సంబంధించి సరోయోగి చెప్పిన పద్యాలు మూడు సకల పదార్థాలు సారసనాభుని సంకల్పం వల్లనే సంభవించాయని ఈయన స్పష్టీకరించాడు.

"ఉలగు ములగిరన్దవూళియుం ఒణ్ కేళ్
విలగు కరుఙ్ కడలుం వెర్పుం పులగినిల్
శెన్తీయుం మారుదముం వానుం తిరుమాల్ తన్
పుందియిలాయపుణప్పు"191

లోకాలు, లోకాంతప్రళయం, అందమైన అలలతో ఘోషించే సముద్రాలు కొండలు, అగ్ని, వాయువు, ఆకాశం-ఇవి అన్నీ లక్ష్మీపతి సంకల్పమాత్రాన్నే సృజించినవి.

పూదత్తాళ్వార్

భూతయోగి ఒకే పద్యంలోనే సర్వనియంతృత్వాన్ని గురించి చెప్పాడు. కాలంతోపాటు సకల పదార్థాలను నీల వర్ణుడే సృజించినట్టు ఈయన అభిప్రాయపడ్డాడు.

"......మణివణ్ణన్ - మున్నంశే
యూళియానూషి పెయర్తాన్"192

(నీలవర్ణుడు, సనాతనుడు కాలాది సకల పదార్థాలను సృష్టించినవాడు)

పేయాళ్వార్

ఈ ఆళ్వార్ కూడా ఒక పద్యంలోనే సర్వ నియంతృత్వాన్ని స్పృశించాడు. విష్ణుడే అన్నిటికీ మూలకారణమని ఈయన తలపు.

".....కారణనై- నీలత్తైమేల్ పళ్లి
అడైన్ నానై"193

(జగత్కారణభూతుణ్ణి సాగర జలంలో శేషతల్పంమీద శయనించినవాణ్ణి)

తిరుమళిశ్తై ఆళ్వార్

సాముజ పరదువి సర్వనియంతృత్వాన్ని తెలుపుతూ భక్తిసారుడు రచించిన పద్యాలు పదకొండు. సమస్త పదార్థాలతో కూడిన ఈ

అండమంతా కూడా ఆ సర్వేశ్వరుని సంకల్పమాత్రసంభూతమని ఈ ఆళ్వార్ స్పష్టం చేశాడు.

"వానులవు తీవళిమాకడల్ మాపొరుప్పు
తానులవు వెమ్కదిరుం తణ్ మదియుం మేనిలవు
కొండల్ పెయరుందిసై యెట్టుం సూళ్చియుం
అండన్ తరుమాలగైప్పు"194

(ఆకాశం, అగ్ని, వాయువు, మహార్ణవాలు, మహాగిరులు, సంచరించే ఉష్ణ కిరణుడు, శీతాంశుడు, పైన వర్షించే మేఘాలు, ప్రాణులు, అష్టదిక్కులు, ఆవరణాలు, వీటన్నిటితోకూడిన అండం విష్ణు సంకల్ప మాత్రజన్యం)

తొండరడిప్పొడియాళ్వార్

ఈ ఆళ్వార్ సర్వనియంతృత్వానికి సంబంధించి ఒకే ఒక పద్యం చెప్పాడు. అందులోనూ ఒకే పదంతో భగవంతుని సర్వనియంతగా కొనియాడాడు.

"....,
...ముదల్వ"195

(జగత్కారణభూతుడా!)

కులశేఖరాళ్వార్: ఉయన రెండు శ్లోకాల్లో మాత్రమే సర్వనియంతృత్వాన్ని సంస్మరించాడు.

"త్రిజగతా మే కాధిపే"196

## తిరుమంగై ఆళ్వార్

పదున్మూడు పద్యాల్లో ఈయన విష్ణుదేవుని సర్వనియంతృత్వాన్ని ప్రశంసించాడు. సప్తలోకాలకు ఆధారభూతుడని, సర్వలోకాధిపుడని సారసనాభుని సన్నుతించాడు.

"యేళులగు క్కాది"197
(సప్తలోకాలకు మూలకారణుడు)
"అరి వదరి యానై అనైత్తులగు మూడైయోన్"198
(జ్ఞాన దుర్జ్ఞేయుడు, సర్వలోకాలు తనవిగా గలవాడు)
"మున్ములగ గాళి"199
(సర్వలోక పాలకుడు)

## పెరియాళ్వార్

ఈ ఆళ్వార్ పన్నెండు పద్యాల్లో సర్వనియంతృత్వాన్ని వెల్లడి చేశాడు, విష్ణుదేవుని సర్వస్వామ్యాన్ని ఈయన రచనలు చాటి చెబుతున్నాయి.

"అండక్కులత్తు అదిపతి యాగి"200
(అండసమూహాలకు అధిపతియైన)

"ఏళులగు ముడై య్యాయ్"201
(సప్తలోకాలు నీవిగా గలవాడా!)

## నమ్మాళ్వార్

సర్వ నియంతృత్వానికి సంబంధించి ఈ ఆళ్వార్ చెప్పిన

పాశురాలు యాభై ఒకటి. సృష్టి, స్థితి, లయ కార్యాలను త్రిరూపుడై (బ్రహ్మ, విష్ణు, మహేశులై) విష్ణువే స్వయంగా నిర్వహిస్తున్నాడని అతడె తనకు ప్రాణభూతుడని ఈయన అభిప్రాయపడ్డారు. తద్వారా విష్ణువు సర్వనియంత అనె అభిప్రాయంతో ఏకీభవించాడు.

"పొంగు మూవులగుం పడైత్తళిత్త ళిక్కుమ్
పొరున్దుమూవురువ నెమ్మరువన్"202

(విశాలమైన ముల్లోకాలను సృష్టించి, రక్షించి, సంహరించే మూర్తిత్రయమైనవాడు ప్రాణభూతుడు)

ఆండాళ్

ఈమె అయిదు పాశురాల్లో సర్వనియంతృత్వాన్ని సంస్తుతించింది. హర్షపులకితగాత్రంతో కొరత లేని విష్ణుపాలనను శ్లాఘించింది.

పొంగోదమ్ శూళ్న్దబువనియుం విణ్ణులగుం
అంగాదుం శోరామే యాళ్గిన్రవెం బెరుమాన్"203

(పొంగుతున్న అలలుగల సముద్ర వలయిత భూలోకం, పరమపదం, కొంచెం కూడా కొరత లేకుండా ఏలుతున్న మాస్వామి)

అన్నమయ్య

అన్నమయ్య కూడా ఆళ్వార్ల రచనలను తలపించే విధంగా మహావిష్ణు సర్వనియంతృత్వాన్ని మనిసారా గానం చేశాడు. అనంతశయనుడే సర్వలోకేశుడని, అతని ఆజ్ఞ వల్లనే అంతా జరుగుతున్నదని ఎలుగెత్తి చాటాడు.

"విష్ణువాజ్ఞ నడచేది విశ్వమింతాను"204

"జలజనాభుఁడె నుండి సకలలోకేశుఁడు"205

"సనాతనా అచ్యుతా సర్వేశ్వరా
అనాదికారణ అనంతా
జనార్దనా అచల సకలలోకేశ్వరా
నిను మరచియున్నాఁడననుఁదెలుపవయా-
పురాణపురుషా పురుషోత్తమా
చరాచరాత్మక జగదీశా
పరాత్పరా హరి బ్రహ్మాండనాయకా
యిరవు నీవేయట యెఱుఁగించుఁగదే"206

తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్ మాత్రమే శ్రీమన్నారాయణుని సర్వనియంతృతగా కొనియాడలేదు. తక్కిన వాళ్ళందరూ సర్వనియంతృత్వాన్ని సముచితంగా సన్నుతించారు.

4.8 కారుణ్యం :

మహావిష్ణువు కరుణామయుడు. అతని కారుణ్యం నిరుపమానిం అనంతం. ఆయన కారుణ్యాన్ని గురించి కవులు, గాయకులు ఎన్నో విధాలుగా రాశారు, పాడారు. 'పరమకారుణికలుత్వమ్' 'అనంతమైన దయ అదిగేది' అని అన్నమాచార్యుడు పేర్కొన్నాడు. విష్ణువు తన కారుణ్యం వల్లనే సర్వులను ఆపదలనుండి రక్షిస్తుంటాడు. దయతో జీవులను కాపాడిన కథలు మన పురాణవాఙ్మయం లో కొకాల్లలుగా కనిపిస్తాయి. ప్రహ్లాదుడు, అంబరీషుడు, పాండవులు, ద్రౌపది, దేవతలు, కడకు బ్రహ్మ, శంకరులు కూడా ఆయన దయకు పాత్రులై ఆపదలు

గడిచినట్టు ఐతిహాసిక కథలు చెపుతాయి. ఈ కారుణ్యాన్ని నిర్హేతుకము, సహేతుకము అని రెండు విధాలుగా విభజించుకోవచ్చు. ఈ రెండు విధాల కారుణ్యం కూడా విష్ణుదేవునిలో మనకు గోచరిస్తుంది.

4.8.1 నిర్హేతుక కారుణ్యం :

నిర్హేతుక కారుణ్యమంటే హేతువు లేకనే కారుణ్యం కనపరచడం. భక్తుడు లేక ఆపన్నుడు కోరకనే అతనిపట్ల భగవంతుడు ప్రదర్శించే అవ్యాజకృప ఈ కోవకు చెందింది, విష్ణుదేవునిలో ఉన్న ఉ రకపు దయను ఆళ్వార్లు, అన్నమయ్య కొనియాడిన విధాన్నిప్పుడు పరిశీలిద్దాం.

పూదత్తాళ్వార్

భూతయోగి భగవంతుని నిర్హేతుక కారుణ్యాన్ని రెండు పద్యాల్లో చెప్పాడు. దాసులు కోరకనే కరుణాభరితమైన తన మనసును వారి మీదుంచి వారినొక పదార్థంగా భావించి విష్ణువు కటాక్షించాతని, అందువల్లనే తన అజ్ఞానం నశించి జ్ఞానోదయమయిందని ఈ ఆళ్వార్ చెప్పాడు, భగవంతుని అవ్యాజకృపలేనట్టయితే తనకు జ్ఞానోదమయి ఉండేదికాదేమోనన్న శంక ధ్వనింపజేశాడు.

"అరుళ్ పురింద సిందై అడియార్ మేల్ వైత్తు
పొరుళ్ తెరిందు కాణ్ కుట్రప్పోదు ఇరుళ్ తిరుందు
సోక్కినేన్ సోక్కి సనైన్దేనతెన్ కమలం
నోక్కినేనెన్నైయు మంగొర్న్దు"207

(కారుణ్యముతో కూడిన చిత్తాన్ని దాసులమీదుంచి వారిని ఒక

పదార్థంగా భావించి కటాక్షించినప్పుడు అజ్ఞానతమము నశించగా చూశాము. చూసి అందమైన పాదపద్మాలను భావించాను. అన్యథా శరణంలేదని ఆత్మార్పణము చేసికొన్నాను.)

### తిరుమళిశై ఆళ్వార్

ఈయన నిర్హేతుక కారుణ్యాన్ని గురించి తెలిపిన ఒకే ఒక పద్యంలో విష్ణువును భక్తిరక్షకుడని అభివర్ణించాడు.

"....విడై యడర్త్త
బత్తియుళవన్"208

(వృషభాలను నిగ్రహించిన భక్తి కృషీవలుడు)

### తిరుమంగై ఆళ్వార్

నిర్హేతుక కా ణ్యానికి సంబంధించిన ఈయన పద్యాలు నాలుగు. మానవులను భగవంతుడే తన సుమధుర కృపకు పాత్రులుగా చేసుకుంటాడని తెలుపుతూ అతని అవ్యాజ కృపపట్ల తనకు గల అచంచల విశ్వాసాన్ని ఈ ఆళ్వార్ వెల్లడిచేశాడు.

"మన్నాయిమ్మని సప్పిరవియై నీక్కి
తన్నాక్కి తన్నిన్నరుళ్ సెయ్యుం తలైవన్"209

(శాశ్వతంకాని ఈ మానవజన్మను పోగొట్టి తనకు దాసునిగా చేసుకొని తన సుమధుర కృపకు పాత్రులుగా చేసే ప్రభువు)

### తిరుప్పాణాళ్వార్

ఈ ఆళ్వార్ తనపట్ల విష్ణువు తన అవ్యాజకృపను ప్రసరించిన తీరును ఒక పద్యంలో వివరించాడు.

"బారమాయ పళవినై ప్పట్రరుత్తు-ఎన్నై తన్
వార మాక్కివైత్తాన్ వైత్తదన్టియెన్నుళ్ పుగుందాన్"210

(భారమైన పూర్వకర్మసంబంధమును పోగొట్టి నన్ను తనవాడిగా చేసుకున్నాడు. అలా చేయడమేగాక నాలో ప్రవేశించాడు)

నమ్మాళ్వార్

అయిదు పద్యాల్లో ఈయన వెన్నుని నిర్హేతుక కారుణ్యాన్ని కొనియాడాడు. పద్మనాభుడు తనపట్ల ప్రసరింపజేసిన అవ్యాజకృపా వైఖరిని చక్కగా వ్యక్తంచేశాడు.

"గోవిందన్ కుడక్కూత్తన్ కోవలనెన్టే కునిత్తు
తేవుం తన్నైయుం పాడియాడ తిరుత్తి ఎన్నైకొండెన్
పావందన్నైయుం పారకైత్తు ఎమరాళు పిరప్పుయ్
మేవుం తన్మైయమాక్కినాన్ వల్ల నంబిరాన్ న్విట్టువే"211

(సర్వశక్తిమంతుడైన విష్ణువు, గోవిందుడు, కుంభక్రీడాకారుడు, గోపాలుడు అని కొనియాడి, తన కీర్తిని పాడిఆడేట్లు చేసి, నన్ను దాసునిగా స్వీకరించి నాపాపాలనన్నిటినీ పారద్రోలి మావారు సప్త జన్మాలలోనూ, తనను చేరేటట్టు కటాక్షించాడు)

ఆండాళ్

ఈమె నీలవర్ణుని నిర్హేతుక కటాక్షాన్ని ఒక పద్యంలోనే ప్రశంసించింది. దేవతలకు ఆపదలు రాకముందే వెళ్లి భగవంతుడు వారి భయాన్ని పోగొడతాడని అతని అవ్యాజకృపను అభివందించింది.

"ముప్పత్తు మూవరమరర్కు మున్ శెన్రు
కప్పం తవిర్కుం కలియే"212

(ముప్పై మూడుకోట్ల దేవతలకు ఆపద రాకముందే వెళ్లి వారి జడిపుబాపే మిడుకు గల స్వామీ !)

అన్నమయ్య

అన్నమయ్య మహావిష్ణుని నిర్హేతుక కటాక్షాన్ని వేనోళ్ల వినుతించాడు. వివిధ విధాలుగా కొనియాడాడు.

"నీకు సహజమిది నాకు నా సహజమిది
యేకడా నీవే నిర్హేహేతుక బంధుడవు
నే నిన్ను దలంచినా నేణి నిన్ను మఱచినా
పూనినా యంతరాత్మవై వుండక పోవు
పూని నిన్ను బూజించినాఁ బూజించకుండినాను
కానీలే యీశ్వరుఁడవు గాక మానవు

యిట్టే నేనడిగినా నేమీ నడుగకుండినా
జట్టిగా నీవు రక్షించక మానవు
తొట్టి నిన్ను దగ్గరినా దూరమున సుండినాను
పుట్టించి నీ గర్భములో బొదలించకుండవు

భావించి నీకు మొక్కినాఁబరాకై మానినా
నేది చూచినా నిపై యికఁబాయవు
శ్రీ వేంకటేశుఁడ నివే చింతాయకుఁడవు
కావించేటి నా వుద్యోగము లేమి బాఁతి"213

"నీకుఁ దొల్లే యలవాటు నిరుహేతుకపుదయ"214

"పరగ నీయకారణ బంధుత్వ మహల్యయందుఁ గంటిమి

పెనఁగి నీరుహేతుకప్రేమ పరీక్షితునందుఁ గంటిమి"215

పొయ్‌గై ఆళ్వార్, పేయాళ్వార్, తొండరడిప్పొడి ఆళ్వార్, పెరియాళ్వార్, మధురకవి ఆళ్వార్ ఈ యైదుగురు విష్ణుదేవుని నిర్హేతుక కారుణ్యాన్ని గురించి చెప్పలేదు. మిగిలన ఆళ్వార్లు, అన్నమయ్య మాత్రం కొనియాడి ఉన్నారు.

4.8.2 సహేతుక కారుణ్యం:

హేతువుతో కూడిన కారుణ్యాన్నే సహేతుక కారుణ్యమని, సవ్యాజ కృప అని వ్యవహరిస్తారు. ఆపన్నుడుగాని మొరపెట్టుకొన్న కారణంవల్ల భగవంతుడు తన కారుణ్యాన్ని అతని మీద ప్రసరింప జేయడం సహేతుకకారుణ్యమనిపించుకుంటుంది. ఇటువంటి కారుణ్యాన్ని మహావిష్ణువు అనేకసార్లు ప్రదర్శించి భక్తులను, ఆర్తులను రక్షించాడు. ఇందుకు సంబంధించిన కథలు మన సాహిత్యంలో విరివిగా లభిస్తాయి. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని ఆళ్వార్లు, అన్నమయ్య శ్రీమన్నారాయణుని సహేతుక కృపను భక్తి పారవశ్యంలో అనేకవిధాలుగా కీర్తించారు. భగవంతుని సవ్యాజకృపను తెలిపే అనేక సంఘటనలు వాళ్లరచనల్లో కనిపించినా అందరి రచనల్లోనూ ప్రధానంగా సమానంగా చోటు చేసుకొన్న గజేంద్రమోక్ష ఘట్టాన్ని తులనాత్మక పరిశీలనకు తీసుకోవడం జరిగింది, పరిశీలనకు ఉపక్రమించే ముందు ఆ కథను సంగ్రహంగా గుర్తు చేసుకోవడం ఆవశ్యకం

త్రికూట పర్వత సమీపవనంల్లో కరిణీసంఘంతో ఒక కరిరాజం నివసించేది. ఒకనాడు ఒక మడుగులో జలక్రీడసలువుతుండగా ఒక ముసలి గజేంద్రుని పాదం పట్టుకుంది. కరి బయటకు, మకరి నీటిలోసికి పరస్పరం లాక్కుంటూ వెయ్యేండ్లు పోరాటం సాగించాయి. స్థాన బలం వల్ల మకరి బలం హెచ్చింది. కరి బాగానొచ్చింది. తనబలం మీద నమ్మకం పోవడంతో గజేంద్రం విష్ణువును వినుతించింది. వైకుంఠంలో లక్ష్మితో వినోదించే విష్ణువు ఆ మొరవిన్నాడు. ససంభ్రమంగా సరసుసరనకు వచ్చాడు. చక్రంతో నక్రాన్ని ఖండించాడు. గజేంద్రుని స్పృశించి జ్ఞాన వంతుని చేశాడు.

## పొయ్గై ఆళ్వార్

సరోయోగి సారసనాభుని స్వాతుక కారుణ్యం గురించి అయిదు పద్యాలు చెప్పాడు. గజేంద్ర మోక్ష ఘట్టాన్ని సంస్మరించి భగవత్క్రృపను కొనియాడాడు.

> " . . . .పిరై మరుప్పిల్
> పైంగణ్మాల్ యానై పడుతుయరమ్ కాత్తళిత్త
> శెంగణ్‌మాల్ . . . ." 216

(చంద్రుని వంటి తెల్లని దంతము, పసుపు కన్నులు గల గజేంద్రుడనుభవించేదుఃఖమునుంచి ఆతనిని కాపాడి అనుగ్రహించిన పుండరీకాక్షుడు)

## పూదత్తాళ్వార్

భూతయోగి కూడా పై అంశానికి సంబంధించే నాలుగు పద్యాలు చెప్పాడు. గజేంద్రమోక్షాన్ని కూడా సంస్మరించాడు.

"పిఱై కోట్టుచెంగణ్ కరివిడుత్తపెమ్మాఁ"217

(చంద్ర కిరణాల వంటి తెల్లని దంతాలు· ఎర్ర్రని కన్నులు గల ఏను గును)(మొసలి బారి నుండి) విడిపించిన సర్వేశ్వరుడు)

వేయాళ్వార్

మహయోగి రెండు పద్యాల్లో సహేతుక కారుణ్యాన్ని సంస్మరించాడు. గజేంద్ర సంరక్షణార్థమై విష్ణువు మకరిని వధించిన విధాన్ని చక్కగా వర్ణించాడు.

"....అన్నాఁడ్రు - కుట్టత్తు
కోళ్ముదలై తుంజక్కురిత్తెరింద చక్కరత్తాఁ"218

(పూర్వమొకప్పుడు సరసులోని బలిష్టమైన మొసలి సమయు నట్లుగా గురిచూచి ప్రయోగించబడిన చక్రము గలవాడు.)

తిరుమళిశై ఆళ్వార్

భగవన్నిర్వ్యాజ కృపను ప్రశంసిస్తూ భక్తిసారుడు చెప్పిన పద్యాలు ఆరు. కరిమకరులను రక్షించి శిక్షించిన విష్ణువారెంటికీ మోక్షాన్ననుగ్రహించిన విధాన్ని ఈయన హృద్యంగా వ్యక్తపరిచాడు.

". . . . . . . . .
మదిత్తాయ్ మది కోళ్ విడుత్తాయ్ మఒత్తాయ్
మడుక్కిడన్దమా ముదలైకోళ్ విడుప్పాన్ ఆళి
విడర్కిరండుం పోయిరణ్డన్ వీడు"219

(చంద్రుని దుఃఖాన్ని పోగొట్టావు. మడుగులో ఉన్న మొసలి బాధ పోగొట్టడానికి చక్రాన్ని ప్రయోగించేందుకు సంకల్పించావు. కరి

మకరులు రెండూ పతస్వరం ఏడిపోయేట్లు, ఆ రెంటికిని మోక్షం సిద్ధించేట్లు సంకల్పించావు.)

## తొండరడిప్పొడియాళ్వార్

భగవత్సహేతుక కారుణ్యాన్ని మనసులో ఉంచుకొని ఈ ఆళ్వార్ రెండు పద్యాలు చేప్పాడు. దేవతలకూడా గోచరంకాని తేజస్సుగల వైకుంఠుడు ఒక ఏనుగు కోసం రావడం, ఒక ముసలిని చంపేందుకు రావడం ఈయనకాశ్చర్యాన్ని కలిగించినట్టుంది. దాన్ని ధ్వనింపజేస్తూ ఆయన రచించిన పద్యాంశం, పరికించదగిఉంది.

"ఉంబరాలరియలాగా ఒళియుళారానైక్కాగి
శెంబులాలుండు వాళుం ముదలై మేల్ సీరివందార్"220

(దేవదుర్జేయు తేజస్వి ఏనుగు మాంసం తిని జీవించే ముసలి మీద కినిసివచ్చాడు.)

## కులశేఖరాళ్వార్

ఈయన ఒక శ్లోకంలో గజేంద్ర మోక్షాన్ని స్మరించి తద్వారా భగవత్కృపను కొనియాడాడు.

"హే గజేంద్ర కరుణా పారీణ"221

## తిరుమంగై ఆళ్వార్

సరసీరుహాక్షుని సవ్యాజకృపకు స్పందించి ఈయన నలభై మూడు పద్యాలు చెప్పాడు. గజేంద్ర మోక్ష కథనంతటిని సంగ్రహంగా సంపూర్ణంగా ఒకే పద్యంలో నిబద్ధించి ఈ ఆళ్వార్ చెప్పిన తీరు రమణీయంగా ఉంది.

"మీనమర్ పొయ్‌గై నాణ్ మలర్‌కొయ్‌నా
వేడ్కైయినోడుశెన్ఱిళింద
కానమర్‌వేళం కైయెడుత్తలరక్కరావదర్ కాలినైక్కదువ
ఆనైయిన్ తుయరంతీర ప్పుళ్ళూర్న్దుశెన్ఱు నిన్ఱాళితొట్టానై
తేనమర్ సోలై మాడ మామయిలైత్తిరువల్లిక్కేణికండేన్"222

(మత్స్యాకరమైన సరసులో నవకుసుమాలను తుంచడానికి దుకిన అడవిలో తిరిగే గజేంద్రుడు తొండమును పైకెత్తి ఆక్రందిం చేట్టుగా మొసలి దానిపాదము కబళించగా ఆ ఏనుగు దుఃఖము తీరేనట్లు గరుడారూఢుడ్తై వెళ్ళి నిలిచి చక్రాన్ని ప్రయోగించిన వాణ్ణి. మధుభరిత ఉపవనాలున్న మేడలతోకూడిన మైలాపూరుకు సమీపంలో ఉన్న తిరువల్లిక్కేణిలో చూశారు.

## తిరుప్పాణాళ్వార్

ఈయనఒక పద్యంలోనే నారాయణుని సవ్యాజకృపను కొనియా డాడు. బ్రహ్మహత్యాదోషం వల్ల కపాలంలో భిక్షమెత్తుకొని తిరిగిన శంకరుని దుస్థితిని, తన వక్షమునందలి రక్తధారతో విష్ణువు పోగొట్టిన ఉదంతాన్ని ఈ ఆళ్వార్ ప్రస్తావించాడు.

"తుండవెణ్ ప్పిఱై యన్తుయర్ తీర్త్తవన్"223

(ఖండేందుమౌళి దుఃఖాన్ని పోగొట్టినవాడు.)

## పెరియాళ్వార్

ఏడు పద్యాల్లో ఈ ఆళ్వార్ భగవత్స్నేహేతుక కటాక్షాన్ని ప్రశం సించాడు. గజేంద్రమోక్ష ఘట్టాన్ని ఈయన చక్కగా వర్ణించాడు.

"పదగ ముదలై వాయ్పట్టుకళిరు
కదరికై కూప్పి ఎన్కణ్ణాకణ్ణావెన్న
వుదవప్పుళ్లూర్న్దు అంగురు తుయర్తీర్త
అదగా . . . . . . . . . . . ."224

(పీడించే ముసలి వాతపడ్డ ఏనుగు ఆక్రందించి తొండము పైకెత్తి కృష్ణా! కృష్ణా! అని పిలువగా సహాయార్థమై గరుడారూఢుడై (వచ్చి) ఆ యేనుగు దుఃఖాన్ని పోగొట్టిన పరాక్రమశాలి.)

## నమ్మాళ్వార్

ఈయన ఏడు పాసురాల్లో సహేతుక కారుణ్యాన్ని కొనియాడాడు. విష్ణువు గజేంద్రుణ్ణి అనుగ్రహించిన విషయాన్ని ఈయన కూడా ప్రస్తావించాడు.

"మొయ్మ్మా పూం పొళిల్ పాయ్గై ముదలైనిన్తచ్చిరైపట్టు
కై మావుక్కరుళ్ శెయ్ద కార్ ముగిల్ పోల్ వణ్ణన్కణ్ణన్"225

(దట్టమైన పెద్ద పూదోటలున్న తటాకంలో ముసలి వాతబడినిచిన గజేంద్రుణ్ణి కటాక్షించిన మేఘ సదృశ వర్ణుడైన కృష్ణుడు)

## అండాళ్

రెండు పద్యాల్లో దామోదరుని సహేతుక కారుణ్యం కొనియాడిన ఈమె కూడా గజేంద్ర మోక్షాన్ని సంస్మరించింది.

"పరున్దాళ్ కళిట్రుక్కరుళ్ శెయ్ద పరమనై"226
(పోతరించిన కాళ్లుగల ఏనుగును అనుగ్రహించిన పరముని)

## అన్నమయ్య

అన్నమయ్య కూడా విష్ణుదేవుని సహేతుక కారుణ్యాన్ని వేనోళ్ల కొనియాడాడు. ఆపదలలో ఆక్రందించిన పలువురిని భగవంతుడనుగ్రహించిన ఘట్టాలను ఎలుగెత్తి చాటాడు.

"గరుడనిమీఁద నెక్కి చక్రము చేఁబట్టి
పరమపదాననుండి పరతెంచి
మురిపేన కరిఁగాచి మొసలిఁ దుంచినవాఁడు
అరుదైన ప్రతాపపు ఆదినారాయణుఁడు"227

"సులభుఁడు మధు సూదనుఁడు మన
మెలమి సమ్మిన నిట్టేసుండీ

పదుచుమాటన కా ప్రహ్లాదునెదుట
పొడచూపె నాదిపురుషుఁడు
ఆడవిదేహనక ఆదంతి మొఱకును
తడవికాచిన దైవముసుండీ

ఆఁడు మాటలనక అంతలో ద్రౌపదిని
వాఁడిమిఁ గాచిన వరదుఁడు
పోఁదిమిఁబేదనక పొందినకుచేలుని
వీఁడె సంపదిచ్చె విష్ణుఁడు నుండీ

వీరు వారన కిదెవేఁడిన వరములు
సారెకు నిచ్చిన సర్వేశుఁడు . . . . . . . .

మేరతో లోకముల మెఱసె నిప్పుడును
యీరీతి శ్రీవేంకటేశుఁడే సుండీ"228

విష్ణుదేవుని సహేతుక కారుణ్యాన్ని గురించి మధురకవి ఆళ్వార్ మాత్రమే ఎటువంటి రచనా చేయలేదు. తక్కిన ఆళ్వార్లు, అన్నమయ్య రచనలు చేశారు. వారిలో తిరుప్పాణాళ్వార్ ఈశ్వరుని బ్రహ్మహత్యా దోష విమోచనా వృత్తాంతాన్ని స్పృశించగా తక్కినవారందరూ గజేంద్ర మోక్షాన్ని సమానంగా ప్రస్తావించారు.

## 4.9 రూపం :

భగవంతుడు సగుణుడని, నిర్గుణుడని, సాకారుడని, నిరాకారుడని, అనాదినుంచి వివాదం ఉంది. వైష్ణవులు విష్ణువు సాకారుడని భావిస్తారు. ఆయన ఆకారాన్ని మదిలో నిలిపి తదేక ధ్యానంతో ఏకాగ్రచిత్తులై తరిస్తారు. కమలాలను తలపించే పాదాలు, పీతాంబరం, బొడ్డులో తామర, ఉదరంలో లక్ష్మి, కౌస్తుభశ్రీవత్సాలు, చతుర్భుజాలు, మెడలో తులసి పేరు, కెమ్మోవి, తామరల వంటి కన్నుల్లు, తలమీద మెరిసే కిరీటం, నీలమేఘచ్ఛాయను పోలిన దేహం, చేతులలో పంచాయుధాలు, గొప్ప తేజస్సు, వీటన్నిటితో కూడిన ఆకారం విష్ణువుది. ఈ ఆకారం గాక కావలసినప్పుడల్లా ఎన్నో రకాలైన ఆకారాలు ధరిస్తుంటాడా మహానుభావుడు. చూడ వేడుకగొలువుతూ ఎంత చూసినా తనివి తీరని ఆ దివ్యమంగళవిగ్రహం పట్ల వైష్ణవులకు ప్రత్యేకమైన భక్తి ప్రపత్తులున్నాయి. ఆళ్వార్లు, అన్నమయ్య కూడా ఈ మూర్తిని అక్కడక్కడ కీర్తించి ఉన్నారు.

## పొయ్‌గై ఆళ్వార్

ఐదు పద్యాల్లో ఈయన విష్ణుదేవుని రూపాన్ని స్మరించాడు.

"కొలకర్రుమేని పెంగణ్మాల్"229
(అందమైన నల్లని దేహంగలవాడు, పుండరీకాక్షుడు అయిన విష్ణువు)

## పూదత్తాళ్వార్

ఈయన మూడు పద్యాల్లో విష్ణురూపం కొనియాడాడు.

"నిరం కరియన్ శెయ్య నెడు మలరాళ్ మార్బన్"230

(నల్లనివాడు. పెద్ద తామర పుష్పాను వాసస్థానంగాగల ఎర్రని లక్ష్మీదేవిని వక్షంలో ధరించినవాడు)

## పేయాళ్వార్

ఆరు పద్యాలతో విష్ణుదేవుని రూపాన్ని అభివర్ణించిన ఈయన ఆ సుందరాకారాన్ని తానే స్వయంగా చూసినట్టు చెప్పడం గమనించదగి ఉంది.

"తిరుక్కణ్‌డేన్ పొన్‌మేని కండేన్-తిగళు
మరుక్కనణినిరముం కండేన్-శెరుక్కిళరుం
పొన్నాళి కండేన్ పురి సంగం కై కండేన్
ఎన్నాళి వణ్ణన్ పాలిన్రు"231

(నేడుసాగరవర్ణుణ్ణి, లక్ష్మీదేవిని చూచినాను. సౌందర్యదేహాన్ని చూశాను. ప్రకాశించే ఉజ్జ్వల వర్ణాన్ని చూశాను. యుద్ధమున విజృంభించే అందమైన చక్రాన్ని చూశాను. శంఖాన్ని చేతిలో చూశాను.)

### తిరుమళిశై ఆళ్వార్

ఈ ఆళ్వార్ ఇరవై రెండు పద్యాలతో వైకుంఠుని రూపాన్ని కొనియాడాడు.

"............

............ తడఙ్కడలై

కల్కొండు తూర్త్త కడల్ వణ్ణన్"232

(విశాలమైన సముద్రాన్ని పర్వతాలతో పూడ్చి (సేతునిర్మాణం చేసిన) నాగవర్ణుడు)

### తొండరప్పొడి ఆళ్వార్

ఈయన పద్యత్రయంతో పద్మనాభుని మనోహరాకారాన్ని కొనియాడాడు.

"పచ్చమామలై పోల్ మేని పవళ వాయ్కమల చెంగణ్"233
(పచ్చని గౌరివంటి దేహము, పగడపు పునోరు, పుండరీకాక్షములు)

### కులశేఖరాళ్వార్

ఈ ఆళ్వార్ పదు పద్యాలలో విష్ణుదేవుని దివ్యమంగళ విగ్రహాన్ని కీర్తించాడు.

"కారినంపురై మేనినర్కదిర్ ముత్తవెణ్ణగెచ్చెయ్యవాయ్
అరమార్బనరంగ నెన్నుం మరుం పెరుంచుడ రొన్నినై" 234

(మేఘావళి వంటి మేను, చక్కని సోయగం, ఎర్రని నోరు, ముత్యాలవంటి తెల్లని చిరు నవ్వు, హార వక్షం గల శ్రీరంగడనే గొప్ప తేటస్సు ఒకదానిని)

## తిరుమంగై ఆళ్వార్

ఈయన నూటయాభై పద్యాల్లో కమలాక్షుని కమనీయ రూపాన్ని ప్రస్తుతి చేశాడు.

"సెంగణ్ మా ముగిల్ వణ్ణర్" 235

(పుండరీకాక్షుడు, దట్టమైన మేఘ వర్ణంగలవాడు)

## పెరియాళ్వార్

విష్ణుచిత్తుడు విష్ణుదేవుని రూపాన్ని సంస్మరిస్తూ మూడు పద్యాలు చెప్పాడు.

"శక్కరముణ్ తడక్కైక్కళుం పీద గవాడై యొడుం
శెక్కర్ నిరత్తుచ్చివప్పుడై యాయ్"236

(చక్రము, అజానుబాహువులు, విశాలనేత్రాలు, పీతాంబరము, చామన ఛాయ దేహం కలవాడా!)

## మధుర కవి ఆళ్వార్

మహావిష్ణు మనోజ్ఞరూపాన్ని మధుర కవి ఆళ్వార్ కూడా మూడు పద్యాల్లోనే ప్రశంసించాడు,

"దేవబిరా . . . . . . . . .
కరియకోల త్తిరువురుక్కా ణ్బర్గా నాన్"237

(దేవప్రభుని నల్లని శ్రీరూపాన్ని నేను చూస్తాను.)

నమ్మాళ్వార్

శ్రీమన్నారాయణుని రూపాన్ని ముప్పైయొక్క పద్యాల్లో ప్రస్తుతించిన ఈ ఆళ్వార్ ఆ రూపాన్ని తాను దర్శించి సేవించినట్లు స్పష్టీకరించడం విశిష్టంగా ఉంది.

' . . . . . . . . కండు కొండొళిన్దేన్
నిరముడై నార్ తడ్ర్గా దోళ్ శెయ్యవాయ్ శెయ్యతామరై క్కణ్
అరముయలాళియంగై క్కరు మేనియమ్మానన్నైయే"238

(అందమైన విశాలమైన చతుర్భుజాలు, ఎర్రని నోరు, కెందమ్మి కన్నులు, ధర్మరక్షణోద్దిష్ట చక్రహస్తము, కృష్ణదేహంగల ప్రభువును దర్శించి అనుభవించాను.)

ఆండాళ్

విష్ణురూప సంలగ్నమనస్క అయిన విష్ణుచిత్తుని పెంపుడు కూతురు విభురూపాన్ని వర్ణిస్తూ పదహారు పద్యాలు రచించింది.

"సెంగణ్ కరుముగిలిన్గా తిరువురు"239

(పుండరీకాక్షాలు, మేఘవర్ణం కలిగిన శ్రీరూపం.)

అన్నమయ్య

అన్నమయ్య కూడా ఆనంద నిలయుని అందమైన రూపాన్ని అనేక కీర్తనలలో అనేక విధాలుగా అభివర్ణించాడు.

"జగదాకార చతుర్భుజ గగన నీలమేఘశ్యామ
నిగమపాదయుగ నీరజనాభ అగణితలావణ్యానన
ఘనవేదాంతైగణన వుదార కనక శంఖ చక్రకరాంకా
దినమణి శశాంక దివ్య నిలోచన అనుపమరవిబింబాధరా"240

తిరుప్పాణాళ్వార్ మినహా తక్కిన ఆళ్వార్లు, అన్నమయ్య విష్ణువేపుని దివ్యమంగళ విగ్రహాన్ని మనసారా వినుతించారు. తక్కిన వారంతా మహావిష్ణు శరీరాన్ని నల్లని మేఘంతో పోల్చగా తొండరడిప్పొడి ఆళ్వార్ మాత్రం పచ్చని మహాశైలంతో పోల్చడం గమనించదగిన అంశం.

**4.10** రక్షణ :

త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు మూడు కార్యాలు నిర్వహిస్తారని మన పురాణాలు చెబుతాయి. వాటి ప్రకారం బ్రహ్మ లోకాలను సృష్టిస్తాడు, విష్ణువు రక్షిస్తాడు, మహేశ్వరుడు సంహరిస్తాడు. విష్ణువు సర్వరక్షకుడని, తమను కూడా కంటికి రెప్పలా సర్వదా కనిపెట్టుకొని కాపాడుతుంటాడని వైష్ణవులు భావిస్తారు. ఆయనే తమకు రక్షణ కాబట్టి భయపడవలసినపనిలేదని వారు భావిస్తారు. ఈ భావనను బలపరిచే విధంగా ఆళ్వార్లు, అన్నమయ్య కూడ రచనలు చేశారు.

పేయాళ్వార్

ఈ ఆళ్వార్ రక్షణకు సంబంధించి ఒక పద్యాన్ని మాత్రమే చెప్పాడు. విష్ణువే తమకు రక్షకుడని విస్పష్టం చేశాడు.

"అరణాం నమక్కెన్ఱుం మాళివలవన్"241

(చక్రదక్షిణ హస్తుడు మనకు సర్వదా రక్షకుడు)

## తిరుమళిశై ఆళ్వార్

నారాయణుని రక్షించే స్వభావాన్ని వెల్లడి చేస్తూ ఈయన మూడు పద్యాలు చెప్పాడు.

" . . . . . . . . . కేడిన్ఱి
ఆళ్వాయ్‌క్కడి యేనానాళ్"242

(కీడు లేక రక్షించే నీకు దాసుడట్లా ఏలు)

## తిరుమంగై ఆళ్వార్

వెన్నుని రక్షకత్వాన్ని గురించి ఈ ఆళ్వార్ ఎనిమిది పద్యాల్లో వెల్లడి చేశాడు.

"తిరుమాల్ నమక్కోరరణే"243

(విష్ణువు మనకొక రక్షణే)

## నమ్మాళ్వార్

మహావిష్ణువు రక్షకత్వాన్ని ఈయన ఆరు పద్యాల్లో అభివ్యక్తం చేశాడు.

"కాక్కుమియల్ విన్ఱ కణ్ణపెరుమాన్"244

(కృష్ణపరమాత్ముడు రక్షించే స్వభావం కలవాడు)

## అన్నమయ్య

సంకీర్తనాచార్యుడు కూడా సామజవరదుడే సర్వరక్షకుడని సన్నుతించాడు. పంచభూతాలనుంచి ఎటువంటి ప్రమాదం రాకుండా విష్ణువే సర్వదా రక్షిస్తాడని విశ్వసించాడు.

"ఆదిమూలమే మాకు నంగరక్ష
శ్రీదేవుఁడే మాకు జీవరక్ష

భూమిదేవిపతియైన పురుషోత్తముండె మాకు
భుమిపై నేడ నుండినా భూమిరక్ష
ఆమని జలధిశాయి అయిన దేవుఁడే మాకు
సామీప్యమందున్న జలరక్ష

మ్రోయుచు నగ్నిలో యజ్ఞమూర్తియైన దేవుఁడే
ఆయములు దాఁకకుంతా నగ్నిరక్ష
వాయుసుతు నేలినట్టి వనజనాభుఁడే మాకు
వాయువందుఁగందకుండా వాయురక్ష

పావమాకసమునకుఁ బారఁజాచే విష్ణువే
గాదిలియై మాకు నాకాశరక్ష
సాధించి శ్రీవేంకటాద్రి సర్వేశ్వరుఁడె మాకు
సాదరము మీరినట్టి సర్వరక్ష"245

మహావిష్ణువే రక్షకుడన్న అంశాన్ని బలపరుస్తూ పేయాళ్వార్, తిరుమళిశై ఆళ్వార్, తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్ రచనలు చేశారు. తక్కిన ఆళ్వార్లు మౌనం వహించారు. విష్ణుదేవుని జగత్పాలకత్వంలోనే రక్షకత్వం కూడా ఇమిడి ఉందని బహుశః వారు భావించి ఉండవచ్చు. అందువల్లనే విష్ణువు రక్షకుడని ప్రత్యేకంగా కీర్తించి ఉండక పోవచ్చు.

పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చ, అని పేర్కొనబడే విష్ణుదేవుని స్థితి పంచకము, విభవలో చెప్పబడే మత్స్య, కూర్మాది

దశావతారాలు, సర్వమయత్వం, సర్వ నియంతృత్వం, కారుణ్యం, రూపం, రక్షణ మొదలైన ఇతర లక్షణాలు ఈ అంశాలన్నీ కలిగి ఉన్నదే విష్ణుతత్వమని స్థూలంగా చెప్పుకోవచ్చు. ఏ కొందరో తప్ప తక్కిన ఆళ్వార్లందరూ, అన్నమయ్య ప్రతి అంశాన్ని బలపరుస్తూ రచనలు చేశారు. ఆయా అంశాలను బలపరుస్తూ రచనలు చేయని వారు కూడా మౌనం వహించారేకాని వివాదాస్పదమైన భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చలేదు. మౌనమంగీకార సూచకం కాబట్టి ఆయా అంశాల పట్ల మౌనం వహించినవారు కూడా వాటిని బలపరిచిన వారితో ఏకీభవిస్తున్నట్టే ఊహించుకోవడం సమంజసం కాకపోదు. బుద్ధావతార విషయంలో మాత్రం నమ్మాళ్వార్ మినహా ఆళ్వార్లు ఎవరూ నోరు కదపనే లేదు. బుద్ధుడు పరదారా సంగమం చేసినందువల్లను, వేద విహితాచారాలను తిరస్కరించినందువల్లను, వారికా అవతారం అంగీకార్యం కాకపోయి ఉండవచ్చు.

దశావతారాల్లో బుద్ధావతారానికి బదులుగా బలరామావతారాన్ని వారు స్వీకరించి ఉండవచ్చు. నమ్మాళ్వార్, అన్నమయ్య మాత్రం బుద్ధావతారాన్ని అంగీకరించడమే గాక మనసారా కీర్తిస్తు రచనలు చేశారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలోచిస్తే పైన స్థూలంగా చెప్పబడిన విష్ణుతత్త్వాన్ని ఆళ్వార్లు, అన్నమయ్య అందరూ అంగీకరించి ఆరాధించినట్టు, తదనుగుణంగా సాదృశ్యరచనలు చేసినట్టూ తెలుస్తూ ఉంది. విష్ణు తత్త్వానికి సంబంధించిన వీరి రచనల్లో దాదాపు సాదృశ్యాలే కనిపిస్తున్నాయి. ఇక మధుర భక్తికి సంబంధించి వీరి రచనలను తులనాత్మకంగా పరిశీలించవలసి ఉంది.

## పాద దీపికలు

1. అన్నమాచార్యుడు, తాళ్ళపాక. అధ్యాత్మ సంకీర్తనలు. సం. 2 – 338.
2. అయిరనామం పొల్లిపండై క్కుంలత్తవేరిన్దు ల్లాండు పల్లాండు శత్తాండెన్మినే - పెరియాళ్వార్, తిరుప్పల్లాండు పద్యం 5.
3. శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రం, శ్లో. 108.
4. పోతన బమ్మెర, శ్రీమదాంధ్ర భాగవతం, సప్తమస్కంధం పద్యం – 275.
5. శ్రీ విష్ణుసహస్రనామస్తోత్రం, పు. 10.
6. వేదవ్యాసుడు, శ్రీమద్భగవద్గీత, అధ్యాయం 11, శ్లో. 7
7. ,, ,, ,, 11, శ్లో. 13.
8. ,, ,, ,, 11, శ్లో. 16.
9. ,, ,, ,, 11, శ్లో. 20.
10. ,, ,, ,, 11, శ్లో. 8.
11. కూరత్తాళ్వార్, వరదరాజస్తవం, శ్లో. 18.
12. తత్త్వత్రయ సారార్థ దీపిక, పు. 149 సూత్రం 182.
13. ఎడిటెడ్ బై పి. బి. ఎ. స్వామి ఆచార్య హృదయసారం. పు. 182, సూత్రం 157.
14. శ్రీ వాత్స్య వరదగురు (నడాదూరమ్మాళ్) పరత్వాది పంచకం, శ్లో. 1
15. పొయ్గైయాళ్వార్, ముదల్ తిరువంథాది, పద్యం 68.
16. పూదత్తాళ్వార్, ఇరండాంతిరువందాది, పద్యం 81.

17. పేయాళ్వార్, మూంట్రాంతిరువందాది, పద్యం 61.

18. తిరుమళిశై ఆళ్వార్, నాన్ముగన్ తిరువందాది, పద్యం 75.

19. తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుమాలై, పద్యం 14.

20. కులశేఖరాళ్వార్, ముకుందమాల, శ్లో. 37.

21. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి - రెండవపత్తు ఒకటవ తిరువాయ్‌మొషి, పద్యం 6.

22 తిరుప్పాణాళ్వార్ – అమలనాదిబిరాన్, పద్యం 10.

23. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, రెండవ పత్తు, ఏడవతిరుమొళి, పద్యం 9.

24. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొషి, ఎనిమిదోపత్తు ఆరవ తిరువాయ్‌మొషి, పద్యం 5.

25. ఆండాళ్ - నాచ్చియార్ తిరుమొషి - అయిందాంతిరు మొషి, పద్యం 4.

26. అన్నమాచార్యుడు తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 8 – 281.

27. అన్నమాచార్యుడు తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 9 - 123.

28. అన్నమాచార్యుడు తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 11 - 1 - 17.

29. శ్రీవాత్సవ వరదగురు (నడాదూరమ్మాళ్) పరత్వాది పంచకం శ్లో 11 - 2.

30. పొయ్‌గై ఆళ్వార్, ఒకటవతిరువందాది, పద్యం 39.

31. పూదత్తాళ్వార్, రెండవ తిరువందాది, పద్యం 3.

32. పేయాళ్వార్, మూడవతిరువందాది, పద్యం 11.

33. తిరుమళిశై ఆళ్వార్, తిరుచందవిరుత్తం, పద్యం 18.

34. కులశేఖరాళ్వార్, ముకుందమాల, శ్లో. 39.

35. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి, ఎనిమిదవపత్తు, పరవతిరుమొషి, పద్యం 7.

36. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, ఐదవపత్తు, ఒకటవతిరుమొషి, పద్యం 7.

37. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొషి, మూడవ పత్తు, పదవ తిరువాయ్‌మొషి, పద్యం 2.

38. ఆండాళ్, తిరుప్పావై, పద్యం 6.

39. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, 1 - 80.

40. శ్రీవాత్సవ వరదగురు - (నడాదూరమ్మాళ్) పరత్వాది పంచకం. శ్లో. 3.

41. డా॥ సర్‌గుణం, సి. దశావతారాస్ ఆఫ్ తిరుమాల్.

42. లక్ష్మణరావు, కె. వి. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము. ద్వితీయ సంపుటము, పుట. 562.

43. పోతన, బొమ్మెర, శ్రీమదాంధ్ర భాగవతము. నవమ స్కంధము, పద్యం 727.

44. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, నాలుగోపత్తు తొమ్మిదోతిరుమొషి, పద్యం 9.

45. పోతన, బమ్మెర, శ్రీమదాంధ్ర భాగవతము, దశమ స్కంధము, పూర్వభాగము, పద్యం 16.

46. పోతన, బమ్మెర, శ్రీమదాంధ్ర భాగవతము, దశమ స్కందము, పూర్వభాగము, పద్యము 59.

47. తిరుమళిశై ఆళ్వార్, తిరుచందవిరుత్తం. పద్యం 35

48. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి, ఎనిమిదవపత్తు, ఎనిమిదవతిరుమొషి, పద్యం 1

49. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, నాల్గవపత్తు, తొమ్మిదవ తిరుమొషి, పద్యం 9

50. నమ్మాళ్వార్ – తిరువాయ్‌మొషి, రెండవపత్తు, ఎనిమిదవ తిరువాయ్‌మొషి, పద్యం 5

51. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు 2 – 162

52. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, 1 – 335

53. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, 8 – 287

54. పొయ్‌గై ఆళ్వార్, మొదటి తిరువందాది, పద్యం 7,

55. పూదత్తాళ్వార్, రెండవ తిరువందాది, పద్యం 68

56. పెయాళ్వార్, మూన్రాం తిరువందాది, పద్యం 46

57. తిరుమళిశై ఆళ్వార్, తిరుచ్చందవిరుత్తం, పద్యం 88

58 కులశేఖరాళ్వార్, పెరుమాళ్ తిరుమొళి, తిరుమొళి పద్యం 8

59. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి, పదకొండవపత్తు, నాలుగవతిరుమొళి, పద్యం 2

60. పెరుయాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, మొదటి పత్తు, ఏడవ తిరుమొషి, పద్యం 10

61. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, ఒకటవపత్తు, ఆరవ తిరుమొషి, పద్యం 11

62. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొళి, రెండవపత్తు, ఎనిమిదవ తిరువాయ్‌మొషి, పద్యం 5

63. ఆండాళ్, నాచ్చియార్ తిరుమొషి, ఎనిమిదవ తిరుమొషి· పద్యం 7

64. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, సంపుట 2 - 47

65. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, సంపుట 9 - 81

66. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, సంపుట 1 - 335

67. పొయ్‌గై ఆళ్వార్, ముదల్ తిరువందాది, పద్యం 25

68. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం 31

69. పేయాళ్వార్, మూన్‌డ్రాన్ తిరువందాది, పద్యం 45

70. తిరుమళిశై ఆళ్వార్, నాన్ముగన్ తిరువందాది, పద్యం 70

71. కులశేఖరాళ్వార్, పెరుమాళ్ తిరుమొళి, రెండవ తిరుమొషి, పద్యం 3

72. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి, ఒకటవపత్తు, ఒకటవతిరుమొషి, పద్యం 4

73. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొళి రెండవపత్తు, పదవతిరుమొషి, పద్యం. 9.

74. నమ్మాళ్వార్, తిరువాయ్ళి, ఏడవపత్తు. ఐదవతిరువాయ్ మొషి, పదగం.5.

75 ఆండాళ్ నాచ్చియార్తిరుమొళి, పదకొండవ తిరుమొషి, పద్యం 8.

76. అన్నమాచార్యుడు, తాళ్ళపాక. అధ్యాత్మ సంకీర్తనలు· సం. 8 – 184.

77. పొయ్గై యాళ్వార్, ముదల్ తిరువందాది, పద్యం 31.

78. పూదత్తాళ్వార్, ఇరండాంతిరువందాది, పద్యం 84.

79. పేయాళ్వార్, మూంౘ్రాంతిరువందాది, పద్యం 65.

80. తిరుమళిశై ఆళ్వార్, నాన్ముగన్ తిరువందాది, పద్యం 18.

81. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి – మూడవపత్తు పదవ తిరుమొళి, పద్యం 4.

82. తిరుప్పాణాళ్వార్ – అమలనాదిపిరాన్, పద్యం 8.

83. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, ఒకటో పత్తు, ఆరవతిరుమొళి, పద్యం 2.

84. నమ్మాళ్వార్ – తిరువాయ్మొషి, రెండవపత్తు, ఎనిమిదవ తిరుమొషి, పద్యం 9.

85. అండాళ్ – నాచ్చియార్ తిరుమొషి – ఎనిమిదవ తిరు మొషి, పద్యం 5.

86. అన్నమాచార్యుడు తాళ్లపాక - ఆధ్యాత్మ సంకీర్తనలు, సం. 8 - 239.

87. అన్నమాచార్యుడు తాళ్లపాక - ఆధ్యాత్మ సంకీర్తనలు, సం. 10 - 285.

88. పొయ్‌గై ఆళ్వార్, ఒకటవతిరువందాది, పద్యం 93

89. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం89.

90. పేయాళ్వార్, మూడవతిరువందాది, పద్యం 18.

91. తిరుమళిశై ఆళ్వార్, తిరుచ్ఛందవిరుత్తం, పద్యం 32.

92. తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుమాలై, పద్యం 35.

93. కులశేఖరాళ్వార్, పెరుమాళ్‌తిరుమొఴి, రెండవ తిరుమొళి, పద్యం 3.

94. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొఴి, మూడవపత్తు, నాల్గవతిరుమొళి, పద్యం 1.

95 తిరుప్పాణాళ్వార్ - అమలనాదిపిరాన్, పద్యం 2.

96. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొఴి, రెండవపత్తు, పదవతిరుమొళి, పద్యం 7.

97. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొఴి, ఏడవ పత్తు, ఐదవ తిరువాయ్‌మొఴి, పద్యం 6.

98. ఆండాళ్, నాచ్చియార్ తిరుమొఴి, నాలుగవ తిరుమొఴి పద్యం 9

99. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, 1 - 80

100. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి, పదకొండవపత్తు, నాలుగవతిరుమొషి, పద్యం 6

101. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొళి, ఐదవపత్తు, నాల్గవ తిరుమొషి, పద్యం 6

102. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొషి, ఆరోపత్తు, రెండవ తిరువాయ్‌మొషి, పద్యం 10

103. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, 9 - 81

104. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, 1 - 335

105. పొయ్‌గై ఆళ్వార్, మొదటి తిరువందాది, పద్యం 59.

106. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం 25

107. పేయాళ్వార్, మూంఱ్డాం తిరువందాది, పద్యం 52

108. తిరుమళిశై ఆళ్వార్, తిరుచ్ఛందవిరుత్తం, పద్యం 33

109. తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుమాలై, పద్యం 7

110 కులశేఖరాళ్వార్, పెరుమాళ్‌తిరుమొళి, పదవతిరుమొషి పద్యం 7

111. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి, రెండవపత్తు, రెండవతిరుమొషి, పద్యం 2

112. తిరుప్పాణాళ్వార్, అమలనాదిబిరాన్ పద్యం 4

113. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొళి, మూడవపత్తు, తొమ్మిదవ తిరుమొళి, పద్యం 10

114. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొళి, ఏడవపత్తు, ఆరవ తిరువాయ్‌మొళి, పద్యం 9

115. అండాళ్ - నాచ్చియార్ తిరుమొషి, ఐదవ తిరుమొషి, పద్యం 3.

116. అన్నమాచార్యుడు తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, 11-1 - 182

117. పొయ్‌గై ఆళ్వార్, ముదల్‌తిరువందాది, పద్యం 8

118. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం 100

119. పేయాళ్వార్, మూన్ఱ్డాం తిరువందాది, పద్యం 28

120. తిరుమళిశై ఆళ్వార్, తిరుచ్చందవిరుత్తం, పద్యం 89

121. తొండరడిప్పొడియాళ్వార్, తిరుమాలై పద్యం 45

122. కులశేఖరాళ్వార్, పెరుమాళ్ తిరుమొషి, ఏడవ తిరుమొషి, పద్యం 9

123. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి, తొమ్మిదవపత్తు, ఒకటవ తిరుమొషి, పద్యం 9

124. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి - రెండవపత్తు మూడవ తిరుమొషి, పద్యం 6.

125. తిరుప్పాణాళ్వార్. అమలనాదిపిరాన్ పద్యం 10

126. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, రెండవ పత్తు, ఒకటవతిరుమొషి, పద్యం 4.

127. మధురకవియాళ్వార్, కణ్ణినుణ్‌చిరుత్తాంబు, పద్యం 1

128. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొళి, మూడవపత్తు, రెండవ తిరువాయ్‌మొషి, పద్యం 3.

129. ఆండాళ్ నాచ్చియార్‌తిరుమొళి, పదకొండవ తిరుమొళి, పద్యం 9.

130. అన్నమాచార్యుడు, తాళ్ళపాక. అధ్యాత్మ సంకీర్తనలు, సం. 8 – 277.

131. అన్నమాచార్యుడు తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, 2 – 315

132. పోతన, బమ్మెర, శ్రీమదాంధ్ర భాగవతము, ద్వితీయ స్కందము, పద్యం 196.

133. శ్రీనాథుడు, కాశీఖండము, షష్టాశ్వాసము, పద్యం 72

134. ముక్కు తిమ్మన, పారిజాతాపహరణము, ప్రథమాశ్వాసము, పద్యం 50.

135. రామకృష్ణుడు, తెనాలి, పాండురంగమహాత్మ్యం, ద్వితీయాశ్వాసము, పద్యం 64.

136. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొషి, ఐదవపత్తు, పదవతిరువాయ్‌మొషి, పద్యం. 4.

137 అన్నమాచార్యుడు తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, 9 – 81

138. అన్నమాచార్యుడు తాళ్లపాక – అధ్యాత్మ సంకీర్తనలు, సం. 11 – 1 – 57.

139. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, 11 – 3 –112.

140. తిరుమంగై అళ్వార్, పెరియతిరుమొషి, రెండవ పత్తు, ఐదవతిరుమొషి, పద్యం 3.

141. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, నాలుగవపత్తు, తొమ్మిదవ తిరుమొషి, పద్యం 9

142. నమ్మాళ్వార్ – తిరువాయ్‌మొషి, ఐదవపత్తు, ఒకటవ తిరువాయ్‌మొషి, పద్యం 10

143. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, 9 - 81

144. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, 1 - 334

145. శ్రీ వాత్స్య వరదగురు (నడాదూరమ్మాళ్) పరత్వాది పంచకం, శ్లో. 4

146. పోతన, బమ్మెర, శ్రీమదాంధ్ర భాగవతము, సప్తమ స్కంధము, పూర్వభాగము, పద్యము 7.

147. పొయ్‌గై ఆళ్వార్, మొదటి తిరువందాది, పద్యం 99.

148. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం 95

149. పేయాళ్వార్, మూన్ఱాం తిరువందాది, పద్యం 32

150. తిరుమళిశై ఆళ్వార్, తిరుచ్ఛందవిరుత్తం, పద్యం 63

151. తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుమాలై పద్యం 22

152. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి. రెండవపత్తు ఒకటవతిరుమొషి. పద్యం 1

153. తిరుప్పాణాళ్వార్, అమలనాదిపిరాన్ పద్యం 5

154. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, రెండవపత్తు మూడవ తిరుమొషి, పద్యం 2

155. నమ్మాళ్వార్, పెరియతిరువందాది, పద్యం 68

156. ఆండాళ్, తిరుప్పావై, పద్యం 6.

157. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, 8 – 281

158. శ్రీవచనభూషణ తాత్పర్యసారం, పుట 15, సూత్రం 39.

159. పొయ్గై ఆళ్వార్, ముదల్ తిరువందాది, పద్యం 77

160. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం. 46

161. పేయాళ్వార్, మూన్ఱాం తిరువందాది, పద్యం 62

162. తిరుమళిశై ఆళ్వార్,నాన్ముగన్‌తిరువందాది, పద్యం 36

163. తొండరడిప్పొడియాళ్వార్, తిరుమాలై పద్యం 1

164. కులశేఖరాళ్వార్, పెరుమాళ్ తిరుమొళి, ఒకటవ తిరుమొళి, పద్యం 1

165. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి, ఐదవపత్తు, ఆరవ తిరుమొళి, పద్యం 2

166. తిరుప్పాణాళ్వార్. అమలనాదిపిరాన్ పద్యం 9

167. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొళి, ఒకటవ పత్తు, ఒకటవతిరుమొళి, పద్యం 1.

168. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొళి, ఏడవపత్తు, పదవ తిరువాయ్‌మొళి, పద్యం 1.

169. అరంగనాగణైయూర్, ఆండాళ్ నాచ్చియార్‌తిరుమొళి, పదకొండవ తిరుమొళి; పద్యం 5.

170. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, 1 – 273

171. పోతన, బమ్మెర, శ్రీమదాంధ్ర భాగవతము, సప్తమ స్కంధము, పద్యం 274.

172. పోతన బమ్మెర, శ్రీమదాంధ్ర భాగవతం, సప్తమస్కంధం పద్యం - 275.

173. శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రం, ఉత్తర పీఠిక, శ్లో. 25

174. పొయ్‌గై ఆళ్వార్, ఒకటవతిరువందాది, పద్యం 29

175. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం 24

176. పేయాళ్వార్, మూడవతిరువందాది పద్యం 44.

177. తిరుమళిశై ఆళ్వార్, తిరుచ్ఛందవిరుత్తం, పద్యం 1.

178. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి - ఒకటవపత్తు ఎనిమిదవ తిరుమొషి, పద్యం 7.

179. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, నాలుగవపత్తు, పదవతిరుమొషి, పద్యం 6.

180. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొషి, మూడవ పత్తు, రెండవ తిరువాయ్‌మొషి, పద్యం 7.

181. అన్నమాచార్యుడు తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 10 - 90.

182. అన్నమాచార్యుడు తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 2 - 435.

183. అన్నమాచార్యుడు తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, 9 - 241

184. పొయ్‌గైయాళ్వార్, ముదల్ తిరువందాది, పద్యం 61.

185. పూదత్తాళ్వార్, ఇరండాంతిరువందాది, పద్యం 95.

186. పేయాళ్వార్, మూంఱ్ఱాంతిరువందాది, పద్యం 27.

187. తిరుమళిశై ఆళ్వార్, నాన్ముగన్ తిరువందాది,
పద్యం 37.

188. తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుమాలై, పద్యం 1.

189. కులశేఖరాళ్వార్, ముకుందమాల శ్లో. 28

190. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి, నాలుగవపత్తు
ఎనిమిదవతిరుమొషి, పద్యం 9.

191. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి, ఐదవ పత్తు,
ఒకటవ తిరుమొషి, పద్యం 1.

192. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి, తొమ్మిదవపత్తు,
ఐదవ తిరుమొషి, పద్యం 10

193. పెరియాళ్వాషి, తిరుప్పల్లాండు, పద్యం 5

194. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి మొదటిపత్తు,
ఆరవతిరుమొషి, పద్యం. 11,

195. నమ్మాళ్వార్, తిరువాయ్మొషి, ఎతిమిదవపత్తు, నాలుగవ
తిరువాయ్మొళి, పద్యం 2

196. ఆండాళ్ - నాచ్చియార్ తిరుమొషి, పదకొండవ తిరు
మొషి, పద్యం 3.

197. అన్నమాచార్యుడు, తాళ్ళపాక. అధ్యాత్మ సంకీర్తనలు,
సం. 9 - 247.

198. అన్నమాచార్యుడు తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు,
సం. 10 - 183.

199. అన్నమాచార్యుడు తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, 2 – 326.

200. పూదత్తాళ్వార్, ఇరండాంతిరువందాది, పద్యం 59.

201. తిరుమళిశై ఆళ్వార్, నాన్ముగన్ తిరువందాది, పద్యం 23.

202. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి, ఒకటవపత్తు, పదవతిరుమొళి, పద్యం 6.

203. తిరుప్పాణాళ్వార్ – అమలనాదిబిరాన్, పద్యం 5.

204. నమ్మాళ్వార్, తిరువాయ్మొళి, రెండవపత్తు, ఏడవ తిరువాయ్మొళి, పద్యం 4

205. ఆండాళ్, తిరుప్పావై, పద్యం 20.

206. అన్నమాచార్యుడు తాళ్లపాక – అధ్యాత్మ సంకీర్తనలు, సం. 9 – 98.

207. అన్నమాచార్యుడు, తాళ్ళపాక. అధ్యాత్మ సంకీర్తనలు, సం. 9 – 162.

208. అన్నమాచార్యుడు తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, 2 – 321

209. పొయ్గై ఆళ్వార్, ఒకటవతిరువందాది, పద్యం 29

210. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం 73

211. పేయాళ్వార్, మూడవతిరువందాది పద్యం 99.

212. తిరుమళిశై ఆళ్వార్, నాన్ముగన్‌తిరువందాది, పద్యం 12.

213. తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుమాలై, పద్యం 28.

214. కులశేఖరాళ్వార్, ముకుందమాల శ్లో. 21

215. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి, రెండవ పత్తు, మూడవ తిరుమొళి, పద్యం 9.

216. తిరుప్పాణాళ్వార్, అమలవాదిబిరాన్ పద్యం 6

217. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొళి, రెండవపత్తు, ఒకటవ తిరుమొళి, పద్యం 9

218. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొళి, మూడవ పత్తు, ఐదవ తిరువాయ్‌మొళి, పద్యం 1.

219. ఆండాళ్ - నాచ్చియార్ తిరుమొళి, పదునాల్గవ తిరుమొళి, పద్యం 10.

220. అన్నమాచార్యుడు తాళ్లపాక - ఆధ్యాత్మ సంకీర్తనలు, సం. 9 - 234.

221. అన్నమాచార్యుడు తాళ్లపాక - ఆధ్యాత్మ సంకీర్తనలు, సం. 1 - 394.

222. పొయ్‌గైయాళ్వార్, ముదల్ తిరువందాది, పద్యం 19.

223. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం 52

224. పేయాళ్వార్, మూండ్రాం తిరువందాది, పద్యం 1

225. తిరుమళిశై ఆళ్వార్, నాన్ముగన్‌తిరువందాది, పద్యం 77

226. తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుమాలై, పద్యం 2

227. కులశేఖరాళ్వార్, పెరుమాళ్ తిరుమొళి, రెండవ తిరుమొళి, పద్యం 7

228. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి తొమ్మిదవపత్తు, ఆరవతిరుమొళి, పద్యం 3

229. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొళి, ఐదవపత్తు, మూడవతిరుమొళి, పద్యం 7.

230. మధురకవియాళ్వార్, కణ్ణినుణ్‌చిరుత్తాంబు, పద్యం 3

231. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొళి, ఐదవపత్తు, ఒకటవ తిరువాయ్‌మొళి, పద్యం 6.

232. ఆండాళ్, నాచ్చియార్ తిరుమొళి, తొమ్మిదవ తిరుమొళి, పద్యం 5

233. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, 2 - 377

234. పేయాళ్వార్, మూన్‌ఱాం తిరువందాది, పద్యం 78

235. తిరుమళిశై ఆళ్వార్, నాన్‌ముగన్ తిరువందాది, పద్యం 59

236. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి పదకొండవపత్తు, నాలుగవ తిరుమొళి, పద్యం 2

237. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొళి, రెండవపత్తు, రెండవ తిరువాయ్‌మొళి, పద్యం 9

238. అన్నమాచార్యుడు తాళ్లపాక, ఆధ్యాత్మ సంకీర్తనలు, 10 - 49

# మధుర భక్తి

మనోల్లాసకారిగా మహోన్నతికి సాధనంగా సాహిత్యం ఆవిర్భవించింది. మానవుని సుఖ సంతోషాలే మంచి సాహిత్యానికి పరమావధి. అందుకే కాబోలు "హితేన సహితం సహిత్యమ"ని "సహితస్యభావః సాహిత్యమ" ని మన పూర్వులు సాహిత్యాన్ని నిర్వచించారు. సాహిత్యం ధర్మబోధకం, నీతి సూచకం, ప్రీతిదాయకం అని వారి భావన, మనుగడ క్రమబద్ధం చేసి మానవుణ్ణి మహోన్నత స్థితికి చేర్చేందుకు వేదాలు, ఉషనిషిత్తులు. పురాణాలు, ఉప పురాణాలు, కావ్యాలు, రూపకాలు మొదలయినవి వెలశాయి.

మానివుణ్ణి మాధవుని కేసి నడిపించేందుకు జీవుణ్ణి శివునిలో చేర్చేందుకు భక్తి సిద్ధాంతం వచ్చింది. అది సత్ఫలివ్వడం వల్ల దాని ప్రాముఖ్యం పెరిగింది. ఆబాల వృద్ధులను ఆకర్షించింది. దాని ప్రభావం సాహిత్యం మీద కూడా పడింది. పర్యవసానంగా భక్తి సాహిత్యం వెలుగులోకి వచ్చింది. భగవల్లీలలు, భాగవతుల చరిత్రలు, భక్తిరస ప్లావితాలయిన శతకాలు. దండకాలు, స్తోత్రాలు మొదలయిన పలురూపాలతో వ్యాప్తి చెందింది. పాఠకుల హృదయాలను కదిలించింది. భక్తి పరవశులుగా చేసింది.

మధుర భక్తి సాహిత్యం కూడా భక్తి సాహిత్యంలోని ఒక విభాగమని చెప్పుకోవచ్చు అయితే విలక్షణమయిన పోకడలతో వేలాది పాఠకులనాకర్షించి, ఒక పత్యేకతనుసంతరించుకొంది. ఒక ప్రత్యేక శాఖగా పరిగణితం పొందింది. పలు ప్రాంతాల్లోనూ, పలుభాషల్లోనూ, పలు మత సాహిత్యాల్లోను మధురభక్తికి సంబంధించిన రచనలు చోటు చేసుకున్నాయి. డా॥ సి. నారాయణరెడ్డి గారు తమ సిద్ధాంత గ్రంథం, ఆధుని

కాంధ్ర కవిత్వము- సంప్రదాయములు, ప్రయోగములలో ఈ విషయాన్ని నుదాహరణంగా ప్రతిపాదించారు. "మధుర భక్తి శాఖ భారతీయ సాహిత్యములన్నిటిలో పూచి, కాచి, ఫలించినది. భాగవతము, కృష్ణకర్ణామృతము, గీత గోవిందము సంస్కృతములో మధురభక్తి శాఖకు వెలసిన సుధాకళికలు. మహారాష్ట్రుల 'అభంగ' గీతములో ఇది కనిపించును. హిందీలో 'మీరాబాయి పదావళి'లో. వంగదేశమున చండీదాసు మున్నగు వైష్ణవ కవుల గీతములలో, రవీంద్రుని 'భానుసింహ పదావళి' లో ఈ భక్తితత్త్వమే నిర్దేశింపబడినది. చైతన్యుడు తన అవసాన దశలో కృష్ణవియోగములో, కుమిలి కుమిలి పోయినట్లు, జ్ఞానదేవుడు, తుకారాం మున్నగువారు భగవంతుని వియోగములో తపించిపోయినట్లు ప్రమాణములున్నవి. ఇస్లాము కవులలో హఫీజు, రూమీ, జామీ మున్నగువారు సైతము జీవాత్మ పరమాత్మల మధ్యగల తాత్త్వికసంబంధమునే రకరకములుగ గానము చేసిరి. పాశ్చాత్యులు గూడ క్రీస్తును, జీవాత్మను, వరుడుగా వధువుగా భావించిరి. తెలుగున అన్నమాచార్య కీర్తనలలో, ఆంధ్ర భాగవతములో, క్షేత్రయ్యపదములలో మధుర భక్తి పరాకాష్ట నందుకొన్నది'

భగవంతుని చేరుకొనేందుకు, ఆయనలో ఐక్యమయ్యేందుకు అనేక మార్గాలేర్పడ్డాయి. ఉద్దామధ్యాన గరిష్ఠతే భగవత్ప్రాప్తికి ప్రధాన సాధనమని స్పష్టంచేస్తూ, అటువంటి ఉద్దామధ్యాన గరిష్ఠతకు దోహదం చేసే అన్ని మార్గాలు అనుసరణీయాలేనని భాగవతం ధ్వనింప జేసింది.

'కామోత్కంఠత గోపికల్, భయమునంగంసుండు వైరక్రియా
సామగ్రిన్ శిశుపాల ముఖ్య నృపతుల్, సంబంధులై వృష్ణులుం

ప్రేమన్ మీరలు, భక్తినేము నిదె చక్రింగంటి, మేల్మైనను
ద్దామధ్యాన గరిష్టుడైన హరి జెందన్ వచ్చు ధాత్రీశ్వరా !'2

గోపికలు కామోత్కంఠతతో గోపాల కృష్ణుని పట్ల అవలంబించిన విధానాన్నే శృంగారభక్తి, మధుర భక్తి, మధుర భావన అంటారు. ఇది భక్తిలోని అంతర్భాగమే అయినా భక్తికతీతమయిన మరొక ప్రత్యేక మార్గమన్ని పై భాగవత పద్యం సూచిస్తూ ఉంది. ఆర్ద్రమైన మనసుతో భగవంతుని కోసం పరితపించే ఏదైనా భక్తి కాబట్టి మధుర భక్తి కూడా భక్తిలోని అంతర్భాగమే అనటం నిర్వివాదాంశం. అయితే అది తన పోకడలతో కొంత ప్రత్యేకతను సంతరించుకొంది.

డా॥ సి. నారాయణరెడ్డి గారు మధురభక్తిని ఇలా నిర్వచించారు: "భగవంతుని ప్రియునిగా భావించుకొని తనను తాను ప్రేయసిగా భావించుకొనుటయే మధుర భక్తి"3 డా॥ ఎస్. గంగప్ప గారి అభిప్రాయాను సారం "అలౌకిక శృంగారమే మధుర భక్తి"4 'శృంగార ఏవ మధురః పరప్రహ్లాదనోరసః'5 అని ఆనందవర్ధనుడు తన ధ్వన్యాలోకంలో శృంగార రసోత్కృష్టతను వెల్లడి చేశాడు. కాబట్టి మధుర శృంగార రసాత్మక భక్తియైన దీన్ని మధురభక్తి అనడం అర్థవంతంగానే ఉంది.

మధుర భక్తి సాహిత్యాన్ని పండిత విమర్శకుల నిర్వచనాలను దృష్టిలో ఉంచుకొని ఆలోచిస్తే మధుర భక్తి ప్రధాన లక్షణాలనిలా చెప్పుకోవచ్చు. ఆరాధనీయుడయిన భగవంతుడే దీనిలో నాయకుడు లేదా ప్రియుడు. ఆరాధించే భక్తుడే నాయిక లేదా ప్రియురాలు. భక్తుడు పురుషుడయినా తనలో పుంస్త్వమే లేనట్లు స్త్రీత్వాన్ని ఆరోపించుకొని నాయకుడయిన భగవంతునికోసం పరితపిస్తాడు. భక్తుడయిన నాయికి భగవంతుడయిన నాయకుని దివ్యమంగళ విగ్రహాన్ని చూపటం

వల్లనో, అతని మహాత్మ్యం వినటంవల్లనో, అతని మీద వలపు జనించటం నాయికావిరహం, దౌత్యం, నాయికా నాయక సమాగమనం మొదలయినవి మధుర భక్తిలోని ప్రధానాంశాలు. సంయోగ విప్రలంభ శృంగారాలు రెండూ కూడా దీనిలో చోటు చేసుకొని ఉండటం గమనించదగి ఉంది. శైవులు సంయోగ శృంగారానికి, వైష్ణవులు విప్రలంబ శృంగారానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చినట్లు తెలియవస్తూ ఉంది.

జీవులంతా నాయికలని, దేవుడొక్కడే నాయకుడని, మధురభక్తి శాఖీయులమతం. వైష్ణవులలో ఈ విశ్వాసమెక్కువగా కనిపిస్తూ ఉంది. 'వాసుదేవః పుమానేకం నార్యశ్చసకలం జగత్' అని 'గోవింద ఏవపురుషో బ్రహ్మాద్యాః స్త్రియ ఏవచ' అని 'పుమాన్ విష్ణురితి ఖ్యాతః స్త్రీప్రాయమితరంజగత్' అని, 'సఏవ వాసుదేవోఽసౌ సాక్షాత్పురుష ఉచ్యతే. స్త్రీప్రాయమితరత్సర్వం జగద్బ్రహ్మపురస్సరమ్' అని వైష్ణవులు భావించి ప్రచారం చేశారు.

భగవత్ప్రాప్తికి ప్రధానమైన ప్రతిబంధకం అహంకారం. అది నశిస్తే మమకారం కూడా తనంతటతానే నశిస్తుంది. రాగద్వేషాలు అంతరిస్తాయి. జీవుడు మహోన్నత స్థితికి చేరుకుంటాడు. మధుర భక్తి విధానంలో భక్తుడు తన పుంస్త్వాన్ని విస్మరించి తనలో స్త్రీత్వాన్ని ఆరోపించుకుంటాడు. తన ఉనికినే విస్మరించడం వల్ల అహంకారం నశిస్తుంది. పైన పేర్కొన్నట్లు భగవత్ప్రాప్తికి దోహదమేర్పడుతుంది.

ఏదైనా ఒకదాన్ని తదేకంగా భావిస్తే భ్రమర కీటక న్యాయంగా తాదాత్మ్య స్థితి సిద్ధిస్తుందని చెబుతారు. నాయికత్వాన్ని తనలో ఆరోపించుకొని నాయకుడయిన భగవంతుని స్వరూప స్వభావాలను పదేపదే ధ్యానిస్తుండటం వల్ల భక్తునికి తాదాత్మ్యస్థితి సిద్ధిస్తుంది.

విశ్వాన్నే విస్మరించి చివరికి తనను కూడా మరచి, తదేగాకం భగవంతునే ధ్యానిస్తుండటం వల్ల యోగి తుల్యస్థితి కలుగుతుంది. మధుర భక్తి పారవశ్యంతో భగవన్సంలగ్నమ్లనస్క అయిన ఒక నాయికను అన్నమయ్య ఉత్ప్రేక్షించిన తీరు ఇక్కడ గమనించదగి ఉంది-

'ఇదిగాక సౌభాగ్య మిదిగాక తపము మఱి
యిదిగాక వైభవం బిఁక నొకటి గలదా ॥పల్లవి॥

అతివ జన్మము సఫలమై పరమయోగివలె
నితర మోహాపేక్షలన్నియును విడిచె
సతికోరికలు మహాశాంతమై యిదె చూడ
సతత విజ్ఞాన వాసనవోలె నుండె ॥ఇది॥

తరుణి హృదయము కృతార్థతఁబొంది విభుమీఁది
పరవశానంద సంపదకు నిరవాయి
సరసిజానన మనోజయమంది యింతలో
సరిలేక మనసు నిశ్చల భావమాయ ॥ఇది॥

శ్రీ వేంకటేశ్వరున్ని చింతించి పరతత్వ
భావంబు నిజముగాఁబట్టె చెలియాత్మ
దేవోత్తముని కృపాధీనురాలై యిపుడు
లావణ్యవతికి నుల్లంబు దిటమాయ" 6 ॥ఇది॥

హఠయోగ రాజయోగాదులకన్నా, శాస్త్రోక్త కఠిన పద్ధతుల కన్నా సామాన్యులకు కూడా మధుర భక్తి ఆచరణ సులభంగా ఉంటుంది. సామాన్యుడు కూడా తననొక భగవంతుని నాయికగా భావించుకొని తన నిత్య వ్యవహారంలో చూస్తున్న నాయికా నాకయ సంబంధాన్ని తనకు

భగవంతునికి అర్పింపజేసుకొని, ఆ పద్ధతిలో పురోగమించి అవాఙ్మానస గోచరమయిన ఆనందాన్ని పొందుతాడు. మధుర భక్తి శృంగార రస ప్రధానం కావటం వల్ల, సర్వులను ఆకర్షించి, సర్వేశ్వర సమాగమోన్ముఖులుగా చేస్తుంది. ఇన్ని ప్రయోజనాలుండటం వల్ల, మధుర భక్తి పండిత పామర సమాదరణీయమై ఒక విశిష్ట స్థానాన్ని పొందింది.

వేదాలలో యోషా జారాభావ రూపంగానూ, బృహదారణ్యకోపనిషత్తులో పతిపత్నీ భావ రూపంగానూ, మధురభక్తి చోటు చేసుకొని ఉన్నట్లు విజ్ఞులు చెబుతారు. విష్ణు పురాణంలోని గోపికా భక్తి మధుర భక్తి సంప్రదాయానికి చెందిందే. రామాయణంలో అరణ్యకాండంలో మధుర భక్తి బీజప్రాయంగా కనిపిస్తుంది. భాగవతంలోని గోపికా కృష్ణుల విహారాలు, మధుర భక్తిమయాలు. జయదేవుని గీతగోవిందం కూడా మధుర భక్తి సుధాకలశమేనని చెప్పుకోవచ్చు.

తమిళంలో మాణిక్యవాచకర్, సంబంధర్, కులశేఖరాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, ఆండాళ్, నమ్మాళ్వార్ల రచనల్లో ఇది సాక్షాత్కరిస్తుంది. హిందీలో మీరాబాయి, సూరదాసుల రచనలు మధురభక్తిరసపరిపుష్టాలు. తెలుగులో అన్నమయ్య, క్షేత్రయ్యల పదకవితలు మధుర భక్తికి మరెంతో శోభ చేకూర్చాయి.

అన్నమయ్య, ఆళ్వార్ల రచనల్లో కనిపించే మధుర భక్తిని ప్రస్తుతం తులనాత్మకంగా పరిశీలించవలసి ఉంది. కులశేఖరాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, నమ్మాళ్వార్, ఆండాళ్ ల రచనల్లో మాత్రమే మధుర భక్తికి సంబంధించిన అంశాలు చోటు చేసుకొన్నాయి. అన్నమయ్య, ఆళ్వార్ల రచనల్లో కనిపించే మధుర

భక్తిని ఈ విధంగా స్థూల విభజన చేసుకోవచ్చు. 1. మోహం, 2. విరహం, 3. మన్మథ పూజ, 4. దౌత్యం, 5. మడల్, 6. స్వప్నం, 7. అపవాదు, 8. ప్రణయకోపం, 9. మాతృవచనం, 10. పక్షివచనం, 11. నాయికావచనం, 12. అవస్థా నాయికలు.

5. 1 మోహం : యువతీయువకులు (నాయికానాయకులు) ఒకరి నొకరు చూచినప్పుడుగాని, ఒకరిని గూర్చి ఒకరు విన్నప్పుడుగాని ఆకర్షణకు గురౌతారు. ఒకరికి మరొకరు కావాలన్న వలపు కల్గుతుంది. ఆ వలపు క్రమేణ బలీయమై మోహంగా పరిణమిస్తుంది. వలపు యొక్క తీవ్రతనే మోహమని చెప్పుకోవచ్చు. ఇది శృంగార జీవితంలో ప్రాథమిక దశ. మధుర భక్తి సౌధానికి ప్రథమ సోపానం.

## కులశేఖరాళ్వార్

ఈయన రెండు పద్యాల్లో మోహావస్థను స్ఫురింపజేశాడు. తన మీద వలపు లేదని తెలిసినా తనకోసం నాయకుడు వస్తాడని ఆతనికై వేచి వేసారిన నాయిక మనో వ్యథను ఈ ఆళ్వార్ చక్కగా ధ్వనింప జేశాడు.

"ఏర్ మలర్ పూం కుళలాయర్ మాదర్ ఎన్నైప్పలరుళ్లవివ్వూరిల్ ఉన్ఱన్
మార్వుతళువదర్కాసైయిన్మై అరిందరిందేయున్నన్ పొయ్యైక్కేట్టు
కూర్మళిపోల్ పనిక్కూదలెయ్‌ది కూశినడుంగియ మునైయాట్రిల్
వార్మణర్కుంట్రిల్ పులరివిన్ట్రేన్ వాసుదేవా వున్‌వరవుపార్త్తే"7

(వాసుదేవా! పరిమళభరిత పుష్పసమన్విత కేశబంధములుగల గోపాంగన లెందరో కల ఈ ఊరిలో (ఈ వ్రేపల్లెలో) (నేను) నీ వక్షమును కౌగలించుకొనుటకు (నీకు) ఆశలేమినెరిగియు నీమాటల విని వాటిని యథార్థములని భ్రమించి, కుంభవృష్టిగా కురిసే మంచు వల్లన చలిల్లో చిక్కుపడి వణకుచు బిడియపాటుతో యమునా నదిలో ఒక ఇసుక గుట్టమీద నీ రాకకెదురుచూచుచున్నా సూర్యోదయము వరకు వేచి యుంటిని (గోపకిశోరునుద్దేశించి గోపిక చెప్పినట్లు ఈ పద్యా వ్రాయబడి ఉంది.)

## తిరుమంగై ఆళ్వార్

ఈ ఆళ్వార్ మోహానికి సంబంధించి పన్నెండు పద్యాలు రచించాడు. నాయిక నాయకుడయిన భగవంతుని సౌందర్యాన్ని చూసింది, పరవశించింది, తనకు తెలియకుండానే ఆమె మనసు అతని మీదికి వెళ్ళింది. తన ఈ అవస్థను నాయిక చెలికత్తెతో చెప్పిన తీరు పరికింపదగి ఉంది.

పిణియ్యవిళ్ తామరై మొట్టలర్త్తుం పేరరుళాళర్ కొళ్ యానరియేన్
పణియుమెన్ నెంజమిదెన్ కొల్ తోళీ పండివర్ తమ్మైయుం
కరదరియోం
అణికెళు తామరై యన్నకణ్ణుం అంగైయుం పంగయ
మేనివానత్తు
అణికెళు మాముగిలేయుమొప్పర్ అచ్చో ఒరువరళగియవా 8

(పాపవిముక్తులైన యోగుల హృదయ కమలములను వికసింపజేయు కరుణామయుడో యతడు నేనెరుగను. సఖీ! నా మనసు తనంతటతానే నమస్కరించుచున్నది. ఇదియేమో? ఇతని నింతకు

మునుపు చూచి ఎరుగను. ఇతని కన్నులు అందమైన తామరలవలె నున్నవి, అరచేతులును తామరలే. శరీరమున గగనాభరణమగు గొప్ప మేఘమును పోలియున్నాడు.)

పెరియాళ్వార్

విష్ణుచిత్తుడు పద్యదశకంతో మోహాన్ని స్పృశించాడు. వస్తున్న గోపాలుని సౌందర్యాన్ని తిలకించి, పులకించి, మరులుగొని, మైమరచి వైదొలగక నిలిచిన గోపకన్య మోహ పారవశ్య స్థితిని ఆమె తల్లి మాటలలో ఈ ఆళ్వార్ చక్కగా చిత్రించాడు.

"వలం కాదిన్ మేల్ తోంట్రి పూవణిందు మల్లిగై వనమాలై
మౌవల్ మాలై
శలింగాదిల్ కుళల్ తాళవిట్టు తీంకుళల్ వాయ్
మడుత్తూదియూది
అలంకారత్తాల్ వరుమాయప్పిళ్ళై అళగు కండేన్
మగళాశై పట్టు
విలంగినిల్లా దేదిర్ నింట్రు కండీర్ వెళ్ వళై కళన్తుమెయ్
మెలిగింట్రదే"9

(కుడిచెవిలో ఎఱ్ఱగన్నేరు (సెంకాండల్‌పూ) వక్షమున అడవి మల్లెల మాలను, మాలతీ పుష్ప మాలికను ధరించి అలంకార ప్రాయముగ కేశబంధమును వీపుపై వ్రేలాడవేసుకొని మధుర వేణువును నోటితో ఊదుచూ సాలంకారుడయి వచ్చిన యాదవ బాలకుని సౌందర్యమును చూచి నా కుమార్తె ఆశపడి (మోహించి) వైదొలగక ఎదురు నిలిచి తన అందమైన కరకంకణములు జారునట్లు కృశీభూతశరీర యైనది.

## నమ్మాళ్వార్

కారిమార సుతుడు పద్యత్రయంలో మోహాన్ని ప్రస్తావించాడు. భగవంతునిపై (నాయకునిపై) మరులుగొన్న నాయిక అతనిని సమీపించి తన వ్యామోహం తీరేట్లు అతని నుండి ఒక సందేశాన్ని తీసుకురమ్మని ప్రాథేయపడినట్లు ఈ ఆళ్వార్ చిత్రించాడు. నాయిక యొక్క సోకోప్పని సుకుమార చిత్తవృత్తి ఇందులో రమణీయంగా వ్యక్తమవుతూ ఉంది.

"ఆట్రలాళియంగై అమరర్ పెరుమానైక్కండు
మాట్రం కొండరుళీర్ మైయల్ తీర్వ తొరువణ్ణమే"10

(శక్తివంతమయిన చక్రము హస్తమున గల దేవాది దేవుని దర్శించి, నా వ్యామోహము తీరునట్లు ఒక మంచి సందేశము తీసికొని వచ్చి అనుగ్రహింపుడు )

## ఆండాళ్

ఈ మోహాన్ని వెల్లడి చేసే మూడు పద్యాలు చెప్పింది. వేంకటేశుని గాఢ పరిష్వంగం పట్ల తనకు గల ఆశను అతనికి తెలియ జేయుండని వేంకటాద్రి మేఘాలను ఈమె కోరింది. దౌత్యం నెరప డానికి మేఘాలు సమర్థాలుకానప్పటికీ ఆ సంగతిని కూడా విస్మరించి ఆండాళ్ మేఘ సందేశం పంపింది. ఇది తీవ్రమోహావస్థకు రమణీయ మయిన చిత్రీకరణ.

"మిన్నాగత్తె ళుగింద్రమేగంగాళ్, వేంగడత్తు
త్తన్నాగ తిరుమంగై గియరీర్ మాళ్వర్కు

ఎన్నాగత్తిళం గొంగై విరుంబిత్తామ్ నాడోరుం
పొన్నాగం పుల్లు దర్కెన్ పురిఉడైమైశెప్పుమినే"11

(మెరుపుతో పైకి లేచు మేఘములారా! వేంకటాచల వాసుడగు లక్ష్మినివాస వక్షస్కుని నా లేతస్తనములను, పసిడి మేనిని ప్రతిరోజూ ప్రీతితో కౌగలించుమని నా ఆశను తెలియజేయుడు.)

## అన్నమయ్య

సంకీర్తనాచార్యుడు కూడా మోహానికి సంబంధించి అనేక కీర్తనలు రచించాడు. ఒక నాయిక భగవంతుడయిన తన నాయకునితో ఏయే విధంగా క్రీడించాలని ఆశపడ్డదో తెలుపుతూ ఆ శుభముహూర్తం ఎప్పుడు వస్తుందని స్వామిని ప్రశ్నిస్తుంది. ఆ ప్రశ్న వెనుక దాగిఉన్న ఆశామోహాలు గమనించదగ్గవి.

"మదము దొలఁకెడి యట్టి మంచివయసున మనకు
తుదలేని వేడుకలు దొరకుటెన్నఁడు రా

ఉదుటుఁ జనుదోయి నీ వురముపైందనివార
నదిమి మోమును మోము నలమి యలమి
వదలైన నీవితో వాలుఁగన్నుల జంకె
లాదవ నీమీఁద నే నొరగుటెన్నఁడురా

కలికితనమునఁనాదు కప్పురపుఁ దమ్ములము
కులికి నీవదనమునఁ గుమ్మరించి
పలచనగు గోళ్లనీపగడవాతెర నొక్కి
చెలువమగు నునుగంటి సేయుటెన్నఁడురా

గరగరని కురులతో కస్తూరి వాసనలు
విరితావులతోడ విసరఁగాను
తిరువేంకటాచలాధిపుఁడ నిను గూడి నే
నరమరచి సదమదములౌట యెన్నఁడురా"12

"కొనచూపులనె వింతకోరికలు దైవార
వెనగొన్న తమకములఁబెనఁగు టెన్నఁడురా

కమ్మ(ని) కస్తూ(స్తు)రి తావి కప్పురపు వాసనల
తమ్ములము నోరిలో తగ గులికి కులికి
ఉమ్మగింతల రతుల నుడివోని వేడుకల
ఇమ్ములను గూడి సుఖియించు టెన్నఁడురా

బిగువుఁగౌఁగిట జేర్చి బిత్తరపుఁజూపులను
నగవు దేరఁగ మనసు నాఁటించి మించి
మొగము మొగమునఁజేర్చి ముద్దు మాటలను సునుఁ
బగడవాతెరఁగలఁ బలుకుటెన్నఁడురా

కడు మోహమున సిగ్గు గదియుటెన్నడు లేక
యెడలేని కూటముల యెచ్చరికె లేక
విడువకిటువలెనె తిరువేంకటేశుఁడ నీవు
వడిఁదలఁచి నాకడకు వచ్చుటెన్నఁడురా"13

పైన జెప్పిన ఐదుగురు ఆళ్వార్లు, అన్నమయ్య మాత్రమే మోహావస్థను గూర్చి ప్రస్తావించారు. వీరందరి రచనలలోనూ నాయకుని మీద నాయికవలపు వ్యామోహం సమానంగానే కనిపిస్తున్నాయి, పెరి యాళ్వారు రచనలో ఇవి [illegible] స్పష్టంగా కనిపిస్తున్నాయి.

5.2 విరహం : నాయికా నాయకులొకరినొకరు వలచుకొని మోహ వివశులవుతారు. పరిస్థితుల వల్ల వాళ్ళు వెంటనే చేరువకాలేక పోతారు. అప్పుడు వారిలో విరహం జనిస్తుంది. పరిసరాల ఉద్దీపన వల్ల ఆ విరహాగ్ని ప్రజ్వరిల్లి తనువును, మనసును దహించడమేగాక ఆత్మనుకూడా సోకుతుందంటే అది అతిశయోక్తి కాదేమో? విరహ పరితప్తలయిన నాయికల దైన్య స్థితిని మన కవులనేకులు కండ్లకు గట్టినట్లు వర్ణించారు.

## తిరుమంగై ఆళ్వార్

కలికంద్రి నాయిక విరహావస్థను నూటయిరవై ఐదు పద్యాలలో వర్ణించాడు. ఒక నాయిక విరహావస్థ చూచి సహింపలేక ఆమె తల్లే స్వామికి మొరపెట్టింది. కూతురి విరహావస్థ తల్లి చేతనే వర్ణింప జేయడం విలక్షణంగా ఉంది.

"సాంతముంపూణుం సందనక్కుళంబుంతడములైక్కణి
యిలుంతళలాం
పోన్ద వెణ్ తింగళ్ కదిర్ సుడమెలియుంపొరుకడల్పు
లంబిలుంపు లంబుం
మాంతళిర్ మేనివణ్ణముం పొన్నాం వళైగళుమిరై నిల్లాయెన్దస్
ఏండిళైయివళుక్కెన్ సినైన్ దిరుందాయ్ ఇడవెందై
ఎన్దై బిరానే'14

(తేరువెడ వెందై క్షేత్ర స్వామీ! ఈమె తన పెద్ద స్తనములపై చందనకలువ, ముత్యాల సరము, చందన పంకములను ధరించినను అవి అగ్నియే అగుచున్నవి. ఉదయ ధవళ చంద్రకిరణములు అగ్ని

వలె దహించగా (ఈమె) బాధపడుచున్నది. అలలతో కూడిన సముద్రము ఘోషించినను ఈమె ఆక్రోశించును. మావి చిగురువంటి మేనిరంగు పసుపైనది. కరకంకణములు నిలుచుట లేదు. నా కుమార్తెయగు ఈమె నేమి చేయనెంచితివి?)

## పెరియాళ్వార్

ఈయన పద్నాలుగు పద్యాల్లో నాయిక పడే విరహావస్థను చిత్రించాడు. మాధవుని మీద మరులుగొన్న ఒక నాయిక ఉండబట్టలేని ఉన్మత్తావస్థలో పలు చేష్టలు చేస్తుంది. ఆమె ఈ అవస్థకు ఆళ్వార్ రచన దర్పణప్రాయంగా ఉంది.

> "కాప్పైపూణుం కణ్ణాడికాణుం తన్ కైయిల్ వళైకులుక్కుం
> కూరైయుడుక్కుమయర్కుం తన్ కొవ్వైసెవ్వాయ్
> తిరుత్తుం
> తేరిత్తేరినిన్ట్రాయిరంపేర్ దేవన్ తిరం పిదట్రుం
> మారిల్ మామణి వణ్ణన్ మేల్ ఇవళ్ మాలురుగిన్ట్రాళే" 15

(కాప్పై ధరించి అద్దము చూచుకొనును. కరకంకణములను ఆడించును. చీర సరిచేసికొనును. నిరుత్సాహపడును. తన బింబాధరమును చక్కగా దిద్దుకొనును. తేరుకొని సహస్రనాముని సామర్థ్యమును (విష్ణుదేవుని) కొనియాడును. అనుపమ మాయావి యగు శ్రీకృష్ణుని ఈమె మోహించుచున్నదే?)

## నమ్మాళ్వార్

నాయికా విరహావస్థకు సంబంధించి శఠారి చెప్పిన పద్యాలు రెండువందలా యాభై నాలుగు. విష్ణువు మీది విరహం తననెలాంటి దురవస్థకు గురిచేసిందో ఒక నాయిక తెలియజేస్తుంది. ఈ ఆళ్వార్ తన విరహానుభూతిని ఒక నాయిక చేత చెప్పించడం మనోజ్ఞంగా ఉంది.

"పావి సేన్ మనత్తేనిన్ త్రిరుమాలో వాడై తణ్
వాడై వెవ్వాడై యాలో
మేవు తణ్మదియయ్ వెమ్మదియమాలో
మెన్మలర్‌పళ్ళివెంపళ్ళియాలో
తూవియమ్పుళ్ళుడైత్తెయ్‌వవణ్ణు తుడైన్దవెమ్ పెణ్మై
అమ్ పూవిదాలో
అవియున్ పరమల్ల పగైగళాలో యాముడై నెంజముం
తుణైయెన్రాలో"16

(విష్ణురూపము పాపియగు నా మనసులో నిలిచి కృశింప జేయు చున్నదికదా! చల్లని తమ్మ తెమ్మెర ఆగ్నిపవనమైనదికదా, చూడ వేడుక గొలుపు చంద్రుడును తీవ్రతరోష్ణకిరణుడయ్యెనుకదా! మృదుల పుష్పతల్పమునూ ఆగ్ని తల్పముగా పరిణమించెనుకదా! పక్షములుగల పక్షిరాజును (వైనతేయుడు) వాహనముగా కలిగిన దేవుడను భ్రమరము అనుభవించి నిస్సారముగా విడిచిన నాస్త్రీత్వము అందమయిన పూవు వలె పరితాపము సహింప లేనిదయ్యెను. ఈ తీరులన్నియు ఈ జీవికి దుస్సహములుకదా!)

## ఆండాళ్

గోదాదేవి యాభై నాలుగు పద్యాల్లో విరహావస్థను వర్ణించింది. ఒక గోపాంగన విరహావస్థను చక్కగా చిత్రించి ఆమె తాపోపశమనానికి సాగర వర్ణుని తులసీమాలే శరణ్యమని ఆమె చేతనే చెప్పించడం గమనించదగి ఉంది. ఆండాళ్ మనసు ఈ పద్యంలో ప్రతిబింబిస్తుంది.

"వణ్ణం తిరువుమ్ మ... ...ళైపుం మానమిలామైయుం
వాయ్‌వెళుప్పుం

ఉణ్ణలు రామెయుముళ్ మెలివు మోదనీర్ కణ్ణ వెన్పానొరువన్
తణ్ణన్‌తుళాయెన్నుం మాలై కొండు పూట్ట
తణియుం........................................."17

(నా మేని రంగు మారుటయు, మనో వైకల్యము, మానము లేమి, నోరు తెలుపగుటయు, ఆహారావశ్యకత లేమియు, జ్ఞాన శూన్యత్వము మొదలగునవన్నియు సాగర వర్ణుని చల్లని తులసి మాల తెచ్చి ధరింప జేయగా తొలగును.)

## అన్నమయ్య

విష్ణునాయికా విరహావస్థను అన్నమయ్య అనేక విధాలుగా వర్ణించాడు. వేంకటేశుని విరహంతో వేగిపోతున్న ఒక నాయిక విరహ తాపాన్ని అన్నమయ్య చిత్రించిన తీరు ప్రశంసనీయంగా ఉంది.

"ఉయ్యాల మంచము మీఁద నూఁచి వేసారితిమి
ముయ్యదించుకయు రెప్పమూసినాఁ దెరచును

చందమామ పాదమాన సతికి వేఁగిన దాఁకా
యెందును నిద్రలేదేమి సేతమే
గందపుటోవరిలోనఁ గప్పురంపుటింటిలోన
యిందుముఖి పవ్వళించు నింతలోనే లేచును

పంచసాయకుని పుష్ప బాణమాన యిందాఁక
మంచముపైఁబవ్వళించి మాటలాడదు
నించిన వాలుగన్నుల నిద్దురంటా నుండితిమి
వంచిన రెప్పలవెంట వడిసీఁగన్నీరు

వెన్నెలల వేంకటాద్రివిభుని లేనవ్వులాన
నన్నుఁ జూచి యైనాఁ జెలి నవ్వదాయను
ఇన్నిటాను సంతసిల్లి యీ దేవదేవుని గూడి
మన్ననల యింత (నింత) లోన మలసీనే జెలియ"18

తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, నమ్మాళ్వార్, ఆండాళ్, అన్నమయ్యలు మాత్రమే నాయికా విరహావస్థను మనోనయనగోచరంగా చిత్రించారు. నాయకుని యెడబాటు సహింపలేని నాయికల తాపము వీరి రచనల్లో సమానంగా ద్యోతకమవుతూ ఉంది.

5.3 మన్మథ పూజ : నాయకుడు రానప్పుడు నాయిక తీవ్ర విరహానికి గురౌతుంది. ఆమె తాపమంతకంతకు అతిశయించి మూర్ఛాపరవశత్వానికికూడా దారి తీస్తుంది. చెలికత్తెలామెకు శైత్యోపచారాలు చేసి బాహ్యస్మృతి కలిగిస్తారు. తమ పూర్తి సహకారాన్ని అందించి నాయిక చేత మన్మథ పూజ చేయిస్తారు. అతడు ప్రసన్నుడై ఆమెననుగ్రహించి తాపోపశమనానికి దోహదం చేస్తాడని వారి విశ్వాసం. ఇటువంటి మన్మథపూజాసంఘటనలు మన శృంగార సాహిత్యంలో కోకొల్లలుగా కనిపిస్తాయి.

## ఆండాళ్

ఈమె మన్మథ పూజకు సంబంధించి తొమ్మిది పద్యాలు రచించింది, తాను మన్మథునారాధిస్తున్న వైనం తెలియజేసింది. త్రివిక్రమునితో తనను కూర్చి యశమును చేకూర్చుమని నాయిక మన్మథుని కోరడం హృద్యంగా ఉ.

"కాయుడై నెల్లొడు కరుంబయైత్తు
కట్టి యరిశియవ లమైత్తు
వాయుడై మఱైయవర్ మందిరత్తాల్
మన్మథనే యునై్నవణంగు గింఱేన్

దేశమున్ నళందవన్ తిరివిక్కిరమన్
తిరుక్కైగళాలెనై్నతీండుం వణ్ణమ్
శాయుడై వయిరు మెన్ తడములైయుం
దరణియిల్ తలైపు గళతరక్కిత్తియే'19

(మన్మథా! లేత వరిధాన్యము, చెరకు వండి వాటితో బెల్లము, పచ్చి బియ్యము, అటుకులు వండి సుస్వరముగల కామశాస్త్రనిపుణుల మంత్రములతో నీకు నమస్కరించుచున్నాను. భూమిని కొలిచిన త్రివిక్రముడు కాంతివంతమగు ఉదరమును, మృదుల వక్షోజమును, నన్ను తన హస్తములతో తాకునట్లు చేసి ఈ భూమిపై శాశ్వత కీర్తిని నాకొసంగుము.)

అన్నమయ్య

పదకవితా పితామహుడు తన శృంగార మంజరిలో మన్మథ పూజను చిత్రించాడు. నాయిక ఆమె చెలికత్తెలు మన్మథుని పూజించిన వైనం ఇందులో చిత్రింపబడి ఉంది.

'వలఁతులై పొలఁతులు వనవిహారములఁ
బొదలి క్రొవ్వులు మించఁబువ్వులు గోసి

శంబరారాతిఁబచ్చని విలుకానిఁ
బచ్చపుల్గుల తేరి పైన బిత్తరిని

బొదిగొన్న కమ్మఁదూపుల పొటువానిఁ
దనరిన చంద్రకాంతపు వేదిమీఁదఁ

దలఁపు లోపలి వానిఁదగవారఁ పూఁచి
పొలుపొందఁబువ్వులఁబూజలు చేసి
యొప్పైన పూఁదేననుపహార మిచ్చి
మ్రొక్కుచుఁ దాంబూలములు సమర్పించి

సరస సంగీత ప్రసంగ వాక్యములఁ
బ్రొద్దులు పుచ్చుచుఁ బొలఁతు లున్నంత
..................................................
.......................................................”20

ఆకడాళ్ మన్మధునుద్దేశించి ప్రార్థనాపూర్వకంగా తానాచరించే మన్మథ పూజావిధానాన్ని తెలియజేసింది. అన్నమయ్య నాయిక, ఆమె చెలికత్తెలు వనవిహారంలో చేసిన మన్మథపూజను చిత్రించాడు. వీరిద్దరి రచనల్లోనూ మన్మథ పూజావిధానం చోటుచేసుకొని ఉంది. కాని వీరు ఉభయులు ప్రతిపాదించిన మన్మథపూజా విధానంలో వైషమ్యం కొట్టొచ్చినట్టు కనిపించడం గమనింపదగి ఉంది.

5. 4 దౌత్యం : నాయిక నాయకుని సమాగమం కోసం పరితపిస్తుంది. ఆమె విరహం క్రమేపి అధికమై దుర్భరమవుతుంది. నాయకునికి తన దుర్భర విరహావస్థను తెలియజేసేందుకు, అతన్ని తన దగ్గరకు తీసుకు వచ్చేందుకు నాయిక దౌత్యం పంపుతుంది. ముఖ్యంగా చెలికత్తెలే ఈ దౌత్యానికి నియోగించబడతారు. నాయిక తన విరహ తీవ్రతను బట్టి విచక్షణ విస్మరించి మనుషులతోనే గాక జంతువులు, పక్షులు, మేఘాలు మొదలయినవాటితో తన అవస్థను తెలియజేసికొవి

తన నాయకునికి దాన్ని తెలియజేసి అతన్ని రప్పించుమని ప్రాథేయ పడుతుంది. నాయకుడు కూడా నాయిక దగ్గరకు దూతను పంపడం జరుగుతుంది. నాయికా నాయకు లిద్దరూ దూతల ద్వారా పరస్పరం కానుకలు పంపుకోవడం కూడా పరిపాటి. శృంగార సాహిత్యంలోకూడా ఈ సంప్రదాయం ప్రతిబింబిస్తుంది. అన్నమయ్య ఆళ్వార్లు తమ నాయికల చేత వారి నాయకుడయిన భగవంతునికి దౌత్యాన్ని పంపించారు.

5.4 1 భ్రమర దౌత్యం : నాయికలు పుష్పవాటికలలో ఏకాంతంగా విహరించటానికి వెళతారు. ఆ రమణీయ ప్రకృతి వారిలో విరహాన్ని పెంచుతుంది. విరహ తీవ్రత వల్ల ఉచితానుచితాలను కూడా మరచి పోతారు. పుష్పమకరందాన్ని ఆస్వాదించడానికి వచ్చిన భ్రమరాలు వారి కంటబడతాయి. ఉద్వేగంతో తమ నాయకునికి భ్రమరాల ద్వారా కూడా సందేశాన్ని పంపించడానికి యత్నిస్తారు. తమ దురవస్థను నాయకునికి తెలియజేయమంటారు.

తిరుమంగై ఆళ్వార్

ఈ ఆళ్వార్ భ్రమర దౌత్యానికి సంబంధించి పందొమ్మిది పద్యాలు చెప్పాడు. తిరువాలి క్షేత్రాధీశ్వరునికి తెలియజేయవలసిందిగా ఒక నాయిక భ్రమరానికి తన అవస్థ చెబుతుంది. దీనిని ఈ ఆళ్వార్ రమ్యంగా చెప్పాడు.

"తానాగనినై యానేల్ తన్నినైందునై వేఱొవేర్
మీనాయకొడినెదు వేళ్ వలిశెయ్య మెలివేనో
తేన్ వాయవరివండే తిరువాలినగరాళుం
అనాయర్క్కెన్నురు వేమరియచ్చెన్ఱురై యాయే"21

(తాను తలపోయకున్నను అతనినే తలచుచున్న నన్ను ఒక మీనకేతనుని నిశిత శరము భాధపెట్టగా కృశింతునేమో? చాపలుగల తేనె పలుకులుగల భ్రమరమా! తిరువాలి నగరము నేలు గోపాలుని కడగేగి నన్ను పీడించు రోగావస్థను తెలియిజెప్పుము.)

## నమ్మాళ్వార్

ఈయన నాలుగు పద్యాల్లో భ్రమర దౌత్యాన్ని గురించి చెప్పాడు. భగవంతుడైన నాయకుని దర్శించ గోరిన ఒక నాయిక తన వీధిలో ఒక సారైనా గరుత్మంతుని నడిపించుమని కోరింది. గరుడారూఢుడై స్వామి వీధిలో రావాలని ఆమె కోరిక. ఈ కోరికను అతనికి తెలియజేయుమని తుమ్మెదను కోరింది.

"అరుళాద నీరరుళి అవరావిదువరాముస్
అరుళాళిప్పుళ్ కడవీర్ అవర్వీది యొరునాళ్ ఎన్ఱు
అరుళాళియమ్మానైక్కండక్కాలిదుసొల్లి
యరుళ్ ఆళి వరివండే యాముమెన్ పిళైత్తోమె"22

(గుండ్రని చారలుగల తుమ్మెదా! కరుణాసముద్రుడైన నా ప్రభువును దర్శించి నప్పుడు ఇంతవరకు దయచూపని మీరు అనుగ్రహించి ప్రాణములు తావులు తప్పక మునుపే కృపాజలధియగు గరుత్మంతుని ఆమె వీధియందొక నాడైనను నడిపించుమని చెప్పి అనుగ్రహించుము. మేము దుష్టులమా)

తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్ మాత్రమే భ్రమర దౌత్యాన్ని గురించి చెప్పారు.

**5.4.2** మనోదౌత్యం : విరహాతురలైన నాయికలు నాయకునికి తమ మనసు ద్వారా కూడా సందేశం పంపుతారు.

## తిరుమంగై ఆళ్వార్

నాయిక నాయకుని దగ్గరకు పంపినమనసు కూడా తిరిగిరాలేదని వాపోతున్నట్టు వర్ణించడం రమణీయంగా ఉంది. సిరియ తిరుమడల్లో మనోదౌత్యానికి సంబంధించి ఈ ఒక ప్రస్తావన మాత్రమే కనిపిస్తుంది.

"వారాయ్మడనెంజేవందు మణివణ్ణన్ సీరార్తిరుతుపాయ్మాలై
నమక్కరుళితారాన్ తరుమెన్ఱిడం డత్తిలొన్ఱుదనై
ఆరానుమొన్నాదార్
కేళామెసొన్నక్కాల్ ఆరాయుమేలుం పణికేట్టదన్ఱెనినుం
పోరాదొషియాదే పోందిడు నీఎన్ఱేర్కు కారాల్కడల్
వణ్ణర్ప్పిన్పోననెంజముం
వారాదేఎన్నైమరందదుదాన్వల్వినైయేన్
ఊరారుగప్పదేయాయినేన్"23

(మూఢమనసా! (దౌత్యము వెళ్లుటకు) రమ్ము. వచ్చి (ఆప్రభుని దగ్గరకు) వెళ్లి నీలమణివర్ణుడు మనలననుగ్రహించి అంద మైన తులసిమాలను ఇచ్చునది లేనిది రెంటిలో నొకటి (అతనికి చెప్పమని) నేను చెప్పిపంపిన దానిని అతనినభిమానించని. వారెవరును వినకుండునట్లు నీవు చెప్పితివేని ఆ మాట విని ఆలోచించినను సరియే, కాదని తిరస్కరించినను, నీవు తిరిగి వచ్చుట మాని అచటనే ఉంచక వచ్చివేయుము. అన్న నామాటకు సాగరవర్ణుని దగ్గరకు వెళ్ళిన నా మనసు తిరిగి రాకనే నన్ను మరచినది. క్రూరకర్మురాలైన నేను గ్రామస్థులు సంతోషించునట్లే స్థితి కోల్పోయితిని.)

## నమ్మాళ్వార్

ఈయన పద్యత్రయంలో మనోదౌత్యాన్ని స్పృశించాడు. చక్రికి తన విరహావస్థ తెలియజేయుమని ఒక నాయిక తన మనసును కోరినట్టు ఈ ఆళ్వార్ వ్రాశాడు.

"...........................................

...........................................

అడలాళి యమ్మాసై కండక్కాలిదుసొల్లి

విడలాళి మడనెంజే విసైయోయొన్నామిళవే"24

(మూఢ మనసా! చక్రిని దర్శించినప్పుడు ఈ స్థితిని (ఈ నావిరహ స్థితిని) తెలిపి పాపులైన మనము అతనితో సంగమించు వరకు విడిచి పెట్టకుము.)

తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్ మాత్రమే మనోదౌత్యానికి సంబంధించిన రచనలు చేశారు.

5.4.3 మేఘదౌత్యం: నాయిక విరహ పీడిత అయినపుడు తన సందేశాన్ని మేఘం ద్వారా నాయకునికి పంపుతుంది. ఇదే మేఘదౌత్యం. కాళిదాసురచించిన మేఘసందేశ కావ్యంకూడా ఈ కోవకే చెందుతుంది. ఒక యక్షుడు మేఘంద్వారా తన ప్రియురాలికి సందేశం పంపడం అందులోని ఇతివృత్తం.

## నమ్మాళ్వార్

ఈ ఆళ్వార్ రెండు పద్యాలలో మేఘ దౌత్యాన్ని స్పృశించాడు. తిరుమూళికళములోని వేలుపు దగ్గరకు దౌత్యం వెళ్లండని ఒక నాయిక మేఘాలను కోరుతుంది. అలా దౌత్యం నెరిపితే చక్రి శిక్షింపడు

లెమ్మని నిష్ఠురోక్తులాడుతుంది. ఇందులో స్త్రీ స్వభావ చిత్రణ హృద్యంగా ఉంది.

"తిరుమేని యడిగళుక్కు తీవినైయేన్ విడుతూదాయ్
తిరుమూళిక్కళమెన్నుమ్ శెళునగర్ వాయఙిముగిల్ గాళ్
తిరుమేనియ వట్కురుళీర్ ఎన్ఱక్కాల్ ఉంమ్మైత్తం
తిరుమేని యొళియగఱ్ఱి త్తెళివిశుంబు కడియుమే"25

(సుందర మేఘములారా! తిరుమూళిక్కళమను సంపన్న నగరములో వసించు చక్కని మేని స్వామికి దుష్కర్మిష్టినగు నేను పంపు దూతగా వెళ్ళి 'ఆమెకు మీ శరీరమునను గ్రహింపుడని' ఒక మాట చెప్పినచో మీ శరీర కాంతిని రూపుమాపి నిర్మలాకాశమున సంచరింపనియ్యక మిమ్ము దండించునా?)

## ఆండాళ్

గోదాదేవి మేఘదౌత్యానికి సంబంధించి తొమ్మిది పద్యాలు చెప్పింది. తన దుస్సహవిరహాన్ని వేంకటేశ్వరునికి తెలియజేయవలసిందిగా మేఘాల నామె కోరుతుంది.

"శంగమా కండల్ కడైన్దాన్ తఙ్ ముగిల్గాళ్ వేంగడత్తు
చెంగణ్ మాల్ శేవడిక్కీళ్ అడివీళ్చ్చి విణ్ణప్పమ్
కొంగైమేల్ కుంగుమత్తిన్ కుళం బళియప్పుగుందు ఒరునాళ్
తంగుమేల్ ఎన్నావి తంగు మెన్ఱురైయీరే"26

(శంఖసమన్విత మహాసముద్రమును మథించిన వాని చల్లని మేఘములారా! వేంకటాచలమందలి పుండరీకాక్షుని పవిత్ర పాదములకు నమస్కరించి దాసి చేయు విన్నపము. స్తనముల మీది కుంకుమ

లేపనము నశించునట్లు ఒకనాడైనను (వేంకటేశుడు) వచ్చి కౌగలించి నసే నా ప్రాణము నిల్చునని (అతనితో) చెప్పుడు.)

నమ్మాళ్వార్, ఆండాళ్ మాత్రమే మేఘ దౌత్యానికి సంబం ధించిన రచనలు చేశారు.

**5.4.4 శుక దౌత్యం :** నాయిక నాయకునికి శుకం ద్వారా కూడా సందేశాన్ని పంపడమే శుక దౌత్యం.

### తిరుమంగై ఆళ్వార్

వేంకటేశ్వరుని తన దగ్గరకు రమ్మని చెప్పవలసిందిగా నాయిక చిలుకను కోరడం ఈ ఆళ్వార్ శుకదౌత్యానికి సంబంధించి చేసిన ఒకే రచన.

"శొల్లాయ్‌పైం కిళియే సుడరాళి వలను యర్త
మల్లార్ తోళ్ వడవేంగడవనై వరసొల్లాయ్‌పైంకిళియే"27 .

(అందమయిన చిలుకా! జ్వలించు చక్రమును దక్షిణ హస్తమున ధరించిన వారును, పరాక్రమ భుజుడును అగు ఉత్తర దిక్కునందలి వేంకటేశ్వరుని రమ్మని చెప్పుము.)

### నమ్మాళ్వార్

శుక దౌత్యానికి సంబంధించి ఈ ఆళ్వార్ చెప్పిన పద్యాలు అరు. చక్రిస ... ర్శించి తన విరహాన్ని తెలియజేసి వచ్చి బహుమానపురస్సరంగా తానిచ్చ ఎరను స్వీకరించుమని నాయిక చిలుకను కోరడం నాటి ... యాన్ని తలపిస్తూ ఉంది.

"మైయమర్ వాళ్ నెడుంగణ్ మంగైమార్ మున్బెన్
కైయిరుందు
నెయ్యమరిన్ నడిశిల్ నిచ్చల్ పాలాడు మేవీరో
కైయమర్ శక్కరత్తు ఎన్ కనివాయ్ప్పెరుమానై కండు
మెయ్యమర్ కాదల్ శొల్లి క్కిళిగాళ్ విరైందోడి వందే 28

(చిలుకలారా! చక్రహస్తుడు బింబాధరుడు అగు నా ప్రభుని దర్శించి అతని శరీర పరిష్వంగముకై తపించు నా ప్రేమను తెలియజేసి శీఘ్రముగ మరలి వచ్చి విశాలమయిన కాటుక కనులుగల స్త్రీల ఎదుట నా చేతియందుండి నెయ్యితో కూడిన తియ్యని అరిశలను పాలతో బాటు నిత్యమూ స్వీకరించవలెను.)

తిరుమంగై ఆళ్వార్. నమ్మాళ్వార్, శుకదౌత్యాన్ని వెల్లడిచేసే రచనలు చేశారు.

5.4.5 హంస దౌత్యం : నాయికా నాయకుల మధ్య హంస కూడా దౌత్యం నెరపడం మన శృంగార సాహిత్యంలో కనిపిస్తుంది. నల దమయంతుల ప్రణయానికి దోహదం చేసిన హంసదౌత్యం సర్వవిదితమే.

నమ్మాళ్వార్

పరాంకుశుని నాయిక తిరువణ్ వండూరులో నెలకొనియున్న విష్ణుమూర్తికి తన స్థితిని నివేదిస్తూ హంస దౌత్యం పంపింది.

"ఇడరిల్ పోవమ్మాళికి ఇణైందాడుం మడవన్నంగాళ్
విడలిల్ వేదవొలి ముళంగుం తణ్ తిరువణ్ వండూర్
కడలమేని ప్పిరాన్ కణ్ణనై నెడుమాలై కండు
ఉడలంనైన్ దొరుత్తి ఉరుగు మెన్రుణర్తుమినే"29

(వియోగ దుఃఖము లేక సంతోషమగ్నులై కలిసి జీవిస్తున్న హంసలారా! నిరంతరం వేదఘోషతో కూడిన చల్లని తిరువణ్ వండూర్ సాగర వర్ణ శరీరముగల స్వామిని కృష్ణుని, సర్వేశ్వరుని సందర్శించి నీ కొరకు ఒకతె శుష్క దేహయై ద్రవించుచున్నదని తెలుపుడు.)

అన్నమయ్య

సంకీర్తనాచార్యుడు కూడా తన శృంగార సంకీర్తనలలో హంస దౌత్యాన్ని నామ మాత్రంగానే పేర్కొన్నాడు.

"..........................................

..........................................

యెదురుగా హంసనంపి ఇంటిలోన నున్న ఉదే
కదిసి మన్నించరాదా ఘనత మీర"30

సందేశ పూర్వకంగా నమ్మాళ్వారు, నామమాత్రంగా అన్నమయ్య హంస దౌత్యాన్ని పేర్కొన్నారు.

5.4.6 సఖీదౌత్యం : నాయికలు చెలికత్తెలను నాయకుని దగ్గరకు దూతికలుగా పంపడం పరిపాటి మన నాటక సాహిత్యంలో ఇటువంటి సన్నివేశాలు కొకొల్లలుగా కనిపిస్తాయి. ఆళ్వార్లు ఎవరూ సఖీదౌత్యాన్ని గురించి చెప్పిన ఆధారాలు లేవు. అన్నమయ్య మాత్రం తన కీర్తనా సాహిత్యంలో సఖీదౌత్యానికి స్థానం కల్పించాడు, నాయిక పంపగా నాయకుని దగ్గరకు వెళ్ళిన దూతిక నాయకుని తన చెలియింటికి రమ్మని కోరుతుంది. తానామె చేత పంపబడినట్టు గూడా చెపుతుంది. దూతిక నాయకునికి నివేదించిన అంశాన్ని ఒకి కీర్తన రూపంలో పాఠకులకు అందించాడు అన్నమయ్య.

"విచ్చేయవయ్యా వేఁగు దాఁకా జాగు లేల
కొచ్చిచెలులము నేము కొండేలు చెప్పేమా

ఈ కడ నన్నే మడిగే వింటికి విచ్చేసితేను
ఆకె చేతనేవినేవు అప్పుడు నీవు
జోక నిన్నేఁటికో పిలుచుకొని రమ్మనఁగాను
దాకొని వచ్చితి నింతే తలఁపెరుగుదు నా

అనలేఁటికిఁ బెట్టేవు అండకు నీ వేఁగితేను
కానఁబడీ నన్నియును కాంతవల్లనే
తానె నీపేడ నున్నా వెదకి తోడి తెమ్మనఁగ
మోనాన వచ్చితి నింతే ముంద రెరుఁగుదునా

కరికరఁబెట్టనేల కాంతనీవుఁ గూడితేను
అరయఁగ మంచివయ్యా నన్ని పనులు
యిరవై శ్రీవేంకటేశ యింతివద్దఁగూచుంటివి
సరసాలాడగాఁగంటి సరవెరుఁగుదునా"31

5.5 మడల్ : మన సాహిత్యంలో లేని విలక్షణమయిన ప్రక్రియ ఒకటి తమిళంలో ఉంది. నాయకుడు తాను ప్రేమించిన నాయిక నుంచి ఆశించిన సమాధానం రాకిపోయినప్పుడు ఆమె చిత్రపటాన్ని చేత పట్టుకొని కరుకైన తాటి పట్టమీద కూర్చొని సహచరులీడ్చుకొని పోతుండగా వీధులవెంబడి ఊరేగుతాడు. అతని శరీరంనుంచి రక్తం ప్రవిస్తున్నను, బాధకలుగుతున్నను లెక్కచేయడు. ఊరివారది చూచి అతని దురవస్థకు జాలిపడి అతనితో వివాహానికి నాయికను, ఆమె తరపు వారిని ఒప్పిస్తారు. దీన్నే 'మడల్' అంటారు. ఇలా తాటిమట్టనెక్కి

ఊరేగడం పురుషులు మాత్రమే చేయవచ్చుకాని స్త్రీలు చేయకూడదని నిషేదం ఉంది. అయితే ఇందుకు భిన్నంగా తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్ రచనలు చేసి ఉన్నారు. ఈ విషయాన్నే ప్రస్తావిస్తూ తిరుమంగై ఆళ్వార్ తానానిషేధాన్ని ఉల్లంఘిస్తున్నట్టు స్పష్టం చేశాడు.

..........................................

........ మానోక్కిన్ లన్నఅడై యాతలరేశ వాడవర్ మేల్

మన్నుమడలూరారెన్చదోర్ వాసగమ్ముంతెన్నురెయిల్ కేట్ట

రివదఢుడు అదనైయాం తెళియోం

మన్నుం వడనెరియేవేండి నోం..........'32

(హరిణాక్షులు, హంస గమనలు నగు స్త్రీలు లోకులు నిందించునట్లు పురుషుల కొరకు తాటిపట్టనెక్కి ఊరేగరాదను వాక్యమును (తమిళ సంప్రదాయంలో) తమిళ భాషలో వినియుంటిమి. ఆ మాటను అసందిగ్ధమైనదిగా మేము పాటింపము. సంస్కృత గ్రంథములలో చెప్పబడిన మార్గమునే అనుసరింతుము.)

## తిరుమంగై ఆళ్వార్

ఈ ఆళ్వార్ పెరియ తిరుమడల్, సిరియ తిరుమడల్ అనే పేర్లతో మడల్ ప్రక్రియాప్రధానాలైన రెండు ప్రబంధాలు రచించాడు. ఒక నాయిక గ్రామస్థులందరూ నిందించినను లెక్క చేయకుండా తాటి పట్టనెక్కి పెద్ద వీధివెంబడి ఊరేగుతానని తన సంసిద్ధతను వ్యక్తం చేసింది. ఇందులో నాయికకు నాయకుని మీద ఉన్న మోహతీవ్రత ప్రస్ఫుటమవుతూ ఉంది.

"........నెంగణ్ నెడియానై తేన్ తుళాయ్
తారానై తామరై పోల్ కణ్ణానై ఎణ్ణరుంజీర్
పేరాయిరముంపిదట్రివెరుంతెరువే
ఊరారిగళిలుమూరాదొళియేన్నాన్
వారార్ పూంబెణ్ణై మడల్"33

(పుండరీకాక్షుని, సర్వోన్నతుని తేనెలూరు తులసిమాల ధరించు వానిని, తామరలవంటి కన్నులుగలవానిని గూర్చి స్మరింప వీలుకాని సన్నామసహస్రమును వల్లించుచు నన్ను గ్రామస్థులందరూ నిందించినను నేను అందమైన పొడవైన తాటిమట్టపై (ఎక్కి) పెద్ద వీధి వెంబడి ఊరేగుట మానను.)

## నమ్మాళ్వార్

ఈ ఆళ్వార్ రెండు పద్యాలను మాత్రమే మడల్‌కు సంబంధించి చెప్పి ఉన్నాడు ఈ ఆళ్వార్ నాయిక కూడా 'ఎవరేమనుకున్నా పరవా లేదు నేను తాటి మట్టనెక్కి ఊరేగే తీరుతాను' అన్నది. లజ్జను విసర్జించి ఎవరేమనుకున్నా లెక్క చేయకుండా తాటి మట్టనెక్కి ఊరేగడానికి సిద్ధపడటం భగవంతుడైన నాయకుని పట్ల ఈమెకున్న మోహ తీవ్రతను వెల్లడి చేస్తూ ఉంది,

"యామడలూర్న్దుం ఎమ్మాళియంగైప్పిరానుడై
తూమడల్ తణ్ణం తుళాయ్ మలర్ కొండు మాడు వోయ్
యాదమన్ట్రి తెరువు తోఱయల్ తైయలార్
నాఘడంగా ప్పళి తూట్రినాడు మిఱైక్కవే "34

(ఇతర స్త్రీలు, దేశ ప్రజలు నాలుక అణగక నిరంతరము నిందించుచు కేకలు వేయునట్లు స్త్రీకి కావలసిన అణకువ లేని మేము కరుకుల తాటిపట్టపై ఊరేగైనను సుందర హస్తములో చక్రము ధరించిన ప్రభునియొక్క పరిశుద్ధమయిన రేకులు గల అందమైన చల్లని తులసి మాలను స్వీకరించి ధరింతుము.)

తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్ రచనల్లోనే మడల్ ప్రక్రియ కనిపిస్తుంది, నాయిక ఎవరేమనుకున్నా లెక్కపెట్టక నాయకునికోసం తాటి మట్ట నెక్కి ఊరేగడానికి సిద్ధపడడం వీరిద్దరి రచనల్లోనూ సమానంగా ఉంది.

5.6 స్వప్నం: నాయికా నాయకులు విరహానికి గురై ఒకరినొకరు తలచు కుంటూ కాలం గడుపుతారు. తమ భావి జీవితాన్ని గురించి కలలు కంటారు. ఈ అంశాలే వీరి స్వప్నంలో మెదులుతాయి. నాయికా నాయకుల కలలుగురించిన ఆధారాలు మన సాహిత్యంలో కనిపిస్తాయి. ఆళ్వార్ల, అన్నమయ్యరచనల్లో స్వప్న ప్రస్తావన ఉంది.

### తిరుమంగై ఆళ్వార్

ఈ ఆళ్వార్ తన రచనల్లో రెండు చోట్ల మాత్రమే స్వప్నాన్ని గురించి ప్రస్తావించాడు. నాయిక తన స్వప్నానుభవాన్ని వెల్లడి చేసింది.

"..................................

..................................

కళ్లూరుం పైం తుషాయ్ మాలైయానై

కనవిడత్తిల్ యాన్ కాణ్ బన్ కండపోదు

పుళ్లూరుం కళ్వా నీపొగేలెన్బన్
ఎన్ట్రాలు మిదునమక్కోర్పులవిదానే "35

(తేనెలూరు అందమయిన తులసి మాల ధరించిన వానిని స్వప్నము నందు నేను దర్శించెదను. దర్శించి నపుడు గరుడ వాహనుడగు కపటుడా! ఇకనన్నువిడిచివెళ్ల కూడదందును. అన్నను ఇది మనకొక పరితాపమేకదా!)

### ఆండాళ్

పది పద్యాల్లో తన స్వప్నాను భూతిని వెల్లడిచేసింది. నాయకుడయిన మాధవునితో కలసి హోమగుండప్రదక్షిణ చేసినట్టు తనకువచ్చిన కలను కళ్లకు గట్టినట్టు వర్ణించింది

"వాయ్నల్లార్ నల్ల మరై యోది మందిరత్తాల్
పాశిలై నాణల్ పడత్తు పరిదివైత్తు
కాయ్చ్చినమాకళిరన్నాన్యెన్కైపటి
త్తీవలంశెయ్య క్కనాకండేన్ తోళినాన్ "36

(సుస్వరులగు వారు చక్కగా వేదములు చదువు తుండగా మంత్రోచ్ఛారణతో పచ్చని ఆకులు గల దర్భను పరిస్తరణముగా ఉంచి సమిధలను వేసి మత్తగజసదృశుడగు (మాధవుడు)నా చేయి పట్టుకొని అగ్నిప్రదక్షిణము చేసినట్టు నేను కలగంటిని)

### అన్నమయ్య

తొలి తెలుగు వాగ్గేయకారుడు కూడా తన కీర్తనలలో స్వప్నాన్ని ప్రస్తావించాడు. అన్నమయ్య నాయిక తాను కలగన్న వృత్తాంతాన్ని నాయకునికి తెలియజేస్తుంది.

"నిన్ను దలఁచి తలఁచి నిద్దిరించి కలలోన
యెన్నఁగఁగౌఁగిటఁగూడు నింతకపుడె
పన్నిన శ్రీ వేంకటేశుఁబైకొని కూడితి విట్టె
యిన్నాళ్ళిటులఁగాదు యింత కపుడె"37

వీరి ముగ్గురి రచనల్లోనూ నాయిక తన స్వప్నానుభవాన్ని వెల్లడిచేయడం సమానంగానే ఉంది. అయితే తిరుమంగై ఆళ్వార్, ఆండాళ్ల రచనల్లో సాక్షాత్కరించే నాయికలు తమ స్వప్నానుభవాన్ని చెలికత్తెలతో చెబుతారు. అన్నమయ్య నాయిక తన స్వప్నానుభూతిని నాయకునికే తెలుపుతుంది.

5.7 అపవాదు : నాయికా నాయకులు ప్రేమించుకుంటారు. విరహ గ్రస్తులవుతారు. పరస్పరం కలుసుకోడానికి ప్రయత్నిస్తారు. గ్రామస్త్రీ సంగతులు తెలుసుకుంటారు. వారి ప్రేమకు కళంకమాపాదిస్తారు. వారికి [illegible]సంబంధము[illegible]టగడతారు. నానా[illegible]కాలుగా నిందించి అపవాదుకు గురిచేస్తారు. ఈ అంశానికి కూడా ప్రాచీన తమిళ కవులు అక్షరత్వాన్ని ప్రసాదించారు, ఆళ్వారులిద్దరే తమ రచనల్లో ఈ అపవాదుకు స్థానం కల్పించారు.

## పెరియాళ్వార్

విష్ణుచిత్తుడు ఒకేఒక పద్యంలో అపవాదును గూర్చి ప్రస్తావించాడు. నాయిక నాయకుని చూచింది. తనివితీరలేదు. తదేకంగా చూచింది. ఊరివారు కూడా వారిద్దర్ని చూశారు. ఉండబట్టలేక పోయారు. ఆడిపోసుకున్నారు. అమ్మ మనసు ఆక్రోశించింది. ఆళ్వార్ నోట అక్షరరూపం దాల్చింది.

"..................................

..................................

పిళ్లై కణ్ణన్‌మంజళుం మేనియుం వడివుంకండాళ్
అరుగేనిన్ఱాళెస వెణ్ణోక్కి కండళ్ ఆదుకండివ్వూరాన్ఱు

పుణర్గిన్ఱదే"38

(బాలగోపాలుని పచ్చని శరీరమును (చక్కని) రూపమును నా కుమార్తె తిలకించి అచట నిలువబడి సావధానముగ చూచినది. ఆ దృశ్యమును చూచి (అతనికి, ఆమెకు అక్రమ సంబంధమునంటగట్టి) ఈ గ్రామస్థులు అపవాదు పలుకుచున్నారే ?)

నమ్మాళ్వార్

అపవాదుకు సంబంధించిఈ ఆళ్వార్ ఇరవైనాలుగు పద్యాలు చెప్పాడు. బాహ్య చిహ్నాలు చూచి ఊరివాళ్లు నాయిక మీద అపవాదు వేశారు. దానితో ఆమె ప్రేమ అధికమయింది. నాయికా మనస్తత్వాన్ని నమ్మాళ్వార్ ఆవిష్కరించిన తీరు రమ్యంగా ఉంది.

"కండదు వే కొండెల్లారుం కూడి కార్‌కడల్ వణ్ణనోడెన్‌తిరత్తుర్
కొండు అలర్ తూఱ్ఱిదు ముదలాకొండ యైన్

కాదలురైక్కిల్‌తోళి

మండివిజ్ఞాల ముం మేళ్ కడలుం నీళ్

విసుంబుంకళియప్పెరిదాల్"39

.................................."

(సఖీ! చూచిన బాహ్య చిహ్నములను గైకొని అందరును ఒకవై నల్లని సాగర వర్ణునితో నాకు సంయోగ సంబంధమున్నట్లు భావించి నిందించి అపవాదుపాలు చేసినది మొదలుగా నా ప్రేమను గురించి చెప్పినచో

మన్నుతో నిండిన భూమి సప్తసాగరములు, అనంతాకాశము మొదలగు వీటన్నిటికన్నను అధికమహత్త్వముకలది)

పెరియాళ్వారు, నమ్మాళ్వారు మాత్రమే అపవాదు గురించి చెప్పారు. పెరియాళ్వారు మాతృవచనం ద్వారానూ, నమ్మాళ్వార్ నాయికా వచనం ద్వారానూ వెల్లడించారు.

**5. 8** ప్రణయ కోపం: నాయకుడు నిర్ణీత కాలంలో కార్యాంతరం వల్లనో మరే కారణం వల్లనో రాకపోయినట్టయితే నాయిక అతడు వచ్చినపుడు ప్రణయకోపం ప్రదర్శిస్తుంది. నాయకుడు దక్షిణుడైతే ఈలాంటివి తరచూ జరుగుతాయి. మన కావ్యాలలో ఇందుకు సంబంధించిన ఉదాహరణలు మెరడుగా ఉన్నాయి. ఆళ్వార్లు, అన్నమయ్య ఈ అంశానికి సంబంధించి రచనలు చేశారు.

## కులశేఖరాళ్వార్

ఈయన ప్రణయ కోపం వ్యక్తమయ్యే అయిదు పద్యాలు చెప్పాడు. నాయకుడు తన్ను వంచించి పరస్త్రీలతో సంబంధం పెట్టుకొన్నాడని నాయికకు సందేహం వచ్చింది. అతనిని నిలదీసి అడిగింతి. అక్కడకే పొమ్మంది. ఈ సన్నివేశాన్ని కులశేఖరుడు చక్కగా చిత్రించాడు.

"మర్పొరుతోళుడై వాసుదేవా,వల్ విసైయేన్‌తుయిల్‌కొండవారే
ఇఱైయరవిడైయేమత్తెన్నై ఇన్నణై మేలిట్టిగన్ను నీపోయ్
అఱైయిరవుమోర్ పిఱైనాళుం అరివైయరోడు
మణైందువందాయ్

ఎ(టుకు(నీయెన్మరుంగిల్ వందాయ్ ఎంబెరుమాన్
నీ ఎళుందరుళే" 40

(మల్లులతో యుద్ధము చేసిన భుజములుగలవాసుదేవా! క్రూరకర్మురాలగు నేను నిద్రించగనే నాటిరాత్రి నడిజామున సుఖశయ్యపై నన్ను వదలి వెళ్లి, నాటి రాత్రియు మరునాడును స్త్రీలతో పరిష్వంగముచేసి వచ్చితివి. అట్టినీవు నాదగ్గరకెందుకు వచ్చితివి? ప్రభూ! (నీవు) అచటికే దయచేయుము.)

నమ్మాళ్వార్

పది పద్యాలలో ఈయన ప్రణయ కోపం వెల్లడించాడు. నాయకుని ఎర్రబారిన కళ్లు, బింబాధరము నాయికలో అనుమానాలు రేకెత్తిస్తాయి. అతన్నే నిలదీసి అడుగుతుంది. నాయికా మనస్తత్వానికి దర్పణ ప్రాయమైన రచన చేశాడీ ఆళ్వారు.

"పోయిరుందుంనిన్పుళ్లుపమరియాదవర్కు ఉరైనంబీ నిన్శెయ్య
వాయిరుం గనియుం, కణ్గళుం విబరీదమిన్నాళ్
వేయిరుంతడంతోళినార్ ఇత్తిరువరుళ్ పెరువార్ యవర్కొల్
మాయిరుంకడలైక్కడైందపెరుమానాలే" 41

(ప్రభూ! నుమ్ము విడిచి వెళ్లినీకపటముల నెరుగని వారికి చెప్పుము. పండువంటి నీబింబాధరము, కనులు నేడు విపరీతముగా నున్నవి. అగాధవిశాల సముద్రమును మథించిన ఈ ప్రభుని వలన ఈ కటాక్షమును పొందువారు వెదుళ్లను బోలిన ఘనభుజములుగల స్త్రీలు ఎవ్వరోకదా!)

అన్నమయ్య

పదకవితా పితామహుని పద సాహిత్యంలో ప్రణయ కోపాన్ని ప్రస్ఫుటం చేసే సన్నివేశాలనేకం ఉన్నాయి. నాయకుడు నాయికను

కలుసుకోక పోవడనికి అతనికి గల అన్యాంగనాసక్తి, తనిమీది నిర్లక్ష్యము కారణాలుకావచ్చునని నాయిక భావిస్తుంది. అవమానంతోను. అసూయతోను ఆమె మనసు అట్టుడికి పోతుంది. అతని నామె దగ్గరకే వెళ్లుమని, తనతో మాట్లాడవద్దని నిందాపూర్వకంగా నిష్ఠురోక్తులాడుతుంది. అన్నమయ్య ఈ సన్నివేశాన్ని రమణీయంగా వర్ణించాడు.

"వద్దు నీకు నాతోడి వట్టిమాటలు
ముద్దులు నీపైఁగునని మురిసీఁబో యిఁకను

ఈడ వచ్చి ప్రియము నాకేమి చెప్పేవిందాఁ కాఁ
గూడినాకెకే ప్రియము గులుకరాదా
వాడిక నిందాఁక నీవు వచ్చిన నేరమికి
సూడు బాడుఁ జెనకీఁబో సొలపుఁ జేఁతలనే

ఎదిరి నావంకఁదప్పకేమి చూచేవిఁక నీ
ముదిత పైనే చూపులు ముంచరాదా
మెదలినా ముంగిలిది మెట్టిన తప్పనకును
సదచేసి జగడాలు చల్లెడిఁబో యిఁకను

ఇట్టునట్టుఁ జెఱఁగు నాకేల పట్టేవిదె మున్ను
పట్టి నాకెకే చెఱఁగు పట్టరాదా
పెట్టి కూటములు చాలు వేంకటేశ యిదె నిన్ను
బెట్టుగాఁగా నలుకలఁబెట్టు గదా యిఁకను"42

కులశేఖరాళ్వార్, నమ్మాళ్వార్, అన్నమయ్యలే ప్రణయ కోపానికి సంబంధించిన రచనలు చేసి ఉన్నారు. ముగ్గురి రచనల్లోనూ నాయికలే నాయకునుద్దేశించి తమ ప్రణయ కోపాన్ని వెల్లడిచేశారు. నాయికా

వైముఖ్యం, అన్యాంగనాసక్తి నాయకునికి అంటగట్టడం సమానంగానే కనిపిస్తుంది. నాయకుని దక్షిణత్వాన్ని స్ఫురింప జేసే తీరుకూడా వీరి రచనల్లో ఒకటిగానే ఉంది.

5. 9 మాతృవచనం : నాయిక నాయకుని ప్రేమలోపడి అన్నపానాలు విసర్జిస్తుంది. అన్నీ మరుస్తుంది. ఆమె తల్లి ఆవేదనకు లోనవుతుంది. తనకుమార్తె ప్రేమ వ్యవహారం గురించి, విరహావస్థ గురించి, ఇతర కార్యకలాపాల గురించి ఊరివారి అపవాదుల గురించి చెప్పుకొని వాపోతుంది. తల్లికి బదులుగా పెంపుడు తల్లి కూడా ఇలా చెప్పుకోవడం పరిపాటి. ఇటువంటి మాతృవచనాలు సనాతన తమిళ సాహిత్యంలో విరివిగా కనిపిస్తాయి.

## తిరుమంగై ఆళ్వార్

మాతృవచనాన్ని సూచించే ఎనభైరెండు పద్యాలు ఈయన రచనల్లో కనిపిస్తాయి. గత్యంతరం లేకే పోవడం వల్ల ఒక తల్లి తన కుమార్తె విరహావస్థను ఆమె నాయకుడయిన విష్ణువుకు విన్నవించింది. 'ఆమె నేం చేస్తావని' నిలదీసి ప్రశ్నించింది.

"ఊళియల్ పెరిదాల్ నాళిగైయెన్నుం వాళ్
నుడర్తుయిన్ఱదాలెన్నుం
ఆళియుం పులంబు మంద్రిలు మురంగా,
తెన్ఱలుంతీయివిర్కొడివాం
తోళియోవెన్నుం, తుణైములై యరక్కుం సొల్లు
మినేన్శెయ్‌గేనెన్నుం
ఏళైయెన్పొన్నుక్కిన్, నిన్నైందిరుందాయ్, ఇడవెందై
యెందైబిరానే" 43

(తిరువిత వె దైక్షేత్రాధీశ్వరా ! (ఈమె) క్షణమొక కల్పమనును. సూర్యుడు మృతుడయ్యెననును. సఖీ! సముద్రము ఘోషించును. అన్ట్రిల్ పక్షినిద్రించదు దక్షిణ దిశగాలి అగ్నికన్నను హాని కరమయి నది. అయ్యో! అనును. తన కుచయుగమును పెకలించి వేయనెం చును. ఏమి చేయుదుననును. మిక్కలి చపలయగు నా కుమార్తె విషయమున ఏమి చేయనెంచితివి?)

## పెరియాళ్వార్

ఈయన రచించిన ఇరప్పై మూడు పద్యాల్లోనే మాతృవచనం కనిపిస్తూ ఉంధి. అమాయకురాలైన తన కుమార్తెను ఆమె చెలులు చక్రమీద మరులు గొనేటట్టు చేశారని, ఏమీ తెలియని ఆ బాలిక విష్ణు సంలగ్నమనస్క అయిందని ఒక తల్లి తన ఆవేదన వెళ్లపోసుకుంటుంది. ఈ అంశాన్ని ఈ ఆళ్వార్ రచనలో తిలకించవచ్చు.

"ఏళై పేదైయోర్ పాలగన్ వందు ఎన్ పెణ్ మగళై యెళ్కి
తోళిమార్ పలర్ కొండుపోయ్ చెయ్దశూళ్ళియైయార్ కురైక్కేన్
ఆళియానెన్నుమాళమోళైయిల్ పాయ్చ్చి యగపడుత్తి
మూళైయుప్పఱియాదదెన్నుం మూదురైయుమిలళే"44

(అజ్ఞాన బాల్య చాపల్యసహితయగు నాకుమార్తెను పలువురు బాలికలు వచ్చి వంచించి తీసుకొని వెళ్లి చేసిన దగా నేనెవరికి చెప్పుదును? చక్రియను అగాధ నదిలో త్రోసి చిక్కుపరచిరి. ఆ బాలికయో (అఖిల పదార్థరసమునెరుగదను నానుడి స్వభావము లేనిది.)

## నమ్మాళ్వార్

అరవై ఏడు పద్యాలలో ఈ ఆళ్వార్ మాతృవచనాన్ని వెల్లడి చేశాడు. ఒక నాయిక విరహావస్థను ఆమె తల్లియదాతథంగా వర్ణించి

తన ఆవేదననుకూడా వ్యక్తం చేసింది. విరహావస్థకు గురియైన నాయికను, ఆవేదనతో ఖిన్నురాలైన ఆమె తల్లిని ఆళ్వార్ మన మనోనయనాలకు సాక్షాత్కరింప జేశాడు.

"మణ్ణైయిరుందు తుళావి వామనన్ మణ్ణిదువెన్నుమ్
విణ్ణైత్తొళుతవన్ మేవు వైకుంద మెన్ఱుకైకాట్టుమ్
కణ్ణై యుణ్ణీర్ మలనిన్ఱు కడల్ వణ్ణనెన్నుమన్నే ఎన్
పెణ్ణై ప్పెరుమయల్ శైయ్‌తార్కు ఎన్
శెయ్ కేన్ పెయ్‌వళైయీరే' 45

(కంకణహస్తలారా! (కాంతలారా!) (నాకుమార్తె) మట్టిని త్రవ్వి ఇది వామనుని మట్టి యనును. ఆకాశమువైపుకు చూచి అంజలి ఘటించి ఆ ప్రభుడు నివశించు పరమ పదమని చేతితో చూపును. బాష్పాకులిత నేత్రయై నిలిచి సాగరవర్ణుడని ప్రలాపించును. అమ్మా! నాకుమార్తె కిట్లు విచ్చేత్తునట్లు చేసిన వానిని నేనేమి చేయుదును?)

తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, నమ్మాళ్వార్లే మాతృ వచనాన్ని వెల్లడి చేస్తూ రచనలు చేశారు. పెరియాళ్వార్ నాయిక తల్లి పరోక్షంగానూ, తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్ నాయికల తల్లులు ప్రత్యక్షంగానూ తమ కుమార్తెల విరహావస్థలను వర్ణించారు.

5. 10 సఖీవచనం : సఖియికకు ఎంతో ఆత్మీయురాలు. ఆమె అంతరంగం తెలిసిన ఆతివ కష్టసుఖాల్లో ఆదుకునే కలికి. నాయిక విరహావస్థను అర్థం చేసుకో లేక గాభరా పడే తల్లి దండ్రులకు ఆమె ప్రణయాన్ని చెప్పి కర్తవ్యం సూచిస్తుంది. నాయకునకు నాయిక స్థితిని, అభ్యర్థనను తెలియజేసి సమాగమానికి ఏర్పాటు చేస్తుంది,

ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని సఖి చెప్పినట్టు కూడా శృంగార సాహిత్యంలో రచనలు సాగాయి. నమ్మాళ్వారు, అన్నమయ్యలు కూడా తమ సాహిత్యంలో ఈలాంటి స వచనాలకు స్థానం కల్పించారు.

## నమ్మాళ్వార్

ఈయన రచించిన నలభైరెండు పద్యాల్లో సఖీవచనం చోటు చేసుకొంది. నాయిక విరిహావస్థకు కారణం తెలియక కళవరపాటుతో ఎవరేది చెప్పినా చెయ్యడానికి సిద్ధమయ్యే నాయిక తల్లులకు కర్తవ్యాన్ని బోధించిన వైనం ఈపద్యంలో చూడవచ్చును.

'ఇదుకాణ్మినై మీర్ ఇక్కట్టు విచ్చిశౌర్ కొందు నీర్
ఎదువానుం శెయ్దు అంగోర్ కళ్లుమిరైచ్చియుం తూవేన్నిన్
మదువార్ తుళాయ్ముడి మాయ్పిప్పిరాన్ కళల్ వాళత్తినాల్
అదువే యివళు ట్రనోయ్క్కుం అరుమరుందాగుమే"46

(తల్లులారా! ఇది చేసి చూడుడు. ఈ ఎరుకత మాట విని ఏదైనను చేసి అచట మధుమాంసములను చల్లకుడు. మధుభరిత తులసి మాలను కంఠమున ధరించిన మాయావి పాదములకు మంగళాశాసనము చేసినచో అదియే ఈమె జాడ్యమునకు తగిన మందగును.)

## అన్నమయ్య

ఈయన రచనల్లో కనిపించే సఖీవచనం నమ్మాళ్వార్ రచనకంటె భిన్నంగా ఉంది. అన్నమయ్య నాయిక సఖి దూతికగా స్వామిని సందర్శించి చెలి చేరువకు రమ్మని ప్రాధేయపడుతుంది.

'విచ్చేయవయ్యా వేగు దాకా జాగు లేల
కొచ్చి చెలులము నేము కొండేలు చెప్పేమా

ఈకడ నన్నేమడిగే వింటికి విచ్చేసితేను
అకె చేతనే వినేవు అప్పుడు నీవు
జోక నిన్నేటికో పిలుచుకొని రమ్మనఁగాను
దాకొని వచ్చితి నింతే తలఁ పెరుఁగుదునా

ఆన లేటికి బెట్టేవు అందుకు నీవేఁగితేను
కానఁబడీ నన్నియును కాంతవల్లనే
తానె నీ వేడనున్నా వెదకి తోడి తెమ్మనఁగ
మోనాన వచ్చితె నింతే ముంద రెరుఁగుదునా

కరికరఁబెట్టనేల కాంత నీవుఁ గూడితేను
అరయఁగ మంచివయ్యా నన్నిపనులు
యిరవై శ్రీవెంకటేశ యింతివద్దఁగూచుంటివి
సరసాలాడగాఁగంటి సరవెరుఁగుదునా"47

వీరి ఉభయుల రచనల్లోనూ కనిపించే సఖీవచనాలు నామ మాత్ర సామ్యమే కలిగి ఉండటం గమనించదగిన విషయం. నమ్మాళ్వార్ సృజించిన సఖీ తమ నాయిక ప్రణయాన్ని, ఆమె విరహావస్థకు తరుణోపాయాన్ని, నాయిక తల్లికి చెప్పింది. అన్నమయ్య రచనలో కనిపించే సఖి దూతికగా వెళ్ళి తమ నాయిక తీసుకరమ్మన్నదని, తప్పక రావలసి ఉంటుందని నాయకుని కోరింది.

**5.11** నాయికా రచనం : మన శృంగార సాహిత్యంలో నాయికా నాయకులు ఒకరినుద్దేశించి మరొకరు మాట్లాడటం, ప్రత్యేకంగా మాట్లాడటం వంటి సన్నివేశాలు మెండుగా కనిపిస్తాయి. మధురభక్తి

సాహిత్యంలో నాయికా వచనం చోటుచేసుకొని ఉంటుంది. అన్నమయ్య ఆళ్వార్ల రచనల్లోనూ ఈ నాయికా వచనమనేకచోట్ల కనిపిస్తుంది.

### కులశేఖరాళ్వార్

ఈయన చెప్పిన తొమ్మిది పద్యాలలో నాయకా వచనం కనిపిస్తుంది. నాయిక అయిన గోపిక నాయకుడయిన కృష్ణుని కూపట్యాన్ని, అన్యాంగనాసక్తిని దుయ్యబట్టినట్టు ఈ ఆళ్వారు చిత్రించాడు. నాయికా మనస్తత్వానికి అద్దంపట్టాడు.

"కెండై మొణ్ కణ్ మడవాళారుత్తి కీళై యగతుతయిర్కడైయ
కండు ఒల్లై నానుం కడైవనెన్ట్రుకళ్లవిళియైవిళిత్తుప్పుక్కు
వండమర్పూం కుళల్తాళ్ న్దులావవాణ్ ముగం
వేర్పచ్చెవ్వాయ్తు ఒప్ప
తంతయిర్ నీకడైందిట్టవణ్ణయ్దామోదరా మెయ్యరివర్నానే"48

(ఓ దామోదరా! మా యింటికి దిగువ గృహమున మీనాక్షి యొకతె పెరుగు చిలుకుచుండగా నేను కూడా శీఘ్రముగా చిలుకుదునని దొంగ చూపు చూచి (అచట) ప్రవేశించి భ్రమరోపవిష్టపుష్పసమన్విత కచ ఋంధమువీడి చెదరగా కాంతివంతమగు ముఖము చెమర్చగా, కెమ్మోవి యదరగా చల్లని పెరుగు నీవు చలికిన తీరు నిజముగా నేనెరుగుదును)

### తిరుమంగై ఆళ్వార్

నూట పదహారు పద్యాల్లో ఈయన నాయిక మాట్లాడింది. తన స్వప్నానుభవాన్ని తలచుకొని విరహావస్థకు గుర్తింది. తన దురవస్థను సహజంగా వ్యక్తం చేసింది.

"గనమ్‌చెయ్ మామదిళ్‌గణపురత్తవనోడుం కనవిసిలవన్‌తంద
మనం సెయిన్నంవందుళ్‌పుగవెళ్ళియెన్ వళై నెగవిరుందేనై
చినం చెయ్‌మాల్ విడై చిరుమణియోశై ఎన్‌సిందైయై
చిందువిక్కుం
అనందలన్ శ్రిలనరికుపల్ పావియేనావియైయ్యుడుగిస్త్రదే"49

(విపుల ప్రాకారకుడ్యములుగల తిరుకణ్ణపురవాసునితో కలసి యుండినట్లు స్వప్నమునందతడిచ్చిన మానసికానందము స్మృతిపథమున మెదలగా (దాసియందు) లయించి, నాకంకణములు జారిపోవునట్లున్న నన్ను కోపించిన పెద్దఎద్దుయొక్క క్రూరమయిన గంటల శబ్దము నామనసును కలచివేయుచున్నది. నిద్రమత్తునందున్న అన్‌రిల్ అను పక్షియొక్క గద్గద కంఠము నా ప్రాణమును హింసించుచున్నది.)

## నమ్మాళ్వార్

ఈయన నూటయనభై ఆరు పద్యాలలో నాయికా వచనాలు వెలయించాడు. ఒక గోపాంగన కృష్ణుని వల్ల తనకు కలిగిన విరహావస్థను తెలియజేస్తూ అతడు నిర్దయుడని నిందిస్తుంది. ఈ విషయానికి అక్షర రూపం కల్పించి ఆళ్వార్ రేపల్లెను తలపింపజేశాడు.

"వేయ్‌మరుతోళిణై మెలియు మాలో మెలివుమెన్ తనిమైయు-
యాదుం నోక్కా
కామరుకుయిల్‌గళుం కూవుమాలో కణమయిలవై కలందాలు
మాలో
అమరువినినిరై మేయ్‌క్కనీ పోక్కు ఒరుపగలాయిర
మూళియాలో

తామరై కణ్‌గళ్, కొండీర్‌దియాలో తగవిలై

తగవిలై యేనీకణ్ణా"50

(పెదుళ్ళవంటి భుజములు రెండును (విరహతాపమువలన) స్రుక్కినవికదా ! (విరహమును సహింపలేని) నా కృశీభూత శరీరమును. నాయేకాంతమును లక్ష్యపెట్టక కోయిలలు కూయుచున్నవికదా ! గుములుగా కూడిన నెమళ్లు అరచు చున్నవికదా! పశుగిణములను మేపుటకు నీవువెళ్లిడు ఒక పగలు వేయి యుగములగుచున్నదికదా ! కన్నుదమ్ములతో చూచి గాయపరచుచుంటివి కదా ! కృష్ణా నీవు కరుణామయుడవు కావు. ఇది నిక్కము.)

ఆండాళ్

స్వయంగా నాయిక అయిన గోదాదేవి రచించిన నాయికావచనాలు నూటనలభైయుకటి. మధుసూదనునితో తనకు పాణిగ్రహణము జరిగినట్టు కలగన్న ఈమె తన స్వప్నానుభవాన్ని చక్కగా ఆవిష్కరించింది.

"మత్తళంకొట్ట వరిసంగం నన్నూత ముత్తుడైత్తామం నిరైతాళ్న్ద,
పందర్ కేళ్
మైత్తునన్ నంబి మదుసూదన్‌వందైనై కైత్తలంత్తక్కనా
క్కండేన్‌తోళినాన్"51

(సఖీ మృదంగ వాద్యం మ్రోగుచుండగా, శంఖమూదబడు చుండగా బావయగు మధుసూదనుడు వచ్చి ముత్యాల సరులు వ్రేలాడుచున్న పందిరికింద పాణిగ్రహణ మొనర్చినట్లు నేను కలగంటిని.)

అన్నమయ్య

ఈయన కూడా నాయిక చెప్పినట్లు ఎన్నో కీర్తనలు రచించాడు. ఒక నాయిక తనను ఏలినవాడు రానందుకు విచారిస్తుంది. కారణం

తెలియక వాపోతుంది. తన నాయకుని గొప్పతనాన్ని తలచుకొని ఆతడు రానందువల్ల కలిగిన వగపును చెలికత్తెలతో వెళ్లబోసుకుంటుంది.

"ఏల రాఁడమ్మా యింతిరో వాఁ
డేల రాఁడమ్మ నన్నేలినవాఁడు

పచ్చని పులుగుల బండిమీద నుండు
పచ్చవింటి పిన్నబాలుని తండ్రి
పచ్చని చాయలఁబ్రాయసి బంగారు
పచ్చడము గట్టి(న) బాగైనవాఁడు

తెల్లని పులుగువైఁదిరుగ మరిగినట్టి
తెల్లని సతిపాలి దేవరతండ్రి
తెల్లని పరపురుపైఁ దేలిపొరలు వెట్టు
తెల్లని కన్నుల తెలివైనవాఁడు

కొండవింటివాని గుత్తగొనిన యట్టి
కొండుక పాయపుఁగూఁతురుతండ్రి
కొండలరాయఁడు కోనేటి తిమ్మయ్య
కొండ తలనెత్తి గుఱుతైనవాఁడు"52

(కులశేఖరాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్, అండాళ్ అన్నమయ్యల రచనల్లో నాయికా వచనం సమానంగానే కనిపిస్తూ ఉంది. తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్‌ల నాయికల వచనాలో ప్రత్యక్షంగానూ, కులశేఖరాళ్వార్, అండాళ్, అన్నమయ్యల రచనల్లో పరోక్షంగానూ నాయికల విరహం స్ఫురిస్తుంది.

5.12 అవస్థా నాయికలు : మన లక్షణ శాస్త్రం నాయికలను పలు విధాలుగా వర్గీకరించింది. శారీరక లక్షణాలు, అవస్థలు మొదలయినవి ఆధారంగా ఈ వర్గీకరణ జరిగింది. హస్తిని, పద్మిని, శంఖిని, చిత్తిని అని చతుర్విధనాయికల పేర్కొనడం జరిగింది. అన్నమయ్య సాహిత్యం లోనూ ఈ నాయికుల ప్రసక్తి ఉంది.

"కుందనంపుమై గొల్లెత తా
నెందును బుట్టని యేతరి జాతి

కప్పులు దేరేటి కస్తురి చంకల
కొప్పెర దుబ్బల గొల్లెత
చప్పుడు మట్టెల చల్లకమ్మేడిని
అప్పని ముందట హస్తిణి జాతి

యుంప వెంట్రుకల దొడ్డతురుముగల
గుంపెన నడుపు గొల్లెత
జంపుల నటనలఁజల్లలమ్మేడిని
చెంపల చెమటల చిత్తిణిజాతి

వీఁపున నఖములు వెడవెడనాఁటిన
కోపపుఁజూపుల గొల్లెత
చాఁపున కట్టిగఁజల్లలమ్మేడిని
చాఁపేటి యెలుగున శంకిణిజాతి

గారవమున వేంకటపతి కౌఁగిట
కూరిమిఁబాయని గొల్లెత
సారెకు నతనితో చల్లలమ్మేడిని
భారపుటలపుల పద్మిణిజాతి"53

అవస్థా భేదాలను బట్టి కూడా నాయికల వర్గీకరణ జరిగింది. వీటికి లక్ష్యప్రాయాలైన ఉదాహరణలు అన్నమయ్య సాహిత్యంలో కనిపిస్తాయి.

5.12.1 వాసక సజ్జిక : నాయకుని రాకకోసం ఎదురు చూస్తూ పడకటింటిలో వేచి ఉండే నాయిక వాసక సజ్జిక. నాయిక పడకటింట్లో దోమతెరమంచం మీద నాయకునికోసం నిరీక్షిస్తుంది. నాయకుడు ఎంతకూ రాడు. నాయిక బాధను చూడలేని ఆమె చెలిదూతికగా నాయకుని దగ్గరకు వెళ్తుంది. అతడు రానందుకు నిష్టురంగా మాట్లాడుతుంది. తమ చెలిదోమతెరలో అతనికోసం నిరీక్షిస్తున్న వైనం చెబుతుంది. అక్కడికి దయచేయుమంటుంది. కాబట్టి పైనుదహరించిన నాయిక వాసక సజ్జిక.

"ఈడేరె నీచలములు యింక రావయ్యా
యీడు మిగిలినవాఁడ వింక రావయ్యా

పంతగాఁడవౌదువు బలుదొర వౌదువు
యింత దడవు రావైతి వింక రావయ్యా
దొంతి నున్నది వలపు దోమ తెరలోపల
యింతి నీకెదురు చూచీ నింక రావయ్యా"54

5.12.2 అభిసారిక : సముచితాభరణ భూషితయై ప్రియుని అభిసరించి వెళ్లే నాయిక అభిసారిక. కామించిన నాయకుని కలుసుకొనేందుకు కామిని బయలుదేరుతుంది. ఆమె మనోహరుని అదృష్టాన్ని కొనియాడుతూ 'ఎక్కడికనివెళతావు' అని సఖీజనం వేళాకోళం చేస్తారు.

"కామించి నీవరుగఁ గలయు నాయకుఁడు నేఁ
డేమి భాగ్యము నేసెనే తరుణి

కాఁగిన గుబ్బలమీఁద కమ్మఁజెమటలఁదొప్ప
దోగిన పయ్యెద కొంగు. దూల గను
వే కాప్పున క్రొవ్విరులు దురిమి విట్టి
వీగుచు నీవెట వొయ్యేవే తరుణి

ఒప్పైన శిరసు మీఁదఁగుప్పళించిన జవ్వాది
చిప్పిలి చెక్కుల వెంటఁ జిందఁగను
అప్పళించిన కస్తూరిలప్పలు రాలఁగ నీ
విప్పుడెక్కడికి నేఁగవే వోతరుణి"55

5,12.3 ఖండిత: అన్యాంగనతో క్రీడించి వచ్చిన చిహ్నాలు గల నాయకుణ్ణి అధిక్షేపించి ఖండించే నాయిక ఖండిత. నాయకుడు ఇతర స్త్రీతో క్రీడించి వస్తాడు. ఆ గుర్తులింకా మానిపోనేలేదు. నాయిక కోపిస్తుందేమోనన్న అనుమానం అతనికి వస్తుంది. రాజీ కుదిర్చి సమాగమానికి ఏర్పాటు చేసేందుకు ఆమె చెలికత్తెను నియోగిస్తాడు. చెలికత్తె నాయకుని రాక గురించి నాయికకు తెలియజేస్తుంది. నాయిక మనసు రాజీపడలేదు. అతని దురాగతాలేకరువుపెట్టుంది. అతని పద్ధతిని ఖండించే ధారణలో అలాంటి మొనగాడు ఇక్కడికి వచ్చి తన నెందుకు పిలిచాడని ప్రశ్నిస్తుంది.

"మేకులు నావద్దనే మెరసీనా
యీ కతలెఱుఁగుదు నన్నేల పలిచీనే

సంగడిఁగూచుండి సరసములాడి యాపె
అంగము కస్తూరి పూఁతలంటించుకొనె

ఎంగిలి దేహముతోనే యీడకు విచ్చేసినాఁడు
యింగిత మెరిగితినన్నేల పిలిచీనే

నమ్మికలాపెకు నిచ్చి సయగారముననాపె
సొమ్ములు దాఁచెట్టు కొనెఁజూడగానే
అమ్మరోనా మంచముపై నాపెందాసునున్నవాఁడు
యెమ్మెలెల్లాఁ గంటి నన్ను నేల పిలిచీనే

చేరియాపె వాసన చూచిన చెంగలువబంతి
మేరతో దాఁచట్టుకుండి మీఁద వేసెను
యీరీతి శ్రీవేంకటేశుఁడిప్పుడిట్టె నన్నుఁగూడి
యీరాని చనవులిచ్చే నేల పిలిచీనే"56

5.12.4 కలహాంతరిత : నాయకుణ్ణి తిరస్కరించి తరువాత పశ్చాత్తాపంతో ఆత్మనింద చేసుకొనే నాయిక కలహాంతరిత. నాయకుడు సమీపిస్తాడు. ఆమె ఎందుకో అతన్ని తిరస్కరిస్తుంది. తన చేతులలో అతని మనసు గాయపరుస్తుంది. తరువాత నాయకుని గొప్పతనము, తన పరిమితత్వము ఆమెమదిలో మెదుల్తాయి. పశ్చాత్తాపంతో బాధ పడుతుంది. తన్ను తాను నిందించుకొంటుంది. తన తప్పిదానికి నొచ్చుకుంటూ నాయకుని క్షమాఔదార్యాలను కొనియాడుతూ అతనికి ఊరట కలిగిస్తుంది. అందువల్ల ఈ నాయిక కలహాంతరిత.

"ఎంత వాఁడవైన నిన్ను నింత సేసితి
యింతిని నాయపరాధా లెట్టోరిచే వయ్యా

చేర రమ్మంటే రానైతి చెక్కులు చేత గిల్తితి
గారవించగా నిన్ను గసరితిని

కూరిమి గొసరఁగాను కోపాన జంకించితిని
యీరీతి నాయపరాధా లెట్టోరిచే వయ్యా

మనసు నొప్పించితిని మాటలెల్లా నాడితిని
చెనకఁగా వద్దని పైజేయి వేసితి
వెనఁగితి నీతోడఁ బ్రేమము రెట్టించఁగాను
యెనసి నాయపరాధా లెట్టోరిచే వయ్యా"57

5.12.5 విప్రలబ్ధ : నాయకుడు రాకపోవడం వల్ల విరహంతో తపించే నాయిక విప్రలబ్ధ. నాయకుడు రాలేదు. నాయిక దూతికను పంపుతుంది. అయినా అతని జాడలేదు. అతని స్మృతులు మదిలో మెదులుతాయి. ఆమె తాపం అగ్గలమవుతుంది. సంయోగానంతర వియోగ విరహాలకు గురైన ఈ నాయిక విప్రలబ్ధ.

"పొద్దిఁక నెన్నఁడు వొడుచునొ పోయిన చెలిఁరాదాయను
నిదుర గంటికిఁదోఁపదు నిమిషం బొకయేఁడు

కన్నుల నవ్వెడి నవ్వులు గబ్బితనంబుల మాటలు
నున్నవి యొయ్యారంబులు నొచ్చిన చూపులును
విన్నఁదనంబుల మఱపులు వేడుక మీరిన యలపులు
సన్నపుఁజెమటలుఁ దలఁచిన ఝల్లనె నామనసు"58

5.12.6. స్వాధీన పతిక : తన వర్తనతో, వేర్పుతో నాయకుని మనసు స్వాధీనం చేసుకొని అతన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకొన్న నాయిక స్వాధీనపతిక. అలిమేలుమంగ తన చూపులతో, నవ్వులతో, రూపంతో, నాయకుని ఆలరిస్తుంది. సర్వము తనవశంలో ఉంచుకొన్న నాయకుణ్ణి

(వేంకటేశ్వరుణ్ణి) తనకు వశవర్తిగా చేసుకొంటుంది. ఇది అన్నమయ్య భావన. ఈ అలమేలు మంగ స్వాధీనపతిక.

"అలమేలుమంగ నీవభినవరూపము
జలజాక్షు కన్నులకు చవు లిచ్చేపమ్మా

గరుడాచలాధీశు ఘనవక్షమున నుండి
పరమానందసంభరితవై
నెరతనములు చూపి నిరంతరము నాథుని
హరుషించఁగఁజేసితి గదమ్మా

శశికిరణములకు చలువల చూపులు
విశదముగా మీఁద వెదచల్లుచు
రసికత పెంపునఁగరఁగించి యెప్పుడు నీ
వశము చేసుకొంటి వల్లభునోయమ్మా

రట్టడి శ్రీ వేంకటరాయనికి నీవు
పట్టపురాణివై పరఁగుచు
వట్టి మాఁకు లిగిరించు వలపుమాటల విభు
జట్టిగొని వురమున సతమైతివమ్మా"59

అవస్థా నాయికలకు లక్ష్య ప్రాయాలని చెప్పకోదగిన ఉదాహరణలు అన్నమయ్య రచనల్లోనే కనిపిస్తున్నాయి. ఆళ్వార్ల రచనల్లో కనిపించడంలేదు.

అన్నమయ్య ఆళ్వార్ల మధుర భక్తి రచనల్లో సామ్యాల కంటే వైషమ్యాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే భిన్నత్వంలో ఏకత్వ

మనదగ్గట్టు మధుర భక్తి ప్రాతిపదిక అయిన భక్తుడయిన నాయిక భగవంతుడయిన నాయకుణ్ణి చేరడానికి పరితపించే విషయం మాత్రం వీరి ఉభయుల రచనల్లోనూ సమానంగానే కనిపిస్తుంది.

సంగసాహిత్య ప్రభావం, ప్రాచీన తమిళ లక్షణ గ్రంథాల ప్రభావం ఆళ్వార్ల రచనా విధానానికి దోహదం చేసింది. సంస్కృత లక్షణ గ్రంథాల ప్రభావం, వాటికి లక్ష్య భూతమైన సాహిత్య ప్రభావం అన్నమయ్య రచనా వైఖరికి హేతువైంది. వీరుభయులలోనూ మధుర భక్తి మార్గావలంబనాసక్తి సమానంగానే ఉంది, కాబట్టి వీరి వస్తువు ఒకటే అయినా, రచనా విధానాలు భిన్నంగా రూపొందాయి.

## పద సూచికలు

1. డా. నారాయణరెడ్డి, సి. ఆధునికాంధ్రకవిత్వము. సంప్రదాయములు ప్రయోగములు, పు. 439.
2 పోతన. బమ్మెర, శ్రీమదాంధ్ర భాగవతము, సప్తమస్కందం, పద్యం. 18.
3. డా॥ నారాయణరెడ్డి. సి. ఆధునికాంధ్ర కవిత్వము, సంప్రదాయములు-ప్రయోగములు, పు. 439.
4. డా॥ గంగప్ప. యస్. క్షేత్రయ్య పదసాహిత్యం, పు. 175.
5. ఆనందవర్ధనుడు-ధ్వన్యాలోకం.
6. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగారసంకీర్తనలు, సం. 12-17.
7. కులశేఖరాళ్వార్, పెరుమాళ్ తిరుమొళి-ఆరాంతిరుమొళి, పద్యం 1.

8. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి, ఒన్బదాంపత్తు, ఇరండాం తిరుమొళి, పద్యం 7.

9. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుముళి, మూణ్ఱాంపత్తు, నాన్గాం తిరుమొళి, పద్యం 9.

10. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొళి, ఆరాంపత్తు, ముదల్‌తిరువాయ్‌మొళి, పద్యం 6.

11, ఆండాళ్, నాచ్చియార్‌తిరుమొళి, ఎట్టాంతిరుమొళి, పద్యం 4.

12. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగార సంకీర్తనలు, సంపుటం 12, కీర్తన 54.

13. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగారసంకీర్తనలు, సంపుటం 12, కీర్తన 133.

14. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి, ఇరండాంపత్తు, ఏళాంతిరుమొళి, పద్యం 3.

15. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొషి, మూణ్ఱాంపత్తు, ఏళాంతిరుమొళి, పద్యం 8.

16. నమ్మాళ్వార్-తిరువాయ్‌మొళి, ఒన్‌బదాంపత్తు, ఒన్బదాం తిరువాయ్‌మొషి, పద్యం 4.

17. ఆండాళ్-నాచ్చియార్ తిరుమొషి, పనిరెండాం తిరుమొళి, పద్యం 7.

18. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగారసంకీర్తనలు, సం. 12-172.

19. ఆండాళ్, నాచ్చియార్ తిరుమొళి, ముదల్‌తిరుమొళి, పద్యం 7.

20. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగారమంజరి, పుట 9.

21. తిరుమంగై ఆళ్వార్, పెరియ తిరుమొళి, మూణ్ఱాంపత్తు, ఆరాం తిరుమొళి, పద్యం 4.

22. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొళి, ముదల్‌పత్తు, నాన్గాం తిరువాయ్‌మొళి, పద్యం 6.

23. తిరుమంగై ఆళ్వార్, సిరియతిరుమడల్.

24. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొళి, ముదల్‌పత్తు, నాన్గాం తిరువాయ్‌మొళి, పద్యం 10.

25. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొళి, ఒన్బదాంపత్తు, ఏళాం తిరువాయమొళి, పద్యం 4.

26. ఆండాళ్-నాచ్చియార్ తిరుమొళి, ఎట్టాం తిరుమొళి, పద్యం 7.

27. తిరుమంగై ఆళ్వార్-పెరియతిరుమొళి, పత్తాంపత్తు, పత్తాం తిరువాయమొళి, పద్యం 5.

28. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొళి, ఆరాంపత్తు, ఎట్టాంతిరువాయ్‌మొళి, పద్యం 2.

29. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొళి, ఆరాంపత్తు, ముదల్‌తిరువాయ్‌మొళి, పద్యం 4.

30. అన్నమాచార్యుడు, తాళ్లపాక శృంగారసంకీర్తనలు, సంపుటం 19-229,

31. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగారసంకీర్తనలు, సంపుటం 17-180

32. తిరుమంగై ఆళ్వార్-పెరియ తిరుమడల్.

33. తిరుమంగై ఆళ్వార్-సిరియ తిరుమడల్.

34. నమ్మాళ్వార్ - తిరువాయ్‌మొళి, అయిందాపత్తు, మూన్రాం తిరువాయ్‌మొళి, పద్యం 10.

35. తిరుమంగై ఆళ్వార్, తిరునెడుం తాండగం, పద్యం 23.

36. ఆండాళ్-నాచ్చియార్ తిరుమొళి, ఆరాం తిరుమొళి, పద్యం 7.

37. అన్నమాచార్యుడు, తాళ్లపాక శృంగారసంకీర్తనలు, సంపుటం 15-34.

38. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొళి, మూన్రాంపత్తు, నాన్గాంతిరుమొషి, పద్యం 3.

39. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొషి, ఏషాంపత్తు, మూన్రాం తిరువాయమొషి, పద్యం 8.

40. కులశేఖరాళ్వార్, పెరుమాళ్ తిరుమొషి-ఆరాంతిరుమొషి, పద్యం 6.

41. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొషి, ఆరాంపత్తు, రెండాం తిరువాయ్‌మొషి, పద్యం 3.

42. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగార సంకీర్తనలు, సంపుటం 12-50.

43. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి, ఇరండాంపత్తు, ఏషాం తిరుమొళి, పద్యం 4.

44. పెరియాళ్వార్, పెరియాళ్వార్ తిరుమొళి, మూన్రాంపత్తు, ఏషాం తిరుమొళి, పద్యం 4.

45. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొషి, నాన్‌గాంపత్తు, నాన్‌గాం తిరు వాయ్‌మొషి, పద్యం 1.

46. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొషి, నాన్‌గాంపత్తు, ఆరాం తిరు వాయ్‌మొషి, పద్యం 6.

47. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగారసంకీర్తనలు, సంపుటం 17-180

48. కులశేఖరాళ్వార్, పెరుమాళ్‌తిరుమొళి, ఆరాంతిరుమొషి, పద్యం 2.

49. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి, ఎట్టాంపత్తు ఆయిందాం తిరుమొళి, పద్యం 9.

50. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొళి, పత్తాంపత్తు, మూణ్రాం తిరు వాయ్‌మొళి, పద్యం 1.

51. ఆండాళ్, నాచ్చియార్‌తిరుమొషి, ఆరాంతిరుమొషి, పద్యం 6,

52. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగారసంకీర్తనలు, సంపుటం 12-235.

53. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగారసంకీర్తనలు, సం. 12-92.

54. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగారసంకీర్తనబు సం. 20-109.

55. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగారబంకీర్తనలు, సం. 12-142.

56. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగార సంకీర్తనలు, సం. 13-25.

57. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగార సంకీర్తనలు, సం. 17-565.

58. అన్నమాచార్యుడు. తాళ్లపాక, శృంగార సంకీర్తనలు, సం. 12-138.

59. అన్నమాచార్యుడు, తాళ్లపాక, శృంగార సంకీర్తనలు. సం. 12-160.

# 6. అధ్యాత్మ తత్త్వం

6.0 అన్నమయ్య, ఆళ్వారులు కూడా విశ్వ విరక్తులు, భగవదను రక్తులు, భాగవతాసక్తులు. వీళ్లలో పారమార్థిక చింతన పరాకాష్ఠనందు కొంది. అధ్యాత్మ తత్త్వంగా రచనల్లో చోటు చేసుకొని ప్రజాబాహుళ్యానికందుబాటులోకి వచ్చింది.

పుట్టడం, పెరగడం, సంతానోత్పత్తికి పూనుకోవడం, జరాభారంతో క్రుంగిపోవడం, మరణించడం, జంతువుల్లోనూ, మానవుల్లోనూ సమానంగానే కనిపిస్తాయి. అయితే తక్కిన జీవరాసులనుంచి మానవుణ్ని వేరు చేసే అంశం ఒకటుంది. అదే మానవునికి వరప్రసాదంలా లభించిన వివేచనా శక్తి. దాని సహాయంతో అతడు భౌతికంగాను, పారమార్థికంగాను ఎంతో పురోభివృద్ధి సాధించాడు. సుఖము-దుఃఖము, వెలుగు, చీకటి వేర్వేరుగా గుర్తించగలిగాడు. దుఃఖాన్ని కలిగించే అంశాలు పరిహరించి కేవల సుఖాన్ని పొందేందుకు ప్రయత్నించాడు.

ప్రాకృతిక దశ (State of Nature)నుంచి మానవుడు క్రమంగా పురోగమించాడు. అతని వేషభాషల్లోను, ఆహార విహారాల్లోను, ఆచార

వ్యవహారాల్లోను గణనీయమైన మార్పులు వచ్చాయి, ఎన్నో సౌకర్య సాధనాలు సమకూర్చబడ్డాయి. విజ్ఞానశాస్త్రం విరివిగా పెరిగింది. అయినా ప్రకృతినంతటిని అదుపాజ్ఞలలో వుంచుకొనేందుకు వీలుపడ లేదు.

మానవుని ఇష్టానికి విరుద్దంగా సుఖ దుఃఖాలు ఒకటి తర్వాత ఒకటి వస్తూ పోతూ వుంటాయనే విషయం తెలియవచ్చింది. ప్రకృతి శక్తులనేగాక తన మనసును ఇంద్రియాలను కూడా లోబరుచుకోలేక పోతున్న విషయం మానవునికి బోధపడింది. అన్నిటికీ పైగా ఒక శక్తి ఉందని దానిచేతనే ఈ అఖిలమూ నిర్వహింపబడుతూ వుందని అనిపించింది. ఈ ప్రపంచమంతా ఒక బూటకనాటక రంగమని ప్రాణులంతా ఆ అతీత శక్తి దర్శకత్వంలో నటన సలిపే పాత్రధారులనే అభిప్రాయం కలిగింది. 'All the world's a stage, and all the men and women merely players'1

మానవుని జీవితం అందులోని దశలు క్షణికాలనిపించాయి.

"క్షణం బాలో భూత్వాక్షణమపి యువా కామరసికః
క్షణం విత్తైర్హీనః క్షణమపి చ సమ్పూర్ణ విభవః
జరా జీర్ణైర్నట ఇవ వలీమణ్డిత తను
ర్నరస్సంసారాన్తే విశతి యమధానీయవనికామ్"2 అశాశ్వతమైన సుఖా

భాసంకంటే శాశ్వత సుఖాన్ని పొందాలనే ఆరాటం అధికమైంది. జనన మరణ వలయ పరిమితమైన పాత జీవితానికంటే తద్భిన్నమైన కొత్త జీవితం మీద కోరిక పెరిగింది. పర్యవసానంగా మానవునిలో అధ్యాత్మ తత్త్వ జిజ్ఞాస మొగ్గతొడిగింది.

అధ్యాత్మతత్త్వం అనే సంయుక్త పదాన్ని మూడు పదాలుగా విడదీయవచ్చు. అధి, ఆత్మ, తత్త్వం.

విజ్ఞాన సర్వస్వము 7వ సంపుటంలో ఆత్మ శబ్దానికి సంబంధించి ఈ క్రింది విధంగా చర్చింపబడివుంది.

"ఉపనిషత్పూర్వ వైదిక వాఙ్మయమున ఆత్మమను పదము మొదట మానవుని యంపలి శ్వాసమును, లేదా ప్రాణమును పిమ్మట విశ్వాప్మను, అటు పిమ్మట జీవాత్మను సూచించుటకై వాడబడి యున్నట్లు కాన్పించును. ఉపనిత్తులలో సైతము కొన్ని తావులందీ యాత్మ శబ్దము బుద్ధియను నర్థమునను (కఠోపనిషత్తు 6 7) శరీరమను నర్థమునను (తైత్తిరీయ 1.5. 1. ఐతరేయ 2. 1 ఛాందోగ్య 2.22.2 బృహదారణ్యక 1.2.4. 7. , 1.6.1 (ప్రాణమను నర్థమునను (ప్ర. 3. 6) ప్రయోగింపపడీ యున్నతి. ఐనను విశ్వము యొక్క పరమతత్త్వమును దెలవుటకై నాధారముగ బ్రహ్మమును పదమును, మానవుని పరమతత్త్వము సూచించుటకై ఆత్మమును ఉపనిషత్తులు ఉపయోగించును. కాని ఆత్మ, బ్రహ్మము అనునవి రెండును ఒకటియే యని అవి నొక్కివక్కాణించు చున్నవనుటకు ఆత్మయే బ్రహ్మము అనుట ఉపనిషదభిప్రాయమనుటకు సందియము లేదు"3.

అధి, అనే శబ్దానికి పైన-అని సంస్కృతాంధ్ర నిఘంటుకారుడు అర్థనిర్వచనం చేసి ఉన్నాడు.4

పై అంశాలన్నీ దృష్టితో ఉంచుకొని ఆలోచిస్తే అధ్యాత్మతత్త్వం అంటే సర్వోన్నతము, సర్వాధికము అయిన బ్రహ్మతత్త్వమని చెప్పుకో వచ్చు. క్రమంగా అధ్యాత్మతత్త్వపరిధి విస్తృతమైంది. బ్రహ్మ

తత్త్వానికి సంబంధించిన అంశాలే కాక బ్రహ్మతత్త్వాన్ని తెలుసుకోవడానికి, బ్రహ్మను చేరుకోవడానికి ప్రతిపాదింపబడే అంశాలన్నీ కూడా అధ్యాత్మతత్త్వం పరిధిలోకి వచ్చాయి. ఈ అధ్యాత్మతత్త్వానికి భక్తి, జ్ఞాన, వైరాగ్యాలు అంగాలుగా చెప్పుకోవచ్చు.

6.1. భక్తి :

వివిధ మతాల్లోను, దర్శనాల్లోను భక్తి ప్రముఖస్థానం వహించింది. జీవుడు దేవునికి చేరువ కావడానికి తోడ్పడే మహోన్నత సాధనం భక్తి. కాబట్టి "మోక్ష సాధన సామగ్ర్యాం భక్తిరేవ గరీయసీ", అని ప్రసిద్ధి పొందింది. భక్తి వైశిష్ట్యాన్ని గురించి భాగవత మిలా చెబుతుంది.

"విను మంభోజ, భవుండు మున్ను మదిలో వేదంబు
ముమ్మాఱుధ
ర్శన యజ్ఞత్యమం తోడ నెంతయుఁబరామర్శించి మోక్షంబు ద
క్కిన మార్గంబున వెంట లేదనుచు భక్తిం జెంతసేసినా జనా
ర్దను, నాత్మాకృతి నిర్వికారుఁ డగుచుం దన్మార్గనిర్ణేతయై"5

కర్మ, జ్ఞాన, యోగాలకంటె గూడ భక్తి యెంతో శ్రేష్ఠమైందని నారదుడు అభిప్రాయపడ్డాడు. "సాతు కర్మజ్ఞాన యోగ్యేభాగ్యాధో ధికతరో"6

నారదుడే గాక పలువురు మహాపురుషులు కూడా భక్తి మహోత్కృష్టమైందని చెప్పినట్టు నారద భక్తి సూత్రాల్లో వుంది. "ఇత్యేవం వదంతి, జన జల్వ నిర్ణమా ఏక మతాః కుమారవ్యాస శుక శాండిల్య గర్గవిష్ణుకాండిన్య శేషోద్ధవారుణి బలి హనుమద్విభీషణాది యోభక్త్యాబోధ్యాః"7

భక్తి పదనిర్వచన మీ విధంగా ఉంది. "భజ్"-ధాతువుకు'క్తి' ప్రత్యయము చేరి భక్తి అనే శబ్ద మేర్పండిందని పండితులు చెబుతారు. 'భజ్' అంటే భజించడం, సేవించడం, ప్రేమించడం, అర్పించడం అని అనేకార్థాలు చెప్పబడ్డాయి. విజ్ఞులనేకులు కూడా భక్తిని పలు రకాలుగా నిర్వచించారు.

దైవార్చనాదుల్లో ఉన్న అనురాగమే భక్తి అని వ్యాసుడన్నట్టు నారదుడు సూత్రీకరించాడు. "పూజాదిష్వనురాగ ఇతి పారాశర్యః"8 దైవ కథల్లోని అనురాగమే భక్తి అని గర్గుడు భావించినట్టు కూడా నారదుడు పేర్కొన్నాడు. "తథాష్యేతి గార్గః" ఈశ్వరాను రక్తే భక్తి అని శాండిల్యుడు భావించాడు. "సాపరాను రక్తి రీశ్వరే" భగవద్విస్మృతి కలిగినప్పుడు యేర్పడే వ్యాకులతే భక్తి అని నారదుని మతము. "నారదస్తు తదర్పితాఖిలా బోదితా తద్విస్మరణే పరమ వ్యాకులతేతి".

విజ్ఞాన సర్వస్వములో భక్తిని గురించిన పలువురి అభిప్రాయాలు యివ్వబడివున్నాయి.

"భగవంతుని యెడ నిర్హేతుకము, నిష్కామము, నిరంతరమునైన పరిశుద్ధప్రేమయే భక్తి అని భాగవత ప్రవచనము" "అవి-వేకులకు ఇంద్రియార్థములందు ఎట్టి ప్రీతి కలదో అట్టి ప్రీతిని భగవంతుని యందుంచుకొనుట భక్తియగునని" ప్రహ్లాదుని ఉపదేశము. (విష్ణు పురాణము) "సర్వస్వరూపాను సంధానము లేదా ఆత్మ నిష్ఠయే భక్తి" అని శ్రీ శంకరులు వచించినారు. వివేక చూడామణి గీతాభాష్యము 18-541 "నిరవధికానంతాన వద్య కళ్యాణ గుణ సంపన్నుడను జ్ఞానముతో తన యందుగాని తనవారి యందుగాని తుదకు సమస్తవస్తువు లందుగాని తనకుండు ప్రీతికంటె అనేక రెట్లు అధికమగు ప్రీతితో వేల

కొలది అంతరాయములు వచ్చినను పట్టువదలక నిరంతరము భగవంతునియెడ తన ప్రేమను ప్రవహింపజేయుటయే భక్తి" అని శ్రీమద్రామానుజులును, ఏస్నేహము జ్ఞానపూర్వకము నిత్యము అనన్యము అగునో అట్టి స్నేహము భక్తియగు"9నని శ్రీ మధ్వాచార్యులును తెలిపినారు.

పై పండిత నిర్వచనాలు దృష్టిలో ఉంచుకొని ఆలోచిస్తే ఎంతో ఆర్ద్రతతో అనిర్వచనీయమైన ప్రేమతో పలురకాలుగా భగవంతునితో నెలకొల్పుకొనే సంత్సంబంధమే భక్తి అని తేలుతుంది.

ఈ భక్తిలోని రకాలను గురించి పలువురు భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చివున్నారు. సత్త్వరజస్తమోగుణభేదాలును బట్టిగాని, ఆర్త జిజ్ఞాస, అర్థార్థి అని మనస్తత్త్వ భేదాలను బట్టిగాని, భక్తిని మూడు విధాలుగా విభజించవచ్చునని పెద్దలు పేర్కొన్నారు. పంచ విధభక్తులను గురించి విజ్ఞాన సర్వస్వం వివరిస్తుంది. ఇది 1. శాంతభక్తి, 2. దాస్యభక్తి, 3. సఖ్యభక్తి, 4. వాత్సల్యభక్తి, మధురభక్తి.10.

అన్నమయ్య కూడా పలు భక్తి రకాలను పేర్కొని ఉన్నాడు.

"నానా భక్తులివి నరుల మార్గములు
యేనె పాననైనా నాతఁడియ్యకొను భక్తి ॥ పల్లవి ॥

హరికిఁగా వాదించుటది ఉన్మాద భక్తి
పరులఁగొలువకుంటే పతివ్రతా భక్తి
అరసి యాత్మఁగనుటదియే విజ్ఞానభక్తి
అరమరచి చొక్కుటే ఆనందభక్తి ॥ నానా ॥

అతిసాహసాల పూజ అది రాక్షసభక్తి
అతని దాసుల సేవే అదియే తురీయభక్తి
క్షితి నొకపని గోరి చేసుటే తామసభక్తి
అతడే గతని వుండుటది వైరాగ్యభక్తి ॥ నానా ॥

అట్టె స్వతంత్రుఁడౌటే అది రాజసభక్తి
నెట్టన శరణనుటే నిర్మలభక్తి
గట్టిగా శ్రీవేంకటేశుకైంకర్యమే సేసి
తట్టుముట్టులేనిదేతగ నిజభక్తి11 ॥ నానా ॥

నారదుడు పదకొండు విధాల భక్తిని ప్రతిపాదించాడు. గుణ మాహాత్మ్యాసక్తి, రూపాసక్తి, పూజాసక్తి, స్మరణాసక్తి, దాస్యాసక్తి, సఖ్యాసక్తి. కాంతాసక్తి, వాత్సల్యాసక్తి, ఆత్మనివేదనాసక్తి, తన్మయతాసక్తి, పరమ విరహాసక్తి. రూపకథాప్యేత్ దశదాభవతి.12

భాగవతం తొమ్మిది (నవవిధ) భక్తులను గురించి ప్రస్తావించింది.

"శ్రవణం కీర్తనం. విష్ణోస్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనమ్"13

ఇతి పుంసార్పితా విష్ణో భక్తి స్వాన్నవలక్షణం క్రియతే భగవత్యద్ధ్యాతన్మయే ధీత ముత్తమమ్"14

భాగవతం ప్రతిపాదించిన పై తొమ్మిది సుప్రసిద్ధ భక్తి విధాలను దృష్టితో పెట్టుకొని ఆళ్వారులు అన్నమయ్య రచనలు సాగించిన తీరు తెన్నులిప్పుడు తులనాత్మకంగా పరిశీలించవలసి ఉంది.

### 6.1.1 శ్రవణభక్తి :

శ్రవణం అంటే వినడం. భగవంతుని గుణాలు, లీలలు, కథలు వింటుండడమే శ్రవణభక్తి ముఖ్య లక్షణం. భగవంతుని గూర్చి

తదేకంగా వినడం వల్ల అతనికి సంబంధించిన భావాలు మనసులో ప్రవేశిస్తాయి. మనసు భగవదున్ముఖమౌతుంది. ప్రాపంచిక విషయాలను అధిగమించి ఉన్నత స్థితికి చేరుకుంటుంది. నిరతిశయ బ్రహ్మానందంలో ఓలలాడుతుంది. శ్రవణ భక్తికి యింత వైశిష్ట్యం ఉండబట్టే పలువురు దాన్ని సమర్థించారు. భాగవతంలో కూడా పలుచోట్ల శ్రవణ భక్తిని కొనియాడటం తన్విముఖతను నిరసించడం జరిగింది . . . . . . అత్మరూపకుడగు హరికథామృతమును, కర్ణపుటంబుల కాంక్షదీర, గ్రోలుచుండెడు ధన్యులు, కుటిల బహుళ, విషయ మలినీకృతాంగముల్ వేగవిడిచి విష్ణుదేవుని చరణారవింద యుగము, కడకుఁజనుదురు సిద్ధంబు కౌరవేంద్ర"15 "విష్ణుకీర్తనములు వినని కర్ణంబులు గొండల బిలములు కువలయేశ"16, "మురవైరి కథలను ముదితాశ్రురోమాంచ మిళితమై యుండని మేనుముద్దు"17 భక్తులు, భాగవతులు అయిన కవులెందరో ఈ శ్రవణ భక్తిని మిక్కిలి శ్లాఘించారు.

ఆళ్వారులు, అన్నమయ్యలు కూడా శ్రవణ భక్తిని గూర్చి ప్రస్తావించారు.

పొయ్గై ఆళ్వార్ :

మూడు పద్యాల్లో ఈయన శ్రవణ భక్తిని శ్లాఘించాడు. భగవంతుని గూర్చి వినుమని తన చెవి కూడా అతనిని ప్రేరేపించినట్లు ఈ ఆళ్వారు చెప్పడం అద్భుతమైన భావన.

"శెవి కేళున్నుమ్
పూణారమ్ పూండాన్ పుకళ"18

(చెవి హారాద్యాభరణ ధరుని (విష్టుదేవుని) కీర్తిని వినుమనును)

తిరుమళిశై ఆళ్వార్ :

ఈయన ఒకే ఒక పద్యకలో శ్రవణ భక్తిని కొనియాడాడు. శ్రవణము ద్వారా మోక్షాన్ని పొంది పాప తాపాలనుండి విముక్తులు కమ్మని లోకులనుద్బోధించాడు.

"శండమండలత్తి నూడు నెంఱ్రు వీడు వెట్రుమేల్
కండు వీడిలాద కాదల్ ఇన్బనాళు మెయదువీర్
పుండరీకపాదపుణ్యకీర్తి నుం చెవి మడుత్తు
ఉండునుమ్ మురవినైత్తుయరుళ్ నీంగియుమ్ మినో"19

(సూర్య మండల మధ్య మార్గమున వెళ్లి మోక్షమును పొంది (పరమపదమును పొంది) (ఆచట) ఎన్నటికీ నశింపని భక్తి ఫలితమగు కైంకర్యానందమును నిత్యమును పొంద దలచితిరేని పుండరీక పాదుని పుణ్యకీర్తిని మీ కర్ణపుటములార గ్రోలి మిఘోర పాప సంజనిత దుఃఖమునుండి విముక్తులై ఉజ్జీవింపుడు)

కులశేఖరాళ్వార్ :

ఈయన మూడు పద్యాలలో శ్రవణ భక్తిని సమర్థించాడు. అచ్యుతుని కథలను వినుమని తన కర్ణయుగాన్ని ఈ ఆళ్వార్ కోరాడు.
"యాచ్యుత కథాః శ్రోత్రద్వయత్వం శృణు"20

తిరుమంగై ఆళ్వార్ :

ఈ ఆళ్వార్ ఒక పద్యంలో శ్రవణభక్తిని ప్రశంసించాడు. విష్ణువును గూర్చి వినని వీనులుకావని విస్పష్టంగా గర్హించాడు.

............తొండరిక్కాని యానై

కేళాచ్చెవిగళ్ సెవియల్ల కేట్టామే"21

(దాసులకు మధురమైన వానిని (విష్ణుదేవుని) వినని చెవులు చెవులుకావు (అని బుధులచే) విని యుంటిమి)

అన్నమయ్య :

అన్నమయ్యకూడా అనేక కీర్తనలలో శ్రవణ భక్తిని శ్లాఘించాడు. విష్ణు కథలను వినుమని తన వీనులనుద్బోదించాడు విశ్వజనులకు కూడా విజ్ఞప్తిచేశాడు. భగవత్కథాశ్రవణ వైశిష్ట్యాన్ని ఎలుగెత్తి చాటాడు.

"వీనులాలా యేపొద్దు విష్ణుకథలే వినరో"22

"వినరో భాగ్యము విష్ణుకథ'23

"వినికి గనవలసినను విష్ణుకీర్తన చెవికి

వినికి చేసిన నదియె వేదాంత బోధ"24

పొయ్గై ఆళ్వార్, తిరుమళిశై ఆళ్వార్, కులశేఖరాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, అన్నమయ్యలు మాత్రమే శ్రవణ భక్తిని స్పృశించారు. తమ చెవులను ప్రపంచ ప్రజలను విష్ణుదేవుని కథలు వినవలసిందిగా ఉద్బోధించారు. పొయ్గై ఆళ్వార్ చెవులు విష్ణుదేవుని వినుమని అతనిని ప్రేరేపించినట్టు చెప్పడం విలక్షణంగా కనిపిస్తూ ఉంది. తక్కిన ఆళ్వారు లెవరూ శ్రవణ భక్తిని ప్రస్తావించలేదు.

6.1.2 కీర్తన భక్తి ;

కీర్తించడం అంటే పొగడడం, కొనియాడడం, వినుతించడం అని చెప్పుకోవచ్చు. భగవత్ కీర్తిని గానం చేయడమే కీర్తన భక్తి

ప్రధాన లక్షణం. భగవంతుని కీర్తిని పెంచే అతని లీలలను కొనియాడడం ఈ పద్ధతిలో ముఖ్యమైన అంశం. ఈ పద్ధతిని సమర్థిస్తూ ఎంతోమంది రచనలు సాగించారు. భగవన్నుతి చేయక పోవడం వైన్యమని, భాగవతం భావించింది.

"చక్రి పద్యంబులఁజదువని జిహ్వలు
గప్పల జహ్వలు గౌరవేంద్ర"25
"ఘన వి పద్గాఢాంధకారంబు లడఁగునే
పద్మాక్షనుతిరని ప్రభలు లేక? "26
"వైకుంఠుఁబొగడని వక్త్రమే
ఢమఢమ ధ్వని తోడి ఢక్క గాక"27

కీర్తన భక్తిని కొనియాడిన పలువురు భక్తులలో అన్నమయ్య, ఆళ్వార్లు కూడా ఉండటం గమనార్హం.

పొయ్గై ఆళ్వార్ :

కీర్తన భక్తిని సమర్థిస్తూ ఈయన చెప్పిన పద్యాలు ఆరు. కీర్తనకుపకరణమైన తన నాలుకే భగవంతుని కీర్తించుమని ప్రేరేపించునట్లు ఈ ఆళ్వార్ తెలిపి ఉండటం కీర్తనా వైశిష్ట్యాన్నే సూచిస్తుంది.

"నాలవ న్దన్
పణ్బాలిత్తోళ్ పరవి ఏత్తెన్నుమ్"28

(నాలుక అతని (విష్ణుదేవుని) మిక్కిలి సుందరమైన భుజములను శ్లాఘించి కీర్తించుమనును)

పూదత్తాళ్వార్ :

కీర్తనను శ్లాఘిస్తూ ఇరవై మూడు పద్యాలు వ్రాసిన ఈయన భగవంతుని కీర్తించడమే నాలుకకు విధించిన కృత్యమని ధ్వనింప చేసాడు.

"అవన్ పేర్ ఓదువదే నావినాళోత్తు"29

(అతని (విష్ణుదేవుని) నామములను కీర్తించుటే జిహ్వకు వాచ్యము)

పేయాళ్వార్ :

కీర్తన భక్తిని ప్రోత్సహిస్తూ ఆరు పద్యాలు చెప్పిన ఈ ఆళ్వార్ (నాలుక వలన ప్రయోజనం భగవంతుని కీర్తించడమే అని స్పష్టం చేశాడు.

"వేంగడత్తు మన్నుం కుడనయంద
కూత్తనాయ్ నింద్రాన్ కురై కళలే కూరువదే
నాత్తనాళుళ్ల నలమ్"30

వెంకటాచలమున ఉత్సాహముతో కుంభ క్రీడ సలిపిన వాడుగా (కృష్ణుడుగా) నిలిచి నిత్యవాసము చేయువాని (వేంకటేశ్వరుని) ఆభరణముగల పాదములను కీర్తించుటే జిహ్వద్దిష్టప్రయోజనము)

తిరుమళిశై ఆళ్వార్ :

కీర్తనకు సంబంధించి ఇరవై రెండు పద్యాలు రాసిన ఈ ఆళ్వార్ కీర్తనా వైముఖ్యాన్ని నిరసించాడు. తన్విముఖులను నిందించాడు.

"తారకై యుళ్ వానోర్
పెరుమానై ఏత్తాదవేయ్‌గాళ్"31

(తారాపథ నాథుని (పరమపథనాథుని) కీర్తించని పిశాచులారా !)

తొండరడిప్పొడి ఆళ్వార్ :

భక్తాంఘ్రిరేణువు పద్యత్రయంతో కీర్తనను శ్లాఘించాడు. భగవంతుని కీర్తించక పోవడం నైచ్యమని ధ్వనింపజేస్తూ ఆత్మనింద చేసుకున్నాడు.

"తీదిలా మొళిగళ్ కొండు ఉన్ తిరుగ్గుణంశెప్పమాట్టేన్"32

(సు శబ్దములతో నీ గుణములను కీర్తించను)

కులశేఖరాళ్వార్ :

కీర్తనకు సంబంధించి పన్నెండు పద్యాలు రాసిన ఈయన భగవంతుని కీర్తించుమని తన నాలుకను కోరాడు.

"జిహ్వే కీర్తయ కేశవం"33

తిరుమంగై ఆళ్వార్ :

యాళై పద్యాల్లో కీర్తనను ప్రస్తావించిన ఈయన భగవంతుని కీర్తించని భాష భాషకాదని భావించాడు.

"మాలై వణంగి అవన్ పెరుమై పేసాదార్
పేచ్చేన్నుమ్ ప్రేచ్చెల్ల కేట్టామే"34

(విష్ణువుకు నమస్కరించి అతని మాహాత్మ్యమును గూర్చి భాషించని భాష భాషకాదు (అని బుధులచే) విని యుంటిమి)

పెరియాళ్వార్ :

విష్ణుకీర్తిని గానం చేసే శక్తిని ప్రసాదించ వలసిందిగా విష్ణువును కోరిన విష్ణుచిత్తుడు ఇరవై అయిదు పద్యాలలో కీర్తనను గురించి ప్రస్తావించాడు.

"నన్ణమాల్ వరై య్యే కుడై యాగ మారి కాత్తపనేమధుసూదా
కణ్ణకేకరికోళ్ విడుత్తానే కారణాకళిగ్గట్టపిరానే
ఎణ్ణువార్డిరై కళై వానే పత్తరుం పెరుం కీర్తియినానే
నణ్ణి నాణునైన్ని నాడొరునేత్తుమ్ నన్మైయే యరుళ్
శెయ్యంబిరానే"35

(కొంత గొడుగుగా వర్షమునుండి కాపాడినవాడా ! మధుసూదనా ! కృష్ణా గజేంద్రదుఃఖహరా ! సర్వమూలకారణా ! గజాంతకా ! స్మరించువారి కష్టము పోగొట్టువాడా ! కొనియాడవీలుగాని కీర్తిగలవాడా ! ప్రభూ ! నిన్నాశ్రయించి రోజూ కీర్తించే మహద్భాగ్యాన్ని ప్రసాదించు.)

నమ్మాళ్వార్ :

కీర్తనకు సంబంధించిన శఠారి పద్యాలు డబ్బై ఎనిమిది. అవసాన కాలంలో కూడా భగవంతుని కీర్తించాలని ఈయన అభిలషించాడు

"ఐయార్ కండ మడైక్కలుం నిన్ కళల్
ఎయ్యాదేత్త అరుళ్ శెయ్యనక్కే"36

(కంఠద్వారమున జఫము అడ్డుబడి నప్పటికి నిర్విరామంగా నీ పాదాన్ని కీర్తించేట్లు నన్ను అనుగ్రహించుము.)

ఆండాళ్ :

పదహారు పద్యాల్లో కీర్తన భక్తిని స్పృశించిన గోదాదేవి దాని మహిమను కూడా వెల్లడి చేసింది.

"........దామోదరనై
తూయోమాయ్ నందు నాం తూమలర్‌తూవిత్తొళుదు
వాయినాల్ పాడి మనత్తినాల్ సిందిక్క
పోయపిళ్ళైయుం పుగుదరువానిన్‌న్ననవుమ్
తీయనిల్ తూశాకుం శెప్పు ఓల్‌పార్ ఎంపావాయ్"37

(మనము పరిశుద్ధులమై దామోదరుని సమీపించి సత్కుసుమములను చల్లి, సేవించి, నోరారా పాడి, మనసారా స్మరించగా ప్రారబ్ద ఆగాము లన్నియు అగ్నిలో పడిన దూది పింజలవలె వినాశమగును (నశించును)

అన్నమయ్య :

తాను రచించిన ఎన్నో కీర్తనలలో కీర్తనా పద్ధతిని అన్నమయ్య కొనియాడి ఉన్నాడు. దాని ఘనతను బహువిధాలా సాటి చెప్పాడు.

"విందుల కుడుపులువిష్ణుకీర్తనము
చందపు వైకుంఠ సంబళము"38
"తగు సంకీర్తన గురి తపమునకు"39
"సంకీర్తనే ధనము"40

(తిరుప్పాణాళ్వార్, మధుర కవి ఆళ్వార్, మిగహా ఆళ్వార్లందరూ, అన్నమయ్య, కీర్తన భక్తిని సమాచరించారు. కీర్తించక పోవడం హైన్యమని ధ్వనింప జేశారు. కీర్తనా మాహాత్మ్యాన్ని వెల్లడించారు.

### 6.1.3 స్మరణ భక్తి :

నిరంతరమూ భగవంతుని మనసారా స్మరించడమే స్మరణభక్తి. తదేకంగా దేవుని ఆకార, చేష్టలను స్మరించడం వల్ల మనసు ఏకాగ్ర మవుతుంది. తన్మయత్వం కలుగుతుంది. అనిర్వచనీయమైన ఆనందం చేకూరుతుంది.

భగవత్ స్మరణా వైశిష్ట్యాన్ని తెలుపుతూ, స్మరణావశ్యకతను ఉద్ఘాటిస్తూ తద్వైముఖ్యాన్ని తీవ్రంగా నిరసిస్తూ పలువురు రచనలు చేశారు.

"బిడ్డ పేరు పెట్టి పిలుచుట విశ్రామ
కేళినైన మిగుల గౌలినయినఁ
బద్యగద్యగీత భావార్థములనైనఁ
గమల నయనుఁ దలఁపఁ గలుష హరము"41
"దేవ దేవుని చింతించు దినము దినము"42
"చక్రి చింతలేని జన్మంబు జన్మమే
సరళ సలిల బుద్బుదబు గాక'43

ఆళ్వార్లు పలువురు, అన్నమయ్య స్మరణ భక్తిని సమర్థిస్తూ రచనలు చేశారు.

పొయ్‌గై ఆళ్వార్ :

స్మరణ భక్తిని ప్రతిపాదిస్తూ ఏడు పద్యాలు రచించిన ఈయన హరి నామాన్ని స్మరించమని అవని జనులను కోరాడు.

"అరియాయిరున్దాన్ తిరుణామ మెణ్"44

(మంగళకరమైన హరినామమును స్మరించుము)

పూదత్తాళ్వార్ :

స్మరణ భక్తికి సంబంధించి తొమ్మిది పద్యాలు చెప్పిన ఈయన కూడా విష్ణు పాదములను సంస్మరించుమని విశ్వజనులకు విజ్ఞప్తి చేశాడు.

"నీర్ నినైమిన్ కణ్డీర్-తిరుప్పాలింద
ఆగత్తాన్ పాదమ్"45

(శ్రీ దేవి పొలుచు వక్షము గలవాని పాదములను స్మరించండి)

పేయాళ్వార్ :

నాలుగు పద్యాలలో స్మరణ భక్తిని స్పృశించిన ఈ ఆళ్వార్ కృష్ణుని సంస్మరించుమని మనసును ప్రబోధించాడు.

"వాణన్ తోళ్ సెత్రాన్ కళళే
నిరై శెయ్దెన్ నెంజేనిన్తై"46

(మనసా ! బాణాసురుని భుజములను ఖండించిన వాని (కృష్ణుని) పాదములనే చక్కగా సంస్మరించుము)

తిరుమళిశై ఆళ్వార్ :

స్మరణ భక్తిని కొనియాడుతూ భక్తి సారము ఇరవై పద్యాలు చెప్పాము. తన మనస్సుకు ఏకాగ్రత కలిగి విష్ణువును సంస్మరించేటట్లు సంకల్పించవలసిందిగా ఈ ఆళ్వార్ నారాయణుని కోరాడు.

"ఇరన్దురై ప్పదుండు వాళి ఏమనీర్ నిరత్త మా
వరన్ తరున్ తిరుక్కురిప్పిల్ వైత్తవాగిల్ మన్నుశీర
పరందసిద్దై యె (నిని) న్రను నిన్న పాదపంకయమ్
నిరంతరం నినై ప్పదావి నీనినై క్క వేంటుమే"47

(మహార్ణవ జలవర్ణుడగు స్వామీ ! యాచనా పూర్వకముగా నివేదించ వలసిన సంగతొకటున్నది. గొప్పవరములనొసగు కరుణ నీ చిత్తము నందుండినచో యదేచ్ఛగా తిరిగి నా మనసు ఒకచోట లగ్నమై నిలిచి నీ పాద పంకజములను నిరతము సంస్మరించునట్లు నీవు సంకల్పించవలె. నీకు స్వస్తియగుగాక.)

తొండరడిప్పొడి ఆళ్వార్ :

ఈ ఆళ్వార్ ఒకపద్యంలో భగవత్స్మరణ పాపహరమని స్పష్టం చేశాడు.

"తిరుమార్చనినైచ్చిందయుళ్ తిగళవైత్తు
మరువియమనత్తరాగిల్ మానిలత్తుయిర్గళెల్లాం
వెరువురకొఒంఱ్రు సుట్టిట్టు ఈట్టియవినయరేలుం
అరువినైప్పయనదుయ్యార్ అరంగమానగరుళానే"48

(రంగధామా! శ్రీవత్సవక్షా! విశ్వజనులు లోక భీకరముగా పరహింసచేసి పాపములు పొంది యున్నను నిన్ను మనసులో నిలిపి దృఢమగు అత్యవ సాయము కలిగినచో ఆ పాపముల ఫలితము పొందజాలరు)

కులశేఖరాళ్వార్ :

స్మరణ భక్తిని మనస్సులో ఉంచుకొని పదమూడు పద్యాలు

రచించిన ఈయన తాసు నారాయణుని స్మరిస్తున్నట్టు చెప్పి ఇతరులను కూడా అలాగే చేయవలసిందిగా ధ్వనిరూప ప్రబోధం చేశాడు.

"స్మరామి నారాయణ తత్త్వ మవ్యయమ్"49

తిరుమంగై ఆళ్వార్ :

స్మరణ భక్తిని బలపరుస్తూ ముప్పైరెండు పద్యాలు చెప్పిన ఈ ఆళ్వార్ భగవత్స్మరణ చేయనివారు. స్మరణార్హులు కూడా కారని తెలుపుతూ, స్మరణావశ్యకతను ధ్వనింపజేశాడు.

"కడన్మల్లై తలశయ నత్తురై వారై
ఎణ్ణాదే ఇరుప్పారై యర్రై ప్పొళుదుమెణ్ణోమే"50

(మల్లాపుర (మహాబలిపుర) స్థల శయనమందున్న వానిని చింతించని వారిని (స్మరించనివారిని) క్షణకాలమునూ చింతించము (స్మరించము).

తిరుప్పాణాళ్వార్ :

స్మరణ భక్తికి సంబంధించి ఈ ఆళ్వార్ అయిదు పద్యాలు చెప్పాడు. తన మనసు భగవంతుని మీదికి వెళ్ళిందని చెబుతూ ఇతరులు కూడా దేవుని స్మరించాలని ధ్వనింపజేసాడు.

"అరంగత్తమ్మాన్ అరై చివంద ఆడై యిన్ మేల్ శెన్రదామెన
చిందనై యే"51

(శ్రీరంగని నడుము పీతాంబరము మీదికి నా మనస్సు వెళ్లినది)

పెరియాళ్వార్ :

విష్ణుచిత్తుడు విష్ణు సంస్మరణను ఆచరిస్తూ ఎనిమిది పద్యాలు చెప్పాడు. భగవత్స్మరణ చేయనివారు పాపకారులని నిందించాడు.

అటువంటి వారిని బ్రహ్మ ఎందుకు సృష్టించినట్టు? అని ఆశ్చర్య పడ్డాడు.

"మూవర్ కారియముమ్ తిరుత్తుం ముదల్‌వనై చిందియాద
అప్పావకారిగళై ప్పడైత్తవన్ ఎంగనం పడైత్తాన్ కోలో"52

(త్రిమూర్తుల కార్యాలను చక్కబెట్టే మూలపురుషుని స్మరించని పాప కారులను సృష్టికర్త ఎందుకు సృష్టించినట్టో ?)

నమ్మాళ్వార్ :

స్మరణ భక్తి వైశిష్ట్యాన్ని వెల్లడి చేస్తు ఈయన చెప్పిన పద్యాలు ఇరవై అయిదు. భగవంతుని నిరంతరమూ సంస్మరించే భాగ్యమెప్పుడు తనకు లభిస్తుందో అనే ఆరాటం ఈయన పద్యంలో కనిపిస్తుంది.

"వాయ్‌క్కుం కొల్ నిచ్చలుయెప్పొళుదుం మనత్తింగుని
నైక్కప్పెర
వాయ్‌క్కుం కరుంబుం పెరుచెన్నెలుం వయర్ శూళ్
తిరువారన్‌విళై
వాయ్‌క్కుం పెరుంబుగళ్ మూవులగీశన్ వడమదురైప్పి రంద
వాయ్‌క్కుం మణి నిరక్కణ్ణపిరాన్ తన్ మలరడిప్పోదుగళే"53

(బాగా పండిన చెఱకు ఏపుగా ఎదిగిన వరి పంటలతో ఉన్న పొలాలు గల తిరువారన్ విళై క్షేత్రంలో నివసించే మిక్కిలి యశముగల త్రిలోకేశుడు, ఉత్తర మథురలో జన్మించినవాడు, లభించిన నీల రత్నము వంటి ఛాయ గలవాడు, నగు కృష్ణుని, పాదకమలములను నిరంతరము స్మరించు భాగ్యమెప్పుడు లభించునో ?)

ఆండాళ్ :

గోదాదేవి ఒక పద్యంలో స్మరణ భక్తిని శ్లాఘిస్తు దాని వైశిష్ట్యాన్ని వెల్లడించింది.

"........దామోదరనై
తూయోమాయ్ వందునాం తూమలర్ తూవితొళుదు
వాయినార్పాడి మనత్తినాల్‌శిందిక్క
పోయపిళ్లైయుం పుగుదరు వానిన్దనవుమ్
తీయినిల్ దూసాగుం శెప్పేలో"54

(మనము పరిశుద్ధులమై దామోదరుని సమీపించి, సత్కుసుమములను చల్లి, సేవించి నోరారా పాడి మనసారా స్మరించగా, ప్రారబ్ధ, ఆగామి లన్నియు, అగ్నిలో పడిన దూది పింజలవలె నశించును.)

అన్నమయ్య :

భగవంతుని స్మరించ వలసిన ఆవశ్యకతను తెలుపుతూ అన్నమయ్య కూడా అనేక రచనలు చేశాడు. స్మరణ ఘనతను వివరించాడు. స్మరించుమని ఖండించాడు. స్మరించవలసిందిగా మనసును లోకులను కోరాడు.

"యెవ్వరు మనసులోన నింది రేశుడలంచిన
అవ్వలంబాయక వుండునదియే వైకుంతము
దవ్వులకు నేగపద్దు తపము జపము వద్దు
యివ్వలనిచే కలు యెరిగిన వారికి"55

"ఆతుఁమగల వేంకటపతి నాత్మఁదలచి సుఖింపక
యేతరి సుఖములఁదిరిగిన నింపులు దనకౌనా"57

విడువుము మనసా వీరిడి చేఁతలు
తడయక శ్రీహరిఁదలచవొ యిఁకను"58

"దైవశిఖామణిఁదలచరో బుధులు"59

మధురకవి ఆళ్వార్ తప్ప ఆళ్వార్లందరూ, అన్నమయ్య భగవంతుని స్మరించవలసిన అవశ్యకతను నొక్కి వక్కాణించారు. అన్నమయ్య తొండరడిప్పొడి ఆళ్వార్, ఆండాళ్, స్మరణభక్తి విశిష్టతను చాటి చెప్పారు. అన్నమయ్య, తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్ల రచనల్లో స్మరణావిముఖత పట్ల నిరసన కనిపిస్తు ఉంది. అన్నమయ్య, పెరియాళ్వారులు భగవంతుని స్మరించవలసిందిగా మనసును కోరారు. అన్నమయ్య, పొయ్గై ఆళ్వార్ పూదత్తాళ్వార్లు దైవ స్మరణ చేయవలసిందిగా ప్రత్యక్షంగానే లోకులను కోరారు.

### 6.1.4 పాదసేవన భక్తి :

త్రికరణ శుద్ధిగా భగవంతుని పాదాలను సేవిస్తు ఎల్లప్పుడూ జీవించడమే పాదసేవన భక్తి. ఆంజనేయాదులీపద్ధతి నాశ్రయించి అనుపమ సౌఖ్యపదమునందుకున్నారు. మహాపురుషులనేకులు ఈ సేవా భక్తిని శ్లాఘిస్తు ఈ పద్ధతిననుసరించవలసిందిగా ప్రజల నుద్బోధించారు.

"తాపత్రయాభీల దావాగ్నులారు నే
విష్ణు సేవామృత వృష్టి లేక"60

ఆళ్వార్లు, అన్నమయ్య పాదసేవన భక్తిని ప్రతిపాదించారు.

పొయ్‌గై ఆళ్వార్ :

భగవంతుని పాద సేవనాన్ని శ్లాఘిస్తూ ఈ ఆళ్వార్ రచించిన పద్యాలు మూడు. తాను శేషశాయిని దర్శిం సేవించినట్టు పేర్కొని ఈయనే యితరులకు కూడా సన్మార్గదర్శకుడయ్యాడు.

"........అరవణైమేల్ కండుతొళుదేన్
కడలోదం కాలలైప్పక్కణ్ వళరుం-శెంగణ్
అడలోద వణ్ణపడి"61

(సముద్రపు టలలు పాదములను స్పృశించుచుండగా, నిద్రించుచున్న దట్టమైన తరంగ ఛ్ఛాయగలనివాని పాదములను శేషతల్పమీద దర్శించి సేవించితిని)

పూదత్తాళ్వార్ :

ఈయన మూడు పద్యాల్లో భాగవత పాద సేవనం కొనియాడాడు. భగవంతుని సేవించినవారిని సేవించడమే పవిత్ర కృత్యంగా భావించి పాదసేవ ఘనతను పరోక్షంగా అంగీకరించాడు.

"తోళిరండెట్టెళుం మూన్ఱుం ముడియు నైత్తుం
తాళిరండుం వీళచ్చిరంతురందాన్-తాళిరండుమె
అర్చాళపువార్ పాదమనై తొళువదండ్రే-ఎన్
శీర్ కెళుతోళ్ శెయ్యుం శిఱప్పు"62

(ఇరువది భుజములు, పది శిరస్సులు, రెండు పాదములు నేల గూలు నట్లు బాణమును ప్రయోగించిన వాని పాదములనెవరు సేవింతురో అట్టి

వారి పాదములను సేవించుట కదా ! నా అందమైన భుజములు చేయు విశిష్ట కృత్యము)

పేయాళ్వార్ :

ఈయన కూడా మూడు పద్యాల్లోనే పాదసేవనం సమర్థించాడు. సదసద్వివేకాన్ని విడిచి సర్వేశ్వరుని సేవించుచున్నాడు. అది సర్వ పాపహరమని స్పష్టం చేశాడు.

"అదు నన్ఱు దు తీద్ నెన్ఱుం ఇయప్పడాదే
మదునిన్ఱ తంతుళాయ్‌మార్వన్ పాదునిన్ఱ
పొన్నం కళమిన్ తొషుమిన్ మళు విన్నైగళ్
మున్నం కళలుం ముడిందు" 63

(అది మంచి ఇది చెడు అని సంశయించక మధుభరితమైన చల్లని తులసిమాలను ధరించిన వక్షముగల వాని సర్వజనాశ్రయణీయమైన పాదముకు సేవించుడు. వెంటనే సమస్త కర్మములును మిమ్ము విడిచి వెళ్లును.)

తిరుమళిశై ఆళ్వార్ :

ఆరు పద్యాల్లో పాద సేవన భక్తిని సమర్థించిన ఈయన సేవా సక్తుడైన తనకు ఇతరులు సమానులు కారని తెలుపుతూ సేవ ఔన్న త్యాన్ని విశ్వానికి చాటాడు.

"పిడిరు మనమిలేన్ పింజగన్నోడు
ఎదిర్ వనవవెనక్కునో రాన్-అదిరుం

కళర్‌కాలమన్నై య్యే కణ్ణనైయ్యేనాళుం
తాళశాక్కదల్ పూండేన్ తొళిల్"64

(శబ్దించు వీర లాంఛన పాదాభరణుడు రాజగు కృష్ణుని ప్రతిదినము సేవించుట, కాశపడుటే వృత్తిగా స్వీకరించిన నేను వికృతమనుక్కడు కాను. శివసముడను. అతడు నాతో సరికాదు)

తొండరడిప్పొడి ఆళ్వార్ :

ఈయన రెండు పద్యాల్లో భగవత్పాద సేవను ప్రశంసించాడు. భగవత్పాద సేవకులు హీనకులజులైనా పూజార్హులని భగవంతుడే సెలవిచ్చినట్టు తెలిపి సేవావైశిష్ట్యాన్ని విశ్వవిదితం చేశాడు.

"పళుదిలా వొళుగలాట్రుప్పల సదు వ్వేదిమార్గళ్
ఇళికులత్త వర్గళేను ఎమ్మడియార్గళాగిల్
తొళుమినీర్‌కొడుమిన్ కొళి సెన్ఱునిన్నోడుమొక్క
వళిపడవరుళినాయ్‌పోల్ మదిళ్ తిరువరంగత్తానే"65

(ప్రాకార కుడ్యములు గల శ్రీరంగమునందు నివసించువాడా! దోష రహిత పారంపర్య చతుర్వేదాధ్యయన తత్పరులారా! నాపాదసేవకులై నచోట నిన్ను కులస్థులైనను వారిని పూజించండని. ఇచ్చిపుచ్చుకొండని, నాతో సమానంగా వారిని సేవించుడని అనుగ్రహించితివి)

కులశేఖరాళ్వార్ :

ఈయన సేవను శ్లాఘిస్తూ రెండు పద్యాలు చెప్పాడు. భగవత్సేవకుల పట్ల తనకు గల భక్తి భావాన్ని ప్రకటించి సేవకు తానిస్తున్న ప్రాధాన్యతను ధ్వనింప జేశాడు.

"అరంగ నెమ్మానుక్కే
కాదల్ సెయ్ తొండర్క్కెప్పిరప్పిలుం కాదల్ శెయ్యు
మెన్నెంజమే"66

(రంగనాథస్వామికి భక్తి కైంకర్యము సేయు సేవకులకు నా మనసు ప్రతిజన్మలోనూ భక్తి కైంకర్యము జేయును)

తిరుమంగై ఆళ్వార్ :

భగవత్పాద సేవను కొనియాడుతూ ఈ ఆళ్వార్ చెప్పిన పద్యాలు అరవై ఒకటి. సేవా భాగ్యాన్ని ప్రసాదించుమని భగవంతుని కోరిన ఈయన సేవా మహిమను గుర్తించాడు.

"దేవనిన్ కుర్త్ కళల్ తాళువదోర్
వగైయన కరుళ్ పురియే"67

(దేవా ! నీ శబ్దితాభరణ భూషిత పాదమును సేవించుటకు ఒక ఉపాయమునను- గ్రహించుము.)

పెరియాళ్వార్ :

విష్ణుచిత్తుడు రెండు పద్యాల్లో పాదసేవనాన్ని స్పృశించాడు. సేవా విముఖులనైచ్యాన్ని చాటుతూ సేవనావశ్యకతను బోధపరిచాడు.

'తుత్త్రియేళులగుండ తూమణి వణ్ణన్ తన్నై తొళాదవర్
పెత్రట తాయర్ వైత్రిపెత్తైవె దునోయ్శైవాన్ పిరందార్గళే'68

(సప్తలోకాలను కబళీకరించిన నీలమణిచ్ఛాయ దేహము గలవానిని వారి పుట్టుక వారి తల్లుల కడుపులు బాధపడుటకు మాత్రమే)

నమ్మాళ్వార్ :

సేవాప్రబోధకాత్మైన, కారి మార సుతుని పద్యాలు పద్దెనిమిది భగవంతుని సేవించుమనిమనసునుద్బోదించడం ద్వారా సేవా మార్గాన్ని యన అంగీకరించాడు.

"తుయరరు ఈడరడి తొళు తెళోన్ మననే"69

( నా మనసా ! ఆర్తి హరము, జ్యోతిస్వరూపమునగు (భగవంతుని) పాదములను సేవించి ఉజ్జీవించుము)

ఆండాళ్ :

పాదసేవను ప్రస్తావిస్తూ మూడు పద్యాలు రచించిన ఈమె దాని ఆవశ్యకతను ఉద్ఘాటించింది.

"దేవాది దేవనైచ్చె న్రు నాంశేవిత్తాల్
ఆవా వెన్రా రాయ్యన్ దయుళేలో"70

(మనము దేవాధి దేవుని సమీపించి సేవించినచో (అతడు మనకోర తలను) పరిశీలించి అయ్యో ! అని అనుగ్రహించును)

అన్నమయ్య

సేవకు సంబంధించి అన్నమయ్య కూడా పలురచనలు చేశాడు. భగవంతుని సేవించుమని మనసు నుద్బోదించడం ద్వారా, ప్రపంచానికి కూడా బోధించాడు. సేవా ఘనతను అనేక విధాలుగా కొనియాడాడు.

"చెన్నువాలి హరి పాదసెవ సేయు మనసా"71

"శ్రీ వేంకటేశ్వరు సేవ చేతిలోని మోక్షమై
కేవలపు ప్రపంచము గెలుపించును"72
"కైవల్యమునకంటే కైంకర్య మెక్కుడు
శ్రీవిభుండ నీవు మాకుఁజిక్కేమర్మ మిదివో"73

తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్ మినహా ఆళ్వార్లందరూ, అన్నమయ్యా పాదసేవన భక్తిని బాగా సమర్థించారు. భగవంతుని సేవించుమని, మనసునుద్బోదిస్తూ నమ్మాళ్వార్, అన్నమయ్య రచనలు చేశారు. సేవామహిమను కొనియాడుతూ అన్నమయ్య, ఆండాళ్, కులశేఖరాళ్వార్, తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుమళిశై ఆళ్వార్' పేయాళ్వార్, పూదత్తాళ్వార్ రచనలు చేశారు.

### 6.1.5 అర్చనా భక్తి :

విశ్వరూపుడైన భగవంతుని ఉపాసించడం వీలుకాదు కాబట్టి విగ్రహారాధన అమలు లోకి వచ్చింది. తమకు నచ్చిన భగవన్మూర్తిని ముందు పెట్టుకుని షోడశోపచార పూజావిధినంతో ఉపాసించే పద్ధతి ఆచరణలోకి వచ్చింది. తాను ఉపాసించే భగవన్మూర్తినే సాక్షాత్ భగవంతునిగా భావించి అర్చిస్తే మానసిక యేకాగ్రత కుదురుతుంది. తద్వారా మానవుడు ఉన్నత స్థితికి చేరుకొనేందుకు వీలవుతుంది. అర్చిస్తున్న మూర్తిని తదేకంగా చూస్తూ భావిస్తుండటం వల్ల తన్మయుడై భగవంతునికి చేరువయ్యే అవకాశం గూడా ఎక్కువగా ఉంది. పైగా ప్రీతితో తనకు సమర్పించే పత్ర, పుష్ప, ఫల, తోయాలను తాను గ్రహిస్తున్నట్టు కూడా భగవంతుడు చెప్పాడు.

"పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః"74

భగవంతుడే యీవిధంగా సెలవిచ్చి ఉండటం వల్ల అర్చించే భక్తునికి అతని అనుగ్రహం తప్పకుండా సిద్ధిస్తుందని తేటపడుతూ ఉంది· అర్చనావిశిష్టతను కొనియాడుతూ తద్విముఖతనునతూలనాడుతూ భాగవతం అర్చనను బలపరిచింది.

"కమలాక్షు నర్చించు కరములు కరములు"75

"హరి పూజనములేని హస్తంబు హస్తమే
తరుశాఖ నిర్మితదర్విగాక"76

"కమలాక్షు పూజకుఁగాని హస్తంబులు-శవము హస్తంబులు
సత్యవచన"77

ఆళ్వార్లు, అన్నమయ్య కూడా అర్చనా భక్తి పట్ల తమకున్న ఆసక్తిని కనబరుస్తూ రచనలు చేశారు.

పొయ్‌గై ఆళ్వార్ :

కాసార యోగి ఎనిమిది పద్యాలలో అర్చనా భక్తిని ప్రశంసించాడు. దాని విశిష్టతను విశ్వవిదితం చేశాడు.

"మన మాశుతీరు మరువినైయ్యుం కారా
దనమాయతానే కయ్‌గూడుం, పునమేయు
పూందుళాయానడిక్కే పోదుడు నీరేంది
కామ్ తోళాని నిర్పార్ తమర్'78

(స్వచ్ఛమైన తులసి ధరుని పాదములకు పుష్పతీర్థములను సమర్పించు భాగవతులకు మనో మాలిన్యములు తొలగును. దుష్కర్మములు పాపించవు. ధన తుల్యములగు పరమభక్తి మొదలగునవి తమంతట తామే చేకూరును)

పూదత్తాళ్వార్ :

ఈ ఆళ్వార్ పది పద్యాల్లో అర్చనా భక్తిని కొనియాడాడు. ఈయన కూడా దాని విశిష్టతను విశ్వానికి చాటాడు.

"పరిశునరు మలరాల్ పాక్కడలాన్ పాదం
పురిదార్పు గప్పెరువార్ పోలామ్ పురివార్గళ్
తొల్లమరర్ కేళ్విత్తులంగొళిశేర్ తోట్రత్తు
నల్లమరర్ కోమాన్ నగర్"79

(క్షీరాబ్ధి శాయి పాదములను వసివాడని పరిమళభరితపుష్పములతో పూజించువారు సాధనానుష్టాన పరులు సనాతనులు నగు దేవతలకు వినికియు, మిక్కలి ప్రకాశవంతమగు వెలుగుతో విరాజిల్లునదియు నగు సురాధిపుని నగరము (వైకుంఠము) ప్రవేశింతురు)

పేయాళ్వార్ :

పద్యత్రయంతో అర్చనా భక్తిని బలపర్చిన ఈయన తపసుకన్న అర్చనే శ్రేష్టమైనదని అభిప్రాయపడ్డాడు.

"పొరుప్పిడయేనిన్టుం పునల్ కుళిత్తుం ఐన్దు
నెరుప్పిడయ్యేనిక్కవుంనీర్ వేండా విరువప్పుడై యు
వెర్కా వేశక్దానై మెయ్మలర్ తూయ్ కై తొళుదాల్
అక్కావే తీవినై గళాయిందు"80

(మీరు పర్వతములపై నిలిచి, జలాశయములలో స్నానము చేసి పంచాగ్నుల మధ్య నిలబడి తపించవలసిన పనిలేదు. ఆకర్షణీయమగు తిరువెగ్గాలో చేరిన (స్వామికి) ఋజువర్తనులై పుష్పములు సమర్పించి నమస్కరించినచో దుష్కర్మములు తొలగిపోవును.)

తిరుమళిశై ఆళ్వార్ :

భక్తి సారుడు పద్యాష్టకంతో అర్చనా భక్తిని సమర్థించాడు. భగవంతు నర్చించండని లోకుల నుద్బోధించాడు.

"పోదానవిట్టిఱైంజి ఏత్తుమినో - పొన్మగర
కాదాత్తై అది పెరుమానై"81

(కాంచన మకర కుండల కర్ణునికి ఆది దేవునికి పుష్పములను సమర్పించి నమస్కరించి కీర్తింపుడు)

తొండరడిప్పొడి ఆళ్వార్ :

అర్చనకు సంబంధించి ఈయన చెప్పిన ఒక పద్యంలో తాను భగవదర్చన చెయ్యనివాడనని ఆత్మనింద చేసుకున్నాడు.

"పోదెల్లామ్ పోదుకొండు ఉన్పొన్నడి పునయమాట్టేన్"82

(పూలతో ఎల్లప్పుడూ నీ పాదములను పూజించను)

ఈ విధంగా అనటం వల్ల దైవార్చన చేయుమని గర్హించినట్ట య్యింది.

కులశేఖరాళ్వార్ :

అర్చనా భక్తికి సంబంధించి నాలుగు పద్యాలు చెప్పిన ఈయన తాను కూడా నారాయణునర్చిస్తున్నట్లు వెల్లడి చేసి ఆదర్శప్రాయుడ య్యాడు.

"కరోమి ! నారాయణ పూజనంసదా"83

**తిరుమంగై ఆళ్వార్ :**

కలికన్రి పదహైదు పద్యాలలో అర్చనా భక్తిని శ్లాఘించాడు. భగవంతు నర్చించుమని ప్రబోధించాడు.

"తీనీర్ వణ్ణ మామలర్ కొండు విరై యేంది
తూనీర్పరవిత్త్ తొంళుమినెళుమిన్ తొండీర్గాళ్"84

(దాసులారా ! పరిశుద్ధులైన మీరు అగ్ని, తీర్థము పలు వర్ణముల పుష్ప ములను, పరిమళ ద్రవ్యములను తీసికొని వెళ్లి (విష్ణువును) వినుతించి సేవింపుడు)

పెరియాళ్వార్ :

విష్ణుచిత్తుడు రెండు పద్యాల్లో అర్చనను స్పృశించాడు. భగవం తుని అర్చించని రోజులు తనకు ఉపవాస దినాలుగా ఈయన పరిగణిం చాడు.

"కణ్ణా నాన్ ముగనై ప్పడైత్తానే కారణా, కరియాయుడియేన్నాన్
ఉణ్ణానాళ్ పశియావదొంద్రిల్లై ఓవాదేనమో నారణావెంద్రు
యణ్ణానాళుమెరుక్కై, సామ, వేద, నాన్మలర్కొండునపాదమ్
నణ్ణానాళ్ అవైతందురు మాగిల్ అంద్రెనక్కవై పట్టినినాళే"85

(కృష్ణా ! చతుర్ముఖుని సృజించినవాడా. నల్లనివాడా ! జగత్కారణా! దాసుడైన నేను భుజించని రోజులు ఆకలి వేయుటలేదు. నిరంతరము నమోనారాయణా యని స్మరించని రోజులు, చతుర్వేదమంత్రోచ్చారణతో నవవికసితపుష్పములతో నీ పదముల నాశ్రయించని రోజులు నాకు ఆకలి రోజులే)

నమ్మాళ్వార్ :

ఈ ఆళ్వార్ పదహైదు పద్యాల్లో అర్చనా విధానాన్ని సమర్థించాడు భగవంతునర్చించేవారు పుణ్యాత్ములని ఈయన అభిప్రాయపడ్డాడు.

"వేళుమిన్ కూళ మింద్రి ప్పెరియనీర్ వేలై సూళ్న్దు
వాశమే కమళుమ్ శోలై వయులణి యనంద పురమ్
నేశం సెయ్‌దురై గింద్రానై నెరిమైయ్యాల్ మలర్గళ్ తూవి
పూశనై శెయ్‌గింద్రార్గళ్ పుణ్ణియ శెయ్‌దవారే"86

(సముద్రవలయిత ధరణీతలములో పరిమళ భరితమైన తోపులతోను, పంట పొలాలతోనూ అలంకారప్రాయంగా వెలసిన తిరువనంతపురములో నివసించే దేవునికి పుష్పాలు సమర్పించువారి పుణ్యమెట్టిదో సంకోచం విడిచిచెప్పుడు.)

ఆండాళ్ :

గోదాదేవి ఒక పద్యంలో అర్చనను ప్రస్తావిస్తూ దాని సత్ఫలితాన్ని కొనియాడింది.

"........దామోదరనై
తూయోమాయ్ వందునామ్ తూమలర్ త్తూవితొళుదు
వాయినాల్ పాడి మనత్తినాల్ సిందిక్క
పోయపిళైయుమ్ పుగుదరువా నింద్రనవుమ్
తీయినిల్ దూసాగుమ్"87

(మనము పరిశుద్ధులమై దామోదరుని సమీపించి సత్కుసుమములను

చల్లి సేవించి నోరారా పాడి, మనసారా స్మరించగా, ప్రారబ్ధ ఆగాములు న్నియు అగ్నిలో పడిన దూదిపింజలవలె నశించును.)

అన్నమయ్య :

సంకీర్తనాచార్యుడు కూడా అర్చనకు సంబంధించి ఎన్నో కీర్తనలు రచించాడు. వాటిలో అర్చనా విశిష్టతను అనేక రీతులుగా వ్యక్తం చేశాడు.

"పొందుగ నచ్యుతుఁబూజించు పూజలు
కిందటఁగొనకెక్కుడి నిచ్చెనలు"88
"చేతులు రెంటికి గురిసేసే నీ పూజలు"89
"పూని దేవేంద్రాదులై పాడవు కెక్కిన వారు
శ్రీనాథమిమ్ము నే పూజించినవారు హరి"90

తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్లు తప్ప తక్కిన ఆళ్వార్లు, అన్నమయ్య అర్చనా భక్తిని శ్లాఘించారు. అన్నమయ్య, ఆండాళ్‌, నమ్మాళ్వార్, పేయాళ్వార్, పూదత్తాళ్వార్, పొయ్‌గై ఆళ్వార్లు అర్చనా విశిష్టతను నిస్పష్టంగా ప్రజాబాహుళ్యానికి తెలియజేశారు.

6.1.6. వందనా భక్తి :

వ్యాసుడు భాగవతంలో ప్రతిపాదించిన నవ విధ భక్తులలో వందనాభక్తి ఒకటి. నమస్కారం, ప్రణామం, దణ్ణం మొదలయినవి సమానార్థకాలుగ, పర్యాయ పదాలుగ ప్రస్తుతం వ్యవహారంలో ఉన్నాయి. భగవంతునికి నమస్కరించడమే ఈ భక్తి ప్రధాన లక్షణం. తలవంచి నమస్కరించడం, చేతులు జోడించి నమస్కరించడం, మోకరిల్లడం,

పాదాభివందనం చేయడం, సాష్టాంగ ప్రణామం చేయడం అవన్నీ ఈ కోవకే చెందుతాయి.

నమస్కరించబడేవారిపట్ల నమస్కరించే వారికున్న వినయము, భక్తి శ్రద్ధలు తెలియజేసే చిహ్నంగా నమస్కారం నాగరిక సమాజంలో చోటుచేసుకొంది. భగవంతునికి మనం చేసే వందనం అనంత ఫల ప్రదమని అభిజ్ఞులు అభిప్రాయపడుతారు. వందనాభక్తిని శ్లాఘిస్తు తన్ విముఖతను నిరసిస్తు ఎన్నో అభిప్రాయాలు వెలువడ్డాయి.

"శేష శాయికి మ్రొక్కు శిరము శిరము"91

"చక్రికి మ్రొక్కని జడుని యౌదల నున్న
కనక కిరీటంబు గట్టెమోపు"92

ఆళ్వార్లు, అన్నమయ్య కూడా వందనా భక్తి నాదరించి రచనలు చేశారు.

పొయ్గై ఆళ్వార్ :

నాలుగు పద్యాల్లో ఈయన వందనాభక్తిని ప్రశంసించాడు. భగవంతునికి నమస్కరిస్తే సంప్రాప్తమయ్యే సత్ఫలితాలను సవివరంగా తెలిపాడు.

"వెన్నై యాలడర్ ప్పడార్ వెన్నరగిల్ శేరార్
తినై యేనుంతీగ్గదిక్కణ్ శెల్లార్ నినైత
ర్కరియానై చ్చేయానై అయిరంపేర్ సెంగణ్
కరియానై క్కైతొళుదక్కాల్"93

(దుర్గోచరుడు, దూరస్థితుడు, సహస్రకాయుడు నగు కెంపు కన్నుల

నల్లనయ్యకు నమస్కరించిన యెడల, అట్టివారు కర్మముల వలని ఒత్తిడిపొందరు. ఘోర నరకమున ప్రవేశించరు. దుర్గతికి లేశమాత్రమును వెల్లరు)

పూదత్తాళ్వార్ :

వందనా భక్తిని సమర్థిస్తూ ఈ ఆళ్వార్ పదమూడు పద్యాలు చెప్పాడు. భగవత్పాదాభివందనమే అతనీని దర్శించడానికి చక్కని ఉపాయమని స్పష్టంచేశాడు.

"వరాగత్తణి యురువన్ పాదంపణియు మవర్ కండిర్
మణియురువంకాణ్బార్ మగిళ్న్దు"94

(వరాహమూర్తి పాదములకు నమస్కరించువారు (విష్ణుదేవుని) దివ్యమంగళ విగ్రహమును సందర్శించి సంతోషింతురు)

పేయాళ్వార్ :

పద్య పంచకంతో నమస్కార భక్తిని శ్లాఘించిన ఈయన భగవంతుని పాదాభివందనం చేయుమని తన మనసునుద్బోధించాడు.

"తిరుమాల్ తిరువడియే
వందిత్తెన్నెంజమే వాళుత్తు"95

(నా మనసా ! విష్ణు పాదములకు నమస్కరించికొనియాడుము.)

తిరుమళిశై ఆళ్వార్ :

పద్యాష్టకంతో వందనాభక్తిని బలపరిచన ఈయన కూడా భగవంతుని పాదములకు నమస్కరించుమని మనసునుద్బోధించాడు. దాని విశిష్టతను కూడా తెలియజేశాడు.

"ఈన మాయ వెట్టునీక్కియేచ మిన్ని మీదుపోయ్
వానమాళవల్లై యేల్ వణంగి వాళత్తైన్ నెంజమే
జ్ఞానమాగి జ్ఞాయిరాగిజ్ఞాలముట్రుమోరెయిట్రు
ఏనమాయిడంద మూర్తి యెందై పాదమెణ్ణియే"96

(నా మనసా ! హీనములైన ఎనిమిదింటిని అవిద్య, కర్మ, వాసనారుచి, ప్రకృతి సంబంధం, తాపత్రయం, పోగొట్టుకొని దఃఖము లేక ఊర్ధ్వగామియై పరమపదమును పాలించుకోరిక గలదేని, జ్ఞానమై, సూర్యుడై వరాహమూర్తియై భూమినంతటిని ఒకే కోరతో గ్రుచ్చి లేపిన తండ్రి పాదమును స్మరించి నమస్కరించి స్తుతించుము)

కులశేఖరాళ్వార్ :

వందనా భక్తికి సంబంధించి ఈయన చెప్పిన పద్యాలు పదకొండు. భగవంతునికి నమస్కరించేవారు, సంచరించటం వల్లనే ఈ భూమి పావనమైనదని ఈయన తెలిపాడు. తద్వారా వందన విశిష్టతను ధ్వనింపజేశాడు.

"శిలై వణక్కిమాన్ మరియ వెయ్దానన్నై
త్తిల్లెనగర్తి తిరుచ్చిత్తిరకూడం దన్నుళ్
తలైవణక్కి కైక్కూప్పియేత్త వల్లార్
తిరిదలాల్ తవముడైత్తు ఇత్తరణిదానే"97

(మాయామృగము మడియునట్లు వింటి నెక్కుబెట్టి బాణమును ప్రయోగించిన (రాముని) తిల్లై చిత్రకూటమునందు నత శిరస్కులై అంజలి బద్ధులై వినుతించగల దాసుల సంచారము వలన భూమి తపస్సంపన్నమైనది)

తిరుమంగై ఆళ్వార్ :

ఈ ఆళ్వార్ ఎనభై ఆరు పద్యాలలో వందనా భక్తిని స్పృశించాడు. తాను భగవంతునికి నమస్కరిస్తు ఇతరుల కనుసరణీయుడయ్యాడు.

"పరమనిర్పణినైళు వేన్ ఎనక్కరుళ్ పురియే" 98

(పురుషోత్తమా ! నీకు నమస్కరించి నిలచెదను. నన్ననుగ్రహింపుము)

పెరియాళ్వార్ :

రెండు, వందనా భక్తిని కొనియాడుతూ ఈ ఆళ్వార్ చెప్పిన పద్యాలు రెండు. భగవంతునికి నమస్కరించినవారు పరమపదంలో శాశ్వతంగా నివసిస్తారని తెలిపి వందనా వైశిష్ట్యాన్ని వెల్లడి చేశాడు.

"వాయినాల్ నమోనారణావెన్రుమత్తగత్తిడైకైగళై కూప్పి
పోయినార్ పినై ఇద్దిశై కెన్రుమ్ పుణై
కొడిక్కులుంపోగవట్టారే" 99

(నమో నారాయణా ! యని నిటల తటఘటితాంజలులై పరమపదించిన వారు ఎటువంటి బరోసాపైనను ఈ దిక్కునకు పంపబడరు.)

నమ్మాళ్వార్ :

ముప్పై పద్యాల్లో నమస్కార భక్తిని శ్లాఘించిన ఈ ఆళ్వార్ రామునికి నమస్కరించి తరించండని లోకులకు బోధించాడు.

"నీళ్ కడల్ సూళి లంగై క్కోన్ తోళ్గళ్ తలైతుణిశైయదాన్
తాళ్గళ్ తలైయిల్వణంగి వాళ్ కడలై కళిమినే" 100

(మహా సము... ...లయుత, లంకాధిపుని భుజములను, శిరములను

భేదించిన వాని (రాముని) పాదములకు సాష్టాంగముగా నమస్కరించి కాలజలనిధిని తరించండి.

అన్నమయ్య :

వందనీయుడైన పదకవితా పితామహుడు వందనాభక్తిని కొనియాడుతూ రచించిన కీర్తనలు అసంఖ్యాకం. ఈయన ఇందిరేశునికి నమస్కరించుమని ఇలాతల వాసులకు హితవు గరిపాడు. దాని సత్ఫలితాన్నికూడా తెలియజేసి ప్రోత్సహించాడు.

"మొక్కరో మీరు మోసపోక మీకు
దిక్కు దైన ఆదిదేవునికి"101
"నళినాక్ష నీకు నమస్కరించిన
ఫలము వొగడనికి బ్రహ్మకు వశమా"102
"ముందర నీకును మొక్కినయపుడే
అందితిఁ మదిపద మగు సుఖము"103

తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్, ఆండాళ్ మాత్రం వందన భక్తిని గూర్చి ప్రస్తావించలేదు. తక్కిన ఆళ్వారులు, అన్నమయ్య వందన భక్తికి తమ రచనల్లో తగిన స్థానం కల్పించారు. పొయ్‌గై ఆళ్వార్, పూదత్తాళ్వార్, తిరుమళిశై ఆళ్వార్, కులశేఖరాళ్వార్, పెరియాళ్వార్, అన్నమయ్యలు వందనా ఫలితాన్ని వచించారు. నమ్మాళ్వార్, అన్నమయ్యలు భగవంతునికి నమస్కరించి సద్గతిని పొందండని లోకుల నుద్బోధించారు.

6.1.7. దాస్యభక్తి :

అనన్యమనస్కులై భగవంతునికి దాస్యం నెరపడమే దాస్యభక్తి

అని పెద్దలు చెబుతారు. ఈ పద్ధతిలో యజమానికి, దాసునికి మధ్య ఉన్న సంబంధాన్నే భగవంతునికి తనకు మధ్య నెలకొల్పుకొని భక్తు డతన్ని ఉపాసిస్తాడు. ఈ పద్ధతిని భాగవత సంప్రదాయం కూడా అంగీకరించింది. ప్రహ్లాదుడు కూడా దాస్యభక్తి ఆవశ్యకతను నొక్కి వక్కాణించాడు.

"సంసార జీమూత సంఘంబులిచ్చునే
చక్రిదాస్యప్రభంజనము లేక"104

ఆళ్వార్లు, అన్నమయ్య కూడా దాస్యభక్తి ఆవశ్యకతను వెల్లడి చేశారు.

పూదత్తాళ్వార్ :

ఈయన మూడు పద్యాల్లో దాస్యాన్ని కొనియాడాడు. భగవంతునికి దాసుడు కావడం మహాద్భాగ్యంగా భావించాడు.

"అడిమై పట్టేను నక్కు యెన్ భాగ్యక్కిత్తాలిని'105

(నా భాగ్యము వలన నీకిక దాసుడనైతిని)

పేయాళ్వార్ :

ఈ ఆళ్వార్ దాస్య భక్తిని ప్రశంసిస్తూ రెండు పద్యాలు రచించాడు. భగవద్దాస్యం నిర్భయ హేతువని తలపోశాడు.

"............ కావియ నిన్
వింజావిత్తైయడిక్కే ఏళ్ పిరప్పమాళాగి
అంజాదిరుక్క అరుళ్"106

(అశేషముగా వ్యాపించిన నీ ఉభయ నాదములను ఏడేడు జన్మముల లోను దాసుడై నిర్భయుండనై ఉండు నట్లనుగ్రహించుము.)

తిరుమళిశై ఆళ్వార్ :

అయిదు పద్యాల్లో ఈయన దాస్య భక్తిని ప్రతిపాదించాడు. దాని విశిష్టతను బోధపరచాడు.

"ఎన్ద్రేనడిమైయిళిన్ దేన్ పిరప్పుడుంబై"107
(దాస్యమును స్వీకరించితిని, భవదుఃఖము నుండి విముక్తుడనైతిని.)

తొండరడిప్పొడి ఆళ్వార్ :

పద్య చతుష్టయంతో ఈ ఆళ్వార్ దాస్య భక్తిని బలపరిచాడు. భగవద్దాస్య విముఖుల స్థితిపట్ల ఆవేదన వెలిబుచ్చాడు.

"............ అరంగ నార్కాట్చెయ్యాదే
పురంచువర్కోలం చెయ్దు పుళ్ కవ్వక్కిడక్కిన్ట్రీరే"108

(రంగనికి దాస్యము నెరపక బాహ్యకుడ్యమైన శరీరమును అలంకరించు కొని పక్షులు పొడిచి తిన్నట్లు ఉన్నారే.)

కులశేఖరాళ్వార్ :

ఈయన ఒక పద్యంలో దాస్య భక్తి విశిష్టతను కొనియాడాడు భగవద్దాసులపట్ల తనకుగల భక్తి శ్రద్ధలను ప్రకటించాడు.

"........... యెన్నరంగనుక్కడియార్గళాయ్
నాత్తళుంబెళ నారణావెన్ఱ్త్తు మెయ్తళుంబతొమ
దేత్తియిన్బఱుం తొండర్ శేవడి ఏత్తి వాళుమెన్నెంజమే"109

(నా రంగనికి దాసులై, నాలుక కాయలు కాయునట్లు, నారాయణా, అని శరీరము కాయలు కాయునట్లు స్తోత్రము చేసి ఆనందించు సేవకుల శ్రీ చరణములను నా మనస్సునుతించి మంగళా శాసనము చేయును.)

తిరుమంగై ఆళ్వార్ :

దాస్య భక్తికి సంబంధించి ఈయన రచించిన పద్యాలు అరవై ఒక్కటి. భగవద్దాసులు నరకమగ్నులు కారని, భగవదనుగ్రహం పొందుతారని స్పష్టంచేసి భగవద్దాస్య మహిమను ఈ యాళ్వార్ కొనియాడాడు.

'నందా నరకత్తు ళుం దావగై నాళు
మెందాయ్‌తొండరానవర్కు యిన్నరుళ్ శే హాయ్'110

(నాశములేని నరకమునందు మగ్నము కాకుండునట్లుగా ఎప్పుడూ దాసులకు మధురముగా అనుగ్రహించు వాడా. నా తండ్రీ)

తిరుప్పాణాళ్వార్ :

దాస్యానికి సంబంధించి రెండుపద్యాలు రచికచిన ఈయన తానుకూడా దాసుడని చెప్పుకొన్నాడు. తద్వారా దాసులై దైవాను గ్రహం చూరగొమ్మని విశ్వజనులను పరోక్షంగా కోరాడు.

"అరంగత్తమాన్ - తిరు
వార మార్పదన్తో అడియేనై యాట్కొండదే"111

(శ్రీరంగనాథుని హారములతో కూడిన ఉరముకదా దాసుడగు నన్ను పని గొన్నది (ఆకర్షించినది) )

పెరియాళ్వార్ :

విష్ణుచిత్తుడు అయిదు పద్యాల్లో విష్ణు దాస్యాన్ని సమర్థించాడు. మాతృ గర్భస్థితి నుంచే తాను భగవంతుని దాసుడన్నాడు. తక్కిన వారిని కూడా తన్ననుసరించ వలసిందిగా ధ్వనింప జేశాడు.

"అన్ఱువయిట్రిల్ కిడందిరుండే అడిమైశెయ్యలుట్రిరుప్పన్
ఇన్ఱువందున్నైక్కండు కొండేనిని పోగ విడవ దుండే"112

(గర్భవాస కాలం నుండి నీ దాస్యాసక్తుడైన నేను ఇప్పుడిక్కడికి వచ్చి నిన్ను కనుగొన్నాను. ఇంక నిన్నెక్కడికీ వెళ్లనివ్వను)

నమ్మాళ్వార్ :

దాస్యానికి సంబంధించి ఈ ఆళ్వార్ చెప్పిన పద్యాలు ఇరవై ఒకటి. తాము భగవంతునికి దాసులమని తెలిపాడు. ఇతరులను కూడా దాసులై కైంకర్యం చేయుమని ధ్వనిరూపంగా బోధించాడు.

"ఒళివిల్ కాలమెల్లాయ్ ఉడనాయ్ మన్ని వళువిలావడిశెయ్య
వేండుం నాం
తెళికరలరుత్తిరు వేంగడత్తు ఎళిల్ కొళ్ శోది ఎన్దైతం
దైతందైక్కే"113

(గంభీర శబ్దముతో ప్రవహించే సెలయేళ్లు గల తిరుమలలో నివసించే సుందర జ్యోతి స్వరూపుడగు మా కుల మూలపురుషునకు దాసులమగు మేము నిర్విరామంగా అనవరతమూ సమీప వర్తులమై నిష్కళంకమగు కైంకర్యము చేయవలె.)

ఆండాళ్ :

మూడు పద్యాల్లో దాస్యాన్ని స్పృశించిన గోదాదేవి భగవంతునికే దాస్యం నెరపుతామంది. తద్వారా దాస్య భక్తిని బలపరిచింది.

"ఉనక్కేనాయ్ ఆళ్ శెయ్వం"114

(నేకే మేము దాస్యము నెరపుదుము)

అన్నమయ్య :

దాస్య భక్తిని కొనియాడుతూ అన్నమయ్య కూడా పలురచనలు చేశాడు. భగవద్దాస్య ఘనతను పరిపరి విధాలా చాటాడు.

"యెంచఁగ నీదాస్యము నాకినామిచ్చితి గాన
పంచల నాపుట్టుగ సఫల మాయ నిదివో"115
"బంతులఁ బాత్రాపాత్రము వెదకిన
అంటత హరిదాస్యమే పో ఘనము"116

పొయ్గై ఆళ్వార్, మధురకవి ఆళ్వార్ మినహా, ఆళ్వార్లందరూ, అన్నమయ్యా దాస్యభక్తిని గురించి చెప్పారు. పూదత్తాళ్వార్, తిరుమళిశై ఆళ్వార్, కులశేఖరాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, అన్నమయ్యలు భగవద్దాస్య ఘనతను లోకానికి తెలియ జేశారు.

6.1.8 సఖ్యభక్తి :

కష్టసుఖాలకు సంబంధించిన అనుభూతులను మిత్రులతో పాటు పంచుకుంటాం. వారి సహకారాన్ని, మద్దతును పొంది సంతోషిస్తాం. జీవితంలో ఇతరులకన్నా మిత్రులకే ఉన్నత స్థానమిచ్చి ఆత్మీయతను

వెల్లడి చేసుకుంటాం. అదే విధంగానే భగవంతునీ కూడా మిత్రునిగా భావించి, మన కష్టసుఖాలు అతనికి నివేదించి సంతృప్తి చెందేవిధానాన్నే సఖ్యభక్తి అంటారు. ఈ భక్తి నవలంబించి కృతకృత్యులైన వారిలో అర్జునుడే ప్రథమ గణ్యుడు. సఖ్యానికి ప్రాణం సమానత్వం కాబట్టి ఈ భక్తి పట్ల ఎక్కువ మంది శ్రద్ధ చూపినట్టు కనిపించదు. ఆళ్వార్లలో పెరియాళ్వార్ మాత్రమే సఖ్యభక్తికి సంబంధించి రెండు పద్యాలు రచించాడు. భగవంతునితో సఖ్య సంబంధం కలిగి ఉండేవారికి యమ దండన ఉండదని ఈయన భావించాడు.

"శింగణ్ మాలుడుఀ చిక్కన చ్చుట్రమాయ్
ఒరుపక్కం నిర్కవల్లారుక్కు అరవదండత్తి లుయ్యలు
మామే"117

(పుండరీకాక్షునితో చుట్టరికము నెరపి అతని పక్షము వహించువారు యమ దండన తప్పించుకొని జీవించవచ్చును.)

తక్కిన ఆళ్వార్లు ఎవరుగాని, అన్నమయ్యగాని, సఖ్యభక్తిని ప్రస్తావించలేదు. భగవంతుని సర్వోన్నతునిగా, సర్వాధికునిగా భావించారు. భగవత్పాదరేణుసములుగా తమను భావించుకొని వినయాన్ని వ్యక్తపరిచారు. కాబట్టి భగవంతునికి, వీరికి మధ్య సమానత ఉన్నట్టు వీరు భావించలేక పోయారు. అందుచేత భగవంతునితో శఖ్య సంబంధం నెలకొల్పుకోలేక పోయారు.

**6.1.9 ఆత్మ నివేదనా భక్తి :**

అన్ని చింతలనూ విడిచి తన్ను సర్వాత్మనా భగవంతునికి సమ

గ్నించుకోవడమే ఆత్మ నివేదనా భక్తి. తన వ్యక్తిత్వాన్ని, ప్రత్యేకతనూ భగవంతునిలో నిక్షేపించి బాహ్యాంతర జ్ఞానానికి కూడా దూరంగా ఉండడమే దీని ప్రధాన లక్షణం. దీనిని మోక్ష సాధనలో చరమ స్థితి అని చెప్పుకోవచ్చు. ఈ భక్తి అలవరచుకొనేందుకు అందరికి వీలుపడేది కాదు. మహామహులకు మాత్రమే ఇది సాధ్యం. కాబట్టి చాలా మంది దీని జోలికి పోరు. పన్నిద్దరాళ్వార్లలో పూదత్తాళ్వార్, నమ్మాళ్వార్ మాత్రమే దీనిని స్పృశించారు. అన్నమయ్య కూడా ఈ భక్తిని ప్రస్తావించాడు.

పూదత్తాళ్వార్ :

ఈయన ఒక పద్యంలో భగవత్పాదాలకు ఆత్మ సమర్పణ చేసుకున్నట్లు చెప్పాడు. తనలోని ఆత్మ నివేదనా భక్తిని బహిర్గతం చేశాడు.

"పేక్కనే నైనై న్నెయ్యు మంగోడున్దు"118

(నన్ను అక్కడ (భగవత్పాదములందు) సమర్పించుకొంటిని.)

నమ్మాళ్వార్ :

ఈ ఆళ్వార్ కూడా ఒక పద్యంలో ఆత్మనివేదనా భక్తిని ధ్వనింపజేశాడు. తమ సర్వస్వాన్ని సర్వేశ్వరునికి సమర్పించి సమున్నత జీవనులు కమ్మని సర్వజనులకు బోధించాడు.

"కణ్ణ నల్లాలిల్లై కండీర్ శరణ్ అదు నిర్క్కవందు
మణ్ణిన్ సారం నీక్కు ధర్కే వడమదురై పిరందార్
తిణ్ణమామ్ముడై మైయుండేల్ అవనడి శేర్దుయ్‌మినో"119

(కృష్ణుడు వినా శరణ్యము లేదను భావము స్థిరపడుటకు, భూ భారం తీర్చుటకు ఉత్తర మధురలో అతడు జన్మించాడు. మీ వస్తువు లేవైనా ఉంటే దృఢంగా అతని పాదాలకు సమర్పించి ఉజ్జీవించండి.)

అన్నమయ్య :

తొలి తెలుగు వాగ్గేయకారుడు గూడా తన రచనల్లో ఆత్మనివేదనా భక్తిని ధ్వనింప చేశాడు. తన సర్వస్వము భగవంతునికే సమర్పణ మన్నాడు

"ఒడఁబరుచుకొంటిని వుపేంద్ర నిన్ను నిపుడె
చిడిముడి నీ సేవకే సెలవు చేసుకొమ్మి

కన్నులనేఁజూచేదల్లా కమలాక్ష నీ పాదాలే
విన్న వినుకు లెల్లా విష్ణుఁడ నీకథలే
తిన్నని నా మాటలెల్లా త్రివిక్రమ నీ మంత్రాలే
అన్నిటా నాభావము నమర్పణము నీకును

అట్టె నడచే వెల్లా హరి నీ ప్రదక్షిణాలే
గట్టున నాసేఁత గోవింద నీ కైంకర్యాలే
ముట్టిసేభుజించినవి ముకుంద నీ ప్రసాదాలే
నెట్టన నా భాగమెల్లా నీ వసము చేసితి

యిలనే బండఁబడేవి యీశ్వర నీకు మొక్కులే
తలఁచే నాతలఁవెల్లా దామోదర నీ ధ్యానమె
నలువంక శ్రీ వేంకటనాయక నీయనుజ్ఞను
నెలవైనా భవము లెల్లా నీ సొమ్ము చేసితి"120

'ఎప్పుడే బుద్ధి పుట్టునో యెరఁగరాదు
దెప్పరపు మాబ్రతుకు దేవునికే సెలవు

యేడనుండి పుట్టితిమో యింతకు తొల్లీక తొల్లియింక
నేడకుఁబోయెదమో యిట మీఁదను
వీడని మా యంతరాత్మ విష్ణుఁడు మా
జాడ జన్మమతనికే సమర్పణము

గత చన్న పితరులకక్కడ నెవ్వరో
హితవై యిప్పటి పుత్రులిది యెవ్వంరో
మతి మా జీవన మెల్ల మాధవుఁడు
అతనికే మా భోగాలన్నియు సమర్పణము

తొడికి స్వర్గాదులు తొల్లి యాడవో యీ
నడచే ప్రపంచము నా కేడదో
కడఁగి శ్రీవేంకటేశు గతియే మాది
అడఁగు మా పుణ్య పాపాలతని కర్పణము"121

పూదత్తాళ్వార్, నమ్మాళ్వార్, అన్నమయ్యలు, భగవంతునిపట్ల తమకు గల ఆత్మ నివేదనా భక్తిని, ఈ భక్తిననుసరించి వలసిందిగా లోకులకు తాము చేసే ప్రబోధాన్ని ధ్వనింప జేశారు.

భక్తి అందలి రకాలను వాటికి సంబంధించి ఆళ్వార్లూ అన్నమయ్య చేసిన రచనలు, వాటిలో పోలికలు పరిశీలించాం. అధ్యాత్మతత్త్వంలో మరొక అంశంగా భావించదగిన జ్ఞానానికి సంబధించి వీరి రచనలనిప్పుడు పరిశీలించవలసి ఉంది.

6.2 జ్ఞానం :

"మానవుడు మహోన్నత స్థితికి చేరుకోవడానికి తోడ్పడే మహత్తర సాధనం జ్ఞానం. జ్ఞాన మంటే మోక్ష విషయమైన బుద్ధి, తెలివి అని'122 బహుజన- పల్లి సీతా రామాచార్యులు వారు భావించారు. అయితే తెలివి అనే సామాన్య అర్ధవాచిగానే జ్ఞాన మనే పద మిప్పుడు వ్యవహారంలో ఉంది. కానీ తాత్త్విక పరిభాషలో భగవత్ తత్త్వానికి సంబంధించిన విషయాలను, ప్రకృతికి సంబంధించిన అంశాలను తెలుసుకోవడమే జ్ఞానమని భావించబడుతూ ఉంది. పలువురు వేదాంతులు తాత్త్వికులు తమ రచనల్లో ఇటువంటి జ్ఞానానికి సంబంధించిన విషయాలనేకం చర్చించి ఉన్నారు. ఆళ్వార్లు అన్నమయ్యా కూడా ఈ కోవకు చెందిన రచనలు చేశారు.

పొయ్‌గై ఆళ్వార్ :

ఈయన ఒక పద్యంలో పంచేంద్రియాలు, పంచ భూతాలు గురించి తెలుపుతూ అవి భగవంతుని పొందటానికి సాధనాలని ప్రాక్కుచ్చాడు.

"శెవి వాయ్‌కణ్ మూక్కు ఉడలెన్ ఱైమ్ పులనుం శెందీ
బువికాల్ నీ ర్విణ్ బూదమైన్దుం - అవియాద
జ్ఞానముం వేళ్వియుం నల్లఱము మెన్పదే
యేనమాయ్ నిన్ఱార్క్కయల్వు"123

(అది వరాహస్వామిని పొందుటకు చెవి, నోరు, కన్ను, ముక్కు శరీరము అను పంచేంద్రియములు, అగ్ని, భూమి, గాలి, నీరు, ఆకా

శము అను పంచ భూతములు, యజ్ఞ, హోమ, నిరంతర జ్ఞానములు సాధనములందురు.)

తిరుమళిశై ఆళ్వార్ :

ఈయని జ్ఞానానికి సంబంధించి ఏడు పద్యాలు చెప్పాడు. పంచ భూతాలు, పంచ తన్మాత్రలు, వివిధ తత్త్వాలు తానే అయి ఉన్నాడని భగవంతుని కొనియాడాడు.

'పూనిలాయ వైందుమాయ్ పునర్క నిన్ననాన్గుమాయ్
తీనిలాయ మూన్ఱుమాయ్చ్చిరందకాలిరందు మాయ్
మినిలాయ దొన్ఱు మాగి వేరువేరు తన్మైయాయ్
నీవిలాయ వణ్ణ నిన్నైయార్ నినైక్క వల్లరే'124

(భూమిలో ఉన్న అయిదు గుణములై, 'జలము - నందున్న నాలుగు గుణములై, అగ్నియందలి మూడు గుణములై, శ్రేష్ఠమైన వాయువు నందలి రెండుగుణములై, ఆకాశము నందలి గుణమొకటై వివిధ తత్త్వములై ఉన్న నిన్ను, నీ ఉనికిని ఎవరూహించ గలరు)

ఆకాశము నుండి వాయువు, వాయువునుండి అగ్ని, అగ్నినుండి జలము, జలము నుండి భూమి పుట్టినట్టు పేర్కొంటూ పి. బి. అణ్ణంగరాచార్యులవారు తైత్తిరేయోపనిషత్తులోని ఒక శ్లోకాన్ని ప్రమాణంగా చూపారు. పంచ భూతాలలో ప్రతి ఒకటి తనలోని గుణముతోపాటు కారణ భూతములోని గుణములను గూడ తనలో కలిగి వుంటుందని విజ్ఞులు భావిస్తారు. దీని ప్రకారం ఆకాశంలో శబ్దము, వాయువులో శబ్దస్పర్శలు, అగ్నిలో శబ్ద స్పర్శ రూపాలు, జలములో శబ్ద స్పర్శ

రూప రసాలు, భూమిలో శబ్దస్పర్శ రూప రస గంధాలు ఉంటాయని అభిప్రాయం. ఈ యంశాలన్నిటిని సంక్షిప్తంగా తన పద్యంలో భక్తిసారుడు పొందుపరచి వున్నాడు.

తిరుమంగై ఆళ్వార్ :

ఈయన ఒక పద్యంలో భగవత్తత్త్వాన్ని ఆవిష్కరించాడు. చరాచర వ్యాపకుడైన భగవంతుడు ఆత్మ స్వరూపుడని ధ్వనింపజేశాడు.

"మిన్నురు శాయ్ మున్నురువిల్ వేద నాన్గాయ్
విళక్కొళియాయ్ ముళైత్తెళున్దతింగళ్ తానాయ్
పిన్నురువాయ్మున్నురు విల్ప్పిరిమూప్పిల్లా
పిరప్పిలియాయిరప్పదర్కొయెణ్ణాదు ఎణ్ణుం

పొన్నురువాయ్ మణియురు విర్ బూద మైన్దాయ్
ప్పునలురు వాయనలురువిల్ తిగళుమ్ జోది
తన్నురు వాయెన్నురువిల్ నిన్ఱ వెందై
తళిర్పురైయుం తిరువడిఎన్ తలైమేలవే"125

(దృశ్య మాన ప్రాకృత రూపములలో విద్యుద్రూపమై, చతుర్వేదములై దీపపు ప్రకాశమై, ఉదయ చంద్రుడై, ఇరవై నాలుగు తత్త్వములకు వెనుకటి తత్త్వమై, దృశ్యమాన ప్రాకృత పదార్థముల వలె వ్యాధి, జర, జన్మ లేనివాడై, మరణించక భావింపదగిన స్వర్ణ రూపుడై, దివ్య మంగళ విగ్రహము యొక్క పంచ భూతములై, జల స్వరూపుడై, అగ్నివలె జ్వలించు జ్యోతి స్వరూపుడై నా రూపములో నిలిచిన తండ్రి.)

అన్నమయ్య :

అన్నమయ్య కూడా తత్త్వ జ్ఞానానికి సంబంధించి అనేక రచనలు చేశాడు. మాయ, పంచ భూతాలు, పంచేంద్రియాలు, పంచ ప్రాణాలు, వీటిస్థితిని, స్వభావాన్ని చక్కగా వ్యక్తం చేశాడు.

"హరిదగ్గరనే వున్నాడందాక బారనీదు
కురుచలోనే మగుడు గోవిందు మాయ
చెనకి పంచేంద్రియపుచేలువు లైదింటికి
మనస్సనెడి దొకటి మహా ప్రవాహము

దినము బారుచు నుండు దిగువకు వెళ్లలేదు
తనలోనే తా ని గురుదైవమాయ
తూలని పంచ భూతాలతోటలైదింటికి
కాలమని యెడి దొక్క కాలువ వారుచు నుండు

నేలాదడియదు నీరూదివియదు
తోలు తిత్తికే కొలది దొరకొన్నమాయ
ముట్టి పంచ ప్రాణముల మొలక లైదింటికి
పుట్టుగునియేటి యేరు పొదలి పారుచునుండు

చెట్టు చెట్టుకేకొలది శ్రీ వేంకటేశ్వరుడు
నట్టనడుమ నున్నాడు నావవీదు మాయ"126

పొయ్‌గై ఆళ్వార్, తిరుమళిశై ఆళ్వార్, తిరుమంగై ఆళ్వార్, అన్న మయ్య, జ్ఞానానికి సంబంధించిన రచనలు చేశారు. పంచేంద్రియాలు,

పంచభూతాలు మొదలైన అంశాలను గురించి ప్రస్తావించారు. ప్రకృతికి సంబంధించి ప్రజలు తెలుసుకోదగిన అంశాలను వెల్లడి చేశారు.

6.3 వైరాగ్యం :

భగవంతునికి ఎంత చేరువ కావాలనుకొంటే బాహ్యప్రపంచానికి అంత దూరం కావాలని వుంటుందని భగవదనుగ్రహాన్ని పొందిన పెద్దలు చెబుతారు. కాబట్టే మోక్ష సాధన సామాగ్రిలో వైరాగ్యం ముఖ్యమైందిగా పరిగణింపబడుతూ ఉంది. ప్రపంచంలో అన్నీ భయాపహాలని, వైరాగ్యమొకటే అభయ ప్రదమని, వైరాగ్య వైశిష్ట్యాన్ని భర్తృహరి కూడా కొనియాడాడు.

"భోగేరోగభయం, కులేచ్యుతిభయం, విత్తేనృపాలాద్భయం
మానేదైన్యభయం, బలేరిపుభయం, రూపేజరాయాభయమ్
శాస్త్రే వాద భయం, గుణేఖిలభయం, కాయేకృతాన్తాద్భయం
సర్వం వస్తు భయాన్వితం భువిన్నృణాం, వైరాగ్యమేవాభయమ్"
127

అన్నమయ్య కూడా వైరాగ్య మహత్వాన్ని కీర్తించాడు.

"బహుదానఫలము పడయుటకంటే
యిహమున వైరాగ్య మెక్కుడు"128

సంస్కృతాంధ్ర నిఘంటుకారుని అభిప్రాయంలో వైరాగ్యమంటే విషయేచ్ఛరహితత్త్వము-విరక్తి, తల్లి, తండ్రి, పుత్ర, మిత్ర, కళత్రాది ఆత్మీయులు ధన ధాన్యాది సంపదలు యశోవైభవాలు మొదలైన ప్రాపంచిక విషయాలను, వాటివల్ల లభించే సుఖ సంతోషాలను, మాన

సికంగా పరిత్యజించి మనస్సును భగవదున్ముఖం చేయడమే వైరాగ్య మని చెప్పవచ్చు. ఇటువంటి వైరాగ్యాన్ని అవలంభించి మహనీయు లనేకులు ఆశయసిద్ధిని పొందారు. తమ అనుభవాలను కూడా కలిపి లోకులకు వైరాగ్య బోధ చేశారు. ఆళ్వార్లు, అన్నమయ్యా తమ రచనల్లో వైరాగ్య భావాలు వెలిబుచ్చారు.

పొయ్‌గై ఆళ్వార్ :

ఈయన వైరాగ్యాన్ని ప్రబోధించే అయిదు పద్యాలు చెప్పాడు. ఇంద్రియ నిగ్రహమే దైవదర్శనకు సాధనమన్నాడు.

"వారిశురుక్కి మదక్కళిరైందినైయ్యుం
శేరి తిరియామల్ శెన్నిరియి-కూరియ
మెయ్‌జ్ఞానత్తాలుణర్‌వార్ కాణ్‌బరే-మేలోరునాళ్
కైన్నాగం కాత్తార్‌కళల్"129

(గజసదృశములగు పంచేంద్రియములను శబ్దాది విషయముల నుండి మరల్చి విశృంఖలముగా విహరింప నీయక, నిగ్రహించి, క్రమపరచి, సుజ్ఞానముతో చూడగలిగినవారు, పూర్వము గజేంద్రుని కాపాడినవాని పాదములను దర్శింతురు.)

పూదత్తాళ్వార్ :

ఈయన రెండు పద్యాల్లో వైరాగ్యం గురించి చెబుతూ తన భోగ విముఖతను తెలియజేశాడు.

"భోగత్తాలిల్లై పొరుళ్"130

(భోగముల వలన ప్రయోజనం లేదు)

పేయాళ్వార్ :

వైరాగ్యానికి సంబంధించి ఈయన చెప్పిన పద్యాలు మూడు. భగవద్దర్శనానికి ఇంద్రియ నిగ్రహావశ్యకతను ఈయన కూడా ఉద్ఘాటించాడు.

"హరివెన్నుమ్ తాళ్ కొళువి యైంబులనుం తమ్మిల్
శెరివెన్నుం తిణ్ కదవం చెమ్మి మఱైయెంట్రుం
నన్గోది నన్గుణర్వార్ కాణ్బరే నాడోరుం పైంగోడువణ్ణన్పడి"
131

నిరంతరమూ వేదాధ్యయనము చేసి, జ్ఞానమనెడు తాళము వేసి, పంచేంద్రియములను బంధించి, గట్టి తలుపును బిగించి, బాగా తెలుసుకోగలిగిన వారు (ధ్యానించగలిగినవారు) సాగర వర్ణుని లీలలను ప్రతిరోజూ దర్శింతురు.

తిరుమళిశై ఆళ్వార్ :

ఈ ఆళ్వార్ కూడా వైరాగ్యం ప్రబోధకాలైన ఎనిమిది పద్యాలు రచించాడు. భగవంతుని దర్శించేందుకు ఇంద్రియ విగ్రహమత్యావశ్యకమని ఈయన కూడా నొక్కి చెప్పాడు.

"పున్పులవళియడైత్తు అలక్కిలచ్చినై శెయ్దు
నన్పులవళితిఱందు జ్ఞాననర్చ్చుడర్ కొళీయి
ఎన్బిలెళ్ కి నెంజురుగియుళ్ కనిందెళుత్త దోర్
అన్బిలన్ ట్రియాళియానై యావర్ కాణవల్లరే" 132

(క్షుద్రములగు (శబ్దాది విషయవాసనల పైపునకు) ఇంద్రియములు

పోవు మార్గమును బంధించి లాక్షాముద్ర వేసి, సద్విషయములవైపుకు ఇంద్రియములు పోవు మార్గమును తెరచి, జ్యోతిని వెలిగించి (జ్ఞానమును ప్రకాశింపజేసి) అస్థిపంజరము (శరీరము) శిథిలముకాగా మనసు ద్రవింపగా పరిపక్వమై జనించిన విలక్షణమగు ప్రేమచే గాక చక్రి నెవరు దర్శింపగలరు)

తొండరడిప్పొడి ఆళ్వార్ :

పద్యత్రయంతో భక్తాంఘ్రి రేణువు వైరాగ్యాన్ని బోధించాడు. భగవంతుని కీర్తించడం తప్ప స్వర్గాధిపత్యాన్ని కూడా ఒల్లనని ఈయన తన వైరాగ్యాన్ని ప్రదర్శించాడు. వైరాగ్యాన్నవలంభించుమని తద్వారా పరోక్షంగా ప్రజలకు బోధించాడు,

"పచ్చైమామలై పోల్ మేని పవళవాయ్కమలచ్చెంగణ్
అచ్చుతావమర రేరే ఆయర్దం కొళుందే ఎన్నుం
ఇచ్చువై తవిర యాన్ పోయిందిరలోకతాళుం
అచ్చువై పెరినుం వేండేన్ అరంగమానగరుళానే"133

(రంగదామా! పచ్చని గిరివంటి దేహము, పగడపు నోరు, పుండరీకాక్షములు (గలిగిన) అచ్యుతా, దేవ్యణాధ్యక్ష, యాదవ బాలకా, అనే కోరిక తప్ప స్వర్గాధిపత్యమునూ ఇష్టపడను.)

కులశేఖరాళ్వార్

రాజశేఖరుడై కులశేఖరుడు పదహారు పద్యాలలో వైరాగ్యాన్ని గురించి చెప్పాడు ... స్వర్గ మర్త్యాధిపత్యాన్ని కూడా తనకు వద్దన్నాడు.

"ఆనాద శె... తు ... ంబైయ్యర్గళ్ తర్ శూళ
వానాళు... మణ్ణరశుం యాన్ వేండేన్"134

(నశించని సంపదలగు అప్సరోజనపరివృతుడై స్వర్గము నేలు ఐశ్వర్య మును, మహీ మండలాధిపత్యమును నేను కోరను)

తిరుమంగై ఆళ్వార్ :

నలభై మూడు పద్యాల్లో ఈ ఆళ్వార్ వైరాగ్యాన్ని ప్రబోధించాడు. ఈయన కూడా ఇంద్రియనిగ్రహాన్ని సమర్థించాడు. ఇంద్రియ జయం పొందిన వారికి భగవత్సహాయం లభిస్తుందని ధ్వనింప జేశాడు.

"పొయ్ వణ్ణం మనత్తగఱ్ఱీపులనైందుంశెలవైత్తు
మెయ్‌వణ్ణం నైనైందవర్కు మెయ్‌నింఱ విత్తగనై ........"135

(అసత్యవిషయములను మనసునుండి దూరీకరించి పంచేంద్రియములను నిగ్రహించి సత్యస్వరూపమును భావించు వారి స్వస్వరూపమును యథా స్థితిగా చూపె ఆశ్చర్య భూతుని (భగవంతుని)...........)

పెరియాళ్వార్ :

వైరాగ్య ప్రతిపాదక పద్యాలు రెంటిని విష్ణుచిత్తుడు రచించాడు. కింకరునికి కావలసిన అర్హతను భగవంతుడే తనకుకలిగించాడని తెలుపుతూ ధ్వని పూర్వకంగా ఇంద్రియ నిగ్రహాన్ని శ్లాఘించాడు.

"వన్‌పులచ్చేవై యెడక్కికైఱ్ఱు మక్కాణికళత్తుకాలిడై
ప్పాశఱ్ఱి
మెయ్‌ఱ్ఱిడైమణ్ కొకడియన్‌దైరాప్పగలోదువిత్తుఎన్నైప్పెఱ్ఱి
పణిశెయ్యకొండాన్"136

(ఐలోపేతములైన ఇంద్రియాల నిగ్రహింప చేసి, శరీరముమీది ఆశను

పోగొట్టి పాశవిముక్తుని చేసి, అహర్నిశాధ్యయనము చేయించి, సదను ష్ఠాన పరునిచేసి కైంకర్యము జేయుటకు వరాహస్వామి నన్ను స్వీకరించెను)

నమ్మాళ్వార్ :

ఈ ఆళ్వార్ రచించిన వైరాగ్య ప్రతిపాదక పద్యాలు ఇరవై మూడు. ప్రకృతి మాయను హరించి తన్ననుగ్రహించుమని ఈయన భగవంతుని కోరాడు. ఇంద్రియ జయావశ్యకతను ధ్వనింపజేశాడు.

"మంగవొట్టన్ మాయాయ్యై
తిరుమాలిరుంచోలై మేయ
నంగల్ కోశే యానే నీ యాగి యెన్నై ్నయళిత్తానే
పొంగైంపులనుం పొరియైన్దుం కరుమేన్దిరియం మైం బూదం
ఇంగివ్వుయిలేయ్ పిరకిరుది
మానాం గార మనంగళే"137

(తిరుమాలిరుం చోలైలో నివసించే మాస్వామీ ! నన్నై క్యపరచుకొని రక్షించినవాడా. విజృంభించిన శబ్దాది విషయ పంచకము, జ్ఞానేంద్రియ పంచకము, కర్మేంద్రియ పంచకము, భూత పంచకము, సంసారంలో జీవునితో కలిసిన ప్రకృతి, మానము, అహంకారము, మనసులు వీటితో గూడిన గొప్పదగునీ మాయను పోగొట్టి అనుగ్రహించుము)

ఆండాళ్ :

గోదాదేవి ఒక పద్యంలో వైరాగ్య భావాన్ని ప్రదర్శించింది. భగవ త్సేవా వాంఛ తప్ప తమ యితర వాంఛలు నశింప జేయుమని గోవిం దుని కోరింది.

"మ[ైనంకామంగళ్ మా[టు"138
(ఇతర విషయవాంఛలను పరిమార్చుము)

అన్నమయ్య :

రాగ వైరాగ్యాలను తనలో ఇమిడ్చుకోగలిగిన అన్నమయ్య వైరాగ్యాన్ని ప్రబోధిస్తూ ఎన్నో రచనలు చేశాడు. ఈయన కూడా ఇంద్రియ జయానికి ప్రాధాన్యాన్నిచ్చాడు. మాయను నిరసించాడు.

"యెదిటి యాసలకు నెడసి తొలఁగుటే
తుద నరకములకుఁ దొలఁగుట
వదలక యింద్రియవర్గము గెలుచుటె
పదపడి తనపాపముల గెలుచుట
మగటిమి సంసారమాయ దాఁటుటే
తగు భవవారిధి దాఁటుట"139

తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్ తప్ప ఆళ్వార్లందరూ అన్నమయ్యా వైరాగ్యాన్ని ఆదరిస్తూ రచనలు చేశారు. వీరిలోనూ పూదత్తాళ్వార్, తొండరడిప్పొడి ఆళ్వార్, కులశేఖరాళ్వార్, ఆండాళ్ మినహా అందరూ ఇంద్రియనిగ్రహానికి ఎక్కువన ప్రాధాన్యత నిచ్చారు. వీరందరూ కూడా మాయను, ప్రాపంచిక విషయాలను గట్టిగా వ్యతిరేకించారు.

ఈ పరిశీలన వల్ల కొన్ని అంశాలలో మినహా దాదాపు అన్ని విషయాలలోనూ అన్నమయ్య, ఆళ్వార్లు ప్రతిపాదించిన ఆధ్యాత్మ తత్త్వం ఏక రూపంగానే కన్పిస్తున్నది.

# పాద దీపికలు

1. Shakespeare William, As you like it. Act. II, Scene-7.
2. భర్తృహరి సుభాషితము-వైరాగ్య శతకము. శ్లోకం 50.
3. సంపాదకుడు-సచ్చిదానందమూర్తి, కొత్త విజ్ఞాన సర్వస్వము, సం. 7, పు. 284.
4. శ్రీనివాస రామానుజాచార్యుడు, సంస్కృతాంధ్ర నిఘంటువు, పు. 14.
5. పోతన, బమ్మెర-శ్రీమదాంధ్ర భాగవతము, స్కందం-2. పద్యం-35.
6. నారదుడు-నారద భక్తి, సూత్రాలు, సూత్రం 25.
7. నారదుడు-నారద భక్తి, సూత్రాలు, సూత్రం 83.
8. నారదుడు-నారద భక్తి, సూత్రాలు, సూత్రం 19.
9. సచ్చిదానంద మూర్తి, కొత్త-విజ్ఞాన సర్వస్వం, సం. 7, పు. 580.
10. సచ్చిదానంద మూర్తి, కొత్త విజ్ఞాన సర్వస్వం, సం. 7, పు. 580.
11. అన్నమాచార్యుడు, తాళ్లపాక-అధ్యాత్మ సంకీర్తనలు, సం. 2 -469.
12. నారదుడు-నారదభక్తి సూత్రాలు, సూత్రం 52.
13. వేదవ్యాసుడు-శ్రీ మద్భాగవతము, 7-5-23.
14. వేదవ్యాసుడు-శ్రీ మద్భాగవతము, 7-5-24.

15. పోతన, బమ్మెర - శ్రీ మదాంధ్ర భాగవతము, ద్వితీయ స్కంధము, పద్యం 36.

16. పోతన, బమ్మెర - శ్రీ మదాంధ్ర భాగవతము, ద్వితీయ స్కంధము, పద్యం 50.

17. పోతన, బమ్మెర - శ్రీ మదాంధ్ర భాగవతము, ద్వితీయ స్కంధము, పద్యం 51.

18. పొయ్గై ఆళ్వార్, ముదల్ తిరువందాది, పద్యం 72.

19. తిరుమళిశై ఆళ్వార్-తిరుచ్ఛందవిరుత్తం-పద్యం 67.

20. కులశేఖరాళ్వార్-ముకుందమాల, శ్లోకం 16.

21. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి, పరినొన్ఱామ్పత్తు, ఏళాం తిరుమొళి, పద్యం 2.

22. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, సం. 10-14.

23. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, సం. 9-66.

24. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, సం. 11-3-114.

25. పోతన బమ్మెర - శ్రీ మదాంధ్ర భాగవతము, ద్వితీయ స్కంధము, పద్యం 50.

26. పోతన బమ్మెర - శ్రీ మదాంధ్ర భాగవతము, ద్వితీయ స్కంరము, పద్యం 171.

27. పోతన బమ్మెర – శ్రీ మదాంధ్ర భాగవతము, ద్వితీయ స్కందము. పద్యం 170.

28. పొయ్‌గై ఆళ్వార్, ముదల్ తిరువందాది, పద్యం 72.

29. పూదత్తాళ్వార్, ఇరడాం తిరువందాది, పద్యం 38.

30. పేయాళ్వార్, మూన్ఱాం తిరువందాది, పద్యం 73.

31. తిరుమళిశై ఆళ్వార్, నాన్‌గాన్ తిరువందాది, పద్యం 31.

32. తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుమాలై, పద్యం 26.

33. కులశేఖరాళ్వార్, ముకుందమాల, శ్లోకం, 16.

34. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి, పదినోన్ఱాంపత్తు, ఏళాంతిరుమొళి, పద్యం 3.

35. పెరియాళ్వార్ - పెరియాళ్వార్ తిరుమొషి, అయిందాంపత్తు, ముదల్ తిరుమొషి, పద్యం 8.

36. నమ్మాళ్వార్-తిరువాయ్‌మొషి, ఇరండాంపత్తు, ఒన్పదామ్ తిరువాయ్‌మొషి, పద్యం 3.

37. ఆండాళ్, తిరుప్పావై – పద్యం 5.

38. అన్నమాచార్యుడు, తాళ్లపాక – అధ్యాత్మసంకీర్తనలు, సం. 9–275

39. అన్నమాచార్యుడు, తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 10–224.

40. అన్నమాచార్యుడు, తాళ్లపాక-అధ్యాత్మ సంకీర్తనలు, సం. 2–457.

41. పోతన, బమ్మెర - శ్రీ మదాంధ్ర భాగవతము, స్కంధము 6, పద్యం 122.

42. పోతన, బమ్మెర - శ్రీ మదాంధ్ర భాగవతము, స్కంధము 6, పద్యం 169.

43. పోతన, బమ్మెర - శ్రీ మదాంధ్ర భాగవతము, స్కంధము 7, పద్యం 170.

44. పొయ్గై ఆళ్వార్, ముదల్ తిరువందాది, పద్యం 51.

45. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం 40.

46. పేయాళ్వార్, మూన్రాం తిరువందాది, పద్యం 92.

47. తిరుమళిశై ఆళ్వార్-తిరుచ్చందవిరుత్తం-పద్యం 101.

48. తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుమాలై, పద్యం 40.

49. కులశేఖరాళ్వార్, ముకుందమాల, శ్లోకం, 35.

50. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి, ఇరండాంపత్తు, ఆరాంతిరుమొళి, పద్యం 1.

51. తిరుప్పాణాళ్వార్-అమలనాది బిరాన్, పద్యం 2.

52. పెరియాళ్వార్ - పెరియాళ్వార్ తిరుమొళి, నాన్గామ్పత్తు, నాన్గామ్ తిరుమొషి, పద్యం 1.

53. నమ్మాళ్వార్ - తిరువాయ్మొళి, ఏళాంపత్తు, పత్తామ్ తిరుమొళి, పద్యం 4.

54. ఆండాళ్, తిరుప్పావై - పద్యం 5.

55. అన్నమాచార్యుడు, తాళ్లపాక – అధ్యాత్మసంకీర్తనలు, సం. 9–239

56. అన్నమాచార్యుడు, తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 1–329.

57. అన్నమాచార్యుడు, తాళ్లపాక-అధ్యాత్మ సంకీర్తనలు, సం. 1–306.

58. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, సం. 10–216.

59. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, సం. 10–210.

60. పోతన బమ్మెర – శ్రీ మదాంధ్ర భాగవతము, స్కందము 7, పద్యం 171.

61. పొయ్గై ఆళ్వార్, ముదల్ తిరువందాది, పద్యం 16.

62. పూదత్తాళ్వార్–ఇరండాంతిరువందాది, పద్యం 43.

63. పేయాళ్వార్, మూన్ఱాం తిరువందాది, పద్యం 88.

64. తిరుమళిశై ఆళ్వార్, నాన్గామ్ తిరువందాది, పద్యం 84.

65. తొండరడిప్పొడి ఆళ్వార్-తిరుమాలై పద్యం 42.

66. కులశేఖరాళ్వార్, పెరుమాళ్ తిరుమొళి, ఇరండాంతిరుమొళి, పద్యం 6.

67. తిరుమంగై ఆళ్వార్, పెరియ తిరుమొళి, ఐందాంపత్తు, మూన్ఱాం తిరుమొళి, పద్యం 1.

68. పెరియాళ్వార్, పెరియాళ్వార్, తిరుమొషి. నాన్‌గామ్‌పత్తు, నాన్‌గామ్ తిరుమొషి, పద్యం 2.

69. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొషి, ముదల్‌పత్తు, ముదల్ తిరువాయ్‌మొషి, పద్యం 1.

70. ఆండాళ్-తిరుప్పావై, పద్యం 8.

71. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, సం. 2-90.

72. అన్నమాచార్యుడు, తాళ్లపాక-అధ్యాత్మ సంకీర్తనలు, సం. 9-52.

73. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, సం. 2-483.

74. వేదవ్యాసుడు-శ్రీమద్భగవద్గీతము, అధ్యాయం 9, శ్లోకం 26.

75. పోతన బమ్మెర - శ్రీ మదాంధ్ర భాగవతము, స్కందము 7. పద్యం 169.

76. పోతన బమ్మెర - శ్రీ మదాంధ్ర భాగవతము. స్కందము 7, పద్యం 170.

77. పోతన, బమ్మెర-శ్రీమదాంధ్ర భాగవతము. స్కందము-2. పద్యం-50.

78. పొయ్‌గై ఆళ్వార్, ముదల్ తిరువందాది, పద్యం 43.

79. పూదత్తాళ్వార్-ఇరండాం తిరువందాది, పద్యం 3.

80. పేయాళ్వార్-మూన్ఱాం తిరువందాది, పద్యం 76.

81. తిరుమళిశై ఆళ్వార్, నాన్‌గామ్ తిరువందాది, పద్యం 64.

82. తొండరడిప్పొడి ఆళ్వార్-తిరుమాలై పద్యం 26.

83. కులశేఖరాళ్వార్, ముకుందమాల, శ్లోకం 35.

84. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొళి ఒన్‌దామ్ పత్తు, ఆరాంతిరుమొళి, పద్యం 6.

85. పెరియాళ్వార్, పెరుయాళ్వార్ తిరుమొళి, ఐదాంపత్తు, ముదల్‌తిరుమొళి, పద్యం 6.

86. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొళి, పత్తాంపత్తు, ఇరండాం తిరువాయ్‌మొళి, పద్యం 4.

87. ఆండాళ్, తిరుప్పావై, పద్యం 5.

88. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, సం. 9-275.

89. అన్నమాచార్యుడు, తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 10-266.

90. అన్నమాచార్యుడు, తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 1-411.

91. పోతన, బమ్మెర. శ్రీమదాంధ్ర భాగవతము, స్కందము 7, పద్యం 169.

92. పోతన, బమ్మెర, శ్రీమదాంధ్ర భాగవతము, స్కంధము 2, పద్యం 51.

93. పొయ్‌గై ఆళ్వార్, ముదల్ తిరువందాది, పద్యం 65.

94. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం 31.

95. పేయాళ్వార్-మూన్ఱాం తిరువందాది, పద్యం 95.

96. తిరుమళిశై ఆళ్వార్-తిరుచ్చందవిరుత్తం-పద్యం 114.

97. కులశేఖరాళ్వార్, పెరుమాళ్ తిరుమొషి, పత్తాంతిరు మొషి, పద్యం 5.

98. తిరుమంగై ఆళ్వార్, పెరియ తిరుమొషి, ఐన్దామ్‌పత్తు, మూన్ఱాం తిరుమొషి, పద్యం 9.

99. పెరియాళ్వార్, పెరియాళ్వార్, తిరుమొషి. నాన్గామ్‌పత్తు, ఐందాం తిరుమొషి. పద్యం 2.

100. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొషి, ముదల్‌పత్తు. ఆరామ్‌తిరువాయ్‌మొషి, పద్యం 7.

101. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, సం. 11-2-62.

102. అన్నమాచార్యుడు, తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 8-.131

103. అన్నమాచార్యుడు, తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 9-114.

104. పోతన, బమ్మెర. శ్రీమదాంధ్ర భాగవతము, స్కందము 7, పద్యం 171.

105. పూదత్తాళ్వార్-ఇరండాం తిరువందాది, పద్యం 34.

106. పేయాళ్వార్, మూన్ట్రాం తిరువందాది, పద్యం 18.

107. తిరుమళిశై ఆళ్వార్, నాన్‌ముగన్ తిరువందాది, పద్యం 95.

108. తొండరడిప్పొడి ఆళ్వార్-తిరుమాలై పద్యం 6.

109. కులశేఖరాళ్వార్, పెరుమాళ్ తిరుమొషి, ఇరండాం తిరుమొషి, పద్యం 4.

110. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి పదినొన్ట్రాంపత్తు, ఎట్టామ్‌తిరుమొషి, పద్యం 9.

111. తిరుప్పాణాళ్వార్-అమలనాది బిరాన్, పద్యం 5.

112. పెరియాళ్వార్ - పెరియాళ్వార్ తిరుమొషి, ఐన్దాంపత్తు, మూన్ట్రాం తిరుమొషి, పద్యం 9.

113. నమ్మాళ్వార్-తిరువాయ్‌మొషి. మూన్ట్రాంపత్తు మూన్ట్రాం తిరుమొషి, పద్యం 1.

114. ఆండాళ్, తిరుప్పావై - పద్యం 29.

115. అన్నమాచార్యుడు, తాళ్లపాక - అధ్యాత్మసంకీర్తనలు, సం. 9-177

116. అన్నమాచార్యుడు, తాళ్లపాక - అధ్యాత్మ సంకీర్తనలు, సం. 9-245.

117. పెరియాళ్వార్, పెరుయాళ్వార్ తిరుమొషి, నాన్గామ్‌పత్తు, ఐందాంతిరుమొషి, పద్యం 9.

118. పూదత్తాళ్వార్-ఇరండాంతిరువందాది, పద్యం 59.

119. నమ్మాళ్వార్-తిరువాయ్‌మొషి, మొదల్‌పత్తు, మొదల్‌తిరువాయ్‌మొషి, పద్యం 10.

120. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, 2-201.

121. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, సం. 11-1-88.

122. పొయ్‌గై ఆళ్వార్,--ముదల్ తిరువందాది, పద్యం 12.

123. తిరుమళిశై ఆళ్వార్, తిరుచ్ఛందవిరుత్తం, పద్యం 1.

124. తిరుమంగై ఆళ్వార్, తిరునెడుందాంగం పద్యం 1.

125. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు సం. 9-14.

126. భర్తృహరి సుభాషితము-వైరాగ్య శతకము, పద్యం 31.

127. అన్నమాచార్యుడు, తాళ్లపాక, అధ్యాత్మ సంకీర్తనలు, సం. 10-231.

128. పొయ్‌గై ఆళ్వార్, ముదల్‌తిరువందాది, పద్యం 47.

129. పూదత్తాళ్వార్, ఇరండాం తిరువందాది, పద్యం 40.

130. పేయాళ్వార్, మూన్ఱాం తిరువందాది, పద్యం 12.

131. తిరుమళిశై ఆళ్వార్, తిరుచ్ఛందవిరుత్తం, పద్యం 76.

132. తొండరడిప్పొడి ఆళ్వార్-తిరుమాలై పద్యం 2.

133. కులశేఖరాళ్వార్, పెరిమాళ్‌తిరుమొషి, నాన్‌గామ్‌తిరుమొషి, పద్యం 2.

134. తిరుమంగై ఆళ్వార్, పెరియతిరుమొషి, ఐన్‌దాంపత్తు, ఆరాం తిరుమొషి, పద్యం 9.

135. పెరియాళ్వార్ - పెరియాళ్వార్ తిరుముషి. ఐన్‌దాంపత్తు, ఇరండాం తిరుమొషి, పద్యం 3.

136. నమ్మాళ్వార్, తిరువాయ్‌మొషి, పత్తాంపత్తు, ఏషామ్‌తిరువాయ్‌మొషి, పద్యం 10.

137. ఆండాళ్, తిరుప్పావై, పద్యం 29.

138. అన్నమాచార్యుడు, తాళ్లపాక-అధ్యాత్మ సంకీర్తనలు, సం. 10-91.

# నిష్క్రమణిక

నా పరిశోధనా ప్రణాళికకు లోబడిన సామ్యాలను మాత్రమే ఈ సిద్ధాంత వ్యాసంలో ఎత్తి చూపడం జరిగింది. ఇవిగాక మరి ఎన్నో సామ్యాలు అన్నమయ్య ఆళ్వారుల రచనల్లో స్పష్టంగా కనిపిస్తాయి. వ్యాస విస్తరణ భీతి వల్ల నేను వాటిని ఉదహరించడం లేదు.

అన్నమయ్య ఆళ్వారుల జీవితాల ప్రభావమూ, రచనల ప్రభావమూ, తరువాతి వారి మీద కూడా బాగా ఉన్నట్లు తెలుస్తూ ఉంది. అన్నమయ్యలాగే పెద తిరుమలాచార్యుడు, చినతిరుమలాచార్యుడు స్వామి మీద సంకీర్తనలు వెలయించారు. దేశి రీతులలో విప్లవాత్మ

కంగా విలక్షణమయిన పలురచనలు చేశారు. తరువాతి తాళ్లపాక వంశస్థులు కూడా రచనలు చేశారు. వైష్ణవ ప్రచారం, భగవత్ కైంకర్యం, భాగవత గోష్ఠి మొదలయిన వాటికి ప్రాధాన్యం ఇచ్చారు. అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య వంటి వాగ్గేయకారులకు మార్గదర్శకాలయినాయి. అన్నమయ్య సాహిత్య ప్రభావం ప్రబంధకవుల మీద కూడా ఉన్నట్టు ప్రాజ్ఞుల విశ్వాసం.

ఇదే విధంగానే ఆళ్వారుల రచనల ప్రభావం తరువాతి తమిళ కవుల మీద కూడా ఉందని అభిజ్ఞుల అభిప్రాయం. తమిళ నేలలో వైష్ణవమత వ్యాప్తికి ఆళ్వారుల రచనలు ఎంతగానో దోహదం చేశాయి. వైష్ణవాచార్యులకు నూతనోత్తేజాన్ని కలిగించాయి. కాబట్టి అన్నమయ్య ఆళ్వారుల ప్రభావం వారి తర్వాతి కాలంలో మత, సంగీత, సాహిత్యాది రంగాల్లో ఎలా ఉందో తెలుసుకొనెందుకు తులనాత్మకంగా సమగ్రమయిన పరిశోధన జరుగవలసి ఉంది.

అన్నమయ, ఆళ్వారుల భావాలలోనేగాక భాషా ప్రయోగ విశేషాల్లో కూడా సామ్యాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. ఆండాళ్ తన "తిరుప్పావై" మూడోపద్యంలో "ఓంగి ఉళగళంద" అనే పదబంధాన్ని ప్రయోగించి ఉంది. అన్నమయ్య కూడా తన "బ్రహ్మకడిగిన పాదం" అని మొదలయ్యే సంకీర్తనలో "చెలగి వసుధగొలిచిన" అనే పదబంధాన్ని ప్రయోగించాడు. (అధ్యాత్మ సంకీర్తనలు-మొదటి సంపుటం, కీర్తన 191). ఆండాళ్ పదబంధాన్ని యథాతథంగా ఆంధ్రీకరించినట్టు అన్నమయ్య పదబంధం అమరి ఉండటం గమనించదగి ఉంది. ఈ విధంగానే పలు రకాల సాదృశ్యాలు అన్నమయ్య ఆళ్వారుల భాషా ప్రయోగ విశేషాల్లోనూ చోటు చేసుకొని ఉన్నాయి. వీటి సన్నిహిత

వర్గీకరించుకొని తులనాత్మకంగా పరిశీలించవలసి ఉంది. ఈ సిద్ధాంత వ్యాసాన్ని సింహావలోకనం చేసుకొని ఈ పరిశీలనవల్ల తేలిన అంశాలను క్రోడీకరించుకొని ఈ సిద్ధాంత వ్యాస సారాంశంగా చెప్పుకోవచ్చు.

అన్నమయ్య, ఆళ్వారులందరూ విష్ణుదేవుని ఆత్మీయవస్తువాహన, పరిజనులకు సంబంధించిన ఏదో ఒక దివ్యాంశంతో జన్మించిన వాళ్ళే. అందరూ కారణ జన్ములేనని వైష్ణవులు విశ్వసిస్తారు. ఏ ఇద్దరు ముగ్గురికో తప్ప దాదాపు అందరికీ విష్ణు సాక్షాత్కారం లభించింది. వీరందరూ విష్ణుదేవుని కల్యాణగుణాల్ని కీర్తించినవారే. అవతార విశేషాల్ని, లీలల్ని కొనియాడినవారే. ఐహిక సుఖాలను తృణ ప్రాయంగా చూచి ఏవగించుకొన్నవారే. విష్ణుదేవుని చేరుకోవడమే ప్రతి జీవికి ప్రధాన కర్తవ్యమని ప్రబోధించినవారే. ఇద్దరు మినహా అందరూ వేంకటేశ్వరుణ్ణి వినుతించినవారే.

పేయాళ్వార్ ఆవిర్భవించిన విష్ణుదేవుని నందకాంశలోనే అన్న మయ్య కూడా అవతరించాడు. భగవత్ కల్యాణగుణాల్ని కీర్తి స్తుండగా తొలి ఆళ్వారులకు ప్రత్యక్షమైనట్టే, విష్ణుకల్యాణ గుణ కీర్తనో ద్దిష్ట సంకీర్తనా రచనకు ఉపక్రమించినప్పుడే అన్నమయ్యకు కూడా విష్ణువు దృగ్గోచరుడయ్యాడు. అహంకారపూరితమయిన రాజాజ్ఞను ధిక్కరించి తిరుమళిశై ఆళ్వార్, కణికణ్ణన్ కాంచీనగర నిష్క్రమణ చేశారు. ఈ విధంగా అన్నమయ్య కూడా సాళువ నరసింగ రాయని ఆస్థానం నుండి నిష్క్రమించాడు. తిరుప్పులియూరిలో తిరుమళిశై ఆళ్వార్ తన మహిమలు చూపినట్టే అన్నమయ్య పుల్లని జీడిమామిడి పండ్లు తియ్యగా ఉండేట్లు చెయ్యడం వంటి మహిమలు ఎన్నో

చూపాడు. తొండరడిప్పొడి ఆళ్వార్ కులశేఖరాళ్వార్ తిరుమంగై ఆళ్వార్ల లాగే అన్నమయ్య కూడా భాగవతులను ప్రాణాధికంగా అభిమానించాడు. తొండరడిప్పొడి ఆళ్వార్ రంగశాయిని మేలు కొలుపుతూ "తిరుప్పళ్ళి ఎళుచ్చి" అనే పేరుతో పది పాశురాలు గల ప్రబంధం రచించాడు. అన్నమయ్య కూడా వేంకటేశ్వరుని ఉద్దేశించి మేలుకొలుపు కీర్తనలనేకం రచించాడు. తొండరడిప్పొడి యాళ్వార్ విష్ణుదేవుని అర్చామూర్తులలో రంగని ఒకని మాత్రమే కొనియాడగా, అన్నమయ్య వేంకటేశ్వరాంకితంగానే కీర్తనలు రచించాడు. కులశేఖ రాళ్వార్ లాగా సంస్కృతకలో కూడా అన్నమయ్య రచనలు చేశాడు. ఆయనలాగే రాముని పట్ల, కృష్ణునిపట్ల విశేష భక్తిప్రపత్తులు కనబరి చాడు. తిరుమంగై ఆళ్వార్ లాగా అన్నమయ్య కూడా మహాకవి, మహా పండితుడు. ఆయన లాగే వైష్ణవక్షేత్రాలనేకం సందర్శించి ఆయా క్షేత్రమూర్తులను కూడా వేంకటేశ్వర పరంగా కీర్తించాడు. తిరు ప్పాణాళ్వార్ వీణ మీటుతూ భగవద్గుణగానం చేస్తే, అన్నమయ్య దంబె మీటుతూ కీర్తనలు గానం చేసేవాడు. కులశేఖరాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, ఆండాళ్, నమ్మాళ్వార్ల లాగానే మధుర భక్తిభరితాలయిన రచనలనేకం చేసి తనకున్న భగవద్విరహాన్ని అన్న మయ్య కూడా ప్రకటించుకొన్నాడు. అలిమేలుమంగను పుత్రికగా భావించి కల్యాణోత్సవంలో కన్యాదాతగా వ్యవహరించి అన్నమయ్య కూడా కులశేఖరాళ్వార్, పెరియాళ్వార్లాగా విష్ణుశ్వశుర స్థానాన్ని పొందాడు. అన్నమయ్య, నమ్మాళ్వార్ వైశాఖమాసం విశాఖనక్షత్రం లోనే జన్మించారు. పదహారవ ఏటనే వీళ్లిద్దరికి విష్ణుసాక్షాత్కారం సిద్ధించింది. భగవత్ సాక్షాత్కారానంతరమే నమ్మాళ్వార్ తమిళ ప్రబంధ సృష్టికి ఉపక్రమించాడు. అలాగే అన్నమయ్య కూడా తన

సంకీర్తనా యజ్ఞాన్ని ప్రారంభించాడు. మధురకవి ఆళ్వార్ తన గురువు నుద్దేశించి "కణ్ణినున్‌సిరుత్తాంబు" అనే ప్రబంధాన్ని రచించగా "చూడు డిందరికి సులభూడు" (అధ్యాత్మ సంకీర్తనలు-సంపుటము 1, కీర్తన 117) వంటి అనేక కీర్తనలు రచించి ఆదివన్ శఠగోపయతుల పట్ల తనకుగల గురుభక్తి ప్రపత్తులను అన్నమయ్య ప్రకటించుకొన్నాడు.

ఆళ్వారుల కాలంలోనూ అన్నమయ్య కాలంలోనూ భౌగోళికాంశాలు ఒకలాగే ఉన్నాయి. వర్ణవ్యవస్థలోనూ నిమ్న జాతుల స్థితిలోనూ మార్పులేదు. వీరిరువురి కాలంలోనూ సౌధ నిర్మాణం సాగింది. సిమెంటుకు బదులు సున్నం వాడకం ఉభయుల కాలంలోనూ ఉంది. అభ్యంగస్నానం, ఉభయ కాలాలవారికీ అలవాటే. పలుచని బట్టలు, పట్టుబట్టలు వాడటం, స్త్రీలు కచ్చుపట్టలు ధరించడం, రెండు కాలాల్లోనూ పరిపాటి. ఆళ్వారుల కాలంలో వాడబడిన ఆభరణాలు, వస్తువులు కొన్ని అన్నమయ్య కాలంలో కూడా వాడబడ్డాయి. కొన్ని ఆహార పదార్థాల వాడకం ఉభయుల కాలాల్లోనూ సమానంగానే కనిపిస్తూ ఉంది. కేశాలంకరణ, స్త్రీల ఇతరాలంకరణలు, సుగంధ ద్రవ్యాల వాడకం, కొన్ని పూలరకాలు, అలంకరణ పరికరాలు రెండు కాలాల్లోనూ ఒకే విధంగా ఉన్నాయి. మంచాల వాడకం, పాన్పుల పట్ల అభిరుచులు ఒకే విధంగా ఉన్నాయి. ఇరువురి కాలంలోనూ ప్రజల ముఖ్యవృత్తి వ్యవసాయమే. వరి ముఖ్యమయిన పంట. చెరకు, ప్రత్తి, నువ్వులు, కొఱ్ఱలు ఉభయకాలాల్లోనూ ఉన్న ఇతరాలైన పంటలు. వరిసాగుబడి విధానం ఒకేలా ఉంది. పొట్టకూటికై ఊదిగం చేయడం, యాచక వృత్తి రెండు కాలాల్లోనూ ఉన్నాయి. బంగారు, వెండి, ఇనుము, ఉక్కు, కంచు మొదలయిన లోహాలు రెండు కాలాల్లోనూ వాడబడేవి.

స్వదేశ, విదేశ వాణిజ్యాలు, వ్యవసాయాభివృద్ధికి నీటి వనరులు సమానంగానే కన్పిస్తున్నాయి.

శిశువులకు ఊయల కట్టడం, నామకరణం చేయడం, ప్రేమికులు కానుకలు పంపుకోవడం, వివాహంలో నిశ్చయ తాంబూలం, లగ్న నిర్ణయం, కంకణ ధారణం, అగ్ని ప్రదక్షిణం, వధూవరుల ఊరేగింపు, వసంతాలాడుకోవడం. ఉభయ కాలాల్లోనూ కనిపించే కొన్ని ముఖ్యాంశాలు. పైతృకాల నిర్వహణ సమానంగానే ఉంది. ఉభయ కాలాల్లోనూ కనిపించే గృహిణుల స్థితి ఇంచుమించు ఒకే విధంగానే ఉంది,

పిల్లలు బంతులతో ఆడుకోవడం రెండు కాలాల్లోనూ సహజమే, పెంపుడు జంతువుల్లో కొన్ని రెండు కాలాల్లోనూ ఉన్నాయి. దృష్టిదోషం పైన నమ్మకం, నుదుటి వ్రాత మీద నమ్మకం, శకునాల నమ్మకాలు, ఒట్టుపెట్టి తప్పితే హాని వాటిల్లుతుందనే నమ్మకం ఉభయుల కాలాల్లోనూ ఉండేది. ఇంద్రజాలం వంటి విద్యలు ప్రచారంలో ఉండేవి. సంపన్నులు దానాలు చేయడం, రెండు కాలాల్లోనూ పరిపాటి. హత్యలు దొంగతనాలు చేయడం ఉభయకాలాల్లోనూ ముఖ్యమయిన నేరాలు.

రాచరిక వ్యవస్థ. రాజదర్పం, కప్పం చెల్లించడం, యుద్ధాలు, కొన్ని ఆయుధాలు, సైన్యాల పోషణ, యుద్ధాలలో ఓడినవారిని గెలిచిన వారు చెరపట్టడం, ఆళ్వారుల కాలంలోనూ, అన్నమయ్య కాలంలోనూ, ఒకే విధంగానే ఉన్నాయి.

ఆస్తిక, నాస్తిక వర్గాలు, షడ్దర్శనాలు ఉభయకాలాల్లోనూ ఉన్నాయి. స్వీయ మతాలను కొనియాడి అన్యమతాలను తెగడడం, మత స్పర్థలు రెండు కాలాలోనూ ఉన్నాయి. విగ్రహారాధన, ఉత్సవాలు

క్షుద్రదేవతోపాసన, భూత బలులు, వ్రతాలు, మన్మథ పూజలు, యజ్ఞాచరణ ఉభయకాలాల్లోనూ కన్పిస్తాయి. స్వర్గనరకాల నమ్మకం, పునర్జన్మ సద్ధాంతం మీది నమ్మకం వంటి మత పరమయిన నమ్మకాలు ఆళ్వారుల కాలంలోనూ అన్నమయ్య కాలంలోనూ ఉండేవి. కాల కమంలో జరిగే సహజమయిన మార్పుల వల్ల కనిపించే వైవిధ్యంలోనూ మౌలికమైన ఏకత్వం చెక్కుచెదరని స్థితిలో గోచరిస్తుంది.

తొండరడిప్పొడియాళ్వార్, పెరియాళ్వార్, ఆండాళ్, అన్నమయ్యల రచనల్లో మాత్రమే మేలుకొలుపులు కన్పిస్తున్నాయి. కులశేఖరాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, ఆండాళ్, అన్నమయ్యలు విష్ణునుద్దేశించి మంగళాశాసనం చేస్తూ రచనలు సాగించారు. పెరియాళ్వార్, నమ్మాళ్వార్, ఆండాళ్, అన్నమయ్యలే అలమేలుమంగను గురించి ప్రస్తావించారు. తిరుచానూరులో నెలకొని ఉన్న పద్మావతీదేవిని గురించిగాని, ఆమే అలమేలుమంగ అనే అంశాన్ని గురించిగాని అన్నమయ్య, ఆళ్వార్ల రచనల్లో ఎటువంటి ప్రసక్తి లేదు. తొండరడిప్పొడి యాళ్వార్, మధురకవి ఆళ్వార్. తప్ప తక్కిన ఆళ్వార్లందరూ అన్నమయ్య వేంకటాద్రిని, వేంకటేశ్వరుని వినుతించారు.

పొయ్‌గయ్ ఆళ్వార్, తిరుమళిశై ఆళ్వార్, తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్, నమ్మాళ్వార్, మినహా తక్కిన ఆళ్వారుల రచనల్లోనూ అన్నమయ్య రచనల్లోనూ ప్రకృతి వర్ణనలు చెప్పుకోదగినంతగా గోటుచేసుకొని ఉన్నాయి. తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్, ఆండాళ్ తప్ప తక్కిన ఆళ్వార్లు, అన్నమయ్య శరణాగతి

తత్త్వాన్ని ఆదరించారు. దాని మాహాత్మ్యాన్ని వెల్లడించారు. తొండర డిప్పొడి ఆళ్వార్, తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, అన్నమయ్యలు మాత్రమే ఇతర భక్తులను గూర్చి ప్రస్తావిస్తూ రచనలుచేశారు. పొయ్‌గై ఆళ్వార్, పూదత్తాళ్వార్, పేయాళ్వార్, తిరుప్పాణాళ్వార్ మినహా తక్కిన్ల ఆళ్వార్ల రచనల్లోనూ అన్నమయ్య రచనల్లోనూ వారి అణకువకు సంబంధించిన అంశాలు చోటు చేసికొని ఉన్నాయి. మధురకవి ఆళ్వార్ మినహా తక్కిన ఆళ్వార్లు అన్నమయ్య విష్ణుదేవుని వటపత్రశయన వృత్తాంతాన్ని సమానంగానే స్మరించారు. తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్, ఆండాళ్ మినహా తక్కిన ఆళ్వార్లు, అన్నమయ్య తమ రచనల్లో విష్ణునామ మహిమను విశదపరిచారు. తిరుప్పాణాళ్వార్, పెరియాళ్వార్, మధురకవి ఆళ్వార్, ఆండాళ్ మినహా తక్కిన ఆళ్వార్ల రచనల్లోనూ అన్నమయ్య రచనల్లోనూ మానసిక ప్రబోధం అవిరళంగా కన్పిస్తుంది. తిరుప్పాణాళ్వార్, మధుర కవి ఆళ్వార్ మినహా ఆళ్వార్లందరూ అన్నమయ్య నీతిని లోకులకు ప్రబోధిస్తూ రచనలు చేశారు. విశ్వమంతా మిథ్య అని, విష్ణువే సత్యమని చాటి చెప్పారు. పూదత్తాళ్వార్. పేయాళ్వార్, మధురకవి ఆళ్వార్ మినహా ఆళ్వార్లందరూ అన్నమయ్య నారాయ విముఖతను వెల్లడించారు. విష్ణువే సర్వాధికుడు అన్నారు.

మధురకవి ఆళ్వార్ తప్ప తక్కిన ఆళ్వార్లు, అన్నమయ్య విష్ణుదేవుని పరత్వాన్ని ప్రస్తావించారు. తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్ మినహా ఆళ్వార్లందరూ, అన్నమయ్య విష్ణుదేవుని వ్యూహ స్థితిని కొనియాడారు. తిరుమళిశై ఆళ్వార్, తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, నమ్మాళ్వార్, అన్న

మయ్యలు మాత్రమే మత్స్యావతారాన్ని కీర్తించారు. తొండరడిప్పొడి ఆళ్వార్, తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్, మినహా మిగిలిన ఆళ్వార్లందరూ కూర్మావతారాన్ని కొనియాడినవారే. అన్నమయ్య కూడా వారిననుసరించి తాదృశంగానే తన అనుభూతిని ప్రకటించాడు. వరాహావతారాన్ని కూడా తొండరడిప్పొడి యాళ్వార్, తిరుప్పాణాళ్వార్, మధుకవి ఆళ్వార్, తప్ప తక్కినవారందరు సంస్మరించారు. తొండర డిప్పొడి యాళ్వార్ కులశేఖరాళ్వార్, మధురకవి ఆళ్వార్, రచనల్లో తప్ప తక్కిన వారి అందరి రచనల్లోనూ నరసింహావతార కీర్తనం కనిపిస్తుంది. మధురకవి ఆళ్వార్ మాత్రమే వామనుని ప్రస్తావన చేయలేదు. మిగిలిన ఆళ్వార్లు, అన్నమయ్య ఆయన వైభవాన్ని కొనియాడాడు. తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, నమ్మాళ్వార్, అన్నమయ్యలు మాత్రమే పరశురామ ప్రశంస చేశారు. మధురకవి ఆళ్వార్ తప్ప తక్కిన ఆళ్వార్లు, అన్నమయ్య రామకథను దృష్టిలో ఉంచుకొని యథోచితంగా రచనలు చేశారు. ఆళ్వార్లు పన్నిద్దరు, అన్నమయ్య సమానంగానే కృష్ణుని ఘనత కొనియాడారు. నమ్మాళ్వార్, అన్నమయ్య రచనల్లోనే బుద్ధావతార ప్రసక్తి కన్పిస్తుంది. తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, నమ్మాళ్వార్, అన్నమయ్యల రచనల్లోనే కల్కావతార ప్రస్తావన రేఖామాత్రంగా కన్పిస్తూ ఉంది.

కులశేఖరాళ్వార్, నమ్మాళ్వార్, మినహా ఆళ్వార్లు పదుగురు, అన్నమయ్య అంతర్యామిత్వాన్ని స్పృశించారు. మధురకవి ఆళ్వార్ తప్ప తక్కిన ఆళ్వార్లు అన్నమయ్య అర్చను కొనియాడారు. తొండరడిప్పొడియాళ్వార్ కులశేఖరాళ్వార్, తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్ తప్ప తక్కినవారందరూ శ్రీమన్నారాయణుని సర్వనియంతగా

కీర్తించారు. పొయ్‌గై ఆళ్వార్, పేయాళ్వార్ తొండరడిప్పొడియాళ్వార్, పెరియాళ్వార్, మధురకవి ఆళ్వార్ తప్ప మిగిలిన ఆళ్వార్లు, అన్నమయ్య విష్ణుదేవుని నిర్హేతుక కారుణ్యాన్ని కొనియాడారు. విష్ణుదేవుని సహేతుక కారుణ్యాన్ని గురించి మధురకవి ఆళ్వార్ మినహా తక్కిన వారందరూ రచనలు చేశారు. తిరుప్పాణాళ్వార్ మినహా తక్కిన ఆళ్వార్లు, అన్నమయ్య విష్ణుదేవుని దివ్యమంగళ విగ్రహాన్ని మనసారా వినుతించారు. మహావిష్ణువే లక్ష్మణుడన్న అంశాన్ని బలపరుస్తూ పేయాళ్వార్, తిరుమళిశై ఆళ్వార్, తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్, అన్నమయ్యలు రచనలు చేశారు.

కులశేఖరాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, నమ్మాళ్వార్, ఆండాళ్, అన్నమయ్యల రచనల్లో నాయికవలపు, వ్యామోహం, సమానంగా వ్యక్తమవుతున్నాయి. తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, నమ్మాళ్వార్, ఆండాళ్, అన్నమయ్యలు మాత్రమే నాయికా విరహావస్థను మనోనయనగోచరంగా చిత్రించారు. ఆండాళ్ అన్నమయ్యలు మన్మథ పూజావిధానాన్ని చెప్పారు.

భ్రమర, శుక, మనోదౌత్యాలు తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్ల రచనల్లోనే కన్పిస్తాయి. నమ్మాళ్వార్, ఆండాళ్ రచనల్లోనే మేఘదౌత్యం గోచరిస్తుంది. సఖీదౌత్యం అన్నమయ్య రచనలో మాత్రమే చోటు చేసుకొంది. సందేశాత్మకంగా నమ్మాళ్వార్ నామమాత్రంగా అన్నమయ్య హంస దౌత్యాన్ని పేర్కొన్నారు. భగవంతునికోసం పరితపించే నాయిక తన విరహావస్థను, భగవత్సమాగమానికై పడే ఆరాటాన్ని తెలియజేయడం, తన సంగతిని తెలియజేసి నాయకుడు తనపట్ల గ్రహ

వచ్చేట్టు చేయమని దూతలను కోరడం వీరందరి రచనల్లోనూ సమానంగానే కన్పిస్తుంది. అన్నమయ్య నాయికకు బదులుగా ఆమె దూతికే స్వామితో మాటలాడటం వల్ల నాయిక ఆవేదన పరోక్షంగా మాత్రమే మనకు గోచరిస్తుంది.

"మడల్" ప్రక్రియ తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్‌ల రచనల్లో మాత్రమే స్థానం పొందింది. నాయికల స్వప్నానుభూతులను తిరుమంగై ఆళ్వార్, ఆండాళ్, అన్నమయ్యలు మాత్రమే చిత్రించారు. అపవాదుకు సంబంధించిన అంశాలను పెరియాళ్వార్, నమ్మాళ్వార్‌లే వెల్లడి చేశారు. కులశేఖరాళ్వార్, నమ్మాళ్వార్, అన్నమయ్య రచనల్లోనే నాయికల ప్రణయ కోపజ్వాల గోచరిస్తుంది. తిరుమంగై ఆళ్వార్, పెరియాళ్వార్, నమ్మాళ్వార్‌లే నాయికల గురించి వాళ్ల తల్లుల చేత చెప్పించారు. నమ్మాళ్వార్, అన్నమయ్యలు మాత్రం చెలికత్తెల చేత నాయికల గురించి చెప్పించారు. కులశేఖరాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, నమ్మాళ్వార్, ఆండాళ్, అన్నమయ్యల రచనల్లో నాయికా వచనం కన్పిస్తుంది. అవస్థా నాయికలకు సంబంధించిన ప్రస్తావన అన్నమయ్య రచనల్లో మాత్రమే ఉంది.

పొయ్‌గై ఆళ్వార్, తిరుమళిశై ఆళ్వార్, కులశేఖరాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, అన్నమయ్యలు మాత్రమే శ్రవణభక్తిని స్పృశించారు. తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్, మినహా ఆళ్వార్లందరూ అన్నమయ్య కీర్తనా భక్తిని సమాదరించారు. మధురకవి ఆళ్వార్ తప్ప తక్కిన ఆళ్వార్లందరూ అన్నమయ్య భగవంతుని స్మరించవలసిన ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్

మినహా ఆళ్వార్లందరూ అన్నమయ్య పాదసేవనాభక్తిని బాగా సమర్థిం చారు. తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్లు తప్ప తక్కిన ఆళ్వా రులు, అన్నమయ్య అర్చనాభక్తిని శ్లాఘించారు. తొండరడిప్పొడియా ళ్వార్, తిరుప్పాణాళ్వార్, మధురకవి ఆళ్వార్, ఆండాళ్ గాక తక్కిన వారందరూ వందనాభక్తిని ప్రస్తావించారు. పొయ్‌గై ఆళ్వార్, మధుర కవి ఆళ్వార్ మినహా తక్కిన ఆళ్వార్లందరూ అన్నమయ్య దాస్యభక్తిని గురించి చెప్పారు. పూదత్తాళ్వార్, నమ్మాళ్వార్, అన్నమయ్యలు భగ వంతునిపట్ల తమకు గల ఆత్మనివేదనాభక్తిని, ఈ భక్తిననుసరించవల సిందిగా లోకులకు తాము చేసే ప్రబోధాన్ని ధ్వనింపజేశారు. పొయ్‌గై ఆళ్వార్, తిరుమళిశై ఆళ్వార్, తిరుమంగై ఆళ్వార్, అన్నమయ్య జ్ఞానానికి సంబంధించిన రచనలు చేశారు. తిరుప్పాణాళ్వార్, మధుర కవి ఆళ్వార్, తప్ప ఆళ్వార్లందరూ అన్నమయ్య వైరాగ్యాన్ని ఆదరిస్తూ రచనలు చేశారు.

అన్నమయ్య, ఆళ్వారుల జీవితాల్లోనూ, సమకాలీన పరిస్థితుల్లోనూ, రచనల్లోనూ అత్యధిక సంఖ్యలో సాదృశ్యాలు కన్పిస్తున్నట్లు ఈ పరిశీల నవల్ల స్పష్టమవుతుంది. ఆళ్వార్లకు సంబంధించిన ప్రధానాంశాల న్నిటినీ దృష్టిలో ఉంచుకొని ఆలోచిస్తే ఆళ్వార్ అనిపించుకోవడానికి కావలసిన అన్ని అర్హతలు అన్నమయ్యకు కూడా ఉన్నట్లు తెలుస్తూంది. కీర్తికాయుడయిన అన్నమయ్యను కీర్తిస్తు అతని వారసులెవరో కాబోలు రచించిన కీర్తనలో అన్నమయ్యకు, ఆళ్వారులకు అభేద ప్రతిపత్తిని ధ్వనిపూర్వకంగా ఆపాదించడం గమనించదగి ఉంది.

"హరి యవతారమె అతఁడి తఁడు
పరము సంకీర్తన ఫలములో నిలిపె

వున్నాఁడు వైకుంఠముననున్నాఁడు యాచార్యునొద్ద
వున్నతోన్నత మహిము నన్నమయ్య
వున్నవి సంకీర్తనాలు వొట్టుక లోకములందు
పన్నిన నారదాదులు పైపై బాడఁగను ॥ హరి ॥

చరియించు నొకవేళ సనకాదిమునులలో
హరిఁబాడుఁదాళ్ళపాక అన్నమయ్య
తరమై యేలువారల తేజముదానైయుండు
గరుడానరిత ముఖ్య ఘనులసంగడిని ॥ హరి ॥

శ్రీ వేంకటాద్రి మీఁద శ్రీపతికొలువునందు
ఆవహించె దాళ్లపాక అన్నమయ్య........
దేవతలు మునులును దేవుఁడని జయవెట్టఁ
గోవిదుఁడై తిరిగాడీఁగోనేటిదండను ॥ హరి ॥

(తాళ్లపాక వారి గేయరచనములు X సంపుటము, అధ్యాత్మ సంకీర్తనలు 10-192) కాబట్టి అన్నయాచార్యుణ్ణి 'అన్నమాళ్వార్" అనడం సాహసం కాదు, సమంజసం.

ఆళ్వార్లందరూ ఒకే కాలానికి, ఒకే ప్రాంతానికి చెందినవారు కారు. అందువల్ల వారి సంఖ్య (12) ఒకే సారి ఏర్పడి ఉండే వీలు లేదు. ఆళ్వారుల ఆవిర్భావాన్ని బట్టి క్రమేపి అది వృద్ధిచెంది ఇప్పటి పన్నెండుకు చేరుకొని ఉండవచ్చు. కాబట్టి పన్నిద్దరుగా ఉన్న ఆళ్వారుల సంఖ్య అన్నమాళ్వారుతో బాటు పదమూడు అయిందని చెప్పకో పడం సబబు.

తే. "పరమ పుణ్య చరిత్రులు భక్తవరులు
వైష్ణవాళికారాధ్యులు భాగవతులు
ఆళువారులు పన్నిద్దరనుట మాని
అన్నమయ్యతో పదుమువ్వురనుట లెస్స"
(స్వీయం)

# ఉపయుక్త గ్రంథాలు


తెలుగు :

ఆధ్యాత్మ సంకీర్తనలు : అన్నమాచార్యుడు, తాళ్ళపాక, సంపుటం 1. పరిష్కర్త : గౌరిపెద్ది రామసుబ్బశర్మ, తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణ. తిరుపతి, 1980.

" " : సంపుటం 2, పరిష్కర్త : గౌరిపెద్ది రామసుబ్బశర్మ, ప్రచురణ: తిరుమల తిరుపతి దేవస్థానములు. తిరుపతి, 1981.

" " : సంపుటం 8, పరిష్కర్తలు : అనంత కృష్ణశర్మ, రాళ్లపల్లి ఎ. వి. శ్రీనివాసాచార్యులు, తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణ, తిరుపతి, 1952.

" " : సంపుటం 9, పరిష్కర్త : అనంత కృష్ణశర్మ, తిరుమలతిరుపతి దేవస్థానములప్రచురణ, తిరుపతి, 1952

అధ్యాత్మ సంకీర్తనలు : సంపుటం 10. పరిష్కర్త : రా. అనంతకృష్ణశర్మ, తి. తి. దేవస్థానములప్రచురణ, తిరుపతి, 1952.

" " : అన్నమాచారుద్యు, తాళ్లపాక సంపుటం 11, పరిష్కర్త . రా. అనంత కృష్ణశర్మ, తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణ, తిరుపతి, 1955.

అన్నమాచార్య చరిత్రము : చిన్నన్న, తాళ్లపాక తి. తి. దేవస్థాన ప్రచురణ, తిరుపతి.

అన్నమాచార్య చరిత్రము : పరిష్కర్త : ప్రభాకర శాస్త్రి, వేటూరి) తి. తి. దేవస్థాన ప్రచురణ, తిరుపతి, 1949.

అన్నమాచార్య సాహితీకౌముది : డా॥ సంగమేశం, ముట్నూరి సంపాదకులు : శ్రీ కె. శ్రీనివాసులు శెట్టి, తి. తి. దేవస్థానముల ప్రచురణ తిరుపతి, 1981.

అన్నమాచార్యులు : శ్రీ శ్రీనివాసులుశెట్టి, కె., సంపాదకులు : డా॥ ఎస్. బి. రఘునాథాచార్య, ప్రచురణ : శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ.ఎ.ఎస్. కార్యనిర్వహణాధికారి, తి. తి. దేవస్థానములు, తిరుపతి, 1982.

ఆంధ్రవాగ్గేయకార చరిత్రము : రజనీకాంతరావు, బాలాంత్రపు, విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ, 1975.

ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము : లక్ష్మణరావు, కె. వి. ప్రథమ సంపుటము, ది. ఎన్‌సైక్లోపీడియా ఆఫీస్, మౌంటెరోడ్, మద్రాస్–1916.

ఆధునికాంధ్ర కవిత్వము : డా॥ నారాయణరెడ్డి, సి. ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, సికింద్రాబాదు, మచిలీపట్టణము, శివాజీప్రెస్, గంజ్ బజార్, సికింద్రాబాదు, ప్రథమ ముద్రణ : జనవరి 1967, ద్వితీయ ముద్రణ : సెప్టెంబర్ 1977.

ఆముక్తమాల్యద : శ్రీ కృష్ణదేవరాయలు, (సంపాదయిత శ్రీమాన్ రామదాసయ్యగారు, నేలటూరు), ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, కళాభవన్, హైదరాబాదు 4.

ఉత్తర హరివంశము : సోమన, నాచన, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మదరాసు–1 1972.

కాశీఖండము : శ్రీనాథమహాకవి, వావిళ్ల రామస్వామి అండ్‌సన్స్, చాకలిపేట, మదరాసు.

కృష్ణశతకము : సి. వి. కృష్ణా బుక్ డిపో, 10/99, అమ్మన్ కోవిల్ వీధి, వాల్‌టాక్స్ రోడ్డు పోస్ట్, మదరాసు-1, 1975.

క్షేత్రయ్యపదసాహిత్యం : డా॥ గంగప్ప, ఎస్, శశీప్రచురణలు, హైదరాబాదు, ప్రథమముద్రణ, 1974.

గోదావైభవము : కృష్ణమాచార్య, ఎక్కిరాల ది వరల్డ్ టీచర్స్ ట్రస్ట్, వైజాక్‌వ్యాలీ, వైజాక్ సిద్దార్థ సంవత్సరం.

తమిళసాహిత్య చరిత్ర : డా॥ రాధాకృష్ణశర్మ, చల్లా, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి, కళాభవన్ హైదరాబాదు-4.

తాళ్లపాక అన్నమాచార్యుల జీవిత చరిత్రము : తాళ్లపాక చినతిరువెంగళనాథ విరచితము, పరిష్కర్త : రామసుబ్బశర్మ, గౌరిపెద్ది, తి. తి. దేవస్థాన ప్రచురణ, తిరుపతి, 1978.

తాళ్లపాక కవుల కృతులు, వివిధ సాహితీప్రక్రియలు : ఆనందమూర్తి, వేటూరి, ప్రభాకర ప్రచురణలు, హైదరాబాదు, 1974.

తాళ్లపాక కవుల పదకవితలు -భాషాప్రయోగ విశేషాలు : ఆనందమూర్తి, వేటూరి, ప్రభాకర ప్రచురణలు, హైదరాబాదు, 1976.

తాళ్లపాక కవుల సాహిత్యసేవ : డా॥ విద్యావతి, ఎ, ఎ. లక్ష్మణ స్వామి, ఈడేపల్లి, మచిలీపట్నం, 1979.

తెలుగు సాహిత్య సమీక్ష (మొదటిసంపుటం) (1500 వరకు) : డా॥ నాగయ్య. జి, నవ్యపరిశోధక ప్రచురణలు, 18-1-699, భవానీ నగర్, తిరుపతి-1, ప్రచురణ : జూన్ 1983.

తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటము) : డా॥ నాగయ్య. జి, నవ్యపరిశోధక ప్రచురణలు, 18-1-699, భవానీ నగర్, తిరుపతి-1, ప్రచురణ : 1985.

దశావతార చరిత్రము : రామయమంత్రి, ధరణీదేవుల, వావిళ్లరామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, తండయారుపేట, మద్రాసు, 1926.

దివ్య ప్రబంధత్రయి : శ్రీ ముడుపు శేషారావు (తాత్పర్యకర్త) గోదా గ్రంథమాల, ముసునూరు, కృష్ణా జిల్లా, 1979.

ద్వాదశసూరి చరిత్ర (ప్ర. భా.) : నరసింహాచార్యులు, కె. టి. ఎల్., గోదా గ్రంథమాల, ముసునూరు. కృష్ణా జిల్లా, 1973.

పరమయోగి విలాసము : తిరువెంగళనాథ, తాళ్లపాక, తి. తి. దేవస్థాన ప్రచురణ, తిరుపతి, 1938.

పాండురంగ మాహాత్మ్యము : రామకృష్ణకవి, తెనాలి, వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్సన్స్,

చాకలిపేట, మదరాసు – 21,
తృతీయ ముద్రణ, 1968.

పారిజాతాపహరణము : తిమ్మన
వావిళ్ల రామస్వామిశాస్త్రులు
అండ్ సన్స్, మదరాసు-21,
1968.

రత్నత్రయి (ప్ర.ద్వి.భాగములు) : శ్రీముడుపు శేషారావు, (తాత్పర్యకర్త
గోదాగ్రంథమాల, ముసునూరు,
కృ. జి., 1976.

విజ్ఞాన సర్వస్వము : సంపుటము–17,
(దర్శనములు-మతములు) సచ్చిదానంద మూర్తి, కె., తెలుగు
భాషా సమితి, హైదరాబాదు.
మద్రాసు, వాల్తేరు, 1962.

శృంగార మంజరి : అన్నమాచార్యుడు, తాళ్లపాక
ది మైనర్ వర్క్స్ ఆఫ్ తాళ్లపాకం
పొయెట్స్, వాల్యూమ్ 1,
సంపాదకులు : పండిట్ వి. విజయ
రాఘవాచార్య, జి. ఆదినారాయణ
నాయుడు, మహంత్స్ దేవస్థానంప్రెస్
మద్రాస్, 1935.

శృంగార సంకీర్తనలు : సంపుటం 12, అన్నమాచార్యుడు,
తాళ్లపాక, పరిష్కర్త : గౌరిపెద్ది
రామసుబ్బశర్మ, ప్రచురణ: తిరుమల

తిరుపతి దేవస్థానములు.
తిరుపతి, 1976. (ద్వి. ము.)

శృంగార సంకీర్తనలు : సంపుటం 13, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్త : రా. అనంత కృష్ణశర్మ, తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణ, తిరుపతి, 1960.

" " : సంపుటం 14, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్తలు : ఎ. వి. శ్రీనివాసాచార్యులు, రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ, తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణ, తిరుపతి, 1961.

" " : సంపుటం 15, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్త : ఎ. వి. శ్రీనివాసాచార్యులు, ప్రచురణ :తి.తి. దేవస్థానములు, తిరుపతి, 1961.

" " : సంపుటం 17, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్త : ఎ. వి. శ్రీనివాసాచార్యులు, తి. తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి, 1963.

" " : సంపుటం 18, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్త : డా॥ పి. టి.

జగన్నాథ రావు, తిరుపతి, తి. తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి. 1964.

శృంగార సంకీర్తనలు : సంపుటం 19. అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్త : రా. అనంత కృష్ణశర్మ, గౌరిపెద్ది రామసుబ్బశర్మ, తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణ, తిరుపతి, 1965.

" " : సంపుటం 20, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్తలు : రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, గౌరిపెద్ది రామ సుబ్బశర్మ, తి. తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి, 1965.

" " : సంపుటం 21. అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్తలు : రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, గౌరిపెద్ది రామ సుబ్బశర్మ, తి. తి. దేవస్థానముల ప్రచురణ. తిరుపతి, 1975.

" " : సంపుటం23, పెదతిరుమలాచార్యుడు తాళ్లపాక, పరిష్కర్త : డా॥ పి. టి. జగన్నాథరావు, తిరుపతి, తి. తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి, 1976.

శృంగార సంకీర్తనలు : సంపుటం 24, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్త : గౌరిపెద్ది రామసుబ్బశర్మ. తి. తి. దే. ప్రచురణ, తిరుపతి, 1977.

" " : సంపుటం 25, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్త : గౌరిపెద్ది రామసుబ్బశర్మ. తి.తి.దే. ప్రచురణ, తిరుపతి, 1977.

" " : సంపుటం 26, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్త : గౌరిపెద్ది రామసుబ్బశర్మ. తి.తి.దే. ప్రచురణ, తిరుపతి, 1979.

" " : సంపుటం 27, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్త : గౌరిపెద్ది రామసుబ్బశర్మ. తి.తి.దే. ప్రచురణ, తిరుపతి, 1979.

" " : సంపుటం 28, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్త : గౌరిపెద్ది రామసుబ్బశర్మ. తి.తి.దే. ప్రచురణ, తిరుపతి, 1980.

" " : సంపుటం 29, అన్నమాచార్యుడు, తాళ్లపాక, పరిష్కర్త : గౌరిపెద్ది

రామసుబ్బశర్మ, తి.తి.దే. ప్రచురణ,
తిరుపతి, 1980.

శ్రీమదాంధ్రమహాభాగవతము (ప్ర. ద్వి. భాగములు) : పోతన, బమ్మెర
ప్రకాశకులు: చందా నారాయణశ్రేష్ఠి,
విద్యావిషయక ప్రచారకులు,
సికింద్రాబాదు, హైదరాబాదు,
వరంగల్లు

శ్రీ వేంకటేశ్వర శతకము : అన్నమాచార్యుడు, తాళ్లపాక,
వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్.
సన్స్, మద్రాసు.

సుమతీ శతకము : బాలసరస్వతీ బుక్ డిపో (రిజిస్టర్డు)
ఎడ్యుకేషనల్ సొసైటీ పబ్లిషర్స్,
కర్నూలు, (టి. వేంకటేశ్వర్లు శెట్టి
చేంబర్స్,) 4, సుంకురామశెట్టి
స్ట్రీట్. మద్రాసు-!, 1981.

హరి వంశము (శతావధాని శ్రీవేలూరి శివరామ శాస్త్రిగారిచే పరిష్కృతము) : ఎఱ్ఱా ప్రెగడ,
వావిళ్ల రామస్వామిశాస్త్రులు
అండ్ సన్స్, 292. ఎస్ప్లనేడ్,
చెన్నపురి-1.

వ్యాసాలు:

అన్నమాచార్యకవిత : అనంత కృష్ణశర్మ, రాళ్లపల్లి,
(ఆలిండియారేడియో) వాణి
22.7.1955, సంపుటము 7,
సంచిక 5.

అన్నమాచార్యులపై ఆళ్వారుల ప్రభావం : ఆచార్య కోదండరామయ్య, తిమ్మావజ్ఝల.
అన్నమాచార్య జయంత్యుత్సవ సందర్భ ప్రసంగ వ్యాసం, (అముద్రితము) 1981.

ఆళ్వారులు - భక్తి తత్త్వము : డా॥ రమణయ్య, సి.
సమాలోచన (జాతీయసాంస్కృతిక పక్ష పత్రిక) జూలై 1984.

ఏకాంత సేవ : డా॥ శంకర రెడ్డి, జి.
సప్తగిరి, తి. తి. దేవస్థాన మాసపత్రిక, డిశెంబరు 1983.
సంపుటి 14, సంచిక 7.

తిరుమల విష్ణువు శ్రీవైష్ణవులు : మునిరత్నం, జె.
సప్తగిరి, (మాసపత్రిక) మే 1983.
తి. తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి.

తమిళం :

అన్నమయ్యా - ఒవరిముగమ్ : డా॥ సౌరిరాజన్, పి.
డా॥ సర్వోత్తమన్, కె.
తి. తి. దేవస్థానపబ్లికేషన్, తిరుపతి
1980.

ఆచార్యహృధయసారం : ప్రకాశకుడు : పి. బి. ఎ. స్వామి, కంచి, 1948.

ఆరాయిరప్పడి : పిన్ పళిగియపెరుమాళ్ జియ్యర్,

గురుపరంపరాప్రభావమ్

ఆళ్వార్‌గళ్ అన్నమాచార్యర్

పాడల్గళిల్ కణ్ణన్ పిళ్లై తిరువిళైయాడల్‌గళ్ ఓర్ ఒప్పాయువు –

: సుధాకర్, ఎ.

అరుముని పబ్లిషర్స్,

18-8/1-4, ముత్తుమేస్త్రి స్ట్రీట్

చిత్తూరు-517 001.

మొదటి ముద్రణ 1984.

ఆళ్వార్‌గళ్ చరిత్రమ్ : శఠగోపరామానుజాచార్య, వైము

గోపాలకృష్ణమాచార్య, వైము.

వైము గోపాలకృష్ణమాచార్యకంపెని,

17, తెరిసింగ పెరుమాళ్ కోయిల్

స్ట్రీట్, తిరువల్లిక్కేని, మద్రాసు-5,

ఆళ్వార్‌గళ్ వరళారు : పుల్లవర్ గోవిందరాజ మొదలియార్,

(ప్రథమభాగం) కె. ఆర్.

కళగప్రచురణలు, మద్రాసు 1.

ఆళ్వారగళ్ వరళారు : పుల్లవర్ గోవిందరాజ మొదలియార్,

(ద్వితీయభాగం) కె. ఆర్.

కళగ ప్రచురణలు, మద్రాసు-1.

ఉపదేశరత్నమాల : ప్రకాశకులు : పి, బి. ఎ. స్వామి,

గ్రంథమాలా కార్యాలయము,

కాంచీపురము-3, 1976.

ఓప్పిలక్కియ అరిముగమ్ : టమిషన్నల్
డా॥ పెరియకరుప్పన్, ఆర్. ఎం.
సోలై సూలగమ్, మధురై-20
4 ఎడిషన్, 1979.

టమిళ్ నూల్ గళిల్ కురిప్పుప్పొరుళ్ : డా॥ గురుస్వామి ఎం. ఆర్. పి.
నరేంద్రశివమ్, పదిప్పగమ్,
కోవై-641 018, ఫస్ట్ ఎడిషన్, 1980

తత్వత్రయసారార్థ దీపిక : ప్రకాశకులు : పి. బి. ఎ. స్వామి,
గ్రంథమాలాకార్యాలయము,
కాంచీపురము-3, 1976.

తమిళ్ కాదల్ : డా॥ మాణిక్యమ్, పి.ఎస్.పి.
పాలినిలయం, మద్రాస్, 1962.

తిరుక్కురళ్ తెలివురై : తిరువళ్లువర్,
తాత్పర్యకర్త : డా॥ మూ. వరద
రాజనార్, ది. సౌత్ ఇండియా శైవ
సిద్ధాంత వర్క్స్, పబ్లిషింగ్ సొసైటీ,
మద్రాసు, 2 ఎడిషన్, 1968.

తిరువేంగడముమ్ టమిళ్ ఇళక్కియముమ్ : డా॥ సుబ్బురెడ్డియార్, ఎస్.,
పారి నిలయమ్, మద్రాసు, 1975.

దశావతారాస్ ఆఫ్ తిరుమాల్ ఇన్ సంగమ్ అండ్ మిడీవల్ టమిల్ లిటరేచర్-ఎ క్రిటికల్ స్టడీ (పిహెచ్.డి థీసీస్) : సర్గుణమ్, సి.,
పిహెచ్.డి. థీసీస్ సబ్‌మిటెడ్ టు
యస్.వి. యూనివర్సిటీ,
నవంబర్, 1982.

| | | |
|---|---|---|
| దివ్య ప్రబంధ దివ్యార్థ దీపిక | : | పి. బి. ఎ. స్వామి గ్రంథమాలా కార్యాలయము, కాంచీపురం-3 |
| నాలాయిర దివ్యప్రబంధం | : | సంపాదకుడు : మైలై మాధవదాసన్, మణలిలక్ష్మణమొదలియార్, స్పెసిఫిక్ ఎండోమెంట్ ప్రచురణ, 1962 |
| నిత్యాను సంధానమ్ | : | ప్రకాసకులు : పి. బి. ఎ. స్వామి గ్రంథమాలాకార్యాలయము, కాంచీపురము-3. |
| పెరియతిరుముడియడవు | | (పూర్వాచార్యులు సేకరించిన ఆచార్య పరంపరావైభవ సంగ్రహము) పరిశోధన - తిరుమలాచాచార్యులు కందాడై. 1968. |
| మువాయిరర్పడి గురుపరంపరాప్రభావమ్ | : | అనంతాచార్యార్, కొమండూరు శ్రీ వాణి భూషణమ్ ప్రెస్, తిరువల్లిక్కేని, మద్రాసు-5. |
| శ్రీవచన భూషణ తాత్పర్యసారం | : | శ్రీరామానుజన్ వెళియీాడు, శ్రీకాంచి, సంపాదకుడు : పి. బి. ఎ. స్వామి, 1970. |
| సింపోజియమ్ ఆన్ టూ ఎమినెంట్ సెయింట్ పోయట్స్ ఆఫ్ టమిల్ నమ్మాళ్వార్ అండ్ మాణిక్యవాచకర్ | : | డిపార్ట్‌మెంట్ ఆఫ్ టమిల్, శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి-2, 24-26, జనవరి 1981. |

| | |
|---|---|
| సంస్కృతము : | : |
| దివ్యసూరి చరిత్రము: | : గరుడవాహన పండిత, పరిష్కర్తలు: టి. ఎ. సంపత్కుమారాచార్య కె. కె. ఎ. వెంకటాచారి, ప్రకాశకులు : అనంతాచార్యరీసెర్చ్ ఇన్స్టిట్యూట్, జి. బి. సోమని మెమోరియల్ స్కూల్ బిల్డింగ్, కఫేపెరడ్. కోలబ, బాంబే - 400005. |
| నారద భక్తి సూత్రాలు | : నారదుడు, సర్వసిద్ధాంత సారభము, వైష్ణవఖండము కర్త : శ్రీ అనుభవానందస్వాములవారు శ్రీ అనుభవానందగ్రంథమాల, బాపట్ల 1962. |
| పరత్వాది పంచకమ్ స్తోత్రార్థవ; (ద్వి. భా. ) | : శ్రీవాత్సవరదగురు (నడాదూరమ్మాళ్) సంపాదకుడు : ఎ. వి. నరసింహాచార్య ఆనంద ప్రెస్, ఆర్. వెంకటేశ్వర అండ్‌కంపెని. మద్రాసు-1. 1948. |
| భర్తృహరి సుభాషితము (సంస్కృత వ్యాఖ్యానాంధ్రపద్య టీకా తాత్పర్యసహితము) | : భర్తృహరి వావిళ్లరామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, వారిచే ప్రకటితము. చెన్నపురి, 1940. |

| | |
|---|---|
| ముకుందమాల (స్తోత్రమాల) | : కులశేఖరాళ్వార్. ప్రకాశకులు : పి. బి. ఎ. స్వామి గ్రంథమాలాకార్యాలయము. కాంచీపురము-3, 1942. |
| ముకుందమాల | : కులశేఖరాళ్వార్, తాత్పర్యకర్త : శ్రీ ముడుపు శేషారావు. ప్రకాశకులు : శ్రీగోదాగ్రంథమాల ముసునూరు, కృష్ణా జిల్లా, 1976. |
| శ్రీ భగవద్గీత | : వేదవ్యాసుడు, శ్రీ వ్యాసాశ్రమము, యేర్పేడు, చిత్తూరు జిల్లా, మొదటి ముద్రణ-1944. |
| శ్రీమద్భాగవతమ్ | : వేనవ్యాసుడు, ప్రకాశకులు : శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ, రామానుజ జీయర్‌స్వామి, విజయ ప్రెస్, చిత్తూరు, 1976. |
| శ్రీమద్రామాయణము | : వాల్మీకి ప్రకాశకులు : శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి, విజయ ముద్రశాల, చిత్తూరు, 1971. |
| శ్రీ విష్ణు సహస్రనామస్తోత్రమ్ | : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్. చాకలిపేట, మద్రాసు -21, 1960. |

| | |
|---|---|
| స్తోత్రసుజ్ఞారి | : శ్రీ వ్యాసాశ్రమము, యేర్పేడు, చిత్తూరు జిల్లా, పదవముద్రణ- 1969. |

ఆంగ్లం :

| | |
|---|---|
| As You Like It | : Shakespere, William Edited by : S. C. Burchell, New Haven Yale University Press, 1919. |
| Religion and Philosophy of Nalayira Divya Prabandham with Special reference to Nammalvar. Vol. I & II | : Subbu Reddiar, N. Thesis submitted to S. V. University for the award of Degree of Doctor of Philosophy, September 1968. |
| South Indian History | : Neelakantha Sastry, K.A. Asia Publishing House, Bombay, 1964. |

# రచయిత పరిచయం

| | | |
|---|---|---|
| జననం | : | 13-1-1948. |
| తల్లిదండ్రులు | : | శ్రీమతి జక్కంపూడి నరసమ్మ,<br>శ్రీ జక్కంపూడి మునస్వామి నాయుడు. |
| జన్మస్థలం | : | చంగల్పట్టు జిల్లా, తిరుత్తణి తాలూకా,<br>కావేరిరాజపురం. |
| విద్యాభ్యాసం | : | బి. ఏ., శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల తిరుపతి,<br>ఎం. ఏ., శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాల |
| పరిశోధన | : | పిహెచ్.డి., తెలుగు అధ్యయన శాఖ,<br>శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి. |
| పరిశోధనాంశం | : | అన్నమయ్య - ఆళ్వార్లు తులనాత్మక పరిశీలన, |
| వృత్తి | | ఉపన్యాసకులు, తెలుగు అధ్యయన శాఖ,<br>శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి. |
| ప్రవృత్తి | | వ్రాయడం, చదవడం. |
| ముద్రితాలు | : | శ్రీ వేంకటేశ్వర స్తుతి కదంబకం 1965<br>చంద్రమౌళి శతకం 1972<br>ఉళవర్ పత్తు (తమిళగేయాలు) 1980<br>సోమన, ఎఱ్ఱన హరివంశములు 1989<br>నాటక వ్యాసాలు 1989 |